ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
27-10-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 266, పేజీలు : 10+6 వెల : 6.50

నేడు, రేపు ఢిల్లీలో హోంమంత్రుల సదస్సు

ఉక్రెయిన్ డర్టీ బాంబు ప్రయోగంపై రష్యా కలవరం 13లో

# కుప్పం, టెక్కలిలోనూ పాగా!

## కలిసికట్టుగా మనం పనిచేస్తే నూరు శాతం అసెంబ్లీ సీట్లు సాధిస్తాం

## వచ్చే ఎన్నికల్లో 175 సీట్లు లక్ష్యంగా సాగుతున్నాం: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎవ్వరెన్ని కుట్రలు చేసినా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో మనం విజయం సాధిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.టెక్కలి నియోజకవర్గంలోను మనం గెలుస్తామని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో 175కి 175స్థానాలను గెలుపు లక్ష్యంగా మనం ముందుకు సాగుతున్నామన్నారు. టిడిపి ప్రాతినిధ్యంలో వున్న 18 అసెంబ్లీ నియోజకవర్గాలపై పార్టీ పట్టుసాధించడానికి వీలుగా ఆయా నియోజకవర్గాల కార్యకర్తలను సిఎం జగన్ క్రీయాశీలకం చేస్తున్నారు.అందులో భాగంగా బుధవారం కుప్పం, అద్దంకి, టెక్కలి నియోజకవర్గాల నేతలు,కార్యకర్తలతో సిఎం జగన్ ప్రత్యేకంగా సమావేశాలను నిర్వహించారు.వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో కుప్పం, టెక్కలి నియోజకవర్గాల్లో విజయం సాధించాలన్నారు. ఇప్పటి నుంచే ఆయా నియోజక వర్గాలో వ్యూహాలు అమలు చేయాలని సూచించారు.మరో 18 నెలల్లో రానున్న ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు.ఇప్పటి నుంచి అడుగులు కరెక్ట్‌గా పడితేనే, మనం క్లీన్ స్వీప్ చేయగలుగుతామన్నారు. చాలా నియోజక వర్గాలకు సంబంధించిన ఇలాంటి సమీక్ష సమావేశాలు జరుగుతుంటాయన్నారు. గతానికి భిన్నంగా పరిపాలన కొనసాగుతుందన్నారు.మంచి చేసామని సగర్వంగా తలెత్తుకునేలా మన పరిపాలన జరుగుతోందని తెలిపారు.ఒక్క టెక్కలి నియోజక వర్గంలోనే మూడు సంవత్సరాల నాలుగు నెలల కాలంలో అక్షరాల రూ.1026 కోట్లను గడపగడపకు చేర్చగలిగామన్నారు. ఎవరెవరికి ఇచ్చామో, ఆధార్ కార్డు వివరాలతో సహా అక్కచెల్లెమ్మలకు పేరుతో సహా చెప్పగలిగేలా ప్రతి ఇంటికి చేర్చామన్నారు. అవినీతి లేకుండా, పక్షపాతం లేకుండా, ఎవ్వరు మిస్ కాకుండా, సంతృప్త స్థాయిలో,ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్ ద్వారా ప్రతి రెండు వేల జనభాకు ఒక సచివాలయం ద్వారా వీటిని చేర్చామన్నారు. అర్హత ఉన్న వారికి మిస్ కాకూడదనే తపన, తాపత్రయంతో అడుగులు వేసామన్నారు.

గతానికిభిన్నంగా ప్రతి కుటుం బానికి తమ ప్రభుత్వం మేలు చేసిందన్నారు.ఇలాంటి అనుకూల పరిస్థితులు ఉన్నప్పుడు రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో మనం ఎందుకు విజయం సాధించలేమని జగన్ ప్రశ్నించారు.ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకోగలిగితే, 87శాతం ఇళ్లకు మంచిచేసామన్నారు. ప్రతిగ్రామంలో ఇంగ్లీషు, మీడియం స్కూళ్ల, ≫2



బుధవారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన మల్లికార్జున్ ఖర్గేను అభినందిస్తున్న పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ. చిత్రంలో సోనియాగాంధీ ఉన్నారు.

## కాంగ్రెస్ సారథి

# ఇక ఖర్గే

### సోనియా నుంచి బాధ్యతలు స్వీకరణ

### ప్రజాస్వామ్య వ్యవస్థను విచ్ఛిన్నం చేసే కుట్రలు సాగనివ్వబోమన్న ఖర్గే

### 47 మందితో పార్టీ స్టీరింగ్ కమిటి

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** కాంగ్రెస్ పార్టీకి నూతన అధ్యక్షుడుగా మల్లికాదర్జున్ ఖర్గే బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ అధ్యక్షురాలుగా వ్యవహరించిన సోనియా గాంధీనుంచి ఆయన లాంఛనంగా బాధ్యతలు స్వీకరించారు. కాంగ్రెస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సీనియర్లు, పార్టీ ముఖ్యుల సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ ఎన్నికలఅధికారి మధుసూధన్ మిస్త్రీ ఖర్గే ఎన్నికైనట్లుగా ధృవీకరణ పత్రం ≫2

## డిసెంబర్ చివరికి

# టిడ్కో ఇళ్లు

### మొదటివిడతలో 1,10,672 మందికి రెడీ

### ఇప్పటికే 40 వేలు పైగా అప్పగింత: సిఎం జగన్

**విజయవాడ, అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లో డిసెంబర్ కల్లా 1,10,672 మంది మొదటి విడుత లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అప్పగిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఇప్పటికే 40,576 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లను అప్పగించినట్లు వివరించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మరో విడుత టిడ్కో ఇళ్లను 1,10,968మందికి అప్పగిస్తామన్నారు, మొదటి విడతలో ఇళ్లనుఅందించిన వారికి రిజిస్ట్రేషన్ దాదాపు పూర్తయిందన్నారు.పూర్తి మౌలిక సదుపాయాలతో టిడ్కో ఇళ్లను అందించాలని, రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి. అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలన్నారు. టిడ్కో ఇళ్ల నిర్వహణ బాగుండాలన్నారు. టిడ్కో ఇళ్లను పట్టించుకోక పోతే మురికివాడలుగా మారే అవకాశం ఉందన్నారు.అందువలన ఏరకంగా ఇళ్ళను నిర్వహించుకోవాలన్న దానిపై అసోసియేషన్లకు బాసటగా నిలవాలన్నారు.ఈ విషయంలో అధికారుల పూర్తి దృష్టి పెట్టాలన్నారు. అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. గృహనిర్మాణశాఖ, టిడ్కో ఇళ్లు,జగనన్న కాలనీపై అధికారులతో తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమీక్షను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గృహనిర్మాణం కోసం రూ.5,005కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. జగనన్న కాలనీలకు సంబంధించి ఇంకా ఎక్కడైనా అవసరాలు ఉంటే అవి సమకూరుస్తున్నామని అధికారులు సిఎం జగన్‌తెలిపారు.

ముఖ్యమంత్రి జగన్ ఈ అంశంపై అధికారులతో మాట్లాడుతూ విశాఖలో పట్టాలు పంపిణీ పూర్తికాగానే, వాటికి సంబంధించిన ఇళ్ల నిర్మాణపనులు ప్రారంభం అవుతాయన్న అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు.దాదాపు 63 లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం సమాయత్త మవుతున్నట్లు వివరించారు. విశాఖలో ఇచ్చిన 1.24లక్షల ఇళ్ల నిర్మాణం ≫2

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

### ముగ్గురు దుర్మరణం

### ఒకరు కడియపులంక, ఇద్దరు తెలంగాణ వాసులు



మృతిచెందిన యువకుడు (ఫైల్)

**కడియం, అక్టోబరు 26, ప్రభాతవార్త :** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ముగ్గురు మృతి చెందారు. వారిలో ఒకరు తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కడియపులంక గ్రామానికి చెందిన సాయి, వరంగల్‌కు చెందిన పావని, హైదరాబాద్‌వాసి ప్రేమ్‌కుమార్ రెడ్డిలు ఉన్నారు. అమెరికాలోని కనెక్టికట్ రాష్ట్రంలో మినీ వ్యాను, ట్రక్కు ఢీకొన్న సంఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. మినీ వ్యానులో ఎనిమిది మంది ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో ముగ్గురు మృతి చెందారు. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం కడియపులంక గ్రామానికి చెందిన నర్సరీ రైతు పాటంశెట్టి శ్రీనివాస్ కుమారుడు సాయినర్సింహ (23) అమెరికాలోని కనెక్టికట్ రాష్ట్రంలో ఎంఎస్ చదువుతున్నాడు. అమెరికా కాలమాన ప్రకారం మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో స్నేహితులు అందరూ కలిసి మినీ వ్యాన్‌లో ప్రయాణం చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తెల్లవారుజాము కావడంతో దట్టమైన పొగమంచు కారణంగా ట్రక్కును ఢీకొన్నారు. ఈప్రమాదంలో నర్సింహతో పాటు వరంగల్‌కు చెందిన పావని అనే యువతి, హైదరాబాద్‌కు చెందిన ప్రేమ్ కుమార్‌రెడ్డిలు మృతి చెందారు. మిగిలిన ఐదుగురికి తీవ్రగాయాలుకావడంతో వారిని హుటాహుటిన ≫2

## బిసిలు రాష్ట్రాభివృద్ధికి వెన్నెముక

### ఆత్మీయ సమ్మేళనంలో విజయసాయి

**విజయవాడ, అక్టోబరు26, ప్రభాతవార్తప్రతినిధి:** బిసిల జీవితాల్లో వెలుగులు నింపే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శనీయమని పలువురు మంత్రులు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఇతర ప్రజా ప్రతినిధులు వ్యాఖ్యానించారు.వైఎస్సార్సీ ఆధ్వర్యంలో తాడేపల్లి బిసిల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎపి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ బిసి రిజర్వేషన బిల్లును రాజ్యసభలో పెట్టామన్నారు.జనభా లెక్కల్లో బిసిల గణన చేయాలని డిమాండ్ చేసామన్నారు. బిసిలకు సమన్యాయం జరగాలన్నదే సిఎం జగన్ ఉద్దేశమన్నారు.ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలు, ఐపాక్ సహకారంతో ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. బిసిలకు జనభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్రానికి సూచించినట్లు తెలిపారు.అప్పుడే బిసిలకు న్యాయం జరుతుందన్నారు.ఇది ఏపీలో అమలవుతుందన్నారు.జాతీయ స్థాయిలో బిసిలకు న్యాయం చేసేందుకు సిఎం జగన్ ఆదేశాలతో పార్లమెంటులో పోరాడుతున్నామన్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్ల అంశాన్ని తాము తీవ్రంగానేతీసుకుని కేంద్రాన్ని ఒప్పించేప్రయత్నం సాగిస్తున్నా మన్నారు. బీసీలంటే బ్లాక్ బోను క్లాసెస్ అని సీఎం జగన్ అభిప్రాయమన్నారు.బీసీ సంఘం ఆతీయ అధ్యక్షుడు ఆర్,కృష్ణయ్య మాట్లాడుతూ .ఏపీ సీఎం జగన్ బిసిల అభ్యున్నతి పట్ల చూపిస్తున్న శ్రద్ధ మరువలేనిదన్నారు. దేశంలో బిసి ముఖ్యమంత్రులు సైతం బిసిల కోసం ఇన్ని పనులు చేయలేదన్నారు.56 కార్పోరేషన్లు తెచ్చి అందరికి గుర్తింపు ఇచ్చారన్నారు. జగన్ బిసిల కోసం చేస్తున్న కార్యక్రమాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందన్నారు.వైఎస్సార్సీ ఆధ్వర్యంలో తాడేపల్లి బిసిల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.



బీసీల ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న విజయసాయిరెడ్డి


జగన్ వలనే దేశవ్యాప్తంగా బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు.జగన్ మాత్రమే బిసిల బిల్లు పెట్టించా రన్నారు. బిసిల మీద జగన్‌కి ఉన్న నిజమైన చిత్తశుద్ధికి నిదర్శనమ న్నారు. ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ బిసి రిజర్వేషన బిల్లును రాజ్యసభలో పెట్టామన్నారు. జనభా లెక్కల్లో బిసిల గణన చేయాలని డిమాండ్ చేసామన్నారు. బిసిలకు సమన్యాయం జరగాలన్నదే సీఎం జగన్ ఉద్దేశమన్నారు స్పీకరు తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ బిసిలను అక్కున ≫2



## సిఎంతో ఆర్జీవీ భేటీ

### పలు కీలక అంశాలపై చర్చలు జరిపినట్లు సమాచారం

2లో



27-10Pg2exHMNWJQE:Layout 1 10/27/22 12:18 AM Page 1





బుధవారం రాజస్థాన్‌లోని నాథ్ద్వారాలోగల శ్రీనాథ్‌జీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# సిఎంతో ఆర్జీవీ భేటీ

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్త ప్రతినిధి:** వివాదస్పద చలనచిత్ర దర్శకుడు రాంగోపాల్ వర్మ సీఎం జగన్‌ను బుధవారం మర్యాదపర్వకంగా కలుసుకున్నారు.తాడేపల్లిలోని సిఎం వ్యక్తిగత కార్యాలయంలో దర్శకుడు వర్మ ముఖ్యమంత్రిని కలుసుకున్నారు. కొద్దిసేపు ఆయనతో భేటీ అయ్యారు. ఎప్పుడు వివాదాల్లో ఉండే రాంగోపాల్ వర్మ పలు రాజకీయనేపథ్య చిత్రాలను నిర్మించారు. ఆయన తాజాగా సమకాలీన రాజకీయాంశాలు ఆధారంగా ఒక చలనచిత్రాన్ని నిర్మిస్తున్నట్లు సమాచారం అందులో భాగంగానే వర్మ కొన్ని కీలకాంశాలను సిఎం జగన్ దృష్టిలోకి తీసుకుని వెళ్లినట్లు సమాచారం. ఇంచుమించు రాజకీయంగాను, ఇతరత్రా అంశాల్లో రాష్ట్రంలో గుర్తింపు పొందిన వ్యక్తుల నేపథ్యంగా ఆయన చిత్రాలను నిర్మించారు. పరిటాల రవి. మద్దెలచెర్వు సూరి.వంగవీటి రాధా, రంగా, కొండాసురేఖ, మురళీ, లక్ష్మీస్ ఎన్టీఆర్, చంద్రబాబుపైన ఆయన రాజకీయచిత్రాలు నిర్మించారు. వీటిలో కొన్ని వివాదస్పదంగా మారాయి. అంతేకాకుండా సంచలనం సృష్టించిన కొన్ని ఘటనలను ఆయన తెరకు ఎక్కించారు.మీతిమీరిన శృంగారంతో కూడిన బి అండ్ సీ గ్రేడ్ సినిమాలకు నిర్మించారు. ఆయన ఒకచిత్రాన్ని కొత్తగా నిర్మిస్తున్నారంటే దానిపై సుదీర్ఘ చర్చ జరగడం పరిపాటి. ఈ క్రమంలో వర్మ సీఎం జగన్‌ను కలవడంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన ఏ అంశంపై చిత్రాన్ని నిర్మిస్తున్నారనే విషయం ప్రస్తుతం ప్రశ్నార్ధకంగా మారింది.అయితే వర్మమాత్రం తాను సీఎంను కేవలంమర్యాదపూర్వకంగా కలిసినట్లువ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా చలనచిత్ర రంగానికి చెందిన కొన్ని అంశాలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లినట్లు తెలిపారు.

# రాష్ట్రాభివృద్ధికి వెన్నెముక

≫ చేర్చుకున్న నేత సీఎం జగన్ అన్నారు.అనేక సంక్షేమ పథకాలను ఆయన అమలులోకి తీసుకుని వచ్చారన్నారు.డెహ్రాడూన్,చత్తీస్‌ఘఢ్, గుజరాత్‌లల్లో జరిగిన స్పీకర్ల మీటింగ్‌లోనూ సీఎం జగన్ గురించే చర్చ జరిగిందన్నారు.బిసిల కోసం అన్ని పథకాలను ఎలా అమలు చేస్తున్నారని మిగతా రాష్ట్రాల వారు తనను అడిగారన్నారు.దేశంలో ఒక ట్రెండ్‌ను సిఎం జగన్ సెట్ చేసారన్నారు.అలాంటి వ్యక్తికి మనం ఎప్పుడూ అండగా ఉండాలన్నారు.ఆయన వలనే మన పిల్లల భవిష్యత్తు తరాల బాగుంటాయన్నారు.జగన్‌కి వ్యతిరేకంగా ఎవరు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా,బీసీలంతా జగన్‌తోనే పొత్తు పెట్టుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బిసి మంత్రులు బొత్స సత్యనారాయణ,సీదిరి అప్పలరాజు,జోగి రమేష్, కారుమూరి నాగేశ్వరరావు, గుమ్మనూరు జయరామ్,చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణలు మాట్లాడుతూ ఏలూరులో నిర్వహించిన బిసి గర్జనతో సభలో ఎపిరాజకీయ ముఖచిత్రం మారిపోయిందన్నారు. టిడిపి హయంలో బిసిలను బానిసలుగా వాడుకున్నారని ఆరోపించారు. సిఎం జగన్ బిసిలను మన రాష్ట్రాభ్యున్నతి దోహదం చేసే వెన్నుముక తరగతులుగా భావిస్తున్నారన్నారు. సీఎం జగన్ రాష్ట్రంలో బిసిల పరిస్థితిని మార్చారన్నారు. బిసిలకు ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. రాష్ట్రంలో 136 బిసి కులాలున్నాయని సిఎం జగన్ గుర్తించి వారికి అన్ని విధాలూ న్యాయం చేస్తున్నారన్నారు.

# ఇక ఖర్గే

≫ కూడా ఆయనకు అందచేసారు. 24 ఏళ్లతర్వాత గాంధీ కుటుంబేతర నేత పార్టీ అధ్యక్ష పగ్గాలుచేపట్టారు. ఆయనపై పోటీచేసి ఓటమి పాలయిన తిరువనంతపురం ఎంపి శశిథరూర్‌కూడా ఖర్గేకు సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించారు. ఈ క్షణాలు ఎంతో ఉద్విఘ్నభరితమైనవని పార్టీలోని అన్ని వర్గాలకు ఎంతో రుణపడి ఉన్నాని అన్నారు. ఒక కార్మికుడి కుమారుడు సాధారణ పార్టీ కార్యకర్తగాపనిచేసిన తాను ఇపుడు పార్టీకి అధ్యక్షుడిగా బాధ్యతలుచేపట్టానని ఖర్గే పేర్కొన్నారు. ఇది ఎంతో క్లిష్టమైన సమయం అని తనకు తెలుసునని కాంగ్రెస్ పార్టీ స్థాపించిన ప్రజాస్వామ్య వ్యవస్థను విఛ్చిన్నంచేసే కుట్రలు జరుగుతున్నాయని ఖర్గే ఆరోపించారు. అబద్ధాలు, విద్వేషం, మతపరమైన కుట్రలను పార్టీ కూకటివేళ్లతో పెకలించి వేసేందుకు కృషిచేస్తుందని ఈ వ్యవస్థను కట్టడిచేసే కృషిచేస్తామని ఖర్గే అన్నారు. రాహుల్ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్రతో పార్టీ కేడర్ లక్షలాదిగా తరలివస్తున్నారని ఆయన అన్నారు. ఉదయ్ పూర్ డిక్లరేషన్‌ను పూర్తిస్థాయిలో అమలు చేస్తానన్నారు. 50శాతం పార్టీ పదవులన్నింటినీ 50ఏళ్లలోపు యువతకే ఇస్తామని సంస్థాగత ఖాళీలను తక్షణమే భర్తీచేస్తామన్నారు. అలాగే రాజకీయ వ్యవహారాల కమిటీలను కూడా రాష్ట్రాల్లో ఏర్పాటుచేస్తామన్నారు. ప్రస్తుత నవీనభారత్‌లో నిరుద్యోగ యువతకు ఉపాధిలేదని, రైతులందరినీ జీపుచక్రాలకింద తొక్కేస్తున్నారని, మహిళలపై ఆరాచకాలుపెరిగిపోయాయయని ఆయన ధ్వజమెత్తారు. ధరల పెరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, కళ్లుమూసుకుని అధికార పక్షం కొనసాగుతోందని ఆయన ధ్వజమెత్తారు. కొందరు పెట్టుబడిదారులకే ఈప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రస్తుత నవీనభారతావనిలో ఆకలిదప్పులు పెరుగుతున్నాయని, విద్యపై వ్యయం భారీగాపెరిగిందని, వాతావరణ కాలుష్యం మితిమీరిపోయిందన్నారు. ప్రభుత్వం నిద్రపోతోందని, కానీ ఎన్‌ఫోర్స్‌మెంట్; సిబిఐలు మాత్రం 24 గంటలు పనిచేస్తూ ప్రతిపక్షాన్ని తొక్కేసేందుకు పనిచేస్తున్నాయన్నారు. దళితులు, మైనార్టీలను మోసంచేస్తున్నారని, వారికున్న అవకాశాలన్నీ లాగేసుకుంటున్నారన్నారు. గాడ్సేను దేశభక్తుడుగాను, మహాత్మను దేశద్రోహిగాను అభివర్ణిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. బాబాసాహెబ్ రాజ్యాంగాన్ని మార్చి సంఘ్‌పరివార్‌రాజ్యాంగం అమలుకు కుట్రలుజరుగుతోందని ఎంతమాత్రం కొనసాగనీయబోమని ఖర్గే పేర్కొన్నారు. అంతకు ముందు ఖర్గే రాజ్‌ఘాట్‌కువెళ్లి మహాత్మాగాంధీకి నివాళులర్పించారు. మాజీప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రి, ఇందిరాగాంధీ, మాజీ డిప్యూటిపిఎం జగజ్జీవన్‌రామ్‌ల సమాధులను సందర్శించి నివాళులర్పించారు.

**కొత్త కాంగ్రెస్ చీఫ్ మొట్టమొదటి ఎంపిక**

కాంగ్రెస్ కొత్తచీఫ్ మల్లికార్జున్‌ఖర్గే పార్టీకి ప్రత్యేకించి ఒక స్టీరింగ్‌కమిటీనిఏర్పాటుచేసారు. మొత్తం 47 మంది సభ్యుల్ని నామినేట్‌చేసిన ఈ కమిటీలో పలువురు సీనియర్లుఉన్నారు. మాజీప్రధాని మన్మోహన్‌సింగ్; మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలను కూడా ఈ కమిటీలో నియమించారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ స్థానంలోనే ఈ స్టీరింగ్‌కమిటీ పనిచేస్తుందని వెల్లడించారు. ఇకపై పార్టీలో అత్యున్నతస్థాయిలో నిర్ణాయక కమిటీగా ఈస్టీరింగ్‌కమిటీపనిచేస్తుంది. పార్టీ ప్లీనరీసమావేశాలు జరిగేంతవరకూ ఈ కమిటీ కొనసాగుతుందని అన్నారు. వచ్చే కాంగ్రెస్ సమావేశాల తర్వాతనే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. బుధవారం ఉదయమే వర్కింగ్ కమిటీ సభ్యులందరూ రాజీనామాలు చేసారు. కొత్త చీఫ్ ఎన్నిక కావడంతో కొత్తకమిటీలు ఏర్పాటుకు అనుగుణంగా రాజీనామాలుచేసారని తెలిపారు. వర్కింగ్‌కమిటీ సభ్యులు, ఎఐసిసి ప్రధాన కార్యదర్శులు, ఇన్ఛార్జిలు అందరూ రాజీనామాలుచేసినట్లు సంస్థాగత వ్యవహారాలప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ వెల్లడించారు. వీరందరినీ కూడా స్టీరింగ్‌కమిటీలో చేర్చినట్లు ఆయన తెలిపారు. సమిష్టి నాయకత్వమే పార్టీని ముందుకు నడిపిస్తుందని, అవసరమైతే సోనియా, రాహుల్‌లనుకూడా సంప్రదించి పార్టీని ముందుకు నడిపిస్తామన్నారు. వారు దేశం కోసం ఎంతోచేసారని, వారి సలహా పార్టీ శ్రేయస్సుకు మంచిదని అన్నారు. వారి సలహా మద్దతును పొందగలుగుతామన్నారు. అందుకు ఎలాంటి భేషజాలు అవసరం లేదని ఖర్గే అన్నారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను అమలు చేస్తానని, పార్టీ పదవుల్లో 50శాతం 50 ఏళ్లలోపు వారితో భర్తీచేస్తామని అన్నారు. యువత, రైతులు, మహిళలు చిన్నవ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడతామని ప్రకటించారు.



బుధవారం ఢిల్లీలో రాజ్‌ఘాట్‌వద్ద గాంధీజీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

# టీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు డబ్బు ఎర!

**హైదరాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో అధికార టీఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎంఎల్ఎలను కొనుగోలు చేసేందుకు కుట్ర పన్నిన ఘటన వెలుగు చూసింది. మరో వారం రోజుల్లో మునుగోడు ఎన్నికలు జరగనున్న సమయంలో చోటుచేసుకున్న ఈ పరిణామం రాష్ట్రంలో రాజకీయంగా పెను దుమారం రేపే అవకాశాలు వున్నాయి. అధికార పార్టీ ఎంఎల్ఎలను కొనుగోలు చేసేం దుకు వంద కోట్ల రూపాయల డీల్ జరిగిందని తెలుస్తోంది. ఒక్కో ఎంఎల్ఎకు 25 కోట్ల రూపాయల నగదు ఇచ్చేందుకు ఢిల్లీకి చెందిన కొందరు ప్రయత్నించినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో శివార్లలోని మొయినాబాద్‌లో గల అజీజ్‌నగర్ వద్ద వున్న పీవీఆర్ ఫాం హౌస్‌పై సైబరాబాద్ పోలీసులు బుధవారం రాత్రి మెరుపు దాడి నిర్వహించగా లెక్కలో లేని 15కోట్ల రూపాయల నగదు లభ్యమవగా ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో టీఆర్ఎస్ ఎంఎల్ఎలను కొనుగోలు చేసేందుకు ఒక ప్రధాన పార్టీ ప్రయత్నిస్తుందని అధికార టీఆర్ఎస్ నాయకులు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫరీదాబాద్‌కు చెందిన రామచంద్రభారతి, సింహయాజులు, హైదరాబాద్‌కు చెందిన నందగోపాల్ పోలీసులకు పది కోట్ల రూపాయల నగదుతో దొరికపోయా రు. టిఆర్ఎస్ ఎంఎల్ఎలు రేగా కాంతారావు, పైలట్ రోహిత్ రెడ్డి, గువ్వల బాలరాజు, బీరం హార్షవర్ధన్ రెడ్డిలతో రామచంద్ర భారతి, సింహ యాజులు, నందగోపాల్‌లు బేరసారాలు చేస్తున్న సమయంలో పోలీసులు దాడులు నిర్వహించారు. పోలీసుల రాకతో ఎంఎల్ఎలతో పాటు వారితో మాట్లాడుతున్న ముగ్గురు వ్యక్తులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. పోలీసుల దాడుల సమయంలో ఈ నగదు ఎక్కడిదనే దానిపై రామచంద్ర భారతి, సింహయాజులు, నందగోపాల్ సరైన సమాధానం చెప్పక పోవడంతో నగదును జప్తు చేయడంతో పాటు ముగ్గురిని అరెస్టు చేశారు.

# రోడ్డు ప్రమాదం

≫ ఆసుపత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే అమెరికా నుంచి సమాచారాన్ని కుటుంబసభ్యులకు అందించారు. సాయి నర్సింహ చెన్నయ్‌లోని హిందుస్థాన్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశాడు. క్యాంపస్ సెలక్షన్స్‌లో ద్వారా ఉద్యోగం లభించింది. అయితే ఎంఎస్ చేయాలన్న కోరికతో ఉద్యోగానికి రాజీనామా చేశాడు. అమెరికాలో సీటు రావడంతో ఆగస్టు 5వ తేదీన అమెరికాకు వెళ్లాడు. కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు శ్రీనివాస్, సుశీలలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతుడి సోదరి నందిని చెన్నయ్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. ఇదే గ్రామానికి చెందిన సిద్దిరెడ్డి ఐశ్వర్య కూడా ప్రమాదానికి గురైన వ్యానులోనే ఉండగా ఆమె స్వల్ప గాయాలతో బయటపడినట్లు తెలిసింది.

## వారం - వర్జ్యం

**27-10-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి
విదియ మ.01-38; విశాఖ మ.01-55
వర్జ్యం సా. 04-45 ల 07-17
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

# టెక్కలిలోనూ పాగా

≫ గ్రామ సచివాలయాలు, విత్తనం నుంచి పంట కొనుగోలు దాకా ఆడుకునే రైతు భరోసా కేంద్రాలు,విలేజీ క్లినిక్స్ కనిపిస్తున్నారన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పైలట్ ప్రాజెక్టు ప్రారంభమందన్నారు. వచ్చే ఉగాది నుంచి పూర్తి స్థాయిలో అమలువుందన్నారు.ఇలాంటి మార్పులు కనిపిస్తున్నప్పుడు ప్రతి కార్యకర్త,నాయకుడు కుడా 175కి 175 స్థానాలు ఎందుకు సాధించలేమన్నారు.ప్రతి గ్రామంలోను, నియోజకవర్గంలో కార్యకర్తలుగా.నాయకులుగా ఎవ్వరు చేసే వాళ్లు చేయాలన్నారు.టెక్కలి,కుప్పం నియోజకవర్గంలో కుడా మంచి విజయాలు నమోదు చేసామన్నారు.

# డిసెంబర్ చివరికి టిడ్కో ఇళ్లు

≫ ప్రారంభానికి సిద్ధమవుతున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.అక్టోబరు చివరి నాటికి ఈ ఇళ్ళ నిర్మాణాన్ని అధికారులు చెప్పినట్లుగా ప్రారంభించాలని సీఎం జగన్ ఆదేశించారు.అంతే కాకుండా వీటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి. అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఇళ్ల పట్టాల కోసం చేసిన ఖర్చుకాకుండా కేవలం నిర్మాణం కోసమే గడిచిన ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.3,600కోట్లు ఖర్చు చేసినట్లు సిఎం జగన్మోహనరెడ్డి తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.13,105 కోట్లు నిర్మాణాల కోసం ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. ల్యాండ్ సర్వేని పూర్తి చేయడానికి తగినంత సాంకేతిక పరికరాలను సమకూర్చుకోవాలన్నారు.సర్వేకు సంబంధించి డేటా భద్రతపైనా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.దీనిపై అనుభవం ఉన్న వ్యక్తులు, సంస్థలతో మాట్లాడాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఈ మాసాంతానికి కల్లా కోర్టు కేసుల వివాదాల్లోని ఇళ్ల పట్టాలపై స్పష్టత కోసం ప్రయత్నించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారుసమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన డ్రోన్‌లను సరిగ్గా వినియోగించాలన్నారు. కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలు కీలకంగా మురుగునీటి పారుదల వ్యవస్థ,మంచినీటి సదుపాయం. అందుబాటులో విద్య, వైద్యవంటి సౌకర్యాలు అత్యావసరం ఏర్పాటు కావాలన్నారు. ఇటుకల తయారీ యూనిట్లు కాలనీలకు దగ్గరలో ఏర్పాటు చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.30,691కోట్లును వ్యయమవుతుందన్నారు, ఇందుకు అనుగుణంగా ప్రాథమిక అంచనాను వేయడం జరిగిందన్నారు.మొత్తం కాలనీల సామాజిక రూపకల్పన కోసం రూ.33,406కోట్లు అంచనా అవుతుందన్నారు జగనన్న కాలనీల్లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్)ను, అంతర్గతదారులు, మంచినీటి సరఫరా, విద్యుత్తు సదుపాయం, పారిశుద్ధ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సిఎం జగన్ అన్నారు..ఈ క్రమంలో జరిగే పనుల్లో పూర్తి స్దాయిలో నాణ్యత ప్రమాణాలుండాలన్నారు,కాలనీలంటే ఇళ్ళ సుముహంగా ఉండటం కాదన్నారు,అవసరాన్ని బట్టి వీటిని ఊళ్ళగా అభివృద్ధి చేయాలన్నారు.ఈ కాలనీల్లో సకల సదుపాయాలుండాలన్నారు. ఇవి మున్ముందు గ్రామాలు, నగరపంచాయతీలుగా అభివృద్ధి చెందేదిశలో చర్యలుండాలన్నారు.ప్రతి కాలనీలో విద్యాసంస్ద.విలేజీ క్లినిక్,బస్‌బేలు,ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు.మార్కెట్ నిర్వహణ ఉండాలన్నారు.ఈ కాలనీల్లో చేపట్టే ప్రతి పనిలోను క్వాలిటీ కన్పించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతి దానికి జీపీఎస్, ప్రాసెసింగ్ చేసేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు.ప్రతి వీధి చివరల్లో తడి,పొడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు.రాష్ట్రాన్ని పూర్తిస్ధాయిలో చెత్త రహితంగా తీర్చిదిద్దే దిశలో చర్యలను చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి(జగన్) స్పష్టం చేసారు.ఇందులో భాగంగా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ దిశలో అధికారులు ప్రణాళికా యుత్తంగా కార్యచరణను చేపట్టాలన్నారు.

ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలన్నారు.అందుకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా వార్డుకు రెండు చొప్పున, రాష్ట్ర వ్యాప్తంగా 8వేల ఆటోమెటిక్ ట్రక్కులను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.రాష్ట్రమంతటా వ్యర్ధ జలాల శుద్ధికోసం ట్రీట్‌మెంటు ప్లాంట్లును ఏర్పాటు చేస్తామన్నారు. ప్రాధాన్యతా క్రమంలో విశాఖ నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.ప్రతి గ్రామం.పట్టణం,నగరం ఆకర్షణీయంగా ఉండే విధంగా చర్యలుండాలన్నారు.మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధను చేపట్టాలన్నారు.ఎక్కడా మంచినీటి తల్తెకూడదన్నారు.వేసవిని దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలన్నారు.భోగాపురం ఎయిర్‌పోర్టు,బీచ్ కారిడార్ ప్రాజెక్టు, పోలవరం నుంచి గోదావరి జలాలను పైపుల ద్వారా విశాఖకు తరలిస్తామన్నారు.ఈ పనులన్నింటిని శరవేగంగా పూర్తి చేయా లన్నారు.నాలుగు వారాల తరువాత ఈ అంశాలపై సమీక్షను నిర్వహించాలన్నారు. విశాఖలో 1.43 లక్షల మందికి పట్టాలు ఇచ్చేందుకు సర్వం సిద్ధంమన్నారు.విశాఖలో మంజూరు చేసిన ఇళ్ళ నిర్మాణం వేగవంతంగా జరగాల్సివుందన్నారు, ఆ దిశలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు.సమీక్షా సమావేశంలో గృహనిర్మాణశాఖా మంత్రి మంత్రి జోగి రమేష్,పురపాలన పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్. ఏపీఎస్‌హెచ్‌సీఎల్ చైర్మన్ డి.దొరబాబు, సిఎస్ కె.విజయానంద్ గృహ నిర్మాణ శాఖ స్పెషల్ సిఎస్ అజయ్‌జైన్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ సిఎస్ వై శ్రీలక్ష్మి, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి.సాయిప్రసాద్, ఆర్ధికశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ,సపీపీ టీడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్,సీసీఎల్ ఎండీ ఇంతియాజ్, గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ పాండే,గృహనిర్మాణ ఆర్థిక సంస్థ ఎండీ డాక్టర్ లక్ష్మీషా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. విద్యార్థులు వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు.

**వృషభం:** ప్రతికూలతలు ఎదురవుతాయి. సమయస్ఫూర్తితో పనులు పూర్తి చేస్తారు.

**మిథునం:** ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది. చిరు వ్యాపారులకు లాభం.

**కర్కాటకం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. సాహితీ సభలకు హాజరు.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. ధర్మ రక్షణకై పాటు పడతారు.

**కన్య:** వృధా కాలక్షేపం చేస్తారు. ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం.

**తుల:** జీవిత భాగస్వామి ద్వారా స్థిరాస్తి కలిసొస్తుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**వృశ్చికం:** భూమి తగాదాలు తీరి లబ్ధి పొందుతారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.


**ధనుస్సు:** బాల్య మిత్రులను కలుసుకుంటారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మకరం:** సాహస కృత్యాల్లో పాల్గొంటారు. క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**కుంభం:** ఆధ్యాత్మిక చింతన అలవడుతుంది. ముఖ్యమైన నిర్ణయాలు అమలు.

**మీనం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. హోల్ సేల్ వ్యాపారులకు లాభదాయకం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.39కోట్లు
మరణాలు-65.86 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 829
మరణాలు - 4

**తెలంగాణలో**

తాజా కేసులు- 79
మృతులు -0

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:26/10/22

| DAY - SINGAM SERIES Dr No:158 | DAY - KUIL SERIES Dr No:158 |
|---|---|
| 1st Prize Rs.100000/- 774396 | 1st Prize Rs.100000/- 435972 |
| 2nd Prize Rs.7000/- 02128 | 2nd Prize Rs.7000/- 41814 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01423 09511 14523 18369 27656 | 04652 11951 20718 26950 33910 |
| 59833 86099 97532 99409 99818 | 34784 45757 57225 59705 66858 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0733 2026 2362 4491 5451 7004 7390 | 0028 1332 2194 2304 2360 4254 4679 |
| 8990 9928 9938 | 6154 6859 7853 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0071 0127 1386 3276 3481 8262 8450 | 0451 1364 3715 3904 4808 6008 7014 |
| 8625 9287 9829 | 8184 8419 9167 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0044 1912 3088 4076 5149 6608 8300 | 0328 1464 3009 5026 6389 8340 9516 |
| 0471 1933 3102 4100 5263 6681 8417 | 0345 1473 3075 5038 6449 8348 9546 |
| 0583 1982 3188 4162 5350 7393 8463 | 0348 1481 3242 5124 6519 8379 9608 |
| 0759 2120 3319 4278 5421 7396 8614 | 0364 1506 3281 5203 6542 8455 9628 |
| 0888 2297 3325 4286 5723 7594 8714 | 0455 1638 3350 5286 6547 8560 9647 |
| 1111 2299 3350 4316 5754 7670 8941 | 0559 1956 3423 5323 6653 8604 9763 |
| 1145 2337 3416 4389 6015 7728 9130 | 0702 2019 3478 5406 6905 8711 9782 |
| 1294 2376 3465 4471 6191 7793 9724 | 0719 2423 3784 5532 7232 8721 9786 |
| 1441 2566 3603 4537 6202 7832 9727 | 0826 2516 4371 5559 7243 8735 9835 |
| 1489 2615 3701 4564 6251 7965 9880 | 0974 2561 4503 5679 7523 8794 9907 |
| 1545 2625 3768 4615 6274 8107 | 1015 2571 4567 5756 7659 8850 |
| 1595 2641 3799 4795 6294 8115 | 1253 2647 4803 6113 7769 8972 |
| 1603 2652 3879 4807 6384 8175 | 1344 2653 4901 6259 7819 9151 |
| 1824 3004 3974 4952 6407 8194 | 1366 2713 4961 6291 7832 9237 |
| 1839 3037 4005 5043 6562 8249 | 1380 2792 4986 6382 8182 9383 |

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:26/10/22

| DAY - ROSA SERIES Dr No:158 | DAY - DEER SERIES Dr No:158 |
|---|---|
| 1st Prize Rs.100000/- 629638 | 1st Prize Rs.100000/- 164247 |
| 2nd Prize Rs.7000/- 28695 | 2nd Prize Rs.7000/- 13684 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06248 24420 33285 36440 40578 | 07703 26041 33069 37045 39283 |
| 42434 46241 46768 47879 71059 | 39759 44255 44623 55993 92623 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0359 2305 2444 3882 4589 7486 8035 | 0324 0833 2352 3503 4300 5436 6797 |
| 9277 9727 9784 | 7679 8551 9788 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0778 2660 4108 4793 4828 5151 7090 | 0205 1871 1873 2348 2923 3168 4280 |
| 7186 8464 8974 | 5081 6885 8932 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0004 1210 2184 4482 6217 7916 9555 | 0079 1501 3003 4636 5898 7712 9005 |
| 0044 1219 2270 4498 6251 8216 9557 | 0175 1538 3034 4641 6505 7811 9293 |
| 0057 1221 2293 4742 6263 8409 9560 | 0240 1797 3073 4803 6519 7983 9319 |
| 0167 1291 2323 4781 6443 8557 9573 | 0556 1841 3190 4849 6539 8089 9366 |
| 0210 1472 2396 5109 6620 8671 9602 | 0643 1844 3407 4875 6674 8093 9395 |
| 0376 1562 2461 5184 6786 8700 9618 | 0808 1860 3476 5252 6736 8110 9460 |
| 0468 1577 2570 5384 6998 8764 9761 | 0916 1935 3689 5418 6737 8155 9530 |
| 0502 1590 2788 5524 7150 8780 9926 | 0937 2184 3691 5541 6774 8182 9608 |
| 0664 1627 2802 5539 7378 9048 9934 | 1021 2221 3705 5548 7241 8198 9642 |
| 0842 1660 2821 5551 7414 9083 9996 | 1099 2245 4102 5559 7278 8302 9810 |
| 1054 1735 2958 5788 7441 9104 | 1163 2760 4149 5562 7479 8375 |
| 1060 1935 2998 5969 7469 9169 | 1177 2788 4199 5633 7483 8510 |
| 1147 2000 3063 6032 7470 9251 | 1197 2813 4467 5680 7506 8514 |
| 1179 2039 3516 6061 7605 9353 | 1319 2891 4495 5718 7529 8664 |
| 1195 2076 4033 6152 7724 9391 | 1366 2938 4562 5865 7585 8811 |

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:26/10/22

| DAY - THANGAM SERIES Dr No:158 | DAY - VAIRAM SERIES Dr No:17 |
|---|---|
| 1st Prize Rs.100000/- 234784 | 1st Prize Rs.50000/- 856139 |
| 2nd Prize Rs.7000/- 31441 | 2nd Prize Rs.7000/- 05776 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02228 05362 26702 34807 36529 | 28574 38639 43857 50466 52238 |
| 49450 65481 83831 91175 98655 | 54878 55606 85449 92895 94033 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0847 2400 3342 4143 4266 5261 6667 | 0021 0079 1081 3011 5167 5378 5855 |
| 7304 7840 9493 | 6414 6688 8555 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0032 0189 0914 5541 6439 8831 9114 | 2588 2999 3390 4506 5425 5843 6467 |
| 9163 9746 9975 | 6678 7062 7645 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0069 1469 3175 4884 5968 7186 8502 | 0216 1456 2631 4265 5761 7619 8804 |
| 0316 1783 3344 4885 6322 7322 8979 | 0218 1494 2668 4292 5953 7765 8819 |
| 0393 1809 3433 5016 6538 7421 8984 | 0422 1508 2763 4611 6357 7796 9005 |
| 0439 1849 3704 5019 6557 7567 9241 | 0501 1524 3333 4688 6398 7827 9130 |
| 0472 2028 3708 5203 6615 7585 9323 | 0621 1635 3338 4735 6404 7875 9146 |
| 0535 2198 3932 5258 6674 7613 9649 | 0650 1694 3456 4763 6454 7878 9183 |
| 0549 2252 3962 5322 6761 7627 9650 | 0728 1742 3480 4989 6520 7934 9534 |
| 0597 2256 4211 5600 6977 7691 9651 | 0806 1796 3521 5008 6572 8043 9820 |
| 0625 2436 4238 5608 6979 7812 9668 | 0839 1801 3763 5017 7084 8044 9941 |
| 0694 2737 4355 5609 6981 7834 9939 | 0966 2030 3767 5022 7111 8179 9972 |
| 0775 2881 4376 5660 7028 8232 | 0998 2171 3866 5121 7331 8268 |
| 0843 2927 4710 5742 7065 8269 | 1112 2256 3998 5199 7382 8321 |
| 0984 2964 4715 5884 7096 8290 | 1131 2337 4049 5523 7426 8456 |
| 0999 3101 4775 5900 7100 8407 | 1169 2493 4057 5673 7477 8625 |
| 1151 3174 4828 5954 7108 8458 | 1409 2544 4175 5686 7525 8777 |

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:26/10/22

| DAY - NALLANERAM SERIES Dr No:158 | DAY - MANI SERIES Dr No:17 |
|---|---|
| 1st Prize Rs.50000/- 522946 | 1st Prize Rs.50000/- 229709 |
| 2nd Prize Rs.7000/- 92582 | 2nd Prize Rs.7000/- 84881 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10395 18172 18821 52324 59140 | 13519 16498 21174 23017 30133 |
| 63452 65316 67686 81931 97343 | 50266 62254 73560 80946 94853 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1386 1740 2253 4058 4197 4960 5276 | 0237 0857 2280 2585 4263 4629 5158 |
| 5897 6330 9411 | 5263 5781 8623 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1798 1855 3864 4031 4148 5720 6205 | 1832 1970 2262 2752 5261 6310 6834 |
| 6315 6483 6840 | 6997 7418 8963 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0080 1610 3723 5109 6745 7672 9268 | 0079 1544 2852 5051 6020 6947 8614 |
| 0082 1642 3726 5189 6951 8098 9387 | 0163 1644 2988 5089 6101 7230 8618 |
| 0159 1840 3788 5190 6957 8178 9456 | 0374 1676 3102 5159 6187 7345 8794 |
| 0198 1904 3806 5271 7028 8274 9531 | 0560 1862 3104 5211 6225 7383 8918 |
| 0252 2111 3898 5568 7048 8298 9826 | 0722 1988 3464 5267 6288 7397 9209 |
| 0284 2138 3952 5584 7182 8470 9841 | 0748 2113 3603 5268 6381 7785 9245 |
| 0328 2208 4080 5695 7307 8538 9942 | 0844 2178 3613 5294 6621 7866 9286 |
| 0352 2344 4124 5912 7412 8550 9950 | 0924 2183 3968 5443 6626 7867 9475 |
| 0577 2516 4617 5994 7414 8775 9961 | 1109 2351 3992 5458 6734 7894 9492 |
| 0623 2703 4688 6198 7493 8925 9976 | 1209 2457 4027 5506 6751 8007 9768 |
| 0629 2756 4764 6219 7511 8940 | 1271 2532 4284 5523 6813 8397 |
| 0800 2918 4933 6446 7518 9185 | 1285 2625 4389 5563 6820 8437 |
| 0817 2979 4941 6454 7519 9186 | 1287 2627 4473 5641 6869 8474 |
| 1061 3203 5063 6475 7572 9235 | 1366 2732 4539 5832 6890 8515 |
| 1609 3336 5095 6573 7575 9252 | 1508 2790 4543 5928 6940 8572 |

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:26/10/22

| DAY - KUMARAN SERIES Dr No:158 | DAY - VISHNU SERIES Dr No:158 |
|---|---|
| 1st Prize Rs.50000/- 623219 | 1st Prize Rs.50000/- 958172 |
| 2nd Prize Rs.7000/- 47514 | 2nd Prize Rs.7000/- 36835 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05322 16690 24969 28984 33884 | 08501 08586 20915 37024 46092 |
| 50491 53983 75109 81780 91303 | 58322 70433 81602 83431 93777 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0748 1401 2736 2937 3000 4606 5558 | 0496 4585 6575 6709 6720 7010 7402 |
| 7086 8447 8668 | 7730 9169 9528 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0744 1323 1967 2484 4367 5346 6447 | 0391 0928 1804 1924 2245 5041 6275 |
| 6484 8261 8531 | 7969 8214 9013 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0026 1264 2902 4358 6038 7436 9422 | 0150 0941 2390 4352 5767 7512 9372 |
| 0164 1322 3170 4390 6083 7540 9446 | 0195 0976 2414 4353 5780 7670 9388 |
| 0395 1464 3201 4413 6286 7934 9667 | 0264 1120 2556 4402 5939 7695 9486 |
| 0400 1591 3510 4544 6299 7935 9679 | 0378 1153 2625 4404 6399 7996 9607 |
| 0449 1696 3565 4675 6434 8236 9893 | 0442 1176 2970 4434 6462 8022 9628 |
| 0478 1758 3656 4734 6457 8500 9895 | 0524 1230 2985 4438 6618 8204 9697 |
| 0496 1840 3741 4995 6605 8627 9925 | 0585 1438 3016 4493 6679 8216 9710 |
| 0512 2175 3746 5011 6668 8677 9927 | 0606 1441 3247 4836 6827 8221 9740 |
| 0696 2475 3786 5056 6720 8686 9933 | 0679 1527 3291 5031 6980 8245 9963 |
| 0731 2566 3855 5429 6736 8810 9980 | 0712 1693 3551 5243 6981 8547 9966 |
| 0987 2632 3925 5482 6813 9010 | 0852 1717 3610 5334 7029 8584 |
| 0993 2633 3944 5601 6868 9026 | 0869 1811 3652 5374 7048 8636 |
| 0994 2709 4085 5664 6873 9038 | 0887 1944 3744 5711 7337 8694 |
| 1099 2808 4112 5845 6876 9057 | 0923 2251 3767 5727 7453 8770 |
| 1183 2876 4288 6034 7402 9218 | 0935 2321 4278 5755 7481 8918 |

SWARNALAKSHMI LION EMERALD WEDNESDAY
DrawDate on:26/10/22

| DAY - SWARNALAKSHMI SERIES Dr No:158 | DAY - LION SERIES Dr No:17 |
|---|---|
| 1st Prize Rs.50000/- 843613 | 1st Prize Rs.50000/- 218940 |
| 2nd Prize Rs.7000/- 54601 | 2nd Prize Rs.7000/- 31371 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19435 21334 32506 43206 54128 | 18576 29617 31714 42960 53160 |
| 54977 65816 76721 87638 98540 | 64342 64829 75263 86319 97927 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0067 2862 3425 3836 4831 6202 8901 | 0608 2352 3348 4308 5224 5230 5818 |
| 8945 9225 9580 | 9313 9377 9689 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0835 1038 1105 1338 4459 4483 7120 | 1882 1738 2470 3388 3661 4122 4673 |
| 7256 7754 9081 | 5576 5781 9789 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0124 1898 3671 5057 5922 7328 8906 | 0039 2001 3025 4948 6301 7379 9342 |
| 0135 2097 3722 5076 6089 7383 8959 | 0645 2034 3108 5082 6445 7481 9394 |
| 0289 2334 3749 5126 6125 7400 8991 | 0670 2070 3268 5131 6454 7552 9490 |
| 0427 2535 3869 5089 6183 7616 9131 | 0688 2106 3392 5144 6492 7764 9512 |
| 0432 2536 3932 5115 6287 7752 9150 | 0736 2169 3458 5313 6609 7849 9614 |
| 0440 2620 3948 5132 6568 7783 9174 | 0865 2224 3606 5365 6685 8016 9696 |
| 0462 2638 4181 5247 6587 7804 9229 | 0937 2243 3671 5381 6712 8043 9766 |
| 0657 2712 4231 5313 6635 7991 9290 | 1149 2268 4220 5457 6727 8061 9819 |
| 0790 2847 4288 5315 6852 8469 9390 | 1193 2295 4500 5480 6744 8177 9839 |
| 0912 2859 4289 5316 6888 8509 9440 | 1616 2397 4505 5572 6782 8279 9944 |
| 1030 2948 4572 5338 6899 8539 | 1697 2491 4517 5898 6816 9058 |
| 1115 3118 4574 5580 6991 8645 | 1729 2691 4521 5954 6878 9068 |
| 1616 3394 4718 5712 7140 8737 | 1742 2703 4630 6003 6886 9105 |
| 1664 3514 4802 5761 7148 8751 | 1904 2708 4721 6006 6971 9300 |
| 1832 3516 5044 5905 7293 8899 | 1995 2958 4806 6192 7372 9314 |

# కాన్పు చేశారు..కాటన్ మరిచారు

## బాధిత మహిళకు రాయవెల్లూరు సిఎంసి రూ. 15 లక్షలు చెల్లించాలంటూ తీర్పు



జింకారెడ్డి శేఖర్

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 26 ప్రభాతవార్త:** ఓ వైద్యుడి నిర్లక్ష్యంపై బుధవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కారాల కమీషన్ ప్రెసిడెంట్ జింకారెడ్డి శేఖర్ సంచలన తీర్పునిచ్చారు. ఓరోగిపై నిర్లక్ష్యంగా వ్యవ హరించారని పేర్కొంటూ...ఈ నేపధ్యంలో బాధిత మహిళకు రూ. 15 లక్షల రూపాయల నష్టపరి హారం చెల్లించాలంటూ తమిళనాడు రాష్ట్రంలోని రాయవేలూరులోని క్రిస్టియన్ మెడికల్‌కాలేజ్ (సీఎంసీ) యాజమాన్యాన్ని ఆదేశించారు. వివరా ల్లోకి వెలితే జిల్లాలోని ఏఎస్‌పేటకు చెందిన ఫాతీమ్ భార్య షేక్‌రశీలభాను కాన్పుకోసం సిఎంసిలో అడ్మిట్ అయింది.

ఆడబిడ్డను ప్రస వించిన రసీలను 2015 డిసెంబరు 3న హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేశారు. అయితే ఇంటికి వెళ్లిన తర్వాత ఆమెకు కడుపునొప్పి రావడం ఆ నొప్పి తీవ్రం కావడం జరిగింది. సుమారు రెండేళ్ళపాటు రసీల హైదరాబాద్, విజయవాడ, రాయవేలూరు తదితర ప్రాంతాల్లోని తొమ్మిది ఆసుపత్రులు తిరిగి చికిత్స పొందినా ఫలితం లేకుండా పోయింది. చివరకు 2017 జూన్ 17న నెల్లూరులోని కిమ్స్ (బొల్లినేని) ఆసుపత్రిలో చేరగా అక్కడి వైద్యులు పరీక్షించి రశీలభాను కడుపులో 18-17 సెంటీమీ టర్ల పరిమాణంగల దూది (కాటన్) ఉందని నిర్ధా రణ అయింది. కిమ్స్ వైద్యులు శస్త్రచికిత్స చేసి ఆమె కడుపులోని కాటన్‌ను తొలగించారు. తనకు జరిగిన ఈ అన్యాయంపై రశీలభాను 2017 నవం బరు 30న వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించారు.

**కనువిప్పు కలిగేలా తీర్పు**

కేసు విచారణలో భాగంగా ఓ అడ్వకేట్ కమీషన్‌ను నియమించడం..అడ్వకేట్ కమీషన్ కిమ్స్ వైద్యులైన డాక్టర్ వంశీకృష్ణను విచారించడం జరిగింది. రశీలభాను కడుపులో దూది వున్న విషయం వాస్తవమేనని పేర్కొన్న ఆయన తాను శస్త్రచికిత్స చేసి దాన్ని తొలగించినట్లు పేర్కొన్నారు. దీనితోపాటు రశీలభాను కాన్పుకు సంబంధించి సీఎంసీ స్పాంజ్ అకౌంట్‌రికార్డును వినియోగదారుల కమీషన్ పరిగణలోకి తీసుకుంది. శస్త్రచికిత్సకు 6 కాటన్ స్పాంజ్‌లు వినియోగించినట్లు స్పాంజ్ అకౌంట్ రికార్డులో నమోదైంది. అందులో ఒక కాటన్ స్పాంజ్‌ను రశీలభాను కడుపులో వదిలేసి కుట్లు వేశారు.

రికార్డులో నమోదుచేసిన 6 సంఖ్యను కొట్టివేసి 5గా చేతితో వ్రాయడం కమీషన్ గుర్తించింది. వాదప్రతివాదాలు విన్న తర్వాత వివిధ ఆసు పత్రులలో పొందిన చికిత్సకు.. శారీరక.. మానసిక వేదనకు గురైన రశీలభానుకు రూ. 15 లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాలని నెల్లూరు వినియోగదారుల కమీషన్ ప్రెసిడెంట్ జింకారెడ్డి శేఖర్ తీర్పునివ్వడం గమనార్హం. 45 రోజుల్లో ఈ పరిహారం చెల్లించక పోతే తీర్పు వెలువడ్డ రోజు నుండి 9 శాతం వడ్డీతో మొత్తాన్ని చెల్లించాలని ఆయన ఆదేశించారు.



# శ్రీవారి ఆలయంలో నవంబరు 1న పుష్పయాగం

**తిరుమల,అక్టోబరు 26 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి నవంబర్ 1వ తేదీ మంగళవారం మధ్యాహ్నం ఆగమోక్తంగా పుష్ప యాగం నిర్వహించనున్నారు. ప్రతి ఏటా వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత వచ్చే శ్రవణా నక్షత్రాన దేవదేవుడు గోవిందునికి పుష్పయాగం జరిపించడం పరిపాటి.

ఈ ఏడాది కూడా ఇటీవలే సాలకట్ల బ్రహ్మో త్సవాలు ముగిశాయి. ఈ నేపధ్యంలో నవంబర్ 1న శ్రీనివాసుడి జన్మనక్షత్రం శ్రవణానక్షత్రం వస్తుం డటంతో ఆ రోజు శాస్త్రోక్తంగా పుష్పయాగం జరుగుతుంది. ఆ రోజు ఉదయం శ్రీవారి ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణమండపానికి వేంచేపుచేసి స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. అక్కడ పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర ద్రవ్యా లతో విశేషంగా అభిషేకం చేస్తారు. అదేరోజు మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు వివిధ రకాల పుష్పాలు,పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు.

### ధ్యానారామంలో నెలరోజులు

# రుద్రాభిషేకాలు



**తిరుమల, అక్టోబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసం సందర్భంగా ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఆవరణలోని ధ్యానారామంలో రుద్రాభిషేకం మొదలుపెట్టారు. తొలిరోజు బుధ వారం ఉదయం ఈ రుద్రాభిషేకం వేడుకగా జరిగింది. ఉమామహేశ్వరస్వామివారికి, బృహ దీశ్వరస్వామివారికి పంచామృత అభిషేకం, రుద్రా భిషేకం నిర్వహించారు. కార్తీకమాసం ముగిసేవరకు ప్రతిరోజూ ఉదయం 6గంటల నుంచి 7గంటల వరకు జరిగే రుద్రాభిషేకాన్ని ఎస్వీబిసి ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. శివలింగానికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి తదితరపదకొండు ద్రవ్యాలతో పద కొండు సార్లు రుద్రం, నమకచమక మంత్ర సహి తంగా అభిషేకించారు.

# విద్యుత్‌రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు

## రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి పెద్దిరెడ్డి



సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 26 ప్రభాతవార్త:** ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యమని..ఇందులో భాగంగానే ముఖ్య మంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర విద్యుత్‌రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నారని రాష్ట్ర విద్యుత్, అటవీశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపధ్యంలో బుధవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలంలోని నేలటూరు ఏపిజెన్‌కో ధర్మల్‌పవర్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్, పైలాన్, బహిరంగసభావేదికలను ఆయన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, సీఎం ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, ఏపిజెన్‌కో ఎండీ శ్రీధర్, జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబులతో కలిసి పరిశీలించారు. అనంతరం పెద్దిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ధర్మల్‌పవర్‌స్టేషన్ మూడవయూనిట్‌కు స్వర్గీయ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేయగా నేడు ఆయన తనయుడైన వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రారంభిస్తుండడం శుభపరిణా మమన్నారు.

రాష్ట్రంలో అన్నదాతలకు పగటిపూట 9 గంటలపాటు విద్యుత్ అందిస్తున్నా మన్న మంత్రి విద్యుత్‌రంగంలో తమ ప్రభుత్వం చేపడుతున్న అనేక ప్రాజెక్టల వల్ల ఖర్చుతో మనకు అవసరమైన విద్యుత్‌ను మనమే ఉత్పత్తి చేసుకొనే అవకాశం కలుగుతోందన్నారు. గురువారం ఏపిజెన్‌కో మూడవయూనిట్‌ను.. వచ్చే ఫిబ్రవరిలో విజయవాడ వద్దగల నార్ల తాతారావు ధర్మల్‌పవర్‌స్టేషన్‌లో ఏడవ యూనిట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని..ఈ రెండు యూనిట్ల ఏర్పాటుతో రాష్ట్రంలో విద్యుత్ కొరత పూర్తిగా తగ్గిపోయి ప్రజలకు నిరంతరం విద్యుత్ అందించే వీలు కలుగుతుందన్నారు. కాగా ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నుడా వైస్‌చైర్మన్ బాపిరెడ్డి, ఏపిజెన్‌కో డైరక్టర్ చంద్రశేఖర్‌రాజు, చీఫ్ ఇంజనీర్ నాగరాజు, నెల్లూరు ఆర్‌డిలో మలోలాతోపాటు పలువురు జిల్లాస్థాయి అధికారులు, జెన్‌కో ఇంజనీర్లు పాల్గొన్నారు.

### అల్లూరి జిల్లాలో ధాన్యం కొనుగోలుకు

# 13.50 లక్షలు గోనెసంచులు సేకరణ

## జిల్లా సివిల్ సప్లయిస్ డియం గణేష్‌కుమార్

**రాజవొమ్మంగి, అక్టోబరు 26, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలుకు 13.50 లక్షల గోనెల సంచులను సేకరణ చేస్తున్నట్లు జిల్లా సివిల్ సప్లయిస్ డియం గణేష్‌కుమార్ తెలిపారు. బుధవారం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి రైతు బరోసా కేంద్రంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలులో పాటించవలసిన నిబందనలు, యాప్‌లో అప్‌లోడ్ చేసే పద్దతులుపై రైతు సహాయకులు (వలంటీర్లు), టెక్నికల్ అసిస్టెంట్లకు ఒక రోజు శిక్షణ ఇవ్వడం జరిగింది. అనంతరం డియం గణేష్‌కుమార్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ జిల్లాలో 56 ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 29 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి 172 మంది రైతు సహాయకులు, 56 మంది టెక్నీషియన్లు పనిచేయడం జరుగుతుందన్నారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని తూర్పుగోదావరి, కాకినాడ, కొనసీమ జిల్లాలో గల రైస్‌మిల్లులకు తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం జిసిసి వద్ద ఉన్న 2 లక్షల గోనెసంచులను కొనుగోలు కేంద్రాలకు ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో డియం గణేష్‌కుమార్, రంపచోడవరం ఏయస్‌ఓ శ్రీహరి, డి.యస్.ఓ ఆర్.శివప్రసాద్,జెడ్డంగి సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రవీణ్, వై.అనూష పాల్గొన్నారు.

# 29న తిరుమలలో పెద్దశేష వాహనం



**తిరుమల, అక్టోబరు 26 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై 29వతేదీ శనివారం దేవదేవుడు ఏడుతలల పెద్దశేషునిపై విహరించనున్నాడు. దీపావళి పర్వదినం ముగిసిన నాల్గవరోజు చవితి ఘడియల్లో సాయంత్రం 7గంటలకు శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తి మలయప్పస్వామిపెద్దశేషుని వాహనంగా చేసుకుని ఊరేగనున్నారు. దీపావళి ఆస్థానంవేడుకగా జరుపు కున్న నాల్గవరోజు నాగులచవితి పర్వదినం రావడం, పెద్దశేషునిపై ఆలయ మాఢవీధుల్లో ఊరే గడం ప్రత్యేకత. శ్రీవేంకటేశ్వరస్వామి సహస్రనామా లతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్యపూజ లందుకుంటున్నాడు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరాముడిగా స్వామివారికి అత్యంత సన్ని హితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీవైకుంఠం లోని నిత్యసూర్యులలో ఆద్యుడు.

# అక్షరాలను అమ్ముకునే సంస్కృతికి ఇకనైనా తెరదించండి

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని



**సచివాలయం, అక్టోబరు 26, ప్రభాతవార్త:** అక్షరాలను అమ్ముకునే సంస్కృతికి ఇకనైనా తెరదించాలని ఈనాడు అధినేత రామోజీరావు మానసిక పరిస్థితిపై జాలి వేస్తుందని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని ఘాటుగా స్పందిం చారు. బుధవారం సచివాలయంలో పబ్లిసిటీ సెల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 75 ఏళ్లుగా ఉత్తరాంధ్రలోని ఉద్దాన ప్రాంతాల్లో కిడ్నీ బాధితులు ఉన్నారని అప్పటి నుంచే ఏ ప్రభుత్వాలు చర్యలు తీసుకోలేదని 2019లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మొదటి సారిగా కిడ్నీ బాధితుల కోసం పలాసలో 200 పడ కల వైద్యశాల నిర్మాణానికి రూ.50 కోట్లు కేటాయించి అన్ని సౌకర్యాలతో నిర్మించే కార్యక్రమం చేపట్టామన్నారు. అదే విధంగా ఉద్దాన ప్రాంతాల్లో సురక్షిత తాగునీరు అందించేందుకు రూ.700 కోట్లుతో ప్రాజెక్టును ప్రారంభించి 80 శాతం చేశారని.. ఈ ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే నని తెలిపారు. ఉద్ధానంలోని కిడ్నీ బాధితుల కోసం 17 ల్యాబ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు 67 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలి పారు. ఇదంతా వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరిగినప్పటికీ వీటిపై ప్రభుత్వా నికి కితాబు ఇవ్వకపోగా ఉద్ధానంలో ఏ ఉద్దరిం చారంటూ తప్పుడు కథనాలు రాయించిన రామోజీ రావు ఏం ఆశిస్తున్నారో అర్ధం కావట్లేదన్నారు. టిడిపి అధినేత చంద్రబాబును అధికారంలోకి తేవడమే ధ్యేయంగా అధికార పార్టీపై విమర్శలు చేసి అభాసుపాలుచేయడమే లక్ష్యంగా పనిచేస్తు న్నారన్నారు. గతంలో ఎందుకు ఉద్ధానంలో వైద్య ఆరోగ్య చర్యలు తీసుకోలేకపోయిందో అప్పుడే ప్రశ్నించాల్సి ఉండిపోయి ఇప్పుడు స్పందించడం ఎంతవరకు న్యాయం అన్నారు. ఇదంతా చూస్తుంటే ఉద్ధానంపై ప్రేమ లేదని స్వార్థం కోసమే కథనాలు రాస్తున్నారని విమర్శించారు. ఈ విధంగా వైద్య ఆరోగ్య శాఖను నీరుగార్చే విధంగా పత్రికలు పనిచేయడం సరికాదన్నారు. మీరు ఎన్ని నీతిమాలిన రాతలు రాసినా జనం నమ్మే పరిస్థితి ప్రజలు కోసం పనిచేసే వైఎస్సార్సీ ఉత్తరాంధ్ర ప్రజలు అండగా ఉంటారని తెలిపారు.

### శిఖాకాష్, సరికొండ నరసింహారాజులకు

# కలేకూరి ప్రసాద్ పురస్కారాలు



కలేకూరి స్మారక పురస్కారాలు అందుకుంటున్న శిఖాకాష్,సరికొండ ఇన్‌సెట్‌కలేకూరి ప్రసాద్

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత దళిత,బహుజన, సకలజన సంక్షేమ కవి కలేకూరి ప్రసాద్ స్మారక పురస్కారాలు ఈ ఏడాది నేటితరం అభ్యుదయ కవులుశిఖాకాష్(నూజివీడు), సరికొండ నరసింహారాజు (జగ్గయ్యపేట) లభిం చాయి. తెలుగు సాహిత్యంలో ఈ తరం మహా కవిగా గుర్తింపు పొందిన రచయిత కలేకూరి ప్రసాద్. విప్లవ కవితోద్యమంతో ఆరంభమైన ఆ సాహిత్య ప్రయాణం దళిత.బహుజకవితా సౌధాల నిర్మాణం వరకు సాగింది.కారంచేడు ఉద్యమం సమయంలో తన కలం ద్వారా,ఉద్యమాల ద్వారా స్పందించిన కవి కలేకూరి.ఆయన కంచికచర్లలో దళిత కూలీ కోటేశును అప్పటి భూస్వాములు సజీవ దహనం సంఘటనతో ప్రేరిపితులయ్యారు. కళాశాల విద్యను అభ్యసిస్తునే ఆంగ్లపై మంచి పట్టుసాధించారు.కారంచేడు తదితర దళిత ఉద్యమాల ప్రభావం ఆయనపై ఉంది. నిర్భయంగా కవిత్వం రాసే కలేకూరి కవితలు అత్యంత జాగృ తాన్ని కలిగించాయి.ఆయన రాసిన" కర్మభూమిలో పూసిన ఓ పువ్వా". భూమికి పచ్చని రంసేనట్లు పాటలు సినిమాల్లోను వచ్చి మంచి గుర్తింపు పొందాయి.దిక్కార కవిత్వంలో దిట్టగా పేరొందిన కలేకూరి మంచి అనువాదకుడు. పలు పత్రికల్లో ఆయన సబ్ ఎడిటర్‌గా, అనువాదకునిగా పని చేసారు. వరంగల్‌లో అభ్యుదయ, విప్లవ, దళిత, బహుజన సాహిత్యంపై ఒక సెమినార్‌కు వెళ్లిన ప్రసాద్ ఆర్‌ఈసీ భవనాలపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా ఆరోగ్యపరంగా దెబ్బతిన్నారు. అనంతర కాలంలో ఆయన మిత్రుల దగ్గర ఆశ్రయం తీసుకుంటూ అనారోగ్యంతో మరణిం చారు. 2013 అక్టోబరులో 25న మరణించిన కలేకూరి 60వ జయంతిని విజయవాడ ప్రెస్ క్లబ్బులో బహుజన రచయితల వేదిక(బరవే), దళిత చైతన్య స్రవంతి, సామాజిక న్యాయ పోరాట సమితి, ఎపి మేథావుల ఫోరం(ఎన్‌సిసి) విభాగం, క్రైస్తవ సాహిత్య అకాడమీ. సంయుక్త నిర్వహిం చాయి. బహుజన రచయిత తంగిరాల సోని అధ్యక్ష తన జరిగిన ఈ సభలో అభ్యుదయ కవులు శిఖాకాష్(నూజివీడు), సరికొండ నరసింహారాజులకు కలేకూరి స్మారక పురస్కారాలు లభించాయి.పలువు ప్రముఖ బహుజన,దళిత, అభ్యుదయ కవులు, విశ్లేషకులు గుంటూరు లక్ష్మీనర్సయ్య,అనిత్ డ్యానీ, మట్టాప్రభాత్ వారికి కలేకూరి స్మారక అవార్డులు అందజేసారు.కలేకూరి స్మారక అవార్డు గ్రహీతలపై ఏపీ మేథావులఫోరం అధ్యక్షుడు జి. విజయ కుమార్,సంక్షిప్త సాహిత్య విశ్లేషణ చేసారు.

# ఎఎన్‌యును వరించిన టైమ్స్ అంతర్జాతీయ ర్యాంకు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు26, ప్రభాతవార్త:** వర్సిటీకి మరోక అంతర్జాతీయర్యాంకు వచ్చింది. లండన్‌కు చెందిన ప్రముఖ టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్‌సంస్థ ప్రపంచ స్థాయిలో విశ్వవిద్యాలయాలకు నిర్వహిం చిన సర్వేల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మెరిసింది. టైమ్స్ సంస్థ ప్రకటించిన ర్యాంకుల్లో సబ్జెక్ట్ కేటగిరిలో సత్తాచాటింది. ఇంజనీరింగ్ విభాగంలో అంతర్జాతీయ స్థాయిలో 801-1000వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 37వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు పొందింది. ఫిజికల్ సైన్సెస్‌లో అంతర్జా తీయ స్థాయిలో 1001ప్లస్ వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 40, రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు సాధించి తన దిశను మరొకసారి విశ్వవ్యాప్తం చేసుకుంది. ఈ

**సమష్టికృషితోనే ర్యాంకులు: వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్**

సందర్భంగా వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దినదినాభివృద్ధి చెందుతూ మరోమారు అంతర్జా తీయ స్థాయిలో మెరవడం గొప్పవిషయమన్నారు.ఉన్నత స్థాయి విలువలతో కూడిన విద్య, పరిశోధనల ద్వారా ఇటువంటి విజయాలు సాధ్యమౌ తాయనిఅన్నారు. రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ మాట్లాడుతూ వర్సిటీ కీర్తిప్రతిష్టలు పెరిగాయని, రానున్నరోజుల్లో విశ్వ విద్యాలయం మరిన్ని విశిష్ట ర్యాంకులు పొందాలని, అందుకు తగిన విషయం ప్రతీ ఒక్కరు రెట్టించిన ఉత్సాహంతో విధులు నిర్వహించాలని సూచించారు.

# వడ్డమానులో ఆక్రమణలపై రాజకీయ లొల్లి

### చెరువు ఆక్రమణలు తొలగించాలని నోటీసులు

### తీవ్ర మనోవేదనకు గురై నిరుపేద గుండెపోటుతో మృతి

### కొండ పోరంబోకు ఆక్రమణల జోలికి వెళ్లని అధికారులు

### అధికారులపై స్థానిక అధికార పార్టీ నేతల ఒత్తిడి!



చెరువు భూమిలో జొన్నకటి నాగేశ్వరరావు నిర్మించుకున్న ఇల్లు

**తుళ్లూరు, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తుళ్లూరు మండల పరిధిలోని వడ్డమాను గ్రామంలో ఆక్రమ ణలపై తీవ్ర దుమారం రేగుతుంది. వడ్డమాను గ్రామ పరిధిలోని 123 సర్వే నంబరులో చెరువు భూములు ఉన్నాయి. 176 సర్వే నంబరులో కొండ పోరంబోకు భూములు ఉన్నాయి. అయితే గత టీడీపీ ప్రభుత్వంలో పేదలు చెరువు, కొండపోరం బోకు భూములను 120 కుటుంబాలు ఆపుకుని ఇళ్లు నిర్మించుకున్నారు. అప్పట్లో అధికారులు తూతూమంత్రంగా హడావుడి చేశారే గానీ ఆక్ర మణలు తొలగించలేదు. అయితే వైఎస్సార్ సిపి ప్రభుత్వం వచ్చాక ఆక్రమణలు తొలగించి ప్రభుత్వం వాటిని స్వాధీన పరుచుకుంటుందేమో అనుకున్నారు.

కానీ అధికార పార్టీ నేతలు కేవలం చెరువు భూములలో జరిగిన ఆక్రమణలు మాత్రమే తొలగించాలని అధికారులపై ఒత్తిడి చేస్తున్నారు. గ్రామంలో ఇళ్లు ఉన్నవారుకూడా కొండ పోరంబోకు భూములను అక్రమించుకున్నారు. అక్టోబరు 18వ తేదీన రెవెన్యూ, పంచాయతీ అధికారులు ఉమ్మడిగా చెరువు భూములను అక్రమించుకున్న వారికి నోటీసులు ఇచ్చారు.

**అధికారుల నోటీసులు.. గుండెపోటుతో నిరుపేద మృతి**

అధికారులు అక్రమణలు తొలగించాలని సంబం ధిత వ్యక్తులకు నోటీసులు ఇచ్చారు. జొన్నకూటి నాగేశ్వరరావు అనే పేద రైతుకు కూడా అక్టోబర్ 18వ తేదీన నోటీసులు ఇచ్చారు. అప్పు చేసి సదరు స్థలంలో ఇళ్లు నిర్మించుకున్నామని.. ఇప్పుడు ఒక్క సారిగా ఖాళీచేసి వెళ్లిపోమంటే ఎక్కడకు వెళ్లాలని.. మరోచోట ప్రత్యామ్నాయంగా చూపించాలని అధికా రులను నాగేశ్వరరావు కోరారు. ఖాళీ చేయకపోతే ఇళ్లను కూల్చేస్తామని హెచ్చరించడంతో జొన్నకూటి నాగేశ్వరరావు మనో వేదనకు గురయ్యాడని ఆయన కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇంటిపై ఉన్న కప్పును తొలగిస్తూ జొన్నకూటి నాగేశ్వరరావు ఒక్కసారిగా గుండెపోటు వచ్చి కుప్పకూలిపోయి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

**అధికార పార్టీనేతల మధ్య కుమ్ములాటే కారణం**

గతంలో ఎవరైతే సదరు చెరువు స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోమని చెప్పారో.. వారే ఇప్పుడు అధికా రులపై ఒత్తిడి తెచ్చి అక్రమణలు తొలగించాలని పట్టుబట్టినట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనికి కారణం గ్రామంలోని అధికారపార్టీ నేతల మధ్య ఉన్న ఆదిపత్యపోరే అని తెలుస్తుంది. ఏదేమైనా అధికారులు కొండపోరంబోకు భూములు వదిలేసి చెరువు భూముల్లో ఉన్న పేదలను మాత్రమే ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. గ్రామంలోని అధికార పార్టీ నేతల మధ్య ఉన్న వర్గపోరు పేదలకు గూడు లేకుండా చేస్తుందని గ్రామంలో చర్చనీయాశంగా మారింది. దీనిపై రెవెన్యూ, పంచాయతీ అధికారు లను వివరణ కోరగా పొంతనలేని సమాధానం చెబుతున్నారు.

# మా బిడ్డకు బెయిల్ వచ్చేందుకు సహకరించండి

## కోడికత్తి శ్రీను కుటుంబ సభ్యులు

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్మోహనరెడ్డిని ఆయనపై విశాఖ విమానా శ్రయంలో కోడి కత్తితో హత్యాయత్నం చేసిన శ్రీను కుటుంబ సభ్యులు బుధవారం కలుసుకున్నారు. స్పందన కార్యక్రమంలోభాగంగా సిఎం జగన్ కార్యా లయంలో వినతి పత్రాన్ని అందజేసారు.నాలుగేళ్ల కితం సార్వత్రిక ఎన్నికలకు ముందు విశాఖ విమా నాశ్రయంలో అప్పటి విపక్షనేత,ఇప్పటి సిఎం జగన్‌పై ఒక యువకుడు కోడి కత్తితో దాడి చేసారు. దీంతో ఆయన గాయపడ్డారు.ఈ ఘటనలో శ్రీనును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి శ్రీను ఈ కేసులో నాలుగేళ్లుగా రిమాండ్ ఖైదీగా ఉన్నారు.పలు పర్యాయాలు న్యాయస్థానం శ్రీను బెయిల్ పిటిషన్ తిరస్కరించింది.ఈ నేపథ్యంలో హత్నాయత్నం కేసులో నిందితునిగా ఉన్న శ్రీను కుటుంబం బుధవారం ఉదయం సిఎం జగన్ కార్యాలయానికి న్యాయవాది సలీమ్‌తో కలసి వచ్చారు.శ్రీను తల్లి సావిత్రి,తండ్రి సోదరుడు సుబ్బరాజులనే తనను కలుసుకునేందుకు సిఎం జగన్ అనుమతిని కోరారు. మొదటఆయన అందుకు అనుమతినిచ్చినట్లు కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. న్యాయస్థానం పరిధిలోని ఈ కేసు విషయంలో సిఎం జగన్‌ను కలుసుకునేందుకు సిఎంవో అధికారులు అనుమతిని నిరాకరించినట్లు సమా చారం. సిఎం జగన్‌ను నేరుగా కలిసే అవకాశం లేకపోవడంతో శ్రీను కుటుంబ సభ్యులు అతని బెయిల్ లభించేందుకు వీలుగా నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసి)ని ఇవ్వాలని సిఎం జగన్‌కు విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాన్ని ఆయన కార్యాలయంలోని ఫిర్యాదుల విభాగంలో అందజేసారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ

నెం.440/2022-23/ఎ.టి.ఓ., ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 20.10.2022

పనిపేరు:పార్వతీపురం మన్యం జిల్లాలో గల సాలూరు మండలంలో కందులపాదం పంచాయతీలో తీనసమంతవలస గ్రామానికి ఇంటింటికి కుళాయి పనులు కొరకు. అంచనా విలువ: రూ.17.00 లక్షలు. టెండరు డాక్యుమెంట్ లభించు తేదీ: 27.10.2022, ఉ.11 గం. నుండి. వివరాలు: www.apeprocurement.gov.in ఫోన్: 9100120759.

సం/-.కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స మరియు పారిశుద్ధ్యం, పార్వతీపురం.


DIPR.No.6456/CL/Advt/1/1/2022-23 తేదీ: 26.10.2022

వార్త

నిరంతరం ఎదుటివారి మెప్పుకోసం తాపత్రయపడేవాడు తన సహజగుణాలు, మనశ్శాంతి కోల్పోతాడు.
-శామ్యూల్ జాన్సన్

# ప్రశ్నార్థకంగా ఇంజినీరింగ్ విద్య!

కాలంతోపాటు మానవ అవసరాలు కూడా మారిపోతున్నాయి. మారిన కాలానుగుణంగా సమాజం కూడా మార్పు చెందాలి. విద్య విషయంలో గత శతాబ్దకాలంలో ఎన్నో మార్పులు, చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. అంతకుముందు ఎన్నడూలేని విధంగా మూడు దశాబ్దాల క్రితం ఒక్కసారిగా ఇంజినీరింగ్ విద్యకు అత్యంత ప్రాధాన్యత లభించింది. అంతకుముందు ఇంజినీరింగ్ విద్య అనేది అత్యంత పరిమితంగా ఉండేది. కేవలం అతికొద్ది కాలేజీలే ఉండేవి. కానీ ఆ తర్వాత కంప్యూటర్, సాఫ్ట్‌వేర్ ప్రవేశంతో ఇతర దేశాలతోపాటు భారతదేశంలో కూడా ఇంజినీరింగ్ విద్యకు ఎక్కడలేని ప్రాధాన్యత లభించింది. ఇంజినీరింగ్ చదువుపై ఉన్నతవర్గాల్లోనే కాదు సామాన్యులకు సైతం ఆసక్తి పెరిగిపోయింది. ఇంజినీరింగ్ చదవగానే అమెరికా లాంటి విదేశాల్లో ఉద్యోగం, డాలర్లలో జీతం, ఇక దేశంలో కూడా పెద్దపెద్ద మహానగరాల్లో అనేక సంస్థల్లో అత్యున్నత జీతం, హోదాలభిస్తుండడంతో ఇంజినీరింగ్ విద్య అభ్యాసనం పట్ల విపరీతంగా మోజు పెరిగిపోయింది. దేశవ్యాప్తంగా పుట్టగొడుగుల్లా కాలేజీలు పుట్టుకువచ్చాయి. 1947లో భారత్‌లో 44 ఇంజినీరింగ్ కాలేజీలు ఉంటే అందులో కేవలం మూడువేల రెండు వందల సీట్లుమాత్రమే ఉండేవి. ఇప్పుడు దాదాపు మూడు వేల ఐదువందల కాలేజీలకుపైగా పెరిగిపోయాయి. సీట్ల సంఖ్య దాదాపు పదిహేడున్నర లక్షలు దాటిపోయాయి. అయినా డిమాండ్ మొన్నటివరకు విపరీతంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులతో సాఫ్ట్‌వేర్ రంగానికి కొంత ప్రాముఖ్యత తగ్గడంతో ఇప్పుడు ఇంజినీరింగ్ విద్య పట్ల మోజు తగ్గింది. కేవలం ఇంజినీరింగ్ డిగ్రీ సంపాదించినంత మాత్రాన ప్రతిష్టాకరమైన సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగం సాధించడం అంత సులభం కాదనే విషయాన్ని విద్యార్థులు గ్రహిస్తున్నారు. అందుకే యేడాది యేడాదికి ఇంజినీరింగ్‌లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్నది. ఈ విద్యాసంవత్సరంలో తెలంగాణలో దాదాపు పదిహేనువేల సీట్లు ఖాళీగా మిగిలిపోయాయి. మరొకపక్క ఇప్పటికే మరెన్నో కాలేజీలు మూతపడ్డాయి. నిన్న ఎంసెట్ కౌన్సిలింగ్ చివరిదశ సీట్లకేటాయింపు కార్యక్రమం ముగిసిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 177 కాలేజీల్లో 79వేల 346 ఇంజినీరింగ్ సీట్లలో 63వేల900 మంది అభ్యర్థులకు మాత్రమే సీట్లు కేటాయించగలిగారు. మిగిలిన సీట్లభర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కొన్ని కాలేజీల్లో మాత్రం ఇంజినీరింగ్ సీట్లకు ఇంకా డిమాండ్ ఉంది. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్న ఆ కాలేజీల్లో సీటు కోసం పోటీపడుతూనే ఉన్నారు. లక్షలాది రూపాయలు చెల్లిస్తున్నారు. ప్రభుత్వపరంగా కూడా ఈసారి ఇంజినీరింగ్ విద్యకు ఫీజులు భారీగా పెంచారు. దేశవ్యాప్తంగా పరిస్థితి ఇందుకు విరుద్ధంగా లేదు. అధికశాతం కాలేజీల్లో నాణ్యతా ప్రమాణాలు అంతకంతకు దిగజారిపోతున్నాయనే ఆందోళనలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా ఉత్తీర్ణులు అవుతున్న తొంభైశాతం మంది గ్రాడ్యుయేట్లలో సాఫ్ట్‌వేర్ పరిశ్రమల్లో పనిచేసే నైపుణ్యం అంతగా లేదనే ఆయా కంపెనీలు అభిప్రాయపడుతున్నాయి. అందుకు అవసరం మేరకు సిబ్బంది, ఉన్నసిబ్బందిలో కూడా చాలా మందికి బోధనా సామర్థ్యం లేకపోవడం కారణాలుగా చెప్తున్నారు. అఖిల భారత సాంకేతిక విద్యామండలిలో నిబంధనల ప్రకారం ఎంతమంది విద్యార్థులకుఎంతమంది అధ్యాపకులు ఉండాలి? ఉన్న ఇంజినీరింగ్ సీట్ల ప్రకారం లెక్కచూస్తే లక్షకుపైగా అర్హులైన అధ్యాపకులు అవసరం. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. ఇంకొకపక్క కనీస వసతులు, లైబ్రరీ, వర్క్‌షాప్ లాంటి మౌలిక సౌకర్యాలు లేని కాలేజీలు కూడా ఎన్నోఉన్నాయి. దీనికితోడు కంప్యూటర్, సాఫ్ట్‌వేర్ పరిశ్రమల్లో నిత్యం కొత్తకొత్త మార్పులు చోటు చేసుకుంటున్నాయి. యేడాదియేడాదికి అవసరాలు మారిపోతున్నాయి. దానికి అనుగుణంగా ఆ అవసరాలను తీర్చే విధంగా విద్యాబోధనలో మార్పులు చేయాలి. అది కొన్ని యాజమాన్యాలకు తలకుమించిన భారంగా తయారవుతున్నది. అందుకు తగిన అధ్యాపకులు దొరకడం కూడా కష్టతరమే. ఫలితంగా ఇంజినీరింగ్ విద్య అభ్యసించిన అధికశాతం విద్యార్థులకు అదొక డిగ్రీ లాగానే ఉపయోగపడుతున్నది. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్, సరైన ఉపాధి కల్పించలేకపోతున్నది. కేవలం ఐదు, పది శాతం మాత్రమే ప్రైవేట్ కంపెనీల్లో అత్యున్నతమైన జీతభత్యాలతో చేరిఉపాధి పొందుతుంటే మిగిలిన తొంభైశాతంపైగా ఇంజినీరింగ్ విద్యార్థులు ఏళ్లతరబడి ఉద్యోగాల వేటలో కాలం గడుపుతున్నారు. దొరికిన చిన్నచిన్న ఉద్యోగాలతో జీవనం గడుపుతున్నారు. ఏ ఉద్యోగం లభించక నిరాశతో కుమిలిపోతున్న ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్ లక్షల సంఖ్యలో ఉన్నారు. కళాశాలలో ప్రమాణాల పతనంవల్ల అంతిమంగా విద్యార్థుల జీవితాలు అంధకారం అవుతున్నాయి. ఇతర విద్యాసంస్థలతోపాటు ఇంజినీరింగ్ కాలేజీలు కూడా వ్యాపారంగా రూపాంతరం చెందాయి. ఆశ్రితపక్షపాతం, అవినీతి, కుల, మత ప్రాతిపదికలు చోటు చేసుకోవడంతో చదువుల నాణ్యతకు శాపంలా మారింది. ఉన్నత విద్యలో ప్రధానంగా ఇంజినీరింగ్ విభాగాన్ని దళారులకు విడిచి పెట్టకుండా ప్రభుత్వమే నాణ్యతను కాపాడేందుకు నడుం కట్టాలి. నిధుల కొరత లేకుండా చూడాలి. ఇంజినీరింగ్ డిగ్రీ చేతికి వస్తే చాలు తమ పిల్లలు అత్యంత సుఖవం తమైన జీవితాన్ని గడుపుతారనే భ్రమను తల్లిదండ్రులు విడనాడాలి. విద్యను ఒక వ్యాపారంగా భావించే కోచింగ్ కేంద్రాలు, ఇంజినీరింగ్ కాలేజీలు యువతను మాయలో ముంచెత్తి వారి జీవితాలతో ఆటలాడుకోవడం ఏమాత్రం



అధికారయుతమైన సెన్సార్‌షిప్ ద్వారా పుస్తకాలను నిషేధించడం అవివేకం. అహేతుకం. ప్రజలు ఏం చదవాలో, ఏం చదవకూడదో నిర్ణయించే అధికారం ప్రభుత్వానికి ఉండడం ప్రమాదకరం.

నెహ్రూ



దారిద్ర్య విమోచనానికి దివ్యమంత్రాలు దీర్ఘదృష్టి, స్పష్టమైన లక్ష్యం, కఠోరపరిశ్రమ, వజ్రసంకల్పం, చక్కని క్రమశిక్షణ.

ఇందిరాగాంధీ

## ప్రజావాక్కు



### ధాన్యం ఆరబోతతో ప్రమాదాలు

పంటలో తేమను తగ్గించుకొనేందుకు రైతులు రహదారుల ఇరుపక్కల ధాన్యం ఆరబెట్టడంవల్ల చాలామంది వాహనచోదకులు ప్రమాదాలబారిన పడుతున్నారు. అప్పుడప్పుడు వర్షాలు కూడా కురుస్తుండడం వల్ల పొలాల వద్ద ఆరబెట్టుకునేందుకు తగిన సదుపాయాలు లేక రహదారులపైనే ఆరబెడుతున్నారు. నవంబర్, డిసెంబర్‌లువస్తున్నాయంటే ధాన్యం చేతికొచ్చే సమయం. ధాన్యాన్నికల్లాల్లో ఆరబెట్టే ఆనవాయితీగతంలో ఉండేది. ప్రస్తుతం రోడ్డుమీదనే ఆరబోస్తున్నారు. రోడ్డుకు సగానికిపైగా ధాన్యం పోసి చుట్టూ రాళ్లుపెడుతున్నారు. దీంతోరోడ్డపై వెళ్లే వాహనదార్లకు ప్రమాదం పొంచి ఉంది. ఈ విధానాన్ని ఆర్ అండ్‌బి అధికారులు పట్టించుకోవడం లేదు. రద్దీ లేని రోడ్లపై పెద్దగా ఇబ్బందులు లేకపోయినా రద్దీఉన్నరోడ్లపై ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రభుత్వ అధికారులు వాహనదారుల రక్షణ కొరకు తగిన చర్యలు తీసుకోవాలి.

-పిన్నింటి బాలాజీరావు, హన్మకొండ

### మునుగోడుకు ఎందుకింత పోరాటం

తెలంగాణలో మునుగోడు శాసనభకు జరిగే ఉప ఎన్నిక అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పోరు రసవత్తరంగా మారింది. ప్రభుత్వ యంత్రాంగం అంతా అక్కడే మకాంవేసి గెలుపుకోసం సర్వశక్తులూ ఒడ్డుతున్నది. మంత్రులు అధికారులు రాక సచివాలయం బోసిపోతోంది. ఈ ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థి విజయం సాధించినా అధికార పార్టీకి పోయేదిలేదు. ప్రతిపక్షాలకు ఒరిగిందీ లేదు. ఏడాది పాటు శాసనసభ్యత్వం కోసం ఇంత రాద్ధాంతం అవసరమా? అని మేధావులు తలలు పట్టుకుంటున్నారు. యూనిట్‌పరీక్షకే ఇంత హంగామా చేస్తుంటే పోలింగ్ రోజు ఎలాంటి విపత్కర పరిస్థితులు చవిచూడవలసి వస్తోందోనని ఓటర్లు ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల కమిషన్ ప్రశాంతంగా అధికశాతం పోలింగ్ జరిగేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### స్పీకర్ పరిధి దాటుతున్నారు?

రాష్ట్రఅసెంబ్లీ స్పీకర్ పదవిరాజ్యాంగబద్ధమైనది. ఆ పదవిలో ఉన్నవారికి కొన్ని పరిధులు ఉన్నాయి. ఇప్పటికే రాష్ట్ర హైకోర్టు రాష్ట్ర రాజధాని అమరావతేనని విస్పష్ట తీర్పు ఇవ్వగా, స్పీకర్ న్యాయమూర్తులను వాస్తవిక దృష్టితో ఆలోచించి విశాఖను రాజధానిగా సమర్థించుకుని పత్రికా ప్రకటనలు చేయడం విడ్డూరంగాఉంది. అసెంబ్లీ స్పీకర్ న్యాయమూర్తులకు సలహాఇవ్వడం వ్యవస్థలను కించపరచడమే!

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వృద్ధుల వెతలు

సీనియర్ సిటిజన్లకు నేడు సంక్షేమచర్యలు, రాయితీలు మృగ్యమైపోతున్నాయి. ఆస్పత్రులలో వీరికి ప్రత్యేకపడకలు, క్యూలైన్లు ఏర్పాటు చేయాలని వృద్ధపౌరుల ఆలనాపాలన చట్టం నిర్దేశిస్తోంది. కానీ, ఎక్కడా ఇది అమలవుతున్న దాఖలాలు లేవు. వైద్యం కోసం ఏ ఆస్పత్రికెళ్లినా ఇప్పుడు వీళ్లు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. దీంతో వృద్ధ రోగులు ముఖ్యంగా దీర్ఘవ్యాధిగ్రస్తులు నానా ఇక్కట్లు పడుతున్నారు. వయసురీత్యా వీరికి ప్రత్యేక విభాగాలు, కౌంటర్లు ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం. అలాగే బ్యాంకులు, పోస్టాఫీసులు, ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా వృద్ధులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వెసులుబాటు కల్పించాలి. ఆ దిశగా పాలకులు చర్యలు చేపట్టాలి. అలాగే రద్దైన వృద్ధుల రైళ్ల రాయితీని వెంటనే పునరుద్ధరించి వారికి ఆర్థిక చేయూత కల్పించాలి.

-పి.వి. ప్రసాద్, విజయవాడ

### భూముల ధరతో రాజధాని నిర్ణయం

అమరావతి రాజధాని అని కొందరు, కర్నూలు, విశాఖపట్నం అని మరికొందరు ఎవరిష్టమొచ్చినట్లు వారు అంటున్నారు. పదవుల్లో ఉన్న పెద్దలు కొందరు ఆస్తులు కొన్నారు. వాటి ధర పెరగాలంటే విశాఖపట్నంరాజధానిగా ప్రకటించాలి. అమరావతి రాజధాని అయితే భూమిధరలు పెరుగుతాయని పెట్టుబడిదారులు, రాజకీయనాయకులు భూములు కొన్నారు. అయితే వారి ఆశలు అడియాశలైనాయి. రెంటికిచెడ్డ రేవడిలా తయారైంది విషయం. విశాఖపట్నం రాజధాని అని ఎవ్వరూఊహించలేదు. ఎందుకంటే విశాఖపట్నం అభివృద్ధిచెందిన నగరంకాదు. చూడడానికి భవనాలు, రోడ్లు, ట్రాఫిక్ న్యూయార్క్ నగరం తలపించినా ఇక్కడ నిరుద్యోగం, పేదరికం, మురికివాడల సమస్య ఉంది. పాలకులు పునరాలోచించాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

### ధరలను తగ్గించండి!

ఆహారోత్పత్తుల ధరలు దేశంలో 2014నుండి2022 సంవత్సరాల మధ్యకాలంలో 80 శాతం పెరిగిందన్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ సంస్థ వార్షిక నివేదికలో వెల్లడికావడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కావాలి. మరొక పక్క సదరు నివేదిక దేశంలో ఏకంగా 71 శాతం మందికి ఆరోగ్యకర ఆహారం అందుబాటులో లేదని, ఫలితంగా అత్యధికంగా గ్రామీణ భారతీయం పౌష్టికాహార లోపంతో పలు అనారోగ్యసమస్యలకు గురవుతున్నారని తెలియచేయడం ఆందోళనకర అంశం.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇక భారత్ 'సూపర్ స్మార్ట్ చిప్'

**వాస్తవానికి ఇస్రోకు ఒక రోజు ముందే దీపావళి వచ్చిందని ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ ప్రకటించారు. దీనివల్ల ఇస్రోకు వెయ్యికోట్ల ఆదాయం లభించినట్టు తెలుస్తోంది. ఆ మరుసటి రోజే రిషి సునాక్ బ్రిటన్ ప్రధానికావడం కాకతాళీయమైనా గొప్ప సందర్భం. బ్రిటన్‌కు చెందిన 'వన్‌వెబ్' సంస్థకు చెందిన ఈ ఉప గ్రహాలు అంతరిక్షంలో తిరుగుతూ సమాచారాన్ని అందిస్తాయి. మరికొన్ని నెలల్లో ఇదే సంస్థకు చెందిన మరో 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ఇస్రో పంపేందుకు ఓ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇక ఇప్పుడు ఇస్రో సూపర్ స్మార్ట్‌చిప్ అని సంబోధించినా ఏ మాత్రం పొరపాటు అవదు.**



పుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

భారత సంతతికి చెందిన రిషిసునాక్ బ్రిటన్ ప్రధాని అయ్యారు. వందల ఏళ్ల భారత్‌ను వలసదేశంగా మార్చుకుని పాలించిన బ్రిటన్‌కు ఆయన ప్రధాని కావడం ఓ చారిత్రాత్మక సందర్భం. భారత వైభవానికి, విశిష్టతకు, విద్వత్‌కు చిహ్నం. మన పొరుగు రాష్ట్రమైన కర్ణాటక రాజధాని బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న అంతర్జాతీయ దిగ్గజసంస్థ 'ఇన్ఫోసిస్' వ్యవస్థాపకుల్లో ఒకరైనా నారాయణ మూర్తి కూతురు అక్షిత రిషిసునాక్ భార్య కావడం గర్వకారణం. ఆ విధంగా ఆ ఆనందం ద్విగిణీకతమైంది. రిషి హిందువు. గతంలో భగవద్గీతపై ప్రమాణం చేసి పదవి పగ్గాలు చేపట్టాడు. ఎవరైనా చురుగ్గా, సమర్థవంతంగా పనిచేస్తే వారిని స్మార్ట్ అని, స్మార్ట్ చిప్ అని విశేషణ పదంతో ప్రశంసించడం సహజం, సర్వసాధారణం. ఆ రకంగా వారు 'స్మార్ట్ చిప్స్' అని శ్లాఘిస్తే ఎంత మాత్రం పొరపాటు అవదు. బ్రిటన్ పరిణామం తాజా గుబాళింపు అయితే అగ్రరాజ్యం అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ సైతం భారత మూలాలున్న అమెరికా మహిళ అని మరచిపోరాదు. అలాగే ప్రపంచంలో మరో ఐదు దేశాల్లో భారత సంతతికి చెందినవారు అత్యంత కీలక స్థానాల్లో, పదవుల్లో సేవలుఅందిస్తూ గొప్ప గుబాళింపును వెదజల్లుతున్నారు. అక్కడి ప్రజలవిశ్వాసాన్ని, ప్రమానురాగాల్ని అందుకుంటున్నారు. ఇదంతా దేన్ని తెలియచేస్తోంది? అని ప్రశ్నించుకుంటే మన వర్తమాన వైభవం, వైభోగం, వికసన, విశాలత్వం, విజ్ఞత-విజ్ఞానాన్ని వెల్లడిస్తోందన్న సమాధానం లభిస్తోంది. స్మార్ట్ చిప్ అనే విశేషణం వ్యక్తులకే కాదు, దేశానికి కూడా అన్వయమవుతుంది. ఆ రకంగా భారతదేశమిప్పుడు ఓ సూపర్‌స్మార్ట్ చిప్ అని, చిప్‌సెట్ అని సంబోధిస్తే పొరపాటు అవదు. ఆ లక్షణాలు, వాతావరణం, దేదీప్యమాన ఉత్సాహ, ఉత్సవంలా కెరటాలు కెరటాలుగా ఎగిసిపడటం కనిపిస్తుంటే కాదని ఎవరైనా ఎలా అనగలరు? ఇందుగలడందు లేడన్న చందంగా ఇప్పుడు సెమీకండక్టర్లు (చిప్‌సెట్స్) అంతటా దర్శనమవుతున్నాయి. ఈ భౌతిక ప్రపంచ చలనగతులకు ఇవి కనిపించని ఇరుసుగా, చోదకశక్తిగా పనిచేస్తున్నాయి. అత్యంత కీలకమైన వీటి డిజైన్, తయారీ, సరఫరాకు ఇకపై భారత్ కేంద్రంగా నిలవబోతోంది. ఇదో గొప్ప పరిణామం. ప్రభావశీల సందర్భం సన్నివేశం. ఇండియా ఇప్పుడు 'స్మార్ట్ చిప్'గా రూపాంతరం చెందుతోందన్నా అతిశయోక్తి అవదు. అమెరికా, దక్షిణ కొరియా, తైవాన్, జపాన్‌లు భారత్‌పై దృష్టి సారించి సమకాలీన సమాజానికి అవసరమైన చిప్ డిజైన్, ఉన్నతీకరణ, తయారీ, పంపిణీకై తమ శక్తిసామర్థ్యాలను, సాంకేతిక నైపుణ్యాలను, పరపతిని పలు విధాలుగా బట్వాడా చేయనున్నాయి. నిజానికిదో అనూహ్యపరిణామం, ప్రపంచం నివ్వెరబోయే నిర్ణయం. ఇందుకు కారణం జియోపొలిటికల్ పరంగా జరుగుతున్న మార్పులు. ఓవైపు ఉక్రేయిన్, రష్యా యుద్ధం, మరోవైపు చైనా, తైవాన్‌పై దాడికి తెగబడేందుకు సిద్ధపడటం, ఇతర చోట్ల దూకుడుగా వ్యవహరించడం. ఈ నేపథ్యంలోనే సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమను, చైనా, తైవాన్ నుంచి భారత్‌కు మార్చాలని పెద్దఎత్తున కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు అప్పుడేఅమెరికా తన సెమీకండక్టర్ల విధానంలో కీలక మార్పును ప్రకటించడం గమనార్హం. సెమీకండక్టర్లను, వాటిని తయారు చేసే నిపుణులు చైనా వెళ్లకుండా అమెరికా ఆంక్షలు విధించింది. ఇది సాధారణ విషయం ఎంత మాత్రం కాదు. నాలుగు ప్రధాన దేశాల స్వప్నం పూర్తిగా సాకారమవుతే భారతదేశ భవిష్యత్ సమూలంగా మారిపోవడం ఖాయం. దేశ ఆర్థిక దశ, దిశ అమాంతం కొత్త మలుపు తీసుకుంటుంది. సానుకూల పరిస్థితులు వారిని విపరీతంగా ఆకర్షిస్తుండటం ఇక్కడ కీలకాంశం. ఇప్పటికే తైవాన్‌కు చెందిన ప్రముఖ సెమీకండక్టర్



(చిప్) తయారీ సంస్థ ఫాక్స్‌కాన్ భారత మూలాలున్న వేదాంత గ్రూపుతో కలిసి సంయుక్తంగా గుజరాత్‌లో భారీ పెట్టుబడితో చిప్‌సెట్స్ తయారీ కంపెనీని ఏర్పాటు చేసేపనుల్లో నిమగ్నమైంది. ఈ ఒక్క చోటనే లక్షన్నర కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టడం అంత ఆషామాషి వ్యవహారం కాదు. ఈ ఒరవడిలో మరిన్ని చిప్స్ తయారీ సంస్థలు ముందుకొస్తున్నాయి. వాస్తవానికిదో గొప్ప విప్లవం, భారత బంగారుభవిష్యత్‌కు రహదారి వేయడం. స్మార్ట్‌ఫోన్లు, కార్లు, కంప్యూటర్లు, గృహోపకరణాలు ఇలా ఒకటేమిటి సమస్త రంగాల సహస్రవస్తువులకు చోదకశక్తిగా నిలుస్తున్న వీటికిడిమాండ్ అపారం. ఇండియా ఆమార్కెట్‌కు వన్నె తేవాలని, తెస్తుందని, ఇతర దేశాలు సంకల్పించడం ఓ అద్భుతం. సువర్ణావకాశం. మేధ, కృత్రిమ మేధ, పరిజ్ఞానం, ఈ పరిశ్రమకు అవసరమైన, ఇక్కడ మౌలిక సౌకర్యాలు, వసతులు, పరిస్థితులు, వాతావరణందండిగా ఉన్నాయి. అందుకే భారత్ సెమీకండక్టర్ల (చిప్స్) తయారీ హబ్‌గా ఇంద్రధనస్సులా వర్ధిల్లనున్నది. ఈ రంగంలో ప్రపంచ ప్రముఖులు ఈ అవగాహనకు వచ్చేశారు. అందుకే వేగంగా పావులు కదులుతున్నాయి. బెంగళూరులో ఇప్పటికే తైవాన్‌కు చెందిన తైవాన్ సెమీకండక్టర్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ (టిఎస్ఎంసి) కార్యాలయం పనిచేస్తోంది. ఆసియా, ఉత్తర అమెరికా, యూరప్ మార్కెట్ల వ్యవహారాలను ఆ ఆఫీసు పర్యవేక్షిస్తోంది. అంతేగాక చిప్ డిజైన్, ఉన్నతీకరణ, తయారీకి చెందిన వివిధ దశలపై అవగాహనను పెంచే పనులో పూర్తిగా నిమగ్నమైంది. దాని కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి. ఇక ఎఎండి, ఇంటెల్, ఫుజిట్సు, యునైటెడ్ ఎలక్ట్రానిక్స్ కార్ప్ (యుఎంసి) లాంటి దిగ్గజ సంస్థలు సైతం భారత్‌లో తమ సెమీకండక్టర్ చిప్ తయారీ కర్మాగారాలను ప్రారంభించే పనుల్లో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం సెమీకండక్టర్ల పాలసీని ఇప్పటికే ప్రకటించడంతో జోష్-జోరు పెరిగింది. కేంద్రం కూడా భారీ మొత్తాన్ని ఈ రంగంలో ఖర్చు చేస్తోంది. ఈ రంగానికి చెందిన 'ఎకోసిస్టమ్' వికసనకు కృషి చేస్తోంది. ఈ దృశ్యం సైతం పలు సంస్థల్ని ప్రభావితం చేస్తోంది. అందుకే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో తమ అనుకూల, సానుకూల పరిస్థితులను ఆయా కంపెనీలు అధ్యయనం చేశాయి. చేస్తూఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ చిప్ తయారీ సంస్థలు భారీ పెట్టుబడులతో పాదం మోపినా, విస్మయం చెందనవసరం లేదు. తైవాన్‌కుచెందిన మరో దిగ్గజ సంస్థ పవర్ చిప్ సెమీకండక్టర్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ (పిఎస్ఎంసి) సైతం భారత్‌లో పాదం మోపేందుకు ఎంతో ఆసక్తిని ప్రదర్శిస్తోంది. ఇది ఇలాఉంటే ఇటీవల గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో డిఫెన్స్ఎక్స్‌పో-22ను ప్రధాని ప్రారంభించారు. ఇందులో పూర్తిగా స్వదేశీ సంస్థలు, కంపెనీలు పాల్గొంచుకున్నాయి. ఆత్మనిర్భర్ భారత్, స్వావలంబనకు చిహ్నంగా ఈ ప్రదర్శన నిలిచింది. రక్షణరంగం ఉత్పత్తులోనూ విరివిగా సెమీకండక్టర్ల వినియోగం జరుగుతోంది. ఈ ప్రదర్శన సందర్భంగా రూ.1.53 లక్షల కోట్ల విలువ గల రక్షణరంగ ఉత్పత్తుల అమ్మకాలకై 451 ఎంఓయులు కుదరడం శుభసూచకం. ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేళ రక్షణ రంగంలో భారత్ దిగుమతిదారు నుంచి ఎగుమతి దారుగా ఎదగడం ఇందుకు నిదర్శనం. క్షిపణులు, హెలికాఫ్టర్లు, తేలికపాటి యుద్ధవిమానాలు, డ్రోన్లు, డిఆర్‌డిఓ రూపొందించిన ఇతర ఉత్పత్తులకు ఆగ్నేయాసియా, ఈజిప్టు తదితర దేశాల్లో మంచి గిరాకి ఉండటం, ఇప్పటికే వేల కోట్ల విలువ గల ఒప్పందాలు జరగడం ఓ అద్భుతం. ఇది కేవలం రేఖామాత్రపు చిత్రపటం మాత్రమే. సంపూర్ణచిత్రం గూర్చి తెలుసుకుంటే సంభ్రమాశ్చర్యానికి గురికావడం ఖాయం. ఏవిధంగా చూసినా నూతన శకం ఆరంభమైంది. ఇది సగర్వంగా నడిచేందుకు ఏర్పడినరహదారి (పాథటుప్రైడ్'గా నిపుణులు భావిస్తున్నారు. కొసమెరుపుఏమిటంటే తాజాగా 'ఇస్రో' ఏకంగా 36 విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి విజయవంతంగా పంపింది. ఇదో ప్రపంచరికార్డు. తెలుగు నేల నుంచి ఈ రాకెట్‌ను ప్రయోగించడం తెలుగువారికెంతో గర్వ కారణం. విచిత్రమేమిటంటే ఇవన్నీ బ్రిటన్‌కు చెందిన ఉపగ్రహాలు. వాస్తవానికి ఇస్రోకు ఒక రోజు ముందే దీపావళి వచ్చిందని ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ ప్రకటించారు. దీనివల్ల ఇస్రోకు వెయ్యికోట్ల ఆదాయం లభించినట్టు తెలుస్తోంది. ఆ మరుసటిరోజే రిషి సునాక్ బ్రిటన్ ప్రధానికావడం కాకతాళీయమైనా గొప్ప సందర్భం. బ్రిటన్‌కు చెందిన 'వన్‌వెబ్' సంస్థకు చెందిన ఈ ఉపగ్రహాలు అంతరిక్షంలో తిరుగుతూ సమాచారాన్ని అందిస్తాయి. మరికొన్ని నెలల్లో ఇదే సంస్థకు చెందిన మరో 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ఇస్రో పంపేందుకు ఓ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇక ఇప్పుడు ఇస్రో సూపర్ స్మార్ట్‌చిప్ అని సంబోధించినా ఏ మాత్రం పొరపాటు అవదు. ఇస్రో త్వరలో చంద్రయాన్, మంగళ్‌యాన్, గగన్‌యాన్ శుక్రయాన్ ప్రాజెక్టులతోపాటు అంతరిక్షంలో స్వతహాగా (రష్యా సహకారంతో) స్పేస్ స్టేషన్‌ను సిద్ధం చేయనున్నది. ●

# పాల ఉత్పత్తులపై జిఎస్టీ భారం సరికాదు!

సి.ప్రతాప్

పాలు, పాల ఉత్పత్తులపై ఇటీవల పాలకమండలి సమావేశంలో కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ విధించడం ఎంతమాత్రం సమర్థనీయంకాదు. దేశంలో 45 శాతం మంది అంటే సుమారుగా 30 కోట్ల కుటుంబాలు పాలు, పాల ఉత్పత్తుల విక్రయాల్లో ఆధారపడి బతుకుతుండగా, వీటిపై కొత్తగా 5-12 శాతం జిఎస్టీ విధించడం, పాల ఉత్పత్తిలో ఉపయోగించే యంత్రాలపై 12 నుండి 18 శాతానికి పెంపు పాడి పరిశ్రమ అభివృద్ధికి విఘాతం కలిగించే అంశం. గత బడ్జెట్‌లో పాల ఉత్పత్తి రంగంలో కార్పొరేట్ సంస్థలకు ప్రవేశం కల్పించే దిశగా చర్యలు తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అప్పుడు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున నిరసనలు చెలరేగాయి. ఆ ఉద్దేశ్యాన్ని తాత్కాలికంగా విరమించుకున్నట్లు కనిపించినా తాజా జిఎస్టీ పెంపు నిర్ణయంతో తిరిగి పాలఉత్పత్తి రంగంలో కార్పొరేట్ శక్తులకు ఎర్రతివాచీ పరిచే ఆలోచన తిరిగి కేంద్ర ప్రభుత్వం చేస్తున్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే జిఎస్టీ పెంపు వలన స్వదేశీ పాల ఉత్పత్తులపై అదనపు ఆర్థికభారం కారణంగా ప్రియం అవుతాయి. కాగా కార్పొరేట్‌సంస్థలు పొరుగు దేశాల నుండి నేరుగా పాల ఉత్పత్తులను పెద్ద సంఖ్యలోదిగుమతి చేసుకొని ఆకర్షణీయమైన బ్రాండింగ్, ప్యాకింగ్ ద్వారా సింహభాగం భారతీయ మార్కెట్లో చౌకధరలకు సరఫరా చేసే అవకాశం ఉంది. 2020-21 నాటికి 21.5 కోట్ల టన్నుల ఉత్పత్తిలో



భారతదేశం పాలఉత్పత్తి రంగంలో ప్రపంచంలో అగ్రగామిగా ఉంది. ఒక దశాబ్దం క్రితమే దేశీయ పాలఉత్పత్తి, సరఫరా రంగంలో విదేశీ సంస్థలకు అవకాశం ఇవ్వాలన్న విజ్ఞప్తులు అగ్ర రాజ్యాల నుండి వచ్చాయి. అయితే విపక్షంలో ఉన్న ప్రస్తుత అధికార పార్టీ అప్పుడు ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించి, పాల పరిశ్రమ పూర్తిస్థాయి కుటీర పరిశ్రమగా 100 శాతం స్వదేశీగా ఉండాలని ప్రతిపాదించింది. అప్పుడు విపక్షంలో ఉన్న పార్టీ ఇప్పుడు అధికార పక్షంలోకి వచ్చాక ఈ పరిశ్రమలో అనా లోచిత సంస్కరణలను తీసుకువచ్చే ప్రయత్నాలను చేయడం దురదృష్టకరం. మరొకవైపు నీతి ఆయోగ్ 2017వ సంవత్సరం లో దేశీయ అవసరాల కోసం దిగుమతి చేసుకుంటున్న వెన్న, ఐస్‌క్రీం, పాలపొడి ఇత్యాది పాల ఉత్పత్తులను దేశీయంగా తయారు చేసుకోగలిగినట్లయితే యేటా 95 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసుకోవచ్చునని సూచించింది. దేశీయంగా పాల ఉత్పత్తి రంగం అభివృద్ధికి ఇంకా ఎంత అవకాశం ఉందో పై సూచన బట్టి మనం ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఒకపక్క పౌష్టికాహార లోపంతో దేశంలో యేటా ప్రతి వెయ్యికి 55 మంది అయిదేళ్లలోపు చిన్నారులు మరణిస్తుండగా దేశీయ పాల ఉత్పత్తిరంగంలో పన్నుల భారం మోపి పౌష్టికాహారాన్ని వారికి మరింత దూరం చేయ ప్రయత్నిస్తుండడం మంచి చర్యకాదు. కేంద్ర ప్రభుత్వం తక్షణం పాలు, పాల ఉత్పత్తులు, పాల ఉత్పత్తికి వినియోగించే యంత్రాలపై ప్రవేశపెట్టిన జిఎస్టీని ఉపసంహారించుకోవాలి. ●

# దేశ ప్రజలకు బిఆర్ఎస్ చారిత్రక అవసరం



లాకవత్ చిరంజీవి నాయక్

భారతదేశానికి కెసిఆర్ లాంటి సమర్థుడైన నాయకుడు ప్రస్తుత పరిస్థితుల్లో చాలా అవసరమే. ఆయన చేపట్టబోయే మార్గంలో మనమందరం తోడైతే దేశాభివృద్ధికి భాగస్వాములైన చరిత్ర మనమందరికి ఎప్పటికీ దక్కుతుంది. దేశ ప్రజలకు బిఆర్ఎస్ చారిత్రక అవసరం ప్రజలు కోరుతున్నారు. భారతదేశ వాసులందరికీ ఉచిత విద్యుత్ ఎలా సాధ్యమవుతుందో లెక్కల ద్వారా విడమర్చి చెప్పిన అందరి అభిమానుడు కెసిఆర్ మాటలకు యావత్ భారతదేశం నివ్వెరపోయింది. సముద్ర గర్భంలో వృధాగా కలిసిపోతున్న నీటి జలాలతో దేశాన్ని ఏ విధంగా సస్యశ్యామలం చేయగలమో ఇప్పటికే కెసిఆర్ విడమర్చి చెప్పారు. అందుకే తరచుగా గుణాత్మకమైన మార్పు కోసం ఒకటవుదామని కెసిఆర్ అంటున్నారు. దీనికోసం రాజకీయ సంకల్పం కావాలి. సంకల్పం సాధన కోసం చిత్తశుద్ధితో కూడిన నేటి యువశక్తి, యుక్తులు ముందు అడుగు వేయాలి. దేశంలో రాజకీయ శూన్యత ఉన్నది. అందుకు ఆమ్ ఆద్మీ పార్టీ ఎదుగుదలే సాక్ష్యం. దేశాన్ని నడపడంలో జాతీయ, రాజకీయ పక్షాలు విఫలమవుతున్నాయి. బిజెపి, బిజినెస్ జనతా పార్టీగా మారిపోయింది. బిజెపి చేపట్టిన డిమానిటేషన్ నోట్ల రద్దు దేశ చరిత్రలోనే అత్యంత పెద్ద కుంభకోణం లాంటిది. బిజెపి ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తూ, రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నది. ఇతర పార్టీలను నిర్మూలించడానికి చూస్తుంది. బిజెపి ప్రభుత్వం పనితీరుకు అద్దం పడుతున్నాయి. ఇక మరో జాతీయ పార్టీ కాంగ్రెస్ కనుమరుగయ్యే దశలో ఉన్నది. దేశాన్ని అతి ఎక్కువ కాలం పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ, భారత జాతి నిర్మాణంలో బలహీన పునాదులున్నాయన్న కఠోర సత్యాన్ని అంగీకరిస్తుంది. ఏ సామాజిక ఆర్థిక నినాదం ఇవ్వకుండా బిజెపిని విమర్శించడంలో ఒకింత అబాసుపాలైనట్లనని అనుకోవచ్చు. దేశానికి దిశానిర్దేశంలో రాజకీయ పార్టీలు విఫలమయ్యాయనేది స్పష్టం అయింది. జాతీయ రాజకీయ పక్షాలు వైఫల్యాలు నేపథ్యంలోనే కెసిఆర్ బిఆర్ఎస్ ఆలోచన చేయవలసి వచ్చింది. తెలంగాణ ప్రజల ఆరాధ్య నాయకుడు కెసిఆర్ జాతీయ రాజకీయ ప్రక్షాళనకు మనమందరం చేయూతనిద్దాం. రైతుబంధు, దళితబంధు, రైతుబీమా, ఆసరా పెన్షన్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్, ఉచిత విద్యుత్ లాంటి తెలంగాణ మాడల్ అభివృద్ధితో సత్యాలతో నిర్మాణమైన గుజరాత్ అభివృద్ధి నమూనా డొల్లతనాన్ని ఢీకొట్టి భారతీయ అభివృద్ధి నమూనా తయారు చేద్దాం. ఆశావాహ దృక్పథంలో ముందుకు వెళితే రేపటి భవిష్యత్తులో ఏదో ఒకదారి లభిస్తుంది. నిజానికి భారతదేశం నుంచి గత 75 సంవత్సరాలలో జాతీయపార్టీ అంటూలేదు.




దేశాన్ని శాసిస్తున్న రెండు జాతీయపార్టీలు ఉత్తరాదివే. దక్షిణ పదం నుంచి ఒక్క జాతీయ పార్టీ కూడా లేకపోవడంతో ఉత్తరాది వారితో పోల్చినప్పుడు మన నాయకులకు విలువ తక్కువే. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఒక్కరు మాత్రమే కేంద్రమంత్రిగా ఉన్నారంటే మనకున్న గౌరవం ఏమిటో తెలుసుకోవచ్చు. ప్రాంతీయ పార్టీని స్థాపించినంత మాత్రాన దానితోనే రాజకీయ జీవితం మొత్తాన్ని గడిపేయాలని నిబంధన లేదు. టిఆర్ఎస్ అనే ప్రాంతీయ పార్టీని స్థాపించి అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. రాష్ట్రాన్ని ముందు అభివృద్ధి పథంలో నడిపించారు. ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో రాణించాలనుకుంటున్నారు. దేశం మొత్తంతెలంగాణ పథకాలను అమలు చేయాలని అనుకుంటున్నారు. అందుకోసమే జాతీయ పార్టీని పెట్టారు. తొప్పేముంది కలలు కనాలి. వాటిని సహకారం చేసుకోవడం కోసం కష్టపడాలని అన్నారు మహనీయుడు డాక్టర్ అబ్దుల్ కలాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దోపిడీకి గురి అయిన అన్ని వర్గాల తెలంగాణ ప్రజలని చైతన్యం చేసి ఆంధ్ర నాయకుల నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విడిపించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అన్ని వర్గాలకు అనేకమైన సంక్షేమ పథకాలతోపాటు ఐటి రంగంలో భారత దేశమే కాకుండా ప్రపంచ దేశాలు సైతం మెచ్చుకునేలా ముందు వరుసలో తెలంగాణ రాష్ట్రం ఉన్నదని, ప్రత్యేక తెలంగాణ లక్ష్యంగా 2001లో ఉద్యమపార్టీ స్థాపించిన కెసిఆర్ 14 ఏళ్లపాటు పోరాడి స్వరాష్ట్రాన్ని సాధించి, అధికారంలోకి వచ్చి 8ఏళ్ల కాలంలో తెలంగాణను దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ఆదర్శంగా నిలిచారని ఉద్యమమే ఊపిరిగా తెలంగాణ వాసులు, సబ్బండ వర్గాల ఐక్యత కోసం, జనం కోసం, జగత్తు గర్వపడే దేశ నిర్మాణం కోసం ఒక్క అడుగు విచ్చిన్నం శక్తుల గుండెల్లో పిడుగై వచ్చింది. ఇలాంటి తరుణంలో భారతదేశం రోజురోజుకు నిత్యావసర ధరల పెరుగుదల, పెట్రోల్, గ్యాస్, జిఎస్టీ, వంటి ఇలా అనేక రంగాలలో పేదల నడ్డివిరిచే విధంగా కేంద్ర బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వం పేద ప్రజల చిన్నచూపు చూస్తుంది. ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయాలపై ప్రాంతీయ పార్టీలకు తప్పమిగతా రాష్ట్రాల నేతలకు అవగాహన ఉండదు. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ప్రగతి సాధించాలంటే దేశం సమైక్యంగా ఉండాల్సిందే. కేంద్రీకృత అధికారం కుదరని పని. దేశంలోని ప్రాంతీయ పార్టీల నేతలు తమ దృష్టిని విశాలం చేసుకొని కెసిఆర్ లాంటి మేధావి సలహాలు పాటించి వారి వారి రాష్ట్రాలకు కావాల్సిన విధానాలు రూపొందించుకొని, భారత రాష్ట్ర సమితిలో భాగస్వామ్యం పొంది, దేశాన్ని ప్రగతి పథంలో నడపాలి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన జరిగిన డిసెంబర్ 9వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో బహిరంగ సభ ఏర్పాటు చేసి జాతీయ నాయకులను ఆహ్వానించాలని కెసిఆర్ నిర్ణయించారు. అలాగే జాతీయస్థాయిలో ప్రచారం కోసం ఇప్పటికే కొన్ని ప్రముఖ మీడియా సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారని సమాచారం. వివిధ రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలను కలుపుకోవడంలో విలీనం చేసుకోవడం చేస్తూ హిందీ భాషపై పట్టున్న వ్యక్తులను ఎన్నుకొని పార్టీ ప్రచారం కోసం వినియోగించాలని కెసిఆర్ ఆలోచిస్తున్నారు. ●

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
వార్త
గురువారం 27 అక్టోబర్ 2022
5



ప్రజానేతకు పుట్టినరోజు వేడుకలు వార్త 11లో

# దేవన్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సాయిరెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ గాజువాక ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డికి బుధవారం వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. దేవన్‌రెడ్డికి ఫోన్‌లో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు... వీడియో ద్వారా కూడా విజయసాయిరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన సమయంలో ఆయనతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకురాలు రోజారాణి కూడా వున్నారు.



## నవంబర్ 11న విశాఖకు

# ప్రధాని మోడీ రాక

- రూ.400 కోట్లతో చేపట్టనున్న విశాఖ రైల్వేస్టేషన్ నవీకరణ పనులకు శంకుస్థాపన
- ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు
- సీఎం జగన్మోహన్‌రెడ్డితో పాటు గవర్నర్ హరిచందన్ హాజరయ్యే అవకాశం



విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నవంబర్ 11న విశాఖపట్నం రానున్నారు. రూ.400 కోట్లతో చేపట్టనున్న విశాఖ రైల్వేస్టేషన్ నవీకరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈమేరకు రైల్వే అధికారులకు వివరాలు అందాయి. కేంద్ర ప్రభుత్వ శాఖల పరంగా చేపట్టనున్న మరికొన్ని కార్యక్రమాలకు అదేరోజు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేస్తారు. విశాఖలో జరగనున్న బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో సభ ఏర్పాటు చేయాలని యంత్రాంగం భావిస్తోంది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో పాటు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ప్రధాని పర్యటనలో పాల్గొననున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున, జేసీ విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు తదితరులు ప్రాథమికంగా చర్చించారు.

## నిషేధిత భూములపై ప్రభుత్వం..

# కీలక ముందడుగు

-22ఎ దరఖాస్తుల పరిష్కారానికి రిటైర్డ్ జడ్జీల నేతృత్వంలో కమిటీలు
-తొలుత విశాఖ, విజయవాడ, తిరుపతిలో ఏర్పాటు
-కమిటీల సిఫార్సు ఆధారంగా జిల్లా కలెక్టర్లకు నిర్ణయాధికారం

విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త



నిషేధిత భూములపై ఏపీ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారానికి రిటైర్డ్ జడ్జీల నేతృత్వంలో కమిటీలు వేయనుంది. ముందుగా విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి ప్రాంతాల్లో ఈ కమిటీలు పూర్తి సమాచారం సేకరించనున్నాయి. అనంతరం వాటి సిఫార్సును ఆధారంగా ఆయా జిల్లాల కలెక్టర్లకు నిర్ణయాధికారం కట్టబెట్టనుంది. వాస్తవ విలువ రూ.50 కోట్లకు పైగా ఉంటే 22(ఎ) భూముల వివరాలపై ప్రభుత్వానికి సమాచారమివ్వవచ్చని పేర్కొంది. ఈ మేరకు జీఓ నెం.681ను బుధవారం ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో.. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో వున్న కేసుల పరిష్కారానికి అడ్డంకులు తొలగినట్టేనని అధికారులు భావిస్తున్నారు. అంతేకాకుండా... ఎక్స్ సర్వీస్‌మెన్, రాజకీయ బాధితులు, స్వాతంత్ర్య సమరయోధులకు ప్రభుత్వం కేటాయించిను భూములతో పాటు 1954కు ముందు పేదలకు కేటాయించిన భూములు, పలు రకాల కారణాలతో మరికొన్ని భూముల్ని 1908 రిజిస్ట్రేషన్ చట్టం సెక్షన్ 22(ఎ) (నిషేధిత జాబితా) కింద చేర్చిన విషయం తెలిసిందే. ఈ జాబితాలో ఉన్న భూముల్ని రిజిస్ట్రేషన్ల శాఖ రిజిస్టర్ చేయదు. దీంతో వీటి క్రయ, విక్రయాలు సాధ్యం కావడం లేదు. నిషేధిత జాబితా నుంచి తమ భూముల్ని తొలగించాలని భూ యాజమానులు చేసుకుంటున్న దరఖాస్తులు రాష్ట్ర వ్యాప్తంగా లక్షల సంఖ్యలో పేరుపోయాయి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో చాలా వరకు దరఖాస్తులకు మోక్షం కలిగే అవకాశమున్నట్టు తెలుస్తోంది.

# నేడు విశాఖ రానున్న టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి



అల్లిపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఇంచార్జి, టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి విశాఖపట్నం రానున్నారు. బుధవారం రాత్రి విజయవాడ నుంచి ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్ రైలులో బయలుదేరి గురువారం నాటికి ఉదయం 3.10 నిమిషాలకు విశాఖపట్నం చేరుకుంటారని వైసీపీ శ్రేణులు ఒక ప్రకటనలో తెలిపారు.



# దేవన్‌రెడ్డికి జన్మదినం శుభాకాంక్షలు తెలిపిన దామా

అల్లిపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

గాజువాక వైయస్ఆర్సీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని రాష్ట్ర అదనపు కార్యదర్శి 86వ వార్డు ఇంచార్జి దామ సుబ్బారావు బుధవారం ఉదయం దేవన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుని కోరుకుంటున్నామని తెలిపారు.

# వచ్చే నెలలో భోగాపురం ఎయిర్‌పోర్టు భూమిపూజ

## ప్రధాని మోడీకు సీఎం జగన్ ఆహ్వానం పలికారు : మంత్రి బొత్స వెల్లడి

విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త



విజయనగరం జిల్లా, భోగాపురంలోని అంతర్జాతీయ విమానాశ్రయానికి వచ్చే నెలలో భూమిపూజకు ప్రధాని నరేంద్రమోడీకి సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆహ్వానం పలికారని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడించారు. విమానాశ్రయం శంకుస్థాపనతో పాటు గిరిజన విశ్వవిద్యాలయానికి అదే నెలలో ముహూర్తం ఖరారు చేసే అవకాశముందన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి ఇప్పటికే ప్రధాని నరేంద్రమోడీతో సీఎం జగన్మోహన్‌రెడ్డి చర్చించి, ఆహ్వానం పలికారని మంత్రి పేరొ్కన్నారు. అమరావతి రైతుల పాదయాత్ర ఇక ప్రారంభం కాదని చెప్పారు. పాదయాత్రలో వందమంది కూడా నిజమైన రైతులు లేరని వివరించారు. ఇటువంటి యాత్రలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని మంత్రి తేల్చి చెప్పారు.

## ఐరన్ ఓర్ ఫైన్స్‌లో ఆదానీ

# గంగవరం పోర్టు రికార్డు

ప్రభాతవార్త, విశాఖపట్నం

దేశంలోనే అత్యంత లోతైన, ఆధునిక నౌకాశ్రయం అయిన ఆదానీ గంగవరం పోర్టు తన మొట్టమొదటి కోస్టల్ వాయేజ్ కేప్ వెసెల్ ఎంవి లీలా నాంటాంగ్‌ను నిర్వహించడం ద్వారా నేడు మరో మైలురాయిని సాధించింది. ఈ నౌక ఆదానీ గంగవరం ఓడరేవు నుంచి మహారాష్ట్రలోని జైగడ్ ఓడరేవుకు 1.6 లక్షల మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజం ఫైన్‌లను రవాణా చేసింది. అంతేగాకుండా 24 గంటల్లో 56,077 మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజం ఫైన్‌లను ఓడలో లోడ్ చేసింది. పోర్ట్ వివిధ ఎగుమతులు దిగుమతుల కార్గోలను డీప్ డెప్త్ బహుళ ప్రయోజన కార్గో బెర్త్‌లను నిర్వహించడం అత్యాధునిక మౌలిక సదుపాయాలను కలిగి ఉంది. దానికి తోడు అదానీ గంగవరం పోర్ట్ వివిధ కార్గోలు అత్యాధునిక మెటీరియల హ్యాండ్లింగ్ సిస్టమ్‌లను నిర్వహించడానికి కవర్ చేసిన గిడ్డంగులతో సహా విస్తారమైన నిల్వ సౌకర్యాలను కలిగి ఉంది. అదానీ జిపిఎల్ నికడగా బాగా పని చేస్తోంది అంతేగాకుండా కార్గో నిర్వహణలో కొత్త రికార్డులను సృష్టిస్తోంది. ఈ సందర్భంగా ఆదానీ గంగవరం పోర్ట్ లిమిటెడ్ యాజమాన్యం మాట్లాడుతూ ఈ ఘనత సాధించినందుకు చాలా సంతోషిస్తున్నామని పేర్కొంది. రికార్డు కార్గో డిశ్చార్జ్ తమ అత్యున్నతమైన పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కార్యాచరణ సామర్థ్యాన్ని మరోసారి పునరుద్ఘాటిస్తుందన్నారు. అదానీ గంగవరం పోర్ట్ వద్ద తాము అత్యంత సమర్ధవంతమైన పోర్ట్ కార్యకలాపాలు, వేగవంతమైన టర్న్ అరౌండ్ టైమ్ అండ్ డెలివరీతో తరలింపు వ్యవస్థతో కలిపి భారతీయ దిగుమతిదారులకు గణనీయమైన ఆర్థిక ప్రయోజనాలను అందిస్తున్నామన్నారు.



# ఉత్తరాంధ్ర బీసీల్ని ఆదుకోండి

## ఎంపీ విజయసాయిరెడ్డికి మేయర్ గొలగాని వినతి



విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల బీసీల్ని అన్ని విధాలా ఆదుకోవాలని విశాఖ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధానకార్యదర్శి, పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ వి.విజయసాయిరెడ్డిని కోరారు. వెనుకబడిన జిల్లాలు కావడం, గత ప్రభుత్వం హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం వహించిన కారణంగా బీసీలు అన్ని రంగాల్లోనూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాని పేర్కొన్నారు. బుధవారం విజయవాడలోని సీఎస్సార్ కళ్యాణమండపంలో జరిగిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర స్థాయి బీసీ నేతల ఆత్మీయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డికి మేయర్ గొలగాని వినతిపత్రం అందజేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ, ఏపీలో సీఎం జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో బీసీలకు న్యాయం జరుగుతుందని, బీసీ మహిళగా తనను మేయర్‌ను చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. బీసీల అభ్యున్నతికి పాటుపడాలని, విశాఖలో బీసీల సంక్షేమానికి ఓ భవనం నిర్మించాలని ఆమె కోరారు.

# గ్రాడ్యుయేట్ ఓటరు నమోదుకు శ్రీకారం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున



ప్రభాతవార్త, విశాఖపట్నం

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మొదటిగా గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు దరఖాస్తును జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అందజేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం పట్టభద్రుల శాసన మండలి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి శ్రీనివాసమూర్తికి ఓటరు నమోదు దరఖాస్తును అందజేశారు. అదేవిధంగా జిల్లా రెవెన్యూ అధికారి, కుటుంబ సభ్యులు గ్రాడ్యుయేట్ ఓటరు దరఖాస్తులు అందించారు. కలెక్టరేట్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు సుమారు 60 మంది గ్రాడ్యుయేట్ ఓటరు దరఖాస్తుల నమోదుకు సంసిద్ధులైయ్యారు. అదేవిధంగా అర్హులైన వివిధ కార్యాలయాల అధికారులు వారి సిబ్బంది, కుటుంబ సభ్యులు ఓటర్లుగా నమోదుకు దరఖాస్తులను దగ్గరలో ఉన్న ఎఇఆర్‌ఓలకు అధికారి లేదా సీనియర్ సిబ్బంది ద్వారా కవరింగ్ లెటర్‌తో పాటు పంపాలన్నారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న వివిధ ప్రైవేటు సంస్థలు, యూనివర్సిటీలు, పిజి కళాశాలలు, బ్యాంకులు, ఇతర సంస్థలు వారి వద్ద నున్న అర్హులైన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల గ్రాడ్యుయేట్ ఓటరు దరఖాస్తులను అందజేయడానికి తగు చర్యలు తీసుకోవాలని, అర్హులైన గ్రాడ్యుయేట్ ఓటర్లు అందరూ తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

## పరిశ్రమల చుట్టూ పెద్దఎత్తున హరిత వనాలను పెంచాలి

## ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున



ప్రభాతవార్త, విశాఖపట్నం

జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సమించాలని, పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని, జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందివ్వాలన్నారు. ఈనెల 20వ తేదీ నాటికి సింగిల్ డెస్క్ పోర్టల్‌లో 115 దరఖాస్తులు రాగా అందులో 74 దరఖాస్తులు నిర్ధేశించిన గడువులోగా ఆమోదించామని, 10 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని, మిగిలిన 31 దరఖాస్తులు ఎస్ఎల్ఏ పరిధిలో పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. అప్లికేషన్లు పెండింగ్ లేకుండా చూడాలని పర్యావరణ, కాలుష్య నియంత్రణ మండలి అధికారిని ఆదేశించారు. గాజువాకలో నిర్మిస్తున్న మిగతా7లో

# పాత్రికేయులు పసుపులేటి రాము ఇకలేరు

- గుండెనొప్పితో మృతి - పలువురు సంతాపం



విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

ప్రముఖ పాత్రికేయులు పసుపులేటి రాము బుధవారం రాత్రి గుండెనొప్పితో స్వర్గీస్తులయ్యారు. 'వార్త' పత్రిక ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు కూడా దాదాపు మూడు దశాబ్దాలు పాటు నర్సీపట్నం 'వార్త' స్టాఫ్ రిపోర్టర్‌గా విధులు నిర్వహించారు. రాముకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. నర్సీపట్నం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా.. ఆ తరువాత 1997 నుంచి ఇప్పటివరకు ఎపీయుడబ్ల్యూజే యూనియన్‌లో వివిధ హోదాల్లో పదవులు చేపట్టిన రాము.. ప్రస్తుతం ఆ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్నారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారం మిగతా7లో

# మా ఊరిలో నాటుసారా ఉంది... పట్టించుకోండి...

## ఎమ్మెల్యే ఎదుట మొరపెట్టుకున్న మహిళలు

నక్కపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



గుట్టు చప్పుడు కాకుండా మా గ్రామంలో నాటుసారా తయారవుతుందని, దీని వలన మా గ్రామం చాలా నష్టపోతుందని గడప గడప కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్లబాబూరావు ఎదుట మొరపెట్టుకున్నారు. మహిళలు నాటుసారా వల్ల మా యజమానులు అనారోగ్యాలపాలవుతున్నారని, దీన్ని నిర్మూలించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరగా ఎమ్మెల్యే బాబ రారావు ఒక్కసారిగా అవాక్కయ్యారు. అటువంటి వారిని క్షమించేది లేదని, అంటూ ఎక్సైజ్ సిఇ, ఎస్ఇలకు ఫోన్ హుటాహుటిన మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లో రెండోసారి గ్రామానికి వస్తానని, వచ్చే సరికి ఈ మహిళలు సంతోషంతో నాటుసారా నిర్మూలన అయ్యిందనే మాటరావాలని వారికి చెప్పారు. ఎమ్మెల్యే మాటకు స్పందించిన ఎక్సైజ్ సిఐ తేజో వెంకట కుమారి, ఎస్ఇలు కలిసి హుటాహుటిన గునుపూడి గ్రామానికి వెళ్లి అవగాహన మిగతా7లో

# బాబోయ్ దోపిడీ దొంగలు

## పెందుర్తి, చీమలాపల్లిలో రోబరీ

## అడ్డుకొన్న మహిళపై కత్తితో దాడి

## ఘటనపై పలు అనుమానాలు - వ్యక్తం చేస్తున్న పోలీసులు

(విశాఖ క్రైమ్ ప్రభాతవార్త)



విశాఖ నగరంలో మరోసారి దోపిడి దొంగలు రెచ్చిపోయారు. మంగళవారం అర్ధరాత్రి ఓ ఇంట్లోకి దొంగలు ప్రవేశించారు. ఆ సమయంలో దోపిడీని అడ్డుకొన్న మహిళపై కత్తితో దాడి చేసి దొరికింది దోచుకొని పరారయ్యారు. అయితే జరిగిన దోపిడీ తీరును బట్టి పోలీసుల పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చీమలాపల్లికి చెందిన ఆళ్ల అవినాష్, లావణ్య (28) దంపతులు తల్లిదండ్రులతో కలిసి నివసిస్తున్న ఇంట్లో మంగళవారం రాత్రి గుర్తు మిగతా7లో

# గడప గడపకు ఆత్మీయ పలకరింపు

-కొండవాలు ప్రాంతంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో
-ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు



అల్లిపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వ వార్డు మురళీనగర్-4 సచివాలయం సత్యానగర్, -2, మంచుకొండ తోట, బాలాజీ నగర్ ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే విధంగా సంక్షేమ పథకాలు అమలుచేసి ఆయా పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందేవిధంగా



ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని అన్నారు. పథకాల అమలు ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు, ప్రజల సమస్యలు ప్రజాప్రతినిధులు నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, డైరెక్టర్లు రాయుడు, శ్రీను, యస్ రవికుమార్, ప్రసన్న రెడ్డి 50వ వార్డు నాయకులు బాగాతి విజయ్‌కృష్ణారావు, మస్తాన్, బబ్బవరపు శ్రీను, వేణు యస్ రాము, రామారావు, శివ ప్రసాద్, త్రినాథ్, చిరంజీవి, నాని, ఉమామహేశ్వరరావు వెంకటరావు, నాగేశ్వరరావు, పైడిరాజు లోవరాజు, జగదీష్, శివాజీ, ధనుంజయ్, వసంతల అప్పారావు, కర్రిరామిరెడ్డి, పేకేటాల్లి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అమరవీరుల సందేశం

పాయకరావుపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త



పోలీస్ అమ రవీరుల సం స్మరణ వారోత్స వాలలో భాగంగా 5వ బెటాలియన్ ఏపీఎస్‌పీ విజ యనగరంలో పనిచే స్తూ అసువులు బాసిన ఇక్కడ పాఠ శాలలో విద్యనభ్య సించిన పాయకరావుపేట మండలం నామవరం గ్రామానికి చెందిన హెడ్‌కానిస్టేబుల్ కెనాలింగం (1046) వారిని స్మరించుకోవడానికి 5వ బెటాలియన్‌కు చెందిన అసిస్టెంట్ కమాండెంట్ వినాయకరావు, మనోహర్ రిజర్వుసబ్ ఇన్స్‌పెక్టర్‌వీరంతా పాఠశాలకు విచ్చేసి విద్యార్థులకు అమరవీరుల గురించి సందేశాన్నితెలియచేసారు. అలాగే పోలీస్‌శాఖ విధినిర్వహణలో చేసే సేవలపట్ల విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయులు కెనరెడ్డి సమక్షంలోజరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

# కార్తీకమాసం ప్రారంభం రోజునే భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త



శివకేశవులకు అత్యంత ప్రీతికరమైన కార్తీకమాసం నేటిరోజు బుధవారం నుండి ప్రారంభంకావడంతోశివ, వైష్ణవాలయాలు భక్తుల దర్శనసందడితో కిటకిటలాడాయి. సూర్యోదయ త్పూర్వమేఉపవాసదీక్షతోఉన్నభక్తులు పాటించిన భక్తులు దేవాలయాలను సందర్శించారు. పాయకరావుపేట, తుని పట్టణ ప్రాంతాలలో ఉన్న శివ, వైష్ణవ ఆలయాలను దర్శించిన భక్తులు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు ఆచరించారు. కట్టోల్లోంద శ్రీతాండవా శివలింగేశ్వరస్వామి ఉమామహేశ్వరి అమ్మవారి ఆలయాన్ని భక్తుల విశేషంగా దర్శించారు. ఇక్కడ తాండవానదిలో స్నానమా చరించి ఆరటిదొప్పలలో నూనెవత్తులు వెలిగించి నీటిలో విడిచిపెట్టారు. ఆలయఅర్చకులు వేంకటేశ్వరశర్మఆలయ కమిటీ పర్యవేక్షణలో భక్తులచే ప్రత్యేక పూజలు ఆచరింపచేసారు. ఉమామహేశ్వరి అమ్మవారిని దర్శించిన భక్తులకు శరగానంతో వేదాశిస్సులతో వెంకటేశ్వరశర్మ ఆశీర్వదించారు.గురు ఉత్సవాలకు శివభక్తులకు మాలధారణ గావించారు. శివలింగ వద్ద ఇందుకు సంభందించినప్రత్యేకపూజలను వారిచేత స్వయంగా చేయించారు. ఈఏడాది కార్తీకమాసంలో శివమాలలుధరించేందుకు భక్తులు సుముఖత చూపుతున్నట్లు ఉటంకవాని తెలిపారు. కార్తీకమాసంలోభక్తులకు సౌకర్యాలను సమకూర్చడం పట్ల ఆలయకమిటీ ప్రత్యేక దృష్టిసారించడంజరిగిందనియమని శివమాల దీక్షాపరులు పైడిబాబు తెలియచేసారు.

# తాండవా తిరుగుతుంది: మంత్రి దాడిశెట్టిరాజా హామీ

పాయకరావుపేట రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త



తాండవాచక్కెర ఫ్యాక్టరీ మ నుగడపై బుధ వారం ఏపి రహదారులు భవనాలశాఖా మంత్రి దాడిశెట్టిరాజాను కార్మికులంతా కలిసారు. తాండవాఫ్యాక్టరీని నడిపించి కార్మికులకు జీవనోపాధి కల్పించి ఆదుకోవాలంటూ విజ్ఞప్తి చేసారు. జీతాలు రాకపోవడంతో ఎదుర్కొం టున్న ఇబ్బందులను మంత్రి దాడిశెట్టిరాజా దృష్టికి విన్నవించారు. ఫ్యాక్టరీసమస్యలపై ప్రత్యేకదృష్టి సారించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి సమస్య తెలియచేసి సమస్య పరిష్కారం దిశగా తోడ్పడతానని తాండవాచక్కెరకర్మాగారం తిరుగుతుందని మంత్రి రాజా హామీ ఇచ్చారు.

# క్రీడా సంబరాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

నక్కపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించే విధంగా క్రీడాకారులకు ఎప్పుడూ మంచి జరిగేలా చూస్తుందని పాయకరావుపేట ఎమ్మెల్యేగొల్లబాబూరావు అన్నారు. ఈ సంద ర్భంగా క్యాంపు కార్యాల యంలో 2022 క్రీడా సంబరాలు పోస్టర్‌ను ఆవిష్కరించారు. క్రీడలు పర్యాటక శాఖామంత్రిఆర్‌కెరోజా అలాగే శాప్‌చైర్మన్ బైరెడ్డిసిద్ధార్థరెడ్డి క్రీడాకారుల భవిష్యత్‌కు ఉపయోగపడే పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని క్రమంలో వారు మాట్లాడుతూ క్రికెట్, బ్యాడ్మింటన్, ఖోఖో కబడ్డీ క్రీడాంశాల్లో జిల్లాజోనల్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు రూ50 లక్షల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు జిల్లాస్పోర్ట్స్‌అథారిటీ అధికారి నగిరెడ్డిసూర్యారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూలు పిడి కుందూరురాజు, కోచ్‌రాంబాబు, హాకీ కార్యదర్శి కొల్నాటి తాతాజీ, నానాజీ పాల్గొన్నారు.

# 98వ వార్డులో జీవిఎంసి కమిషనర్ విస్తృత పర్యటన

పలు సమస్యలపై కార్పొరేటర్ వినతి



సింహాచలం ప్రభాతవార్త

జీవిఎంసి నగర కమిషనర్ పి. రాజాబాబు బుధ వారం 98వ వార్డులో పర్యటిం చారు. ఉదయాన్నే వార్డులోకి వచ్చిన కమిషనర్ ని కార్పొరేటర్ పివిఎన్. నరసింహం కలిసి పలు సమ స్యలను ప్రస్తావించారు. ప్రధానంగా భైరవవాక ప్రధాన రహదారికి సమీపంలో కొండగెడ్డ వద్ద ప్రయివేటు స్కూలు యాజమాన్యం నిర్మించిన వంతెన వలన ఎదురవుతున్న ఇబ్బందులను కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ వంతెన వల్ల రామస్వామెరువులోకి రావలసిన వర్షం నీరు దారిమళ్లిపోయిందని ఫిర్యాదు చేశారు. ఈ చెరువు నీటిపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న విజినిగిరిపాలెం రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఎన్ఏడి కాలని, ఎంఎంటిసి కాలని వద్ద ఉన్న కొండ గెడ్డలు దారిమళ్లిపోయి కాలనీల్లోకి నీరు చేరుతుందని కార్పొరేటర్ కమిషనర్ కి వివరించారు. టిటిడియస్ రహదారి పూర్తికాకపోవడంతో ఎదురవుతున్న ఇబ్బందులు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. మైత్రినగర్ లో ఇండోర్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ కాలనీవాసులుతో కలిసి కమిషనర్ కి వినతిపత్రాన్ని అందజేశారు. వార్డులో సమస్యలను తెలుసుకున్న కమిషనర్ పరిశీలించి చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ కి చెప్పారు. చిన్నచిన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. కొండగెడ్డలకు సంబంధించి దేవస్థానం భూములతో ముడిపడి ఉన్నందున సంబంధిత అధికారులతో చర్చిస్తామని చెప్పారు. కమిషనర్ వెంట కార్యనిర్వాహక ఇంజినీర్ సంతోష్, జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు ,ఏసిపి రమణమూర్తి ,వార్డు అధ్యక్షుడు పంచదార్ల .శ్రీనివాస్ ,వివిధ విభాగాలకు చెందిన అధికారులు ,సిబ్బంది ఉన్నారు.

# బీసీల అభ్యున్నతే వైఎస్సార్‌సీపీ ధ్యేయం

-మూడేళ్లలో పాలనలో రాజకీయ సాధికారత -బ్యాక్వర్డ్ నుంచి బ్యాక్ బోన్ క్యాస్ట్‌గా బీసీ - బీసీల సమావేశంలో పార్టీ నేతలు

అల్లిపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త




బీసీల అభ్యున్నతే ధ్యేయంగా, బీసీ ఉపకులాల రాజకీయ సాధికారతకు కృషి చేసిన ఏకైక పార్టీగా వైఎస్సార్‌సీపీ చరిత్రలో నిలుస్తుందని ఆ పార్టీ నేతలు పేర్కొన్నారు. రాష్ట్ర జనాభాలో 50శాతానికిపైగా ఉన్న వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం పార్టీ ఇప్పటి వరకు చేసిన కృషి గతంలో ఏ ప్రభుత్వం పాలనలోనూ చూడలేదన్నారు. గత మూడున్నరేళ్ల పాలనలో బీసీల కోసం చేపట్టిన పథకాలు కార్యక్రమాలపై బీసీ నేతలతో ఆత్మీయ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో స్పీకర్ తమ్మినేని సీతారాం, వైఎస్సార్ సీపీజాతీయ ప్రధాన కార్యదర్శి రాజసభ సభ్యులు విజయసాయిరెడ్డి, మంత్రులు బొత్స సత్యనారాయణ, విడదల రజిని, సీదిరి అప్పలరాజు, కారుమూరి నాగేశ్వరరావు ఎంపీ మార్గాని భరత్, పార్టీ బీసీ వింగ్ ప్రెసిడెంట్ జంగా కృష్ణమూర్తి పాల్గొన్నారు. సభలో ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గంలోని ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రత్యేక రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. గత టీడీపీ పాలనలో బీసీల అభివృద్ధిని గాలికి వదిలేశారని చంద్రబాబు కేవలం రాజకీయల కోసం బీసీలను ఉపయోగించుకున్నారని విమర్శించా రు.




అందుకోసమే బీసీ వర్గాల ఆర్థిక రాజకీయ అభివృద్ధి కోసం ప్రత్యేక పథకాలు అమలు చేసినట్లు వివరించారు. ఓబీసీ రిజర్వేషన్ బిల్లును వైఎస్సార్‌సీపీ రాజ్యసభలో ప్రవేశపెట్టిన అంశాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. బీసీల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టబోయే కార్యక్రమాలపై జిల్లా స్థాయి సమావేశాలు నిర్వహిస్తామన్నారు. స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ గత మూడున్నరేళ్లలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం బీసీల కోసం చేసింది ప్రారంభం మాత్రమేనని పేర్కొన్నారు. బీసీ ఇతర వెనుకబడిన కులాల రాజకీయ, ఆర్థిక సాధికారతకు కృషి చేస్తున్న సీఎం సంఘసంస్కర్తగా చరిత్రలో నిలుస్తారన్నారు. సీఎం జగన్ దార్శనిక నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత బీసీ నేతలపైనే ఉందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 225మంది బీసీ నేతలు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోండి : ఎమ్మెల్యే

నక్కపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్ట భద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అర్హతలున్న పట్ట భద్రు లందరూ ఓటునమోదు చేసు కోవాలని పాయ కరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావుకోరారు. బుధవారం సాయంత్రం ఎస్.రాయవరం మండల కేంద్రమైన అడ్డురోడ్డు సెంటర్ నందు నియోజకవర్గపు స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బందితోపాటు వివిధ విభాగాలకు సంబంధించి ఉద్యోగులతో సమావేశమయ్యారు. పట్టభద్రులకు సంబంధించి గతంలోనమోదు చేసుకున్న ఓట్లు ఉండవని, అందరూ నూతనంగా ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్లో చేసుకోవచ్చునని, అందరూ సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నాలుగు మండలాలకు సం



బంధించిన ఎండీవోలు దెందుకూరి సీతారామరాజు, తహశీల్దార్లు సుబ్రహ్మణ్యంశాస్త్రి, రామచంద్రమూర్తి, ఎంఇవో మూర్తి, ఇవో ఆర్డీ వెంకట నారాయణలతోపాటు పలువురు ఉన్నారు.

# అభివృద్ధి పనులపై ప్రత్యేకాధికారి సమీక్ష

నక్కపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా అమలు చేస్తు న్న అభివృద్ధి పనులపై మండల పరిషత్ ప్రత్యే కాధికారి ఎం.శ్రీలత న మీక్ష నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి దెం దుకూరి సీతారామరాజు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకుగృహ నిర్మాణాలు, నాడు-నేడు, అంగన్వాడీ భవనాలు, సచివాలయ భవన నిర్మా ణాలు, సంపద కేంద్రాల



పరిస్థితులపై పూర్తి స్థాయిలో చర్చించారు. సకాలంలో భవనాలు పూర్తయేటట్లు చూడాలని నిర్దిష్ట వర్తిని సూచిం చారు. తహశీల్దార్ సుబ్రహ్మణ్యంశాస్త్రి, ఇవో ఆర్డీ వెంకటనారాయణ, హౌసింగ్ అధికారులు ఉన్నారు.

# నేడు, రేపు నియోజకవర్గపు స్థాయి క్రీడలు

నక్కపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గపు స్థాయి క్రీడలు పోటీలు గురు, శుక్రవారాల్లో పాయకరావుపేట కొనసా పాఠశాలల్లో జరుగుతాయని పిడి కుందూరు రాజు ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఈ పోటీలను పాయకరావుపేట శాసనసభ్యులు గొల్లబాబూరావు చేతుల మీదుగా ప్రారంభించనున్నారని, ఈ పోటీలను జయప్రదం చేయాలని రాజు కోరారు.



టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు మాజీ ఎమ్మెల్యే, పాయకరావుపేట నియోజకవర్గపు ఇన్‌చార్జి వంగలపూడి అనిత శ్రీ వరాహలక్ష్మి నరసింహస్వామిని బుధవారం దర్శించుకున్నారు. సింహాచలం కొండపై ప్రత్యేక పూజల అనంతరం గోసాలను సందర్శించిన దృశ్యం (ప్రభాతవార్త-నక్కపల్లి)

# ప్రశాంతంగా వార్డు వాలంటీర్ల ఇంటర్వ్యూలు

నక్కపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



మండలంలోని ఖాళీ గా ఉన్న వార్డు వాలం టీర్లకు జిల్లా కలెక్టర్, సిఇవో ఆదేశాల మేరకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం బుధవారం నిర్వహించిన ఇంట ర్వ్యూలు ప్రశాంతంగా నిర్వహించారు. ఎం డిఓ దెందుకూరి సీతా రామరాజు, ఇవో ఆర్డీ వెంకటనారాయణలు, మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరాలు పరిశీలించారు.

# 400 లీటర్లు సారాపులుపు ధ్వంసం

నక్కపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



నాటు సారా తయారీకట్ట దాడులు చేసిన ఎస్‌హెచ్ ఎస్ఈబి పాయ కరావు ఎఖలాకు 400 లీట ర్లు నాటుసారా తయారీకి వినియోగించే పులు పును గుర్తించి ధ్వంసంచేసారు. నక్కపల్లి మండ లం లో చినతీనార్ల ప్రాంతంలోని గునుపూడిలో బుధవారం ఎస్‌ఫోర్స్‌మెంటు సిఐ తేజోవెంకటకుమార్ నేతృత్వంలో సిబ్బంది నాటుసారా తయారీ ప్రాంతాలను క్షుణ్ణంగా గాలించారు. దీంతో గుర్తించిన 400 లీటర్లు సారాపులుపు ధ్వంసంచేసారు. అనంతరం గునుపూడి గ్రామంలో నాటుసారా తయారీ అమ్మకాల వల్ల కలిగే అనర్థాలు ఇబ్బందులు కేసులు తదితర అంశాలపైగ్రామంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేసారు. సంఘవ్యతిరేక కార్యకలాపాలుసాగించడం వల్ల కేసుల్లో చిక్కుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దంటూ హితవు చెప్పారు.

# కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా విశేష పూజలు నిర్వహించిన దామా సుబ్బారావు దంపతులు



అల్లిపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

శ్రీకాళీ అన్నపూర్ణాదేవి సమేత శ్రీ విశ్వేశ్వరదేవాలయాల మాత్యశ్రీనగర్ కుర్మన్నపాలెం నందు కార్తీక మాసం శుద్ధ పాడ్యమి సందర్భంగా రాష్ట్ర ఆదనపు కార్యదర్శి, 86వ వార్డు ఇన్‌చార్జి అయిన దామా సుబ్బారావు దామా దమయంతి దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు అందరూ ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు యావన్మంది కార్తీక మాస పూజలలో పాల్గొనవలసిందిగా వారు కోరారు.

# ఆంజనేయ స్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవాలు

చోడవరం, అక్టోబరు 26, ప్రభాతవార్త



నెల రోజులు కార్తీక దీపోత్సవం లింగాష్టకం, శివ పంచాక్షరి అనంతరం గోపూజ, అభయాంజనేయ స్వామికి విశేష పూజలు నిర్వ హించ నున్నారు. ప్రతిరోజు మధ్యా హ్నం 50మందికి అన్న సమా రాధన కార్యక్రమం భక్తుల సహకారంతో జరు గుతుం ది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మల్ల శ్రీనివాసరావు, జెడ్పీటీసీ శ్రీకాంత్, వైస్ ఎంపీపీ బుద్ద గంగరాజు, షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు కరగడం రామునాయుడు, వార్డుమెంబర్ ఆదారి సోమేశ్వరరావు, ఆలయ కమిటీ చైర్మన్ కర్రి శంకరరావు, గౌరవ అధ్యక్షుడు దొడ్డిసాయి, సూరి అప్పారావు, ఆలయ కన్వీనర్ దాడి సత్యనారాయణ, అంజనేయ స్వామి అయ్యప్ప స్వామి శివ స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# చోడవరం పంచాయతీలో ఫ్యామిలీ ఫిజిషియన్



చోడవరం, అక్టోబరు 26, ప్రభాతవార్త

చోడవరం గ్రామ పం చాయతీ ద్వార కానగర్‌లో ఫ్యామిలీ ఫిజి షియన్ కార్య క్రమాన్ని ప్రారంభించారు. ద్వారకానగర్‌లో సుమారు 53మంది వైద్య సేవలు అందు కున్నారు. ప్రజలకు వైద్యం మరింత అందుబాటులో వుండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపడుతుందని డాక్టర్ దమయంతి అన్నారు. ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు వున్న వెంటనే డాక్టర్లను సంప్రదించి వైద్యసేవలు అందుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా ద్వారకానగర్‌లో గర్భిణీ స్త్రీలు, బీపీ షుగర్ సంబంధించిన వారు ఎక్కువగా వైద్యసేవలు అందుకున్నారని తెలిపారు. అలాగే ద్వారకానగర్‌లో అంగన్‌వాడీ సెంటర్ పిల్లలను అలాగే ప్రాథమిక పాఠశాల ద్వారకానగర్‌లో వున్న పిల్లలను పరిశీలించారు. కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీ సుజాత, సచివాలయం ఏఎన్ఎం హేమ, ఆశ కార్యకర్త ద్వారపురెడ్డి అరుణ శ్రీనివాస్, సాయిజ్యోతి లక్ష్మీ, కుంద్రపు మాధురి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, ప్రణాళిక బద్ధంగా విద్యనభ్యసించాలి

టౌన్ సీఐ గణేష్

నర్సీపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త




విద్యార్థులు క్రమశిక్షణ, ప్రణాళిక బద్ధంగా విద్యనభ్యసిస్తే ప్రతివిద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని నర్సీపట్నం టౌన్ సీఐ గణేష్ అన్నారు. నర్సీపట్నం ఎస్ఎవిఎన్ వొకేషనల్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టౌన్ సీఐ గణేష్ మాట్లాడుతూ పై విధంగా విద్యా ర్థులకు సూచనలు చేశారు. మరో ముఖ్యఅతిథిగా నర్సీపట్నం పశువైద్య అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు గురించి తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రణాళిక బద్ధంగా చదవాలని సూచించారు. విద్యార్థిని, విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఉమామహేశ్వరి, ఫౌండర్ అప్పలనాయుడు, శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ చొరవతో అభివృద్ధి, సంక్షేమం పనులకు నిధులు మంజూరు

రూ 20 కోట్లతో పనులు - కృతజ్ఞతలు తెలియజేసిన నియోజకవర్గం ప్రజలు

అరకులోయ, అక్టోబర్ 26, ప్రభాతవార్త



అరకులోయ నియోజకవర్గంలో ప్రజా నేతగా పేరొందిన స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, నియోజకవర్గం పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి జరిపారు. దీనిలో భాగంగా నియోజకవర్గం పరిధిలో పలు అభివృద్ధి, సంక్షేమ పనులకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ చొరవతో సుమారు 20 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయి. సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అమరావతిలో జరిగిన ముఖ్యమంత్రి ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ధనుంజయ రెడ్డి అధ్యక్షతన అభివృద్ధి, సంక్షేమం అలాగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహణ పై ప్రత్యేకంగా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ పాల్గొని గత దశాబ్దాల కాలం నాటి నుండి ఉన్న సమస్యలను తెలియపరచిన, వాటి పరిష్కారానికి నిధులు మంజూరు అయ్యేలా తన వంతు కృషి జరిపారు. ఈ సందర్భంగా బుధవారం విలేకరులతో ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ మాట్లాడుతూ నియోజకవర్గంలో పలు అభివృద్ధి, సంక్షేమ పనులకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీ రణజిల్లెడ వాటర్ ఫాల్స్ సమీపమున మినీ రిజర్వాయర్ జలాశయము నిర్మాణం సాగునీరు మరియు తాగునీరు, పరిసర ప్రాంతాలలోని వ్యవసాయదారులకు సుమారు 110.11 ఎకరముల వీస్తీర్ణములో వ్యవసాయమునకు సాగునీరు అందించుటకు 96 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. అదే విధంగా దుంబ్రిగుడ మండలం కింముఅండ గ్రామ పంచాయతీ పరిధిలోని సంపంగి గెడ్డ సమస్య పరిష్కారం కొరకు, అలాగే చంపపల్లి బ్రిడ్జి వంతెన నిర్మాణమునకు సంయుక్తంగా రెండు కోట్ల 50 లక్షలు , ముంచంగిపుట్టు మండలం సుజన కోట గ్రామ పంచాయతీ పరిధిలోని పర్యాటక శాఖ ఆధ్వర్యంలో గిరిజన ఆదివాసీ సహిత సంస్కృతి కేంద్రం రిసార్ట్ మరియు పెదబయలు మండలం అరడకోట గ్రామ పంచాయతీ బొంగదారి గ్రామ సమీపంలోని వాటర్ ఫాల్ ఆత్యాధునిక సుందరీకరణ నిర్మాణం కొరకు సంయుక్తంగా 4 కోట్ల రూపాయలు నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ తెలియజేసారు. అంతేకాకుండా అనంతగిరి మండలం భీంపోలు గ్రామ పంచాయతీ రామచంద్రపురం గ్రామ సమీపంలోని గత దశాబ్దాల కాలం నాటి సమస్య అయిన బ్రిడ్జి వంతెన నిర్మాణం కొరకు 4 కోట్ల రూపాయలు మంజూరయ్యాయన్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా నియోజకవర్గంలోని పలు రహదారి సమస్య ఉన్న ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఇదిలా ఉండగా అరకులోయ నియోజకవర్గం పరిధిలో దీర్ఘకాలికంగా నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించిన స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కు నియోజకవర్గం ప్రజలు తమ కృతజ్ఞతలు తెలియజేసారు.



గడప గడప కార్యక్రమంలో భాగంగా మండలంలోని గునుపూడి గ్రామంలో పర్యటించిన పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఇంటింటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న దృశ్యం. సర్పంచ్ ఉలింపూడి పేర్రాజు, మణిరాజు, సురేష్‌రాజులు ఉన్నారు. (నక్కపల్లి- ప్రభాతవార్త)

# యలమంచిలికి సత్కారం... ఆలయానికి 50వేలు వితరణ

నక్కపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



నక్కపల్లి జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న సిద్ధి వినాయకుని ఆల య నిర్మాణానికి నక్కపల్లి మండలం సారిపల్లి వానిపాలెంకి చెందిన మాజీ పిఏసిఎస్ ఉపాధ్య క్షులు యల మంచిలి తాతబాబు ఆలయ నిర్మాణానికి సంబంధించిన బిల్డర్ కాంట్ కమిటీకి 50 వేలు విరాళంగా అందజేశారు. బుధవారం ప్రతిష్టాత్మకంగా నిర్మించే ఆలయాన్ని పరిశీలించిన తాతబాబు 50 వేలు వితరణ అందజేయడంతో కమిటీ సభ్యులు మామిడి వరహాలు బాబు, లోవరాజు, మహేష్, రాజాబాబు, వెంకటరమణ, కృష్ణ, త్రిమూర్తులు ఆధ్వర్యంలో ఘనంగా తాతబాబును సత్కరించారు.

# జ్ఞానాపురం శ్రీయెర్నిమాంబ హుండీ ఆదాయం రూ. 10,78,251

## దేవాలయ కార్యనిర్వహణ అధికారి సురేష్‌బాబా

జ్ఞానాపురం, అక్టోబరు 26, ప్రభాతవార్త

జ్ఞానాపురం శ్రీ యెర్నిమాంబ అమ్మవాకి హుండీ లెక్కింపును బుధవారం నిర్వహించారు. ఆలయ అధికారి సురేష్‌బాబా, జ్ఞానాపురం శ్రీ యెర్నిమాంబ సంక్షేమ సంఘం కార్యదర్శి గవర రమణలతో పాటు దేవాలయ ప్రత్యేక అధికారులు, బ్యాంక్, పోలీసుల సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సాగిన ఈ కార్యక్రమంలో అమ్మవారికి భక్తులు విశేషంగా కానుకలు సమర్పించుకున్నారు. ఈ ఏడాది సెప్టెంబరు 22వ తేదీ నుంచి అక్టోబరు 26వ తేదీ వరకు అంటే సుమారు 35 రోజులకు గాను 10 లక్షల 78వేల 251 రూపాయలు వచ్చినట్టు కార్యనిర్వహణ అధికారి సురేష్‌బాబా తెలిపారు. ప్రతి నెల అమ్మవారి హుండీ లెక్కింపు ద్వారా లక్షలాది రూపాయలు సమకూరుతున్నట్టు ఆలయ కార్యదర్శి గవర రమణ తెలిపారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు మౌళిక వసతుల కల్పన చేయడంలో దేవదాయశాఖ ఆలోచన చేయాలని ఆయన అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో సేవాసంఘం సభ్యులు, పరిసర ప్రాంతాల నుంచి అమ్మవారి భక్తులు పాల్గొని అమ్మవారి ఆదాయాన్ని లెక్కించారు. హుండీ ఆదాయ లెక్కింపు పర్యవేక్షునిగా మరో అధికారిణి దేవదాయశాఖ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ శిరీషా నియమించారు.

## మత్స్యకార సొసైటీ ఎన్నికలకు సర్వం సిద్ధం

గొలుగొండ అక్టోబర్ 26, ప్రభాతవార్త

తాండవా జలాశం స్వదేశీమత్స్యకారుల సంఘం ఏన్నికలకు సర్వం సిద్ధం చేసారు. గొలుగొండ కేంద్రంగా జరిగే ఏన్నిక గురువారం నిర్వహిచనున్నారు. ఈ ఏనిన్కల్లో మత్స్యకారలు తమ సంఘానికి అధ్యక్షుడు, సెక్రెట్రీతోపాటు ఐదుగురు డైరెక్టర్లు ఏన్నుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# తాగునీటిసౌకర్యం కల్పనకే వైసిపి ప్రభుత్వ అధిక ప్రాధాన్యత

## అరకు పార్లమెంట్ సభ్యులు గొడ్డేటి మాధవి

కొయ్యూరు, అక్టోబర్26, ప్రభాతవార్త



రాష్ట్రంలోని ప్రతిగ్రామంలో తాగునీటిసౌకర్యకల్పనకే సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసిపిప్రభుత్వం అధికప్రాధాన్యత నిస్తోందని అరకుపార్లమెంటుసభ్యురాలు గొడ్డేటిమాధవి అన్నారు. బుధమండలంలోని వెలగలపాలెంలో పంచాయితీనిధులతో నిర్మించిన వాటర్‌ట్యాంకును బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఏప్రభుత్వం అమలుచేయనివిధంగా ఇంటింటికీకుళాయిని అందిస్తున్న ఘనత సిఎం జగన్‌దేనన్నారు. కార్యక్రమంలో నేనుసైతం ఛారిటబుల్‌ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్, జెడ్పీటిసి వారానూకరాజు, వెలగలపాలెం, శరభన్నపాలెం గ్రామ పంచాయితీ సర్పంచులు ఇరువాడ రత్నకుమారి, కె.సత్య నారాయణ, డౌనూరు ఎంపిటిసి బిడిజనఅప్పారావు, యువనేత గొడ్డేటిమహేష్‌బాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కొయ్యూరు పోలీసుస్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్‌హౌస్



కొయ్యూరు, అక్టోబర్26, ప్రభాతవార్త

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు సందర్భంగా బుధవారం కొయ్యూరు పోలీసుస్టేషన్‌లో ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఉన్నతాధికారుల సూచనల ప్రకారం కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు ఆధ్వర్యంలో కొయ్యూరు పోలీసుస్టేషన్‌లో కాకరపాడు గురుకుల కళాశాల ఇంటర్ విద్యార్థులకు ఓపెన్‌హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కొయ్యూరు ఎస్ఐ రాజారావు, మంప ఎస్ఐ లోకేష్, అలాగే ఎపిఎస్పీ సిబ్బంది పాల్గొని విద్యార్థులకు పోలీసు శాఖ యొక్క విధులు, ప్రజలతోగల సత్సంభంధాలను, ఫ్రెండ్లీపోలీసింగ్ లక్ష్యాన్ని వివరించారు. పోలీసుశాఖలో వినియోగించే ఆయుధాల గూర్చి వివరించడం జరిగింది.

# దివంగత కా.గొడ్డేటి దేముడు..ప్రజల గుండెల్లో 'దేవుడు'

## ఏడో వర్ధంతి వేడుకల్లో అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి

కొయ్యూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త



నిత్యంప్రజలకొరకు పోరాటాలుసాగించిన దివంగత చింతపల్లి ఎమ్మెల్యే కామ్రేడ్ గొడ్డేటిదేముడు ప్రజలగుండెల్లో నిజంగా దేవుడుగా చిరస్థాయిగా నిలిచిపోయారని అరకుపార్లమెంటుసభ్యురాలు గొడ్డేటిమాధవి కొనియాడారు. బుధవారం మండలంలోని వెలగలపాలెంలో సిపిఐనేత, చింతపల్లి మాజీఎమ్మెల్యే గొడ్డేటిదేముడు ఏడవవర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శరభన్నపాలెంలోని దేముడు విగ్రహానికి ఆమె పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1994సం.నుండి ఎమ్మెల్యేగా ప్రజలకు ముఖ్యంగా గిరిజనులకుగెలుపొంది ప్రజాసంక్షేమానికి ఎనలేనికృషి చేసారన్నారు. తనతండ్రిగారైన దివంగత దేముడు గిరిజనులకుచేసిన సేవలే తనకు 2019లో వైసిపినుండి టిక్కెట్టు రావడానికి, అటుపై ఎన్నికల్లో గెలుపొందడానికి దోహదం చేసాయన్నారు. ఎన్నోసేవలందించారన్నారు. మండలానికి ముందుకు సాగేల తన తండ్రిని తాను ఆదర్శంగాచేసుకుని ముందుకుసాగుతానని మాధవి అన్నారు. అటుపై నిరుపేదమహిళలకు చీరలుపంపిణీ చేసారు. కార్యక్రమంలో రాష్ట్రప్రకాశ్ చైర్మన్ శరభకుల్లిబాబు, జెడ్పీటిసి వారానూకరాజు, శరభన్నపాలెం సర్పంచ్ కె.సత్యనారాయణ, ఎంపిటిసి బిడిజనఅప్పారావు, మాజీమండలపార్టీ అధ్యక్షులు సింహాచలం, యువనేత గొడ్డేటిమహేష్, కుటుంబసభ్యులు,ఆత్మీయులు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ పరివర్తనలో భాగంగా నాటుసారాపై దాడులు, నలుగురు అరెస్టు



కొయ్యూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త

ఆపరేషన్ పరివర్తనలో భాగంగా నాటుసారాను నియంత్రించేందుకు పోలీసులు ముమ్మరయత్నాలు సాగిస్తున్నారు. ఇందులోభాగంగా జిల్లా ఎస్పీఆదేశాల మేరకు కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు నేతృత్వంలో కొయ్యూరు ఎస్ఐ రాజారావు, మంప ఎస్ఐ లోకేష్, ఇతర పోలీససిబ్బంది కలిసి రాజేంద్రపాలెం, సురేంద్రపాలెం, కింగరం, బూదరాళ్ళపాలెం తదితరగ్రామాల పరిసరాల్లో బుధవారం దాడులు నిర్వహించిన పోలీసులు విక్రయించడానికి సిద్ధంగా ఉంచిన 55లీటర్ల నాటుసారాను స్వాధీనంచేసుకుని నలుగురువ్యక్తులను అరెస్టుచేసారు. వీరిలో కొయ్యూరు పోలీసుస్టేషన్ పరిధిలోనివారు ముగ్గురుకాగా, ఒకరు మంప పోలీసుస్టేషన్ పరిధిలోని బూదరాళ్ళపాలెం గ్రామస్తుడు. ఈ నలుగురు నిందితులపై కేసునమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్ఐలు వివరించారు. ఇరువురు ఎస్ఐలు మాట్లాడుతూ నాటుసారా తయారుచేసినా, విక్రయించినా కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

# పోరాటాల యోధుడు, ఏజెన్సీ ఎర్రసూర్యుడు కా.గొడ్డేటి దేముడు

## సిపిఐ ఆధ్వర్యంలో దివంగత ఎమ్మెల్యే ఏడో వర్ధంతి వేడుకలు

కొయ్యూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త



పోరాటాలయోధుడు, ఏజెన్సీఎర్రసూర్యుడు దివంగత చింతపల్లి మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ గొడ్డేటిదేముడు అని నలువురు సిపిఐనేతలు కొనియాడారు. బుధవారం సిపిఐనేతృత్వంలో మండలంలోని వెలగలపాలెంలో మాజీఎమ్మెల్యే, దివంగత కా.గొడ్డేటిదేముడు ఏడోవర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేముడు విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సిపిఐబలోపేతానికి ఎంతోకృషిచేసిన నేతల్లో కామ్రేడ్ దేముడు ఒకరన్నారు. ఆయన ప్రజలకు చేసిన సేవలు మరువలేనివన్నారు. ఏజెన్సీలో ఎన్నో ఉద్యమాలను ఆయన చేపట్టి ఎన్నో గిరిజనులసమస్యల పరిష్కారానికి కృషిచేసారని కొనియాడారు. ఆయనలేనిలోటు పార్టీకి, ప్రజలకు తీర్చలేనిదన్నారు. కార్యక్రమంలో సిపిఐనేతలు బాలేమ్‌పల్లి వెంకటరమణ, పార్టీకనకర్మనారాయణ, మారెడ్డి రామునాయుడు, మేకాభాస్కర్రావు, జరుపాడదేముడు, తదితరనేతలు, అభిమానులు, సిపిఐకార్యకర్తలు పాల్గొని సంస్మరణ ర్యాలీ నిర్వహించారు.

# వైభవంగా కార్తీక మాసం ఉత్సవాలు ప్రారంభం

అల్లిపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త



దొండపర్తి దేవాదాయ ధర్మాదాయశాఖ శ్రీరామ పంచాయితన దేవస్థానంలో అత్యంత వైభవంగా కార్తీక మాసం ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యశర్మ శైవాగమ సాంప్రదాయంలో కాశీ విశ్వేశ్వరుని సన్నిధిలో పరమేశ్వరునికి అభిషేకాలు అర్చనలు పార్వతి దేవి అమ్మవారికి కుంకుమార్చనలు పేద గోత్రనామాలతో ఘనంగా నిర్వహించారు. అభిషేకంలో పాల్గొన్న భక్తులు పంచాక్షరి మంత్రాన్ని స్మరిస్తూ కాశీ విశ్వేశ్వరుని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరావు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎవి రాజశేఖర్ ఆలయ సిబ్బంది, స్థానికులు పరిసర ప్రాంత వాసులు పాల్గొని శ్రీస్వామివారిని దర్శించుకున్నారు. దర్శనం చేసుకున్న భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి

5వపేజీ తరువాయి

కార్మిక రాజ్యభీమా ఆసుపత్రికి సంబంధించి అన్ని అనుమతులు సత్వరం మంజూరు చేయాలని జీవీఎంసీ, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ ఔత్సాహికులకు గతంలో కేటాయించి తిరిగి తీసుకున్న ఐలా భూములలో 72మందికి గాను 54 మందికి తిరిగి కేటాయించామని, మిగిలిన 18 మందికి కూడా సత్వరమే కేటాయించాలని ఏపీఐఐసి జోనల్ అధికారికి ఆదేశించారు. గాజువాక ఆటోనగర్‌లో వివిధ పరిశ్రమలకు జీవీఎంసీ ద్వారా త్వరలోనే నీటి సరఫరా ఏర్పాట్లుచేయడం జరుగుతుందన్నారు. పెందుర్తి మండలం గుఱ్ఱంపాలెం లో గల పరిశ్రమల ప్రాంతానికి ఐలా హోదా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారికి సూచించారు. మధురవాడ ఐటిపార్కు వద్ద బస్ సౌకర్యం, పోలీసు చెక్‌పోస్టు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ, పోలీసు అధికారులను ఆదేశించారు. పనిచేయని వీధి లైట్లు అన్ని మరమ్మతులు చేయాలని జీవీఎంసీ సిబ్బందికి సూచించారు. 23 మంది పారిశ్రామిక వేత్తలకు రూ.85,28,444 ప్రోత్సాహకాలు అందించినట్టు తెలిపారు. గాజువాకలో ఆటోనగర్ వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జి పనులు త్వరగా ప్రారంభించాలని ఏపీఐఐసి, ఐలా అధికారులను ఆదేశించారు. ఆటోనగర్‌లో హరిత వనాలను విరివిగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఐలా కమిషనర్‌కు సూచించారు. ఆటోనగర్ పరిసర ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి కాలుష్య ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏపీఐఐసికి సంబంధించి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి రామలింగేశ్వరరాజు, ఏపీఐఐసీ జెడ్ఎం రంగయ్య, ఐలా చైర్మన్ రఘు, ఐలా ఆటోనగర్ అధ్యక్షుడు బాలాజీ, చిన్న పరిశ్రమల అధ్యక్షుడు సాంబశివరావు, ఎంఎస్ఎంఈ ఏడీ శ్రీను, ఏపీ ట్రాన్స్‌కో, జీవీఎంసీ, వ్యవసాయ, మత్స్యశాఖ, అగ్నిమాపక, టౌన్ ప్లానింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మా ఊరిలో నాటుసారా ఉంది... పట్టించుకోండి...

5వపేజీ తరువాయి

కార్యక్రమం నిర్వహించారు. సారాను ఎవరైతే తయారు చేస్తున్నారో వారిపై కేసులు నమోదు చేశారు. అధికారులుస్పందించిన తీరుపై గ్రామస్తులు మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు సర్పంచ్ అయినంపూడి పేర్రాజు (బాబు), అయినంపూడి మల్లిరాజు, సురేష్ రాజు, శీరం నర్సింహమూర్తిలు ఉన్నారు.

# బాబోయ్ దోపిడీ దొంగలు

5వపేజీ తరువాయి

తెలియని వ్యక్తులు కిటికీ గ్రిల్స్ తొలగించి లోనకు చొరబడ్డారు. బయట ఇద్దరు వ్యక్తులు నిలబడగా, మరో ఇద్దరు ఇంట్లోకి ప్రవేశించి, చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటనను ప్రశ్నించిన లావణ్యపై కత్తితో దాడికి పాల్పడ్డారు. తొడల భాగంలోనూ, ఛాతీపైనా కోసేశారు. దీంతో ఆమె గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడకు చేరుకునేసరికి దొంగలు అక్కడి నుండి పరారయ్యారు. సమాచారం అందుకున్న పెందుర్తి క్రైమ్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని లావణ్యను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉండగా పోలీసులు తొలుత చెడ్డీ గ్యాంగ్ పనిగా అనుమానించినప్పటికీ దోపిడీ జరిగిన తీరుపై పలు అనుమానాలు ఉండడంతో స్పష్టతకు రాలేకపోతున్నారు. నేరస్తులను త్వరలోనే పట్టుకొంటామని పోలీసులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. పెందుర్తి క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పాత్రికేయులు పసుపులేటి రాము ఇకలేరు

5వపేజీ తరువాయి

కోసం అలుపెరగని పోరాటం చేసిన రాము ఇకలేరని విషయాన్ని ఎవ్వరూ జీర్ణించకోలేకపోతున్నారు. రాముకు రాష్ట్ర వ్యాప్తంగా వున్న పలువురి సీనియర్ పాత్రికేయులతో పాటు రాజకీయ నాయకులతో కూడా మంచి సంబంధాలే వున్నాయి. ఎటువంటి సమస్య వచ్చినా... నేనున్నానంటూ తోటి పాత్రికేయులకు అభయమిచ్చే రాము మృతి చెందడం చాలా బాధకరమని పలువురు పేర్కొంటున్నారు.

### యూనియన్‌కు తీరని లోటు

పసుపులేటి రాము అకాల మృతికి ఏపీయుడబ్ల్యూజే విశాఖ రూరల్ యూనియన్ తీవ్ర సంతాపం వ్యక్తంచేసింది. ఆయన లేనిలోటు పూడ్చిలేనదని, యూనియన్‌కు తీరని లోటు అని పేర్కొన్నారు. గొప్పవ్యక్తిని యూనియన్ కోల్పోయిందని వివరించారు. రాము మృతికి యూనియన్ నాయకులు స్వామి, మద్దాల రాము, పెంటకోట జోగినాయుడు, కె.చంద్రరాబు, కిషోర్‌లు సంతాపం వ్యక్తం చేశారు.

# జ్ఞానాపురం యెర్నిమాంబకు ఎంఎల్ఏ పూజలు

జ్ఞానాపురం, అక్టోబరు 26, ప్రభాతవార్త

జ్ఞానాపురం శ్రీ యెర్నిమాంబ అమ్మవారిని దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం ఎంఎల్ఏ వాసుపల్లికు సాంప్రదాయబద్ధంగా దుస్సాలువతో ఆలయ అర్చకులు శ్రీకాంత్ గౌరవించారు. అమ్మవారి దేవాలయ అభివృద్ధి పనులపై దేవాలయ అధికారి సురేష్‌బాబా, జ్ఞానాపురం శ్రీ యెర్నిమాంబ సంక్షేమ సంఘం అధ్యక్షులు, గ్రామస్థులైన నమ్మి రాజగోపాల్ ఎంఎల్ఏకు వివరించారు. ఇందులో భాగంగా దేవాలయం ఎత్తు ఎక్కువగా ఉండటం, అమ్మవారు కూర్చున్న స్థానం దిగువన ఉండటంతో స్థానికులు కొంతమంది అమ్మవారి విగ్రహాన్ని ఎత్తు పెంపు చేయాలన్న ప్రతిపాదనను తీసుకొచ్చారు. దేవాలయం నిర్మాణ ప్రారంభంలో అమ్మవారు మహిళా భక్తులమీదకొచ్చి తనను కదిపేందుకు సుముఖత వ్యక్తం చేయలేదు. ఇదంతా స్థానిక పెద్దల సమక్షంలోనే జరగడంతో ఈ విషయాన్ని రాజగోపాల్ ఎంఎల్ఏకు వివరించారు. దీంతో అమ్మవారు నేరుగా తెలియజేయడంతో మనము ఇందులో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని, అమ్మవారి ఇష్టప్రకారమే నిర్మాణం సాగించేలా ఏర్పాట్లు చేయాలని వాసుపల్లి గణేష్‌కుమార్ దేవాలయ అధికారికి తెలియజేశారు. దీంతో అమ్మవారి విగ్రహాన్ని ఎత్తు పెంపు చేయాలన్న నిర్ణయాన్ని పెద్దలంతా వెనుక్కు తీసుకున్నట్టు తెలుస్తుంది. అమ్మవారి విగ్రహాన్ని తొలగించి మరింతగా ఎత్తుగా అమ్మవారిని కూర్చోబెట్టాలన్న ఆలోచన మంచిది కాదని అనేకమంది ఆలయ పూజార్లకు, ఇక్కడి పెద్దలకు చెప్పడం కూడా జరిగినట్టు రాజగోపాల్ తెలిపారు. వందేళ్ళకుపైగా కొలువై ఉన్న అమ్మవారిని లక్షలాది మంది భక్తులు నిత్యం కొలుస్తు, అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు. అమ్మవారి విగ్రహాన్ని ఎత్తు పెంచడం ద్వారా అమ్మవారికి ఉన్న దివ్యమైన శక్తి కొంత కోల్పోయే అవకాశాలున్నట్టు అమ్మవార్లను కొలిచే భక్తులు చెబుతున్నారు. అందరి నిర్ణయాలతో పాటు అమ్మవారి భక్తులు కూడా అమ్మవారు ప్రస్తుతం కూర్చున్న స్థానంలోనే ఉంచేలా చర్యలు తీసుకోవాలంటూ స్థానిక సంఘ పెద్దలకు చెబుతున్నట్టు వారు తెలిపారు. ఈ నిర్ణయాలన్నీ ఎంఎల్ఏకు నివేదించడంతో ఆయన కూడా అమ్మవారిని కదపకుండా దేవాలయ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

# సమాజంలో పోలీసుల పాత్రపై విద్యార్థులకు అవగాహన ఉండాలి



## జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమిశాలి

అనకాపల్లి, ప్రభాతవార్త

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా పోలీసు ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్‌ను 2వ రోజు జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమి శాలి అధ్యక్షతన జాగిలాల విన్యాసాలతో ప్రారంభించారు. విద్యార్థులకు విశేషంగా ఆకర్షించిన జాగిలాల విన్యాసాలు. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పోలీసుల విధి నిర్వహణలో వాడే ఆయుధాల గూర్చి విద్యార్థులు తెలుసుకోవడం ఎంతో అవసరమన్న జిల్లా ఎస్పీ అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో పోలీసు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఓపెన్ హౌస్ ఎగ్జిబిషన్‌ను 2వ రోజు నారాయణ, భాష్యం చైతన్య, జీవీఎంసీ, సంయుక్త తదితర స్కూల్, కాలేజి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆనందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎంఎస్ గౌతమిశాలి మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో భాగంగా వారు వినియోగించే అత్యాధునిక ఆయుధాలు క్రైమ్ కేసు చేధనలో సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ వినియోగం, పోలీసు జాగిలాలు క్రైమ్ కేసుల్లో నిందితులను పట్టుకోవడం మత్తు పదార్థాలను కనిపెట్టడం, బాంబు డిస్పోజల్ పనిముట్లు నేరదర్యాప్తు విధానం తదితర విషయాలను విద్యార్థులకు అవగాహన కల్పించాలని, విద్యార్థులు పోలీసు శ్రమను విధి నిర్వహణలోవారి కష్టాన్ని అర్థం చేసుకొని భవిష్యత్‌లో పోలీసులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించే అవకాశం ఏర్పడడంతో పాటు పోలీసు శాఖ పట్ల మక్కువ కలిగి పోలీసు విధుల్లో చేరేందుకు ఆసక్తి చూపించాలనే ఉద్దేశంతో ఓపెన్ హౌస్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వారోత్సవాల్లో సమాజ భద్రత, దేశ రక్షణకు విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ వివిధ కార్యక్రమాలైన వ్యాసరచన వకృత్వ పరీక్ష పోటీలు విద్యార్థులకు నిర్వహించడంతో పాటు అమరులైన పోలీసు కుటుంబాలను పరామర్శించడం, మెడికల్ క్యాంపు, బ్లడ్ డోనేషన్ క్యాంప్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఓపెన్ హౌస్‌లో బాంబు డిస్పోజబుల్ టీం కమ్యూనికేషన్స్ నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్ స్క్వాడ్ బృందాలు, ఆయుధాల విడి భాగాల సయాచారం గుర్చి (ఎకె-47, పిస్టల్, గ్లో 17, కార్బన్, ఇన్సాస్ రైఫిల్, గ్యాస్ గన్, గ్రేనెడ్ తదితర ఆయుధాలు గూర్చి మాబ్‌ను కంట్రోల్ చేసే వాహనం ప్రదర్శించి జిల్లా ఆర్మ్ రిజర్వ్ పోలీసులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాడీ వర్న్ కెమెరాలు, డ్రోన్ కెమెరా, విహెచ్ఎఫ్ సెట్, రోబో డ్రెస్ ప్రదర్శనలో ఉంచారు. బాంబ్ డిస్పోజల్ టీ వినియోగించే డీప్ సెర్చ్ మెటల్ డిటెక్టర్ టెలిస్కోప్ మ్యానిపులేటర్, రిమోట్ వైర్ కట్టర్‌లను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. డాగ్ స్క్వాడ్ ట్రాకింగ్ చేసే జిక్కి జాగిలం దొంగతనాలు, హత్యలు తదితర క్రైం కేసుల్లో నిందితులను గుర్తిస్తుంది. ఈ జాగిలం నేర స్థలంలో నిందితులను పట్టుకునేందుకు ఏ విధంగా ట్రాక్ చేస్తున్నది విన్యాసంతో చూపించారు. అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్ మాట్లాడుతూ ఓపెన్ హౌస్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దిశ యాప్‌ను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో డౌన్లోడ్ చేయించి అత్యవసర సమయంలో ఉపయోగించాలన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గూర్చి దిశ, యాప్ వలన వనగూరే ప్రయోజనాలు, దిశా బస్‌లో బాధిత బాలికను పరీక్షించేందుకు బస్సును ప్రదర్శనలో ఉంచి విద్యార్థులకు అవగాహన కల్పించిన అనకాపల్లి దిశా పోలీసులు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, దిశా డిఎస్పి ఎం మహేశ్వరరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ సతీస్ అనకాపల్లి టౌన్ ఎస్ హెచ్ ఓ మోహనరావు, దిశా పిఎస్ సిఐ లక్ష్మి తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కశింకోట తహశీల్దారుకు మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్ట్రాంగ్ వార్నింగ్

కశింకోట, అక్టోబరు 26, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోట మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో కశింకోట తహశీల్దారు బి.సుధాకర్‌కు రాష్ట్ర ఐటి,పెట్టుబడుల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.సర్వసభ్య సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు తహశీల్దారు సుధాకర్ పనితీరుపై మంత్రి వద్ద వెల్లగగ్గారు.తహశీల్దారు ఎవ్వరినీ పట్టించకోరని,ప్రజాప్రతినిధులుని కూడా కార్యలయానికి వస్తే కనీసం స్పందిండని పలువురు పిర్యాదులు చేసారు.ఎప్పుడూ కార్యాలయ తుపులు మూసి ఉంచుతాడని చెప్పారు.మండలంలోని రెవెన్యూ సమస్యలు పట్టించోడని పిర్యాదులు చేశారు. సర్వే నెంబరు 69/2లో ఇతర జిల్లాలకు చెందిన కుంచే దుర్గాప్రసాద్‌కు 2.50 ఎకరాలు,సర్వేనెంబరు 78/8లో పిళ్ళా లక్ష్మికి 20.15 ఎకరాలు భూమిని ఆన్‌లైన్ చేసి అప్పగించాడని భీమవరం సర్పంచ్ హనుమంతు వెంకటచ ఎంపీటీసి అల్లం శంకరావు తహశీల్దారుపై మంత్రికి పిర్యాదు చేసారు. తంతంతా ఆలకించిన మంత్రి అమర్‌నాథ్ ప్రజాప్రతినిధులు ప్రజల్లో నుంచి గెలిచి వచ్చారని వారికి కనీసం గౌరవం ఎందుకు ఇవ్వలేదని తహశీల్దారు సుధాకర్‌ను ప్రశ్నించారు. బాధ్యాతాయుతమై అధికారిగా ఉండి కూడా ప్రజా సమస్యలను చెప్పుకోవడానికి వచ్చినవారిని కనీసం స్పందించకోవడం మంత్రి తీవ్రంగా మందిపడ్డారు.ఇది మంచి పద్దతి కాదని చెప్పారు. మరలా ఇలాంటివి పునరావృతం కాకూడదని హెచ్చరించారు. అధికారం శాశ్వతం కాదని, ప్రజల్లో మంచి పేరుతెచ్చుకోవాలని హితవు పలికారు.

# అక్రమ నిర్మాణంపై జీవీయంసీ కొరడా

ఆరిలోవ, అక్టోబర్ 26, ప్రభాతవార్త



జీవీయంసీ 13వ వార్డు పరిధిలోగల దారపాలెం ప్రాంతంలో ఎటువంటి అనుమతులు లేకుండా రాత్రికి రాత్రే అదనపు అంతస్తు నిర్మాణం చేయడంతో జీవీయంసీ అధికారులు సిబ్బందితో కలిసి బుధవారం అక్రమ నిర్మాణం పై కొరడా చూపి అదనపు అంతస్తును తొలగించారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఎక్కువుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని పిర్యాధులు రావడంతో ఉన్నధికారులు అదేశాలు మేరకు అక్రమ నిర్మాణాలుపై చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

# పేదప్రజలకు అండగా జగనన్న ప్రభుత్వం



## అక్కరమాని విజయనిర్మల

ఆరిలోవ, అక్టోబర్ 26, ప్రభాతవార్త

పేదప్రజలకు అండగా ఉంటూ రాష్ట్ర ప్రజలకు మెరుగైన పాలన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్నరని వీఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల అన్నారు. ఈమేరకు బుధవారం స్థానిక 12వ వార్డు పరిధిలోగల దుర్గానగర్‌లో వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి అధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అక్కరమాని విజయనిర్మల హాజరై ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ ఫలాలు అందుతున్నాయా.. లేవా అని అడిగారు. అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందని యాడలా వార్డు కార్పొరేటర్ రోహిణికి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కన్నెటీ సుబ్బారెడ్డి, వాసు, సుజాత, మందారెడ్డి, మోహన్, సంతోష్ అర్జున్, రాజులమ్మ, సీఓ రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్ధిని గెలిపించేలా కృషి చేద్దాం

ఆరిలోవ, అక్టోబర్ 26, ప్రభాతవార్త



విద్యావంతులందరూ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి గాదు చిన్నికుమారి లక్ష్మిని గెలిపించి భారీ విజయం చేకూర్చాలని, ఈ ఎన్నిక రానున్న ఎన్నికలకు ముందుగా శంఖారావం పూరించిన్టేనని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు అదేశాలు మేరకు ఆరిలోవ ప్రాంతానికి చెందిన 9,10,11,12,13 వార్డుల పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ మన ప్రాంతంలో ఉన్న పట్టభద్రులనను కలిసి ఓటును నమోదు చేయించాలని, అందరూ కలిసి కట్టుగా ఉండి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే దిశగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు, బుడుమూరి గోవింద్, మద్దిల రాజశేఖర్, రాగతి అచ్చుతరావు, పాత్రికొండ ధర్మరావు, గాడి సత్యం, మగడ రాజరావు, బాదరు బాలరాజు తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

# పాడేరు పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్



పాడేరు,అక్టోబర్ 26,ప్రభాతవార్త:

పోలీసుల అమరవీరుల దినోత్సవం పురష్కరించుకుని పాడేరు పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు,స్పెషల్ పార్టీ బలగాలు,సిఆర్‌పిఎఫ్ బలగాలు ఆయుధాలను, వస్తువులను,వివిద పరికరాలు ఓపెన్ హౌస్‌లో పోలీసులు ప్రదరిశ్ంచారు.ఓపెన్ హౌస్‌లో లో ఆయుధాలను తిలకించడానికి వచ్చిన వివిద పాఠశాలల,జూనియర్ కళాశాలల విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలు ఏవిధంగా వినియోగిస్తారో విద్యార్థులకు పోలీసులు వివరాంచారు.ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సుధాకర్,సిఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఎ.మురగవేలు,పాడేరు ఎస్ఐలు జి.లక్ష్మణరావు,జి.రంజిత్,సిఆర్‌పిఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులు సమస్యలు పరిష్కారానికి టోల్ ఫ్రీనెం:1912

## విద్యుత్ న్యాయస్థానం సదస్సులో విశ్రాంతి న్యాయమూర్తి, సిజిఆర్ఎఫ్ చైర్మన్ డా.బి,సత్యనారాయణ


పాడేరు,అక్టోబర్ 26,ప్రభాతవార్త:




విద్యుత్ వినియోగదారులు సమస్యలను నేరుగా టోల్ ఫ్రీ నెం:1912 ఫోన్ చేసి సమస్యలు తెలియజేస్తే వాటని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని రిటైర్డ్ జడ్జి, సిజిఆర్ఎఫ్ చైర్మన్ డాక్టర్ బి.సత్యనారాయణ పేర్కొన్నారు.పాడేరు ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నికల్ కళాశాల వద్ద విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం న్యాయస్థానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విశ్రాంతి జడ్జి,చైర్మన్ డాక్టర్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలను అలాగే సాంకేతిక ంగా ఎదురయ్యే సమస్యలను ఏవిధంగా పరిష్కరించుకోవాలనే దానిపై చైర్మన్ వివరించారు.అలాగే విద్యుత్ వినియోగదారులు సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెం:1912 ఫోన్ చేస్తే వెంటనే ఆ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని చైర్మన్ హామీ ఇచ్చారు.విద్యుత్ వినియోగదారుల న్యాయ స్థానంలో ఏడు ఫిర్యాదులను చైర్మన్ స్వీకరించారు.అలాగే విద్యుత్ సిబ్బంది కి ఈ సందర్భంగా పలు సూచనలు చేసారు.ఇదిలా ఉండగా ఈ సదస్సులో వినియోగదారులు ఫిర్యాదులకు చైర్మన్ స్పందిస్తూ లోచలిపుట్టు డిగ్రీ కాలేజీ రోడ్డు పరిసరాల్లో ఇంటి పై నుంచి విద్యుత్ వైర్లు ఉండటం వలన భయాందోళనగా ఉందని చెప్పడంలో చైర్మన్ స్వయంగా వెళ్లి పరిశీలించి వినియోగదారుల సమస్యలు పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు చేసారు.అలాగే దొందూరు గ్రామాన్ని కూడా సందర్శించి వినియోగదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను చైర్మన్,విశ్రాంతి న్యాయమూర్తి డాక్టర్ బి.సత్యనారాయణ ఆదేశించారు.విద్యుత్ వినియోగదారులు ఏ సమస్యలు ఉన్నా నేరుగా ఈ అడ్రాస్‌కు సమాచారం అందించాలని సూచించారు.చైర్‌పర్సన్,కన్స్యూమర్,గ్రీవెన్స్ రిడ్రసల్ ఫోరం(సిజిఆర్ఎఫ్), ఎపిఈపిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం,ఎటిసి బిల్డింగ్,3వ అంతస్తు,సీతమ్మదార,విశాఖపట్నం-13 ఫోన్:- 0891-2564707,ఫ్యాక్స్ 0891-2701055 సంప్రదించాలని చైర్మన్ డాక్టర్ సత్యనారాయణ సూచించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు హరిబాబు,డాక్టర్ ఆర్.సురేంద్రకుమార్,పాడేరు ఈఈ మల్లిఖార్జునరావు,ఎడి భాస్కర్,ఎఈ ప్రభాకర్‌రావు విద్యుత్ వినియోగదారులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వర్గీయ మత్స్యరాస నాగులమ్మకు ప్రముఖులు ఘన నివాళులు

జి.మాడుగుల,అక్టోబర్ 26,ప్రభాతవార్త:



మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి అత్త,తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు మత్స్యరాస వరహాలురాజు తల్లి స్వర్గీయ మత్స్యరాస నాగులమ్మ సంస్మరణ కార్యక్రమానికి ప్రముఖులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,కుటుంబ సభ్యులు హాజరై స్వర్గీయ నాగులమ్మ చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కుమారుడు మత్స్యరాస వరహాలురాజు నివాసం వద్ద ఏర్పాటు చేసిన నాగులమ్మ సంస్మరణ సభకు మాజీ మంత్రి మత్స్యరాస



బాలరాజు.పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,చల్లంగి జ్ఞానేశ్వరి,టిడిపి సీనియన్ నాయకులు ఎస్.నాగబ్బాయి,కళ్యాణం,గెడ్డంగి రామూర్తి,సులేమాన్, ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘాల నాయకులు కిల్లు గంగన్న పడాల్,కొట్టగుల్లి సింహాచలంనాయుడు, ఎల్.అప్పారావు,పేరూరి రామకృష్ణ, మత్స్యరాస మత్స్యరాజు,సింహాచలం,కామరాజు,ఎస్‌వి రమణ,జంపరంగి ప్రసాద్,బాణం శ్రీనివాసదొర,ఎస్.రమేష్,రాంనాయుడు,బిజెపి నాయకులు సల్లారామకృష్ణ,కిల్లు ప్రకాష్‌రావు,లక్ష్మిపతిరాజు, భీంబాబు, ఎస్‌కెరహమాన్, పిన్నయ్యదొర, ఉమా,సత్తిబాబు, గిరి,బొడ్డాఅర్జునరావు,వానపల్లి కృష్ణ తదితరులు అధిక సంఖ్యలో హజరై నాగులమ్మకు ఘనంగా నివాళులు అర్పించారు.

# ప్లాస్టిక్ నిషేదంపై దుకాణాలకు నోటీసులు

గొలుగొండ అక్టోబర్ 26, ప్రభాతవార్త

నవంబర్ 1నుండి ప్లాస్టిక్ నిషేదం పూర్తి స్థాయిలో అమలులోకి వస్తుందని ఎఎల్‌పురం పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. ఎఎల్‌పురంలో ఉన్న దుకాణాలకు బుదవారం నోటీసులు జారీ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంకు వ్యాపారుస్తులు అంతా కట్టుబడి ఉండాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫ్లాస్టిక్ నిషేదిస్తు ఇప్పటికే ప్రభుత్వం నార్ణయం తీసుకుందని ఈ మేరకు నవంబర్ 1నుండి పూర్తి స్థాయిలో అమలుకు శ్రీకారం చుట్టిదన్నారు. దుకాణదారుల గమనించి పంచాయితీ అధికారులకు సహారించాలని ఈ నోటీసులో పేర్కొన్నారు. కవర్సు,బేనర్సు పూర్తిగా తోలగించి తదుపరి ప్రభుత్వ నిబందనలు పాటించాలన్నారు.

## అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి .. పెద్దపుట్టులో విషాదఛాయలు

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా పెదబయలు మండలం పెద్దపుట్టు గ్రామానికి చెందిన మఠం నాగేశ్వరరావు పడాల్-43 అనే ఉపాధ్యాయుడు అనారోగ్యంతో విశాఖ కేర్ ఆస్పత్రిలోలో చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందారు. పెద్దబయలు మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన మఠం నాగేశ్వరరావు ముంచంగిపుట్టు మండలం వనబసింగి పంచాయతీ గ్రామంలో గల ఎంపియుపి పాఠశాలలో ఎస్జిటి ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఆయనకు గత కొంతకాలంగా అనారోగ్యం కావడంతో బంధువులు మెరుగైన వైద్యం కోసం విశాఖలో గల కేర్ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే వారం రోజుల క్రితం ఆసుపత్రి డాక్టర్లు ఆపరేషన్ నిర్వ హించారు అయితే ఆదివారం నుండి ఆరోగ్యం క్షీణించడంతో ఆయన బుధవారం ఉదయం మృతి చెందారు. కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోవడంతో కుటుంబీకులు బంధువులు రోదన చెందుతున్నారు. మృతునికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. గ్రామంలో అన్ని విషయాల్లో ముందుండి నడిపించే వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని గ్రామస్తులు శోకసంద్రంలో మునిగిపో యారు. విషయం తెలుసుకున్న తోటి ఉపాధ్యాయులు మండల వాసులు పెద్ద గ్రామానికి చేరు కుని మృతునికి నివాళులర్పించారు. విషయం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి చెల్ల య్య అలాగే గిరిజన ఉద్యోగుల సంఘం రూరల్ అధ్యక్షులు ముఖి శేషాద్రి మండల గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సీసా కృష్ణారావు ప్రధాన కార్యదర్శి మాలయ్య అలాగే మండల జిల్లా సభ్యులు బాబురావు చిన్న గుండె పడాల్ ముక్కి రామకృష్ణ ఆర్ కామేశ్వరరావు భగత్‌రాం బాధిత కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి అనాధగా మిగిలిపోయిన కుటుంబాన్ని ఆదుకోవాలని ఉద్యోగ సంఘాలు స్నేహితులు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## పోలీసులు పాత్రపై వ్యాసరచన పోటీలు

**యలమంచిలి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల కొక్కిరాపల్లి పాఠశాలలో మారుతున్న కాలంలో పోలీసులు పాత్ర అనే అంశంపై ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో ఇంటర్ మొదటి సంవత్సరం ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. దిశ యాప్ వినియోగం గురించి పోలీసులు పాత్ర సమాజంలో ఎంతవరకు దోహదపడుతుందో ప్రజలందరికీ తెలిసే విధంగా పోటీలు నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది, యలమంచిలి పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్.వి.కృష్ణతార, మరియు సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

## భూలోకమాంబ, సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**యలమంచిలి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



యలమంచిలి మున్సిపాలిటిలో ప్రసిద్ధి చెందిన పంచరాత్రుల ఉత్సవాల సందర్భంగా మూడవ రోజున భూలోకమాంబ అమ్మవారు, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్లను బుధవారం యలమంచిలి నియోజకవర్గ శాసన సభ్యులు యు.వి. రమణ మూర్తిరాజు మాజీ డిసిసిబి చైర్మన్ యూ.సుకుమార్ వర్మలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారిరువురును ఆలయాల పూజారులు పూర్ణ కుంభంతో స్వాగతించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా, అలాగే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకులా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. ఎంపిపి బోదెపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు నాగేశ్వరరావు, గుప్తాలు, వైసీపీ పట్టణ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్య దొర,వైసీపీ నాయకులు కర్రి శివ, ఉత్సవ కమిటీ సభ్యులు, మల్ల కొండబాబు కర్రి జానకి రామ్, సురేష్, నాగరాజు, శేషుబాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రొజెక్టర్ మూవీ

**తగరపువలస, అక్టోబర్ 26ప్రభాతవార్త**



పోలీస్ కమ్మోమరేషన్ వీక్ ఈవెంట్స్ అండ్ యాక్టివిటీస్‌లో భాగంగా తగరపువలస బిఆర్ అంబేద్కర్ మున్సిపల్ హైస్కూల్ లో భీమిలి పోలీస్ స్టేషన్ సిఐ కె.లక్ష్మణ మూర్తి ఆధ్వర్యంలో హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు వైఎస్ వివిపిడి జగన్నాధ స్వామి సమాజం కోసం పోలీసులు చేస్తున్నటువంటి సేవలు -విధి నిర్వహణలో పోలీసులు ఎదుర్కొన్నటువంటి కష్టాలు, ఆటుపోట్లు అనే అంశం మీద 9వ తరగతి పిల్లలకు పోలీస్ మూవీని ప్రొజెక్టర్ మీద ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సుమారు 70 మంది 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భీమునిపట్నం ఎస్.ఐ హరీష్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారుల దౌర్జన్యానికి వృద్ధురాలు బలి

**ఆనందపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త**

మండలంలోని ఆనందపురం పంచాయితీ పొడుగు పాలెం గ్రామంలో రెవెన్యూ అధికారులు దౌర్జన్యానికి ఒక వృద్ధురాలు జెసిబి కిందపడి మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. పొడుగు పాలెం గ్రామం శివాలయం రోడ్‌లో బుధవారం రెవెన్యూ సిబ్బంది జెసిబితో అక్రమ భూములను చదును చేయడానికి వెళ్లారు. ఈ క్రమంలో గ్రామస్తులు తమ తాత ముత్తాతల నుండి ఇక్కడ నివాసముంటూ పశువుల పాకలు నిర్మించుకొని ఉన్నామని అధికారులను నిలదీశారు. ఈ మేరకు నెంట చెల్లుకున్న జెసిబితో పనులు చేస్తుండగా గ్రామస్తుల్లో ఒకరైన శిరగం ఎల్లమ్మ (80)ను జెసిబి ఢీకొని టైరు కాలి తొడల వరకు వెళ్లిపోవడంతో కాలు నుజ్జై తొడల వద్ద చర్మం బయటికి రావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు గమనించి సపర్యలు చేసిన ఎల్లమ్మ అప్పటికే మృతి చెందింది. ఇది గమనించిన రెవెన్యూ అధికారులు వీఆర్వో అప్పల రెడ్డి, సచివాలయ సిబ్బంది, జెసిబి డ్రైవర్ పరారయ్యారు. మృతురాలు ఎల్లమ్మకు నలుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు. వృద్ధురాలైన ఎల్లమ్మ గ్రామంలో చాలా చలాకీగా ఉంటూ అన్యాయాలను ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తుండేది.

**నిలదీస్తుందన్న కక్షతోనే మా అమ్మను చంపారు : కుమారుడు శిరగం అచ్చన్న**

పొడుగుపాలెం గ్రామంలో తాత తండ్రుల నుండి వారసత్వంగా వస్తున్న భూముల పశువుల పాకలు కట్టుకొని నివసిస్తున్నామని ఇటీవల ఆరు నెలల క్రితం స్థానిక రాజకీయ నేతృత్వంలో రెవెన్యూ అధికారులు మా పశువుల పాకల స్థలాలను పరిశీలించి ఇది ప్రభుత్వ స్థలాలని ఖాళీ చేయాలని మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేశారన్నారు. వీటిపై జిల్లా కలెక్టర్ కూడా ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. ఈ స్థలాలపై స్థానిక సర్పంచ్ చందక లక్ష్మి, మిగతా కొంతమంది రాజకీయ కుట్ర నేపథ్యంలో మా అమ్మగారైన ఎల్లమ్మ హత్యకు ప్రేరేపించారని పేర్కొన్నారు. ఆమెను చంపేస్తే మిగిలిన వారు భయపడతారని రెవెన్యూ అధికారులు బెదిరింపులకు లోబడి జెసిబి డ్రైవర్ నడిపూరి సురేష్‌తో మా అమ్మను హత్య చేశారని ఆరోపించారు.

**కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వలనే వృద్ధురాలు మృతి: తహశీల్దార్ రామారావు**

పొడుగు పాలెం శివాలయం రోడ్‌లో బుధవారం అంగన్వాడీ కేంద్రం నిర్మాణం స్థలాన్ని జెసిబి తో చదును చేస్తుండగా కాంట్రాక్టర్ జెసిబి డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే వృద్ధురాలు జెసిబి కిందపడి మృతి చెందిందని తహశీల్దార్ రామారావు తెలిపారు.

**హత్యకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటే గాని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిర్వహించం : బంధువులు నిలదీత**

ఎల్లమ్మ హత్యకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకుంటే గాని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించబోమని మృతురాలు కుటుంబీకులు తేల్చి చెప్పడంతో సంఘటన స్థలానికి సిఐ రామచంద్రరావు ఎస్సై నరసింహమూర్తి చేరుకుని కుటుంబీకులకు సర్దిచెప్పారు. ఫిర్యాదు ఇచ్చిన అనంతరం దోషులపై తగిన చర్యలు తీసుకుంటామని సర్ది చెప్పడంతో మృతదేహాన్ని భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఇనాం భూముల సెటిల్మెంట్ వేగవంతం చేయాలి : జెసివిశ్వనాథన్

**ఆనందపురం అక్టోబర్ 26, ప్రభాతవార్త**



మండలంలోని పలు గ్రామాలలో భూ సర్వేను జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్ సందర్శించారు. దబ్బంద, వేములవలస, గంభీరం, కుసులవాడ, బోనికిర్లపాలెం గ్రామాల్లో పర్యటించారు. దబ్బంద, కుసులవాడలో ప్రభుత్వ భూములు ఆక్రమణపై ఆరా తీశారు. భోగి, సిర్లపాలెం గ్రామాల్లో ఇనాం సెటిల్మెంట్ డిసెంబర్ నెల నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ లోక సర్వు రామారావుతో భూ రికార్డులపై జెసి చర్చించారు.

## ప్రాధాన్యతా భవన నిర్మాణాలకు రూ.25 లక్షలు విడుదల

### ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ

**పాడేరు అక్టోబరు 26 ప్రభాతవార్త**



ప్రభుత్వ ప్రాధాన్యతా భవన నిర్మాణాలకు రూ. 25 లక్షల నిధులు విడుదల చేశామని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ పేర్కొన్నారు. మరో రూ.25 లక్షల నిధులు విడుదల చేస్తామని చెప్పారు. ఐటిడిఏ కార్యాలయం నుండి 11 మండలాల ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడి ఓలు, ఎటిడబ్ల్యూలు, ఎంఇఓలు, సిడిపిఓలు, ఉపాధిహామీ అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సచివాలయం భవనాలు, రైతు భరోసా కేంద్రాలు నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధిహామీలో లేబర్ మొబలైజేషన్ పెంచాలన్నారు. ప్రతీ రోజు మండలంలో ఐదువేల మందికి పని కల్పించాలని ఎంపిడిఓలను ఆదేశించారు. ఉపాధి హామీ అధికారులు ఉదయమే క్షేత పర్యటనలు చేసి పనులు పర్యవేక్షించాలన్నారు. మన బడి నాడు నేడు, ఆసుపత్రులలో నాడు నేడు, మిషన్ అమృత్ సరోవర్‌లో చెరువులు అభివృద్ధి, జగనన్న స్వచ్ఛసంకల్పం, ఉపాధిహామీ పనులు, సిసిడిపి, ఎస్‌సిఎటుఎల్ డబ్ల్యూఈ పనులు, స్వాతంత్ర సమర యోధుల మ్యూజియం పనులు, గుల్లేలు నుండి కొండుం రోడ్డు నిర్మాణపు పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. అంగన్వాడీ భవన నిర్మాణాలు, నాడు నేడు పనుల వ్యయాలను ఆన్ లైన్‌లో త్వరత్వరగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల నాడు నేడు పనులు జాప్యం చేయకుండా అన్ని రకాల పనులు పూర్తి చేయాలని రహదారులు భవనాల ఇంజనీర్లకు సూచించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ, ఇఇ డివిఆర్ఎం రాజు, పంచాయితీ రాజ్ ఇఇ కొండయ్య పడాల్, పిఐయు ఇఇ కె.లావణ్య కుమార్, రహదారులు భవనాల శాఖ ఇఇ బాలసుందర బాబు, డిఎల్‌పిఓ పిఎస్ కుమార్, ఉపాధి హామీ ఎపిడి జె. గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 28న ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**మాడుగుల, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి జన్మదిన వేడుకలు సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల్లో నాణ్యమైన కంటి వైద్య సేవల్లో పేరుగాంచిన శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ అండ్ ఇనిస్టిట్యూట్, నాయుడుతోట విశాఖపట్నంలో విశాఖ శ్రీ శారదా పీఠాధిపతుల శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి జన్మదిన వేడుకలు మేనేజింగ్ ట్రస్టీ అండ్ గ్రూప్ సీఈఓ కే.బి.న్. మణిమాల ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్నవి. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా కేకోటపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం 28న, ఉచిత మెగా కంటి వైద్య శిభిరం నిర్వహించబడుతుంది. కోటపాడు, పరిసర గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొని కంటి సమస్యలు నివారించుటలో భాగస్వామ్యులు కావాలని ఆసుపత్రి డిప్యూటీ జనరల్ మేనేజర్ (పిఆర్) కే బంగార్రాజు తెలియచేశారు. ఈ కార్య క్రమానికి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యులు బూడి ముత్యాల నాయుడుని ముఖ్య అతిధిగా ఆహ్వానించడమైనదని ఈ కార్యక్రమంలో కోటపాడు మండల ప్రెసిడెంట్ రెడ్డి జగన్ మోహన్, కోటపాడు మండలం జెడ్పీటీసీ ఈర్లె అనురాధ, ప్రజాప్రతినిధులు పాల్గొంటారు.

## ప్రారంభమైన కార్తీక మాస ఉత్సవాలు

**మాడుగుల అక్టోబర్ 26 ప్రభాతవార్త**



పవిత్రమైన కార్తీక మాస ఉత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. మాడుగులతో పాటు మండలంలో గల వివిధ గ్రామాల్లో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. బుధవారం తెల్లవారు జామునుంచే శివాలయాల్లో భక్తులు తాకిడి కనిపించింది. మాడుగుల గల ఉబ్బలింగేశ్వర స్వామి, భీమలింగేశ్వర స్వామి కృష్ణ భోపాలేశ్వర స్వామి, స్వర్గలింగేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. వచ్చే నెల 24వ తేదీ వరకు జరగనున్న ఈ పవిత్ర మాస ఉత్సవాలు మండలంలో గల ఎం కోడూరు కృష్ణం పాలెం జంపిన ఎం కృష్ణాపురం, పెట్టగడ్డ, కేజేపురం వీరవెల్లి గ్రామంలో గల భీమలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అలాగే ఈ నెలరోజుల పాటు కార్తీక వన సమారాధన కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు.

## మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచి ప్రారంభం

**తగరపువలస, అక్టోబర్ 26ప్రభాతవార్త**



తగరపువలసలో బుధవారం మణప్పురం అసిస్టెంట్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్‌ను తగరపువలస వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షుడు అక్రమాని రామునాయుడు ప్రారంభించారు. అతి తక్కువ సమయంలోనే బంగారంపై మణప్పురం బ్యాంకు అందిస్తుందనీ చెప్పారు. అలాంటి బ్యాంకు తగరపువలసలో ప్రారంభించడం మంచి విషయమనీ అన్నారు. మణప్పురం ఛీప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డేవిడ్ రోమీ జోస్ మాట్లాడుతూ కస్టమర్ ఎవరైనా ఫోన్ చేసిన వెంటనే మా ఉద్యోగి వెంటనే వారి దగ్గరకు వెళ్లి బంగారం తూకం వేసి అక్కడికక్కడే రుణం అందించే సౌకర్యం మా బ్యాంకు చేస్తుందనీ తెలిపారు. గృహాల మరమ్మతులకు, గృహాలు నిర్మాణంనకు, స్థలాలపై కూడా రుణం అందించనున్నామనీ చెప్పారు. బ్యాంకు మేనేజర్ కోన శంకర్రావు, అసిస్టెంట్ బ్యాంకు మేనేజర్ కలమటి గంగులు, లోవ రాజు, మణికంఠ నాగరాజు, కొత్త రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అందరూ బాగుండాలి... ముఖ్యమంత్రి జగనన్న కోరిక

### మీ ఎమ్మెల్యేగా నా ఆశ... గడప గడపలో ఎమ్మెల్యే గొల్ల పలకరింపు

**నక్కపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



మన ప్రభుత్వం... మనందరి ప్రభుత్వం... ఈ ప్రభుత్వంలో అందరూ బాగుండాలి అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకుని సంతోషంగా ఉండాలనేదే ముఖ్యమంత్రి జగనన్న కోరిక... మీ ఎమ్మెల్యేగా నా ఆశ అంటూ ప్రతీ ఇంటింటికి వెళ్లిన పాయకరావుపేట శాసనసభ్యులు, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్లబాబూరావు అన్న మాటలు. గడప గడప కార్యక్రమంలో భాగంగా మండలంలోని గునుపూడి గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే గొల్లబాబూరావుకు సర్పంచ్ అయినంపూడి పేర్రాజు (బాబు), పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి మణిరాజు, సురేష్ రాజు, పంచాయితీ వార్డు సభ్యులు, వైకాపా నాయకులు స్వాగతం పలికారు. ఈ మేరకు గడప గడపకు వెళ్లిన ఎమ్మెల్యే బాబూరావు ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాలు, ఏఏ కుటుంబానికి ఎంత లబ్ది చేకూరింది అనేది సంబంధిత శాఖలు ద్వారా వారికి వివరాలు తెలియజేస్తూ వారితో చర్చించారు. ఆ సమయంలో ఇరువురు వికలాంగులు ఎదురుపడి ట్రైసైకిళ్లు కావాలని, మరో మహిళా రైతు భరోసా రాలేదని, రాజులమ్మ అనే మహిళా ఇండ్ల స్థలాలకు డిఫారం భూములను సేకరించారని కాని ఆ భూమికి పరిహారం ఇవ్వలేదని, కొంతమంది దళితులు సాగు చేసుకుంటున్న కొండపోడుకు పట్టాలివ్వలేదని ఎమ్మెల్యేని అడిగారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో హుటాహుటిన మాట్లాడారు. వీలైనంత మేరకు సమస్య పరిష్కారమయ్యేటట్టు చూడాలని ఆదేశించారు. అనంతరం 50 లక్షలతో ఇంటింటికి కుళాయి కనెక్షన్లు నేపథ్యంలో జలజీవన్ పనులకు శంకుస్థాపన చేశారు. వైకాపా నాయకులు, మాజీ ఎంపీపీ బొల్లం బాబ్జి, ఎంపిటీసీల కో ఆప్షన్ సభ్యులు లొడ గల చంద్రరావు, శీరం నర్సింహమూర్తి, యలమంచిలి తాతబాబు, సూరకాసుల గోవిందు, గొర్ల బాబూరావు, అయినంపూడి శ్రీనురాజు, మత్స్యకార నాయకులు కొవిరి వెంకటరమణ, పార్టీ నాయకులు ఉన్నారు.

## ప్రభుత్వ హయాంలో గిరిజనుల అభివృద్ధి

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



వైసీపీ ప్రభుత్వం హయాంలోనే గిరిజనుల అభివృద్ధి బాటలో పయనిస్తున్నారని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. మండలంలో గల జర్జుల పంచాయితీ బోదిలిగూడ గ్రామంలో 3 లక్షలు, బంగారుమెట్ట పంచాయితీ మెట్టబాదిపుట్టు గ్రామంలో 6 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులకు బుధవారం ఎంపీపీ సీతమ్మ, సర్పంచ్‌లు, డి.పోర్తిమ, రత్న, ఎంపిటీసీలు కొండమ్మ, విజయలక్ష్మిలు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఎంపిపీ సీతమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం హయాంలో గిరిజనులు అన్ని విధాలా సంక్షేమ బాటలో పయనిస్తున్నారని అన్నారు.

## ఇసుక తరలింపుపై ఆందోళన

### పట్టుబడిన వాహనాలు - ట్రాక్టర్ల యాజమానుల వినతి

### -పెద్దలకు నాణ్యమైన ఇసుక... పేదలకు కల్తీ ఇసుక - లబ్ధిదారుల ఆవేదన

**నక్కపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



గుట్టు చప్పుడు కాకుండా ఇసుక ర్యాంపు నుంచి ఇసుకను ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిపోతున్నట్లు ట్రాక్టర్ల యాజమానులు ఆందోళనకు దిగిన సంఘటన. మండలంలోని నక్కపల్లి ఇసుక డిపోలో అక్రమాలు జరుగుతున్నాయని, పేదలకు అన్యాయం జరుగుతుందని, ఇసుక గుట్టు చప్పుడు కాకుండా రాత్రిపూట తరలిపోతుందని దీనిపై విచారణ చేయాలని మండలంలోని ప్రతిపక్ష పార్టీతో అధికార పార్టీకి చెందిన నాయకుఉ ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరగకముందే మళ్లీ ఇదే సమస్య తెరపైకి వచ్చింది. బుధవారం ఇసుక ర్యాంపు నుంచి ఎటువంటి ఆధారాలు, వేబిల్లులు లేకుండా రెండు లారీల్లో తరలిపోతున్నట్లు ట్రాక్టర్ యజమానులు గుర్తించి తహశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రికి ఫిర్యాఉ చేయడంతో రంగంలోకి దిగిన తహశీల్దార్ ఇసుకతో ఉన్న రెండు లారీలను స్వాధీన పర్చుకుని విచారణ మొదలు పెట్టారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదలకు అందుబాటులోకి ఇసుక తీసుకువస్తే ఈ విధంగా పేదలకుఅందకుండా తరలించుకుపోవడమే కాకుండా పెద్దలకు నాణ్యమైన ఇసుకను సరఫరా చేస్తూ పేదలకు కల్తీ ఇసుక సముద్రపు ఇసుకను కలిపేసి అక్రమాలకు పాల్పడుతున్నారని ఇది చాలా దారుణమని ఆరోపిస్తూ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ దృష్టికి ట్రాక్టర్ యాజమానులు తీసుకెళ్లారు. స్పందించిన వీసం నానాజీ ట్రాక్టర్ యాజూనులు వై.కుమార్, కె.బాబ్జీ, స్వామి, రామకృష్ణ, వాసు, చందు, పవన్, పండు, శివ, రాజులు, ఆయన దృష్టికి తీసుకురాగా స్పందించిన నానాజీ తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఎటువంటి బిల్లులు లేకుండా కాకినాడ జిల్లా తుని జగనన్న కాలనీ పేరు మీద తీసుకు వెళతారని, మూడు లారీల్లో 120 టన్నులు ఇసుక ఉందని తక్షణమే విచారణ చేసి బాధ్యులపై చర్య తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. తహశీల్దార్ సుబ్రహ్మణ్యం శాస్త్రి మాట్లాడుతూ విచారణలో నకిలీ బిల్లులని తేలితే కేసులు నమోదుతోపాటు వాహనాలను సీజ్ చేస్తామని చెప్పారు. ఇసుక కల్తీపై విచారణ చేస్తామన్నారు.

## గజల్ శ్రీనివాస్‌ను సత్కరించిన కెఎన్ఆర్

**గాజువాక, అక్టోబర్26, ప్రభాతవార్త**



నగరంలోని పీఎంపాలెం క్రికెట్ స్టేడియం దగ్గరలో జైహింద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వచ్చిన ఆనంద శ్రమ పీఠాధిపతి బాంధ్ర ప్రదేశ్ సాధుపరిషత్ అధ్యక్షులు శ్రీనివాసానంద సరస్వతిని, గౌరవ అతిధి గజల్ శ్రీనివాస్‌ని బీజెపి గాజువాక కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కెఎన్ఆర్ మాట్లాడుతూ ఐపీఎల్ తరహాలో జేపిఎల్ మొదటిసారిగా విశాఖలో ప్రారంభించి సనాతన ధర్మాన్ని నేటి యువతకు క్రీడల ద్వారా తెలియజేయడం గొప్ప విషయమని రామోయే రోజుల్లో గాజువాకలో కూడా నిర్వహిస్తామని అన్నారు.

## కార్తీకమాసం నిత్య బుధవారం అన్నసమారాధన ప్రారంభం

**గాజువాక, అక్టోబర్26, ప్రభాతవార్త**



శ్రీమణికంఠ జ్యోతి భక్త సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం కార్తీకమాసం నిత్య బుధవారం అన్నసమారాధనను ప్రారంభించారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నసమారాధనను నిర్వహించారు. బొడ్డు చినఅప్పలస్వామి, మంగాదేవి దంపతులు ఆర్థిక సాయంతో అన్నసమారాధన ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గత 20ఏళ్లగా అన్నసమారాధనను నిర్వహిస్తున్నట్లు సంఘ ప్రతినిధులు చెప్పారు. కార్యక్రమంలో చరపాక నాగార్జునరాజు, ఎన్ఆర్ వైద్యనాధన్, ఎస్.విశ్వేశ్వరరావు, టి.నూకరాజు, జె.కొండలరావు, ఎన్.రాజు, బి.పైడిరాజు, అయ్యప్ప దేవాలయ కమిటీ ప్రతినిధులు పి.శేషగిరిరావు, డి.వెంకటరావు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## లంపీ వైరస్ ముందస్తు టీకాలు

**గొలుగొండ అక్టోబర్26, ప్రభాతవార్త**



పశువుల్లో వేగంగా విస్తరిస్తున్న ముద్దశర్మం వ్యాది(లంపీ వైరస్) నివారణకు మందస్తు టీకాలు వేస్తున్నట్లు కృష్ణాదేవిపేట పశువైద్యాధికారి విరీషా తెలిపారు. గ్రామాల్లో పశవులకు ప్రత్యే డ్రైయివ్‌గా విభిరాలు ఏర్పాటు చేసి టీకా పంపిణీ చేస్తున్నామన్నారు, పశువైద్యశాల పరిధిలో గల గ్రామాల ప్రజలకు ముందస్తు సమాచారం అందించి శిభిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ అశువులకు టీకాలు వేయించాలని కోరారు. ఈ టీకాలు వేయడం ద్వారా పశువులకు శోకుతున్న ముద్దచర్మ వ్యాదీ లంపీ వైరస్ నివారణకు ముదస్తుగా రైతులు గుర్తించి అవకాశంను సద్వినియెగం చేసుకోవాలని వైద్యాధికారి కోరారు. అలాగే పశువుల్లో ఏటువంటి వ్యాధి అక్షణాలు కనిపించినా తక్షణం వైద్యాదికారిని సంప్రదించాలని,అలాగే గ్రామ సచివాలయం వద్ద అస్టెంట్ వైద్య సిబ్బంది ఉన్నందున రైతులకు తక్షణం వైద్యం అదించేందకు అవకాశం ఉందన్నారు.

## ఆరోగ్యకేంద్రాలను తనికీ చేసిన జిల్లా వైద్యాధికారి హేమంత్

**గొలుగొండ అక్టోబర్ 26, ప్రభాతవార్త**



జిల్లాలో అన్ని ప్రభుత్వ అసుపత్రిలో పూర్తి స్థాయిలో మందకు అందుబాటులో ఉన్నాయని జిల్లా వెద్యాధికారి హెమంత్ తెలిపారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తింగా ప్రారంభించారని అన్నారు. నాడు నేడు పనులు కాంట్రాక్టర్ లోపంతో పనులు నెమ్మదిగా సాగతున్నట్లు తెలిపారు. నాడు నేడు ద్వారా పిహెచ్‌సిలో మౌళిక వసతులు కల్పన అలస్యం అవుతుందన్నారు. మండలంలో ఉన్న రెండు ప్రాథమిక అరోగ్యకేంద్రాలల్లో తనిఖీలు నిర్వహించన జిల్లా వైద్య అరోగ్య వాఖ అధికారి హేమంత్. గొలుగొండ,కృష్ణాదేవిపేట పిహెచ్‌సిలో తనిఖీలు నిర్వహించారు. రోగులకు అందుతున్న వసతి వైద్య సౌకర్యాలను పరిశీలించారు. అలాగే మందకు నిల్వాలు, అందకు తగిన నిల్వ రిజిస్టర్లును తనిఖీలు చేసారు, అలాగే ఓపి విభాగంలో నమెదు,ప్రాథమిక శికిత్స పై అరాతీస్తు ఇక్కడ అందించే వైధ్యంపై రోగులతో మాట్లాడారు. అలాగే సిబ్బంది వివరాలు పనితీరులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో వైద్యాధుకారులు శ్యామ్‌కుమార్,ప్రణతి,సిబ్బంది పాల్గోన్నారు.

## అంగనవాడీల్లో పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ జరగాలి

### జాయింట్ డైరెక్టర్ చిన్మయిదేవి

**గొలుగొండ అక్టోబర్ 26, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం అంగనవాడీల ద్వారా పంపినీ చేస్తున్న పౌష్టిక అహరం ప్రక్కతోవ పడిలే కఠినచర్యలు తప్పవని జిల్లా జాయింట్ డైరెక్టర్ చిన్మయిదేవి సిబ్బదిని హెచ్చరించారు. ఎఎల్ పురం పరిదిలో ఉన్న అంగనవాడీల్లో అమె బుదవారం తనిఖీలు నిర్వహించారు. గర్భినీలకు,బాలింతలకు ఒదిస్తున్న పౌష్టిక అహరం పంపినీ నిర్ధేశించిన కాలం ప్రకారం అందిచాలన్నారు. నిర్లక్ష్యం ప్రదర్సించినా,ప్రక్కతోవ పట్టించినా చర్యలు తప్పని అన్నారు. ప్రస్తుతం అంగనవాడీల్లో ఉన్న నిల్వలను పిరిశీలించి స్టాక్ నమెదు రిజిస్టర్లు తనిఖీ చేసారు. అలాగే క్రమం తప్పకుండా బాలింతకు,గర్భినీలకు అందిస్తున్న పౌష్టిక అహరాం అందుతుంది లేనిది అరాతీస్తు లబ్ధిదారులతో మాట్లాడారు. అనతరం అమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిహకారం గర్భినీలకు, బాలింతలకు నేరుగా అందుతుంది లేనిది నేరుగా పరిశీలించేందు వచ్చినట్లు తెలిపారు. కేంద్రాలకు వచ్చి నేరుగా బాలింతలు,గర్భనీలు అహరం తీసుకోవాలన్నారు. చిన్నారులకు క్రమం తప్పకుండా అహరం అందిచాలని నిర్లక్ష్యం తగదన్నారు. అలసత్వం వహించినా,ఫిర్యాదులు అందినా తగిన చర్యలు ఉంటాయని సిబ్బంది గమనించి ప్రభుత్వ లక్ష్యలను నెరవేర్చాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు రామలక్ష్మి,టీచర్లు మంగతాయా,ధనలక్ష్మి,సిబ్బంది పాల్గోన్నారు.

# ఆమదాలవలస పారిశుద్ధ్యం పరమ అధ్వాన్నం

ప్రభాతవార్త-ఆమదాలవలస



ఆమదాలవలస పారిశుధ్యం పరమ అధ్వాన్నంగా తయారైందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీ ఏర్పడి మూడు పదులు అవుతున్నా పారిశుధ్య నిర్వహణ వ్యవస్థ అధ్వాన్నంగా తయారైంది. పారిశుధ్య నిర్వహణకు గాను 23 వార్డులకు ప్రతి ఏటా రూ.2కోట్లుకు పైగా ఖర్చు చేస్తున్న ఆ మేరకు ఫలితం లేకపోయిందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ ఖర్చు కాగితాలకే తప్పా నిర్వహణ శూన్యమని మున్సిపాలిటీ సిబ్బందితో పాటు 23 వార్డు ప్రజలు చర్చించుకుంటున్నారు. 23 వార్డుల్లో ఎక్కడికక్కడ పేరుకుపోయిన చెత్తకుప్పలు, పూడుకుపోయిన కాలువల్లో దోమల వృద్ధి చెందుతున్నాయి. దీంతో ఇటీవల కురిసిన వర్షాలతో ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. ఎప్పుడో నిర్మించిన కాలువల శిధిలావస్థలకు చేరడం, కొందరు వాటిని ఆక్రమించి చిన్న చిన్న దుఖాణాలు, మెట్లు నిర్మించడంతో పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని వార్డులకు కాలువలు లేకపోవడంతో రోడ్లు మీదకు మురికినీరు ప్రవహించి ప్రజలు పలు వ్యాధులకు గురౌతున్నారు. అలాగే పట్టణ ప్రధాన రహదారి గుండా చెత్తాడబ్బాలు వేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారి వన్‌వే జంక్షన్‌లో పారిశుధ్య చెత్తా డబ్బా మహాత్ముని విగ్రహం పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేయడం వల్ల నిత్యం రద్దీతో పాటు రైల్వే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రైల్వే ప్రయాణీకులు రాకపోకలు అక్కడ నుంచే ప్రారంభిస్తారు. ఆర్టీసీ, ఆటోల కొరకు అక్కడే గంటల కొద్ది నిరీక్షిస్తారు. అలాంటి రద్దీ ప్రదేశంలో చెత్త కుప్పల తొట్టెలు ఉంచడం వల్ల రైల్వే ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అక్కడ నుంచి చెత్త డబ్బాను తొలగించాలని రైల్వే ప్రయాణీకులతో పాటు పట్టణ ప్రజలు కోరుతున్నారు. మున్సిపాలిటీలో ఏ సమస్య వచ్చినా పాలకవర్గానికి చెప్పుకునే వాళ్లమని గడచిన నాలుగేళ్ల నుంచి తమ సమస్యలు పట్టించుకునే నాథుడే కరువయ్యారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఇక్కడ సమస్యలపై దృష్టి పెట్టాలని 23 వార్డు ప్రజలు కోరుతున్నారు.

# సాగు నీరందించాలి

గార, అక్టోబర్ 26 ప్రభాతవార్త

మండలంలో శివారు పంచాయతీలైన కొర్ని, కొర్లాం, గార, తూలుగు పంచాయతీలకు సాగు నీరందక ఇబ్బందులు పడుతున్నారు. పొట్ట దశలో నీరు లేకపోతే పంటలు దెబ్బ తింటాయి. వర్షాలు కూడా లేకపోవడంతో ఇప్పుడు కాలువల ద్వారా సాగునీరు అందకపోతే పెట్టుబడి పెట్టిన అన్నదాత తీవ్ర నష్టానికి గురి అవుతారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని శివారు రైతులు కోరుతున్నారు.

# నేటి నుంచి ప్రారంభం కానున్న కార్తీకమాసం

పాతపట్నం, అక్టోబర్ 26 ప్రభాతవార్త



కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా బుధవారం నుంచి అన్ని శివాలయాలు, విష్ణు ఆలయాలు కార్తీకశోభ సంతరించుకోనున్నది. భక్తులు వేకువజాము నుంచే భగవంతున్ని దర్శినానికి బారులు తీస్తుంటారు. ముఖ్యంగా మహేంద్రతనయ నది ఒడ్డున గల పాతపట్నం శ్రీనీలకంఠేశ్వర దేవస్థానంలో వేకువజామున నాలుగు గంటలకే పూజా కార్యక్రమాలు ప్రారంభించనున్నారు. కార్తీక స్నానాలుతో ప్రారంభమై సాయంత్రం సమయంలో ఆకాశదీపం పెట్టేందుకు మహిళలు ఉత్సాహం చూపిస్తుంటారు. నీలకంఠేశ్వర స్వామి దేవస్థానంలో ఏడాదికి ఆరు నెలల పాటు శివలింగం నీటిలో మునిగి ఉండడం ఇక్కడ విశేషం. ఈ లింగాన్ని దర్శించుటకు అధికశాతం మంది భక్తులు చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి వచ్చి దర్శించి పునీతులవుతుంటారు. ముఖ్యంగా కార్తీక నది స్నానాలు నదిలో చేసి పక్కనే గల నీలకంఠేశ్వరున్ని దర్శించడం ఎంతో ఆనంద మోక్షదాయకంగా భక్తులు భావిస్తుంటారు.

# ఎంఆర్ అగ్రహారంలో యువకుడు దారుణ హత్య

సంతకవిటి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



మండలం గోళ్లవలస పంచాయతీ మధురా మద్దూరు అగ్రహారం, శంకురుని అగ్రహారం గ్రామాలు పరిధిలో యువకుడు హత్య కలకలం రేపింది. ఎంఆర్ అగ్రహారం గ్రామానికి చెందిన అల్లబోయిన గోవిందరావు (27) అనే యువకుడు పక్క గ్రామమైన శంకురుని అగ్రహారం గ్రామంలో హత్యకు గురయ్యాడు. మృతుడు కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. మృతుడు గోవిందరావు విశాఖపట్నం దువ్వాడ ప్రాంతంలో గల ఎస్‌టిబిఎల్‌లో ఎలక్ట్రిషియన్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే తన అన్నయ్య కుమార్తె రజస్వల కావడంతో గత గురువారం కార్యక్రమం నిర్వహణ పనులు చూసేందుకు వచ్చాడు. బుధవారం విందు, అన్నయ్య కుమార్తె మంగళస్నాం కావడంతో మంగళవారం రాత్రి 12 గంటల వరకు కార్యక్రమం నిర్వహణలో నిమగ్నమై ఉన్నాడు. తెల్లవారితే కార్యక్రమం కావడంతో కాసేపు పడుకుని రాత్రి 3 గంటల సమయంలో నిద్రలేని చికెన్‌కోసం సంతకవిటి వెళ్లాడు. అనంతరం పక్క గ్రామమైన శంకరుని అగ్రహారంలో గత పది సంవత్సరాలుగా పల్లా లలిత అనే వివాహితతో ఆమెకు పెళ్లి జరగక ముందు నుంచే అక్రమ సంబంధం హత్యకు గురైన గోవిందరాజుకు ఉందని అంతే కాకుండా గతంలో మూడు నాలుగు పర్యాయాలు ఇరు కుటుంబాలు మధ్య గొడవలు జరగడం పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదు కావడం, పెద్దలు రాజీ చేయడం జరిగాయని గ్రామస్తులు తెలిపారు. అయితే మంగళవారం రాత్రి నిందితురాలు ఇంటికి వెళ్లడంతో గోవిందరావును అక్రమ సంబంధం ఉన్న లలిత ఆమె భర్త, ఆమె అన్నయ్యలతో పాటు మరికొంత మంది గోవిందరావును హత్య చేసి ఆమె ఇంటి వెనుక గల ఖాళీ స్థలంలో పడేశారు. అయితే మృతుడు గోవిందరావు కుటుంబానికి చెందిన యువకుడు వెతకగా మృతదేహం చూసి కుటుంబ సభ్యులకు తెలిపాడు. దీంతో గ్రామపెద్ద వి.రమేష్ ఎస్సై జనార్ధనరావుకు సమాచారం అందించాడు. ఎస్సైతో పాటు రాజాం రూరల్ సిఐ నవీన్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని హత్యకు గల కారణాలపై ఆరా తీశారు. నిందితులు నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవపంచనామా కోసం రాజాం సామాజిక ఆసుపత్రికి తరలించారు. సిఐ నవీన్‌కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ హతుడు తండ్రి చిన్నదాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి

ఆమదాలవలస, అక్టోబర్ 26 ప్రభాతవార్త



పాలకొండ రోడ్డు నుండి బొడ్డేపల్లిపేట రోడ్డు నుంచి పూజారిపేట జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ పనులతోపాటు కాలువ పనులు చురుగ్గా వేగవంతంగా జరుగుతున్నాయి. శాసనసభాపతి తమ్మినేని సీతారాం చొరవతో 15వ ఆర్థిక సంఘం రెండో విడత నిధులు రూ.68.45 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న పనులను స్పీకర్ తమ్మినేని సీతారాం ఇటీవల ప్రారంభించారు. ఈ పనులు చురుగ్గా, నాణ్యత ప్రమాణాలతో చేపడుతున్నారు. 18వ వార్డు బొడ్డేపల్లిపేట నుంచి పూజారిపేట వరకు సిసి కాలువలను మున్సిపల్ ఎఇ కె.అప్పలనాయుడు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ నిత్యం ట్రాఫిక్ సమస్య ఉన్న ఈ రహదారిని నాణ్యత ప్రమాణాలతో చేపట్టి త్వరితగతిన పనులు పూర్తి చేయడానికి అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. తమ సిబ్బందితో పాటు సచివాలయ సిబ్బంది పనులను పరిశీలిస్తున్నారని తెలిపారు.

# నివగాం జెడ్పీహెచ్ పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు

కొత్తూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త



మండలంలోని నివగాం వంశధార నదీతీరాన గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రముఖ ఆప్తాలమిక్ వైద్యాధికారి ఇప్పిలి జానకిరామయ్య ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్.నిర్మల సమక్షంలో పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి తనిఖీల్లో భాగంగా 350 మంది విద్యార్థులకు కంటి తనిఖీలు చేయగా 20 మందికి దృష్టి లోపం ఉన్నట్లు ఆయన గుర్తించారు. దృష్టిలోపం కలిగిన వారందరికీ జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా ఉచితంగా కళ్లద్దాలు అందజేస్తామన్నారు. అలాగే మరో 19 మంది విద్యార్థులకు విటమిన్ ఎ లోపం ఉన్నట్లు గుర్తించామన్నారు. వీరితో పాటు 46 మంది విద్యార్థులు సాధారణ కంటి జబ్బులు కలిగిన వారుగా పరీక్షల్లో గుర్తించినట్లు స్థానిక విలేకర్లకు జానకిరామయ్య తెలిపారు. సాధారణ కంటి సమస్యలతో ఉన్న విద్యార్థులకు, విటమిన్ ఎ లోపం కలిగిన విద్యార్థులందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.నిర్మల చేతుల మీదుగా ఉచితంగా మందులు పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో ఆప్తాలమిక్ వైద్యాధికారి ఇప్పిలి జానకిరామయ్య, నివగాం జెడ్పీహెచ్ పాఠశాల హెచ్ఎం ఎస్.నిర్మల, ఉపాధ్యాయులు కాంతారావునాయుడు, సోమేశ్వరరావు, మధుసూదనరావు, పిఇటి భాస్కరరావు, ఎఎన్ఎం అప్పల నరసమ్మ, హెల్త్ అసిస్టెంట్ చిట్టిబాబు, ఆశా వర్కర్లు సరోజిని, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

సంతబొమ్మాళి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల దండుగోపాలపురం నందు సర్దార్ వల్లభాయ్‌పటేల్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏక్తా దివస్ కార్యక్రకమం నిర్వహించారు. వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఏక్తారన్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులతో దండు గోపాలపురంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.జానకిరామయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 562 స్వదేశీ సంస్థానములను భారతదేశంలో విలీనం చేసి భారత ఐక్యతకు పాటుపడ్డ గొప్ప మహనీయుడు పటేల్ అని అతనిని ఉక్కు మనిషిగా పిలుస్తారని, అతను చేసిన సేవలకు గాను అతని జన్మదినంను భారత్ ఐక్యత దినంగా ప్రభుత్వం ప్రకటించిదని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రజలలో జాతీయ భావం, దేశభక్తి కలిగి నూతన ఉత్తేజాన్ని కలిగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మీకాంతం, భవాని, లక్ష్మి, చంద్రశేఖర్, సూర్యకాంతం, సునీత, పార్వతి, ఆరుణశ్రీ, ఉమ, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# మెట్టూరు బిట్ 3లో ముగిసిన జ్యూట్ శిక్షణా కార్యక్రమం

కొత్తూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త



మండలంలోని మెట్టూరు బిట్ 3 (ఇరపాడు)లో నాబార్డు వారి సౌజన్యంతో చిన్నయ్య ఆదివాసీ వికాస్ కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన వంశధార నిర్వాసిత గ్రామమైన మెట్టూరుబిట్ 3(ఇరపాడు) సర్పంచ్ సమక్షంలో జ్యూట్ వస్తువుల తయారీ విధానం ద్వారా మహిళల జీవనోపాధుల అభివృద్ధికై శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగతి పాఠకులకు విధితమే. ఈ మేరకు మంగళవారంతో 15 రోజుల శిక్షణా కార్యక్రమం ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు. శిక్షణలో భాగంగా జ్యూట్ పురితో వినాయకుడు బొమ్మ, డోర్ కర్టెన్స్, ఊయల, చేతిబ్యాగులు, పూలసజ్జలు, కాలు తుడుచుకునే మ్యాటీలతో పాటు పలు గృహోపకరణ అల్లిక వస్తువులు తయారు చేయడం శిక్షణలో మహిళలు నేర్చుకున్నట్లు తెలిపారు. అలాగే ఇరపాడు సర్పంచ్ కొయిలాపు శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలువాళ్ల కాళ్ల మీద నిలబడడానికి అవసరమైన శిక్షణలు ఇప్పించి ఆదాయాన్ని పొంది తద్వారా కుటుంబాన్ని ఆర్థికంగా ముందుకు నడిపించడానికి తగిన శక్తిని అందించిన నాబార్డుకు అలాగే ఉచితంగా శిక్షణ అందించిన స్థానిక చిన్నయ్య ఆదివాసీ వికాస్ కేంద్రం సంస్థకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అలాగే శిక్షణకు హాజరైన మహిళల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. వీటితో పాటు శిక్షణకు హాజరైన మహిళలకు డీసిసిబి బ్యాంకు ద్వారా యూనిట్ల ఏర్పాటుకు రుణాలు మంజూరుకు కృషి చేస్తానని సర్పంచ్ శ్రీనివాసరావు భరోసా ఇవ్వడం విశేషం



# వ్యాసరచన పోటీలు

కోటబొమ్మాళి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా నేటి సమాజంలో పోలీస్ పాత్ర అన్న అంశంపై వ్యాసరచన పోటీలు బుధవారం నిర్వహించడం జరిగిందని ఎస్సై షేక్‌ఖాదర్ భాషా తెలిపారు.

# రెండవ రోజు టిఎఆర్ఎల్ మండలస్థాయి శిక్షణ కార్యక్రమం

సోంపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త



స్థానిక ఎపి మోడల్ స్కూల్‌లో టిఎఆర్ఎల్ నాలుగు రోజుల శిక్షణ రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా సోంపేట మండల పాఠశాలలో 3, 4, 5 తరగతులు బోధిస్తున్న ఉపాధ్యాయులకి తెలుగు, గణితంలో ఉన్న కృత్యాలను రిసోర్స్ పర్సన్లు ఎం.సునీత, బి.వెంకటేష్, కె.శోభారాణిలు చేసి చూపారని మండల విద్యాశాఖాధికారి ఎస్.జోరాడు పేర్కొన్నారు.

# విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు



రేగిడి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

మండల కేంద్రంలో గల మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సమావేశ మందిరంలో ఎపిఓ ఎ.హరినాధ్ ఆధ్వర్యంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంటుతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంలో గుర్తించిన పనులు గ్రామ సభలు నిర్వహించి వాటి యొక్క వివరాలు, ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి పంచాయతీలో భూఅభివృద్ధి పనులు మరియు పండ్లతోటలు పెంపకం గుర్తించాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ హరినాధ్‌తో పాటు ఈసీ రామినాయుడు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# హరిశ్చంద్రపురం రైలు నిలయం పరిశీలన

కోటబొమ్మాళి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



మండలంలోని హరిశ్చంద్రపురంలో రైలు నిలయాన్ని మంగళవారం రైల్వే సీనియర్ కమర్షియల్ డిప్యూటీ మేనేజర్ శేఖర్ పరిశీలించారు. ఇటీవల రైల్వేబోర్డు సమావేశంలో ఎంపి రామ్మోహన్‌నాయుడు హరిశ్చంద్ర పురం రైలు నిలయంలో పాసింజర్ రైలు మాత్రమే ఆగుతుందని విశాఖ ఎక్స్‌ప్రెస్, గుణుపూర్ పాసింజర్ రైలు కూడా ఆపాలని, బ్రిడ్జి నిర్మించాలని చేసిన ప్రతిపాదన మేరకు రైలు నిలయంలో ఉన్న స్థితిగతులను పరిశీలనకు ఆయన వచ్చానని త్వరలో డిఆర్ఎం రానున్నారని అయితే ఇక్కడ సమస్యలను రైల్వే బోర్డు అజెండాలో పెట్టడం జరిగిందన్నారు. టెక్కలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, రాష్ట్ర బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాముమంతు ఆనందరావులు ఇక్కడ సమస్యలను అధికారులకు వివరించారు.

# అన్నివర్గాల ప్రయాణీకులకు రాయితీతో కూడిన ప్రయాణ సౌకర్యాలు



శ్రీకాకుళం, అక్టోబర్ 26 ప్రభాతవార్త

ఎపిఎస్ఆర్టీసీ సంస్థ అన్ని వర్గాల ప్రయాణీకులకు అనేక రాయితీలతో కూడిన ప్రయాణ సౌకర్యాలు కల్పిస్తుందని శ్రీకాకుళం 2వ డిపో మేనేజర్ శర్మ తెలిపారు. అందులో భాగంగా దూర ప్రాంతాలకు ఎపిఎస్ ఆర్టీసీ ఆన్‌లైన్, మొబైల్‌యాప్ ద్వారా టిక్కెట్ రిజర్వేషన్ చేయు ప్రయాణీకుల కొరకు ప్రత్యేక రాయితీలు కల్పించబడ్డాయని అన్నారు. అన్ని ఏసి, నాన్‌ఏసీ సర్వీసులలో తిరుగు ప్రయాణం టిక్కెట్‌ముందస్తుగా రిజర్వేషన్ చేసుకున్న వారికి 10శాతం రాయితీ ఇవ్వబడునని తెలిపారు. అన్ని ఏసీ, నాన్ ఏసీ సర్వీసులలో గ్రూపుగా (పిల్లలతోకలిసి సుమారు నలుగురు) ముందస్తుగా రిజర్వేషన్ చేసుకున్న వారికి 5శాతం రాయితీ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ రాయితీ సదుపాయం మరో ఆరు నెలలు అంటే 2023 ఏప్రిల్ 20 వరకు అమలులో ఉంటుందని తెలిపారు. ప్రయాణీకులు సంస్థ కల్పిస్తున్న ఈ రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తక్కువ చార్జీతో ప్రయాణించవల్సిందిగా ఆయన కోరారు.

# టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ మండలస్థాయి శిక్షణ కార్యక్రమం

మందస, అక్టోబర్ 26 ప్రభాతవార్త



మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలల నుంచి 3, 4, 5 తరగతులకు తెలుగు, గణితం బోధిస్తున్న ప్రతి పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయుడు లేదా ఉపాధ్యా యురాలు టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ కార్యక్రమంలో పాల్గొనవల్సిందిగా మండల విద్యాశాఖాధికారి మర్రిపాటి లక్ష్మినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతిరోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ నెల 28 వ తేదీ వరకు ఉంటుందని, ప్రతి ఒక్కరు తప్పక హాజరు కావాలని తెలిపారు.

# హరిపురం పంచాయతీలో బాదుడే బాదుడు



మందస, అక్టోబర్ 26 ప్రభాతవార్త

మందస మండలం, హరిపురం పంచాయతీలో బాదుడే బాదుడు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష, ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి విఠల్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కామేష్, టిడిపి నియోజకవర్గ అధ్యక్షుడు తమ్మినేని ధనుంజయ, భావన దుర్యోధన, రట్టి లింగరాజు, లబ్బ రుద్రయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌతు శిరీష మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రభుత్వం ఈ మూడున్నర సంవత్సరాలలో ప్రజలకు పన్నుల భారం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఉపాధ్యాయులకు సిపిఎస్ రద్దు అ న్నారు తీరా వచ్చాక కుచ్చుటోపి పెట్టారు. పాలన చేతకాక ప్రజలపై పన్నుల భారం మోపి సామాన్యుడు బ తకలేని పరిస్థితి అన్నారు. ఎంపి మాట్లాడుతూ ఈ మూడున్నర సంవత్సరాల్లో ఒక్క డిఎస్సీ కూడా తీయలేదని అన్నారు.

### వాల్మీకి, బోయ, బెంతు ఒరియా కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చే ఆలోచన విరమించుకోవాలి

మెళియాపుట్టి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండల కేంద్రంలో బుధవారం గిరిజన వైస్ ఎంపిపి దినకర్ పత్రిక విలేకర్లుతో మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన శామ్యూల్ కుమార్ ఏకసభ్య కమిషన్ ద్వారా బోయలు, వాల్మీకిలు, బెంతు ఒరియా కులస్తుల అధ్యయనం పేరుతో భవిష్యత్తులో ఎస్టీ జాబితాలోకి చేర్చే ఆలోచనలు ఉంటే తక్షణమే విరమించుకోవాలని లేని పక్షంలో ఆదివాసీలు ఖచ్చితంగా తిరుగుబాటు చేస్తారని పూర్వ వైస్ ఎంపిపి బైరసింగి దినకర్ హితవు పలికారు. ఆదివాసీలకు ఉండే అనేక పథకాలను రద్దు చేసింది కాక ఇప్పుడు రాజ్యాంగ బద్ధంగా ఉండే గిరిజనుల రిజర్వేషన్ మీద కూడా బురద జల్లే ప్రయత్నం చేయడం సరికాదని హెచ్చరించారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు గమనిస్తే ఇతర కులస్తుల కంటే భిన్నంగా ఉంటుందని గుర్తు చేశారు. గిరిజనులకు అన్యాయం చేస్తే వారి ఓట్లతో బుద్ధి చెప్తారని వెంటనే శామ్యూల్ కమిషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# మిగిలియున్న రోడ్డు పనులు చేపట్టేది ఎప్పుడో?



వంగర, అక్టోబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని వంగర నుంచి ఎం.సీతారాంపురం వరకు ఉన్న రోడ్డు పనులు పూర్తి మరమ్మతులకు గురైనా చేపట్టకపోవడం వలన ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డంతా అస్తవ్యస్తంగా ఉండడంతో వాహనదారులు యాక్సిడెంట్లుకు గురైన సంఘటనలు ఎన్నో పర్యాయాలు జరిగాయి. గడిచిన కొన్నేళ్లుగా ఈ రోడ్డు పూర్తిగా మరమ్మతులకు గురి కావడంతో ఎక్కడ చూసినా గుంతలు, గోతులు మయంగా ఈ రోడ్డు దర్శనమిస్తుంది. ఇంతకంటే దారుణంగా అంటే నరకానికి నకళ్లు అనే విధంగా ఉన్న ఎం సీతారాంపురం నుంచి కొప్పర వరకు ఉన్న ఆర్‌అండ్‌బి రోడ్డు పనులు మొన్నటికి పనులను పూర్తి ఏసి ప్రయాణీకులకు ఇబ్బందులు లేకుండా మోక్షం కలుగజేశారు. అలాగే మిగిలిఉన్న వంగర నుంచి సీతారాంపురం వరకు 2 కిలోమీటర్ల రోడ్డు పనులు కూడా చేపట్టాలని సంబంధిత ప్రజాప్రతినిధులను, అధికారులను ప్రజలు కోరుతున్నారు.

శ్రీకాకుళం వార్త 25



# గగన్‌కు అరబిందో ఆర్థికసాయం

రణస్థలం, అక్టోబరు 26 ప్రభాతవార్త




గుండెకు సంబందించిన వ్యాధితో బాధపడుతున్న కోటపాలేం గ్రామానికి చెందిన 3నెలల బాలుడు చౌదరి గగన్‌కు అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆర్థిక సాయం చేసింది. బాలుడి అనారోగ్య స్థితిని స్థానిక ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అరబిందో ఫార్మా యాజమాన్యం దృషికి తీసుకువెళ్లగా బుధవారం సామాజిక బాధ్యతలో భాగంగా అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆద్వర్యంలో రూ.లక్ష చెక్‌ను ఎంపిపిప్రతినిధి పిన్నింటి సాయికుమార్ చేతుల మీదగా బాలుడు తల్లిదండ్రులకు అందజేసింది. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసీ టొంపల సీతారాం, అరబిందో ఫార్మా ఫౌండేషన్ సీనియర్ జనరల్ మేనేజర్ ఎన్ఆర్ రాజారెడ్డి, అరబిందో ఫార్మా సీనియర్ జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్‌అండ్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంటు) కమలాకర్‌రెడ్డి, సిఎస్ఆర్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ మేనేజర్ వై శంకర్, ఎంపిటిసీ సభ్యుడు కిషోర్‌కుమార్,లంకలపల్లి ప్రసాద్, చిల్ల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బావిలో పడి యువకుడు మృతి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త

స్థానిక కార్జివీధికి చెందిన గుడియా మనోజ్‌కుమార్‌సాహు (మున్నా) (36) అనే వ్యక్తి బావిలో పడి మృతి చెందినట్లు పట్టణ ఎస్సై కె.గోవిందరావు చెప్పారు. గత రెండు సంవత్సరాలుగా గొంతు నొప్పితో బాధ పడుతున్న మున్నా ఎంత మంది డాక్టర్లుకు చూపించినా, ఎన్ని మందులు వాడినా తగ్గకపోవడంతో ఆహారం తినడానికి, మింగడానికి ఇబ్బంది పడుతుండడంతో మనస్థాపానికి గురై ఇంటి నుంచి బయటకు వెళ్లినట్లు చెప్పారు. బుధవారం ఉదయం దానంపేటలో గల బందనుయ్యి వద్ద శవమై కనిపించినట్లు చెప్పారు. తండ్రి మృత్యుంజయసాహు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య రష్మిత, నాలుగేళ్ల కుమార్తె స్వాతి, మూడేళ్ల కుమారుడు సాహిల్ ఉన్నారు. వృత్తిరీత్యా అమ్మవారి పూజలకు, సంబరాలకు గజముద్దలు తయారు చేస్తుండేవారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సాయంత్రం వరకు పోస్టుమార్టం చేయకపోవడంతో మృతుని బంధువులు, స్నేహితులు మృతదేహంతో ఆసుపత్రి వద్ద ఆందోళన చేసారు. వైద్యుడు అందుబాటులో లేకపోవడం, పోస్టుమార్టం అసిస్టెంట్ లేకపోవడంతో పోస్టుమార్టం ఆలస్యమైంది. ఎట్టకేలకు పోలీసులురంగ ప్రవేశం చేసి పోస్టుమార్టం చేయించారు. స్థానికంగా మున్నా కార్జివీధిలో అందరికీ సుపరిచితుడు కావడంతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలి

పాలకొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త



ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ధాన్యంను రాష్ట్ర ప్రభుత్వమే రైతుల నుండి నేరుగా సేకరించి కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం డిమాండ్ చేసింది. బుధవారం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ఆధ్వర్యంలో నవంబర్ 7వ తేదీన జరగబోయే జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం రైతుసంఘం జిల్లా కార్యదర్శి, ఇతర ప్రతినిధులు మాట్లాడుతూ రైస్‌మిల్లర్ల దోపిడి నుండి రైతులను కాపాడాలన్నారు. పంటలకు కనీస మద్దతు ధరల చట్టం కేంద్ర ప్రభుత్వ ఇచ్చిన హామీని అమలు చేయాలని, కేరళా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న క్వింటాకు 2800 రపాయలు రైతులకు చెల్లించాలని, పాలకొండ, పార్వతీపురం ప్రాంతాల్లో ఏనుగుల గుంపుల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ రైతులకు కార్మికులకు బకాయిలను చెల్లించాలని తదితర డిమాండ్లతో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని, ధర్నాను ప్రతి ఒక్క రైతు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కిమిడి రామ్మూర్తినాయుడు, గిరిజన సంఘనాయకులు కూరంగి మన్మధరావు, నియోజకవర్గ కార్యదర్శి ద్వారపూడి అప్పలనాయుడు, వండాన కూర్మారావు, పాలవలస రామినాయుడు, ఆరిక కాంతారావు, దేవిడ్ బచ్చల పారినాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా కంటి వైద్యశిబిరం

వంగర, అక్టోబర్ 26 ప్రభాతవార్త



తిరుపతి నవజీవన్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ కె.శ్రీధర్ ఆచార్య ఆర్థిక సహకారంతో వంగర వివేక్ మాస్టర్ మైండ్స్ స్కూల్ వద్ద విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ డాక్టర్ పి.సత్యవతి బుధవారం 150 మందికి కంటి ఆపరేషన్లు కోసం తనిఖీలు నిర్వహించారు. వీరిలో 55 మందికి కంటి ఆపరేషన్ అవసరమని ఎంపిక చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని వంగర ఎంపిటిసి కనగల పద్మ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పందన స్వచ్ఛంద సేవా అధ్యక్షులు ఎస్.వెంకటరమణ, వివేక్ మాస్టర్ మైండ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ బి.ఈశ్వరరావు, బొత్స గణపతి, పప్పల కృష్ణ, తూముల ఉమామహేశ్వరరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# కొత్తూరులో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది డివిజన్ స్థాయి సమావేశం



కొత్తూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త

మండల ప్రధాన కేంద్రమైన కొత్తూరు రామాలయం ఆవరణలో కొత్తూరు డివిజనల్ స్థాయి సమావేశం ఎస్‌డిఎ బాబాజీ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి కొత్తూరు వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు హాజరయ్యారు. ప్రధానంగా అక్టోబర్ నెలలో సాధించిన ప్రగతిపై సిబ్బందితో ఎస్‌టిఎ బాబాజీ మాస్టర్, ట్రైనర్ ఎస్.సూర్యనారాయణ చర్చించారు. ఈ మేరకు వైస్ ఎంపిపి తులసీ వరప్రసాదరావు మాట్లాడుతూ మండలంలో ప్రకృతి వ్యవసాయ విధానాన్ని రైతుల్లోకి బలంగా తీసుకుని వెళ్లాలని సిబ్బందిని కోరారు. జిల్లాలో కొత్తూరు మండలం ప్రథమ స్థానంలో ఉండేలా జెడ్‌బిఎన్‌ఎఫ్ సిబ్బంది పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి పొడ్డిన సింహాచలం, సర్పంచ్‌లు రౌతు ఆఫీస్‌రావు, గేదెల మన్మధరావు, పెదకోట గోవిందరావు, పల్ల రామకృష్ణ, ఇసై ప్రశాంత్‌కుమార్, రవ్వల మన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యక్షేత్రాల దర్శనాలకు టూరిస్ట్ రైలు




ఆమదాలవలస, అక్టోబర్ 26 ప్రభాతవార్త

పుణ్యక్షేత్రాల దర్శనాలకు టూరిస్టు రైలు ఇండియన్ రైలు టూరిస్ట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో సంబల్‌పూర్ నుంచి రామేశ్వరం వరకు బయలు దేరునని ఈ అవకాశాన్ని ప్రజలందరు వినియోగించుకోవాలని ఏరియా మేనేజర్ బి.చంద్రమోహన్ తెలిపారు. బుధవారం రైల్వేస్టేషన్ చాంబర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ డిసెంబర్ 3 నుంచి డిసెంబర్ 13 వరకు 11 రోజులకు గాను రూ.19,345లు ఒక వ్యక్తికి రైల్వే చార్జీలు వసూలు చేయడం జరుగుతుందన్నారు. విశాఖపట్నం నుంచి బయలుదేరి రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, తంజావూర్, మహాబలిపురం, కాంచీపురం, శ్రీశైలం మొదలగు పుణ్యక్షేత్రాలలో దర్శనం చేయించి తీసుకుని వస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు ముందుగా తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ మొదలవలస రవి, టిక్కెట్ ఇన్‌ఛార్జ్ కె.శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన చైతన్యవేదిక ఉపాధ్యక్ష పదవికి అప్పన్న రాజీనామా

పాతపట్నం, అక్టోబర్ 26 ప్రభాతవార్త

ఆదివాసీ గిరిజన చైతన్య వేదిక ఉపాధ్యక్ష పదవితో పాటు సంఘ సభ్యత్వానికి గురడి అప్పన్న రాజీనామా చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నానని వెల్లడించారు. భవిష్యత్తులో ఆదివాసి హక్కులకై నిరంతరం పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. బోయ, వాల్మీకి, బెంతు ఒరియాలపై ప్రభుత్వం వేసిన ఏకసభ్య కమిషన్‌ను జిల్లాలోని ప్రజాప్రతినిధులు, మేధావి వర్గాలు వ్యతిరేకించి ఆదివాసులకు అండగా నిలవాలని ఆకాంక్షించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓట్లు నమోదు

గరుగుబిల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త



శ్రీకాకుళం -విశాఖపట్నం - విజయనగరం పట్టభద్రుల నియోజక వర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓట్లు నమోదు వేగవంతం చేయాలి మండల తహశీల్దార్ అజూరఫీజాన్ అన్నారు గ్రాడ్యుయేట్, డిప్లమా యువత, అర్హులైన ఓటర్లు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్ల నమోదుకు గడువు నవంబర్ 7వ తేదీ వరకు ఉందన్నారు. ఇంతవరకు ఆన్‌లైన్‌లో 123, ఆఫ్‌లైన్‌లో 32 దరఖాస్తులు బుధవారం నాటికి తహశీల్దార్ కార్యాలయంనకు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప తహశీల్దార్ పి.సత్యలక్ష్మి కుమార్, సీనియర్ సహాయకులు ఉన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం



రామభద్రపురం, అక్టోబర్ 26 ప్రభాతవార్త

పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు అన్నారు. మంగళవారం రామభద్రపురం మండలం నాయుడువలస గ్రామంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే శంబంగి స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే శంబంగి గడపగడపకు వెళ్ళి అవ్వ తాతలను, అక్కా చెల్లమ్మలను హృదయపూర్వకంగా పలకరించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రభుత్వ పనితీరు నచ్చినట్లయితే ప్రతి ఒక్కరూ సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఇదివరకు ఏ ప్రభుత్వ పాలనలో కూడా మాకు ఇలా డబ్బులు వచ్చిన దాఖలాలు లేవని జగన్మోహన్‌రెడ్డి సిఎం అయిన తరువాత క్రమం తప్పకుండా ఆయన చెప్పిన టైంకి డబ్బులు తమ ఖాతాల్లో జమ అవుతున్నాయని తెలిపారు. వలంటీర్లు సచివాలయ ఉద్యోగులు పనితీరు సక్రమంగా ఉందా లేదా అని ఆయన ప్రజలను అడుగగా ప్రజలంతా సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పనితీరు అద్భుతంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు, బొబ్బిలి ఎంపిపి ప్రతినిది శంబంగి వేణుగోపాలనాయుడు, వైఔస్ ఎంపిపి బెల్లాన ప్రసాద్, సర్పంచ్ నడిమింటి లక్ష్మి, బుడా ప్రతినిధి ఇంటి గోపాలరావు, కిర్ల చంద్రశేఖర్, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయలు, తహశీల్దార్ గణపతిరావు, ఎంపిడిఒ రామమణి వైసిపి నాయకులు థాట్రాజ్ రామకృష్ణ, లెంక శ్రీనివాసరావు, పత్తిగుళ్ల ఏకనాథ్, చింతల సింహాచలం, పైడిరాజు, అప్పారావు, చిన్నారావు, చందు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో భవానీకి రజత పతకం

గరివిడి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో శ్రీరాంనగర్, శ్రీరాంజూనియర్ కళాశాలకు చెందిన ఎం.భవాని అనే విద్యార్థి రజత పతకం సాదించి కళాశాల కీర్తిని రాష్ట్రస్థాయిలో ఇనుమడింప జేసింది. ఈ నెల 21 నుంచి 23 వరకు ఏలూరులో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీలో అండర్ 20, 4-100 రిలే విభాగంలో భవానీ ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన భవానికి కళాశాల కరస్పాండెంట్ టి. కమలాకరరావు, ప్రిన్సిపాల్ మజ్జి బాస్కరరావు, వ్యాయామ అద్యాపకులు బఠాని శ్రీనివాసరావు, అకడమిక్ అడ్వయిజర్ బలిజేపల్లి రవి అబినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో పకాలు సాదించాలని వారు ఆకాంక్షించారు.



# ఆకస్మిక తనిఖీ

గజపతినగరం, అక్టోబర్ 26 ప్రభాతవార్త

మండలంలోని సీతారాంపురం, కాలంరాజపేట, శ్రీరంగరాజపురం సచివాలయాలను ఎంపిడిఒ కొవ్వాడ కిశోర్‌కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను, రిజిష్టర్లను తనిఖీ చేశారు. సిబ్బందిని పలు విషయాలపై ప్రశ్నించారు. మరింత సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# గిరిశిఖరాల్లో గడప గడప కార్యక్రమం

పాచిపెంట, అక్టోబర్ 26 ప్రభాతవార్త



ఎత్తైయిన కొండకోనల్లో గల ఏజెన్సీ పంచాయీ అయిన కేరంగి పంచాయతీ మధుర గ్రామం అయినా కొండ మోసూరుల్లో గడపగడప కార్యక్రమం డిప్యూటీ సిఎం జడ్పీ వైస్ ఛైర్మన్ కొర్రజన్ని సింహాచలం సర్పంచ్ ఆద్వర్యంలో బుదవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం రాజన్నదొర కొండలు గుట్టలు దాటుతూ అనేక ఇబ్బందులు లెక్క చేయకుండా కొండమోసూరులో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని సంక్షేమ పథకాలను వివరాలను ప్రజలకు తెలియజేశారు. జగనన్న ప్రభుత్వంలో అన్ని రంగాల్లో ప్రజల వారి అవసరాలకు అనుగుణంగా అనేక సంక్షేమ పతకాలను అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి దక్కిందని ఆయన అన్నారు. అదేవిధంగా కేరంగి సచివాలయం పరిదిలో సుమారు 400 మంది కుటుంబాలకు నాలుగు కోట్లు 98 లక్షలు రూపాయలు సంక్షేమ ఫలాలు అందజేసినట్లు ఆయన అన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రజలు సుఖశాంతులతో ఉంటూ తమ జీవనోపాధికి అవసరమైన నిధులను సమకూర్చడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన అన్నారు. మరోకసారి జగనన్న ప్రభుత్వానికి ప్రజలు మద్దతు పలికి జగన్ సిఎం చేయాల్సిన బాద్యత మీపై ఉందన్నారు. జగనన్న ప్రభుత్వ హయాంలో ప్రజలు సమస్యలు తెలుసుకున్నందుకై గడపగడప కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన అన్నారు. ఈయన వెంట జిల్లా వైస్ ఛైర్మన్ కొర్రజన్ని, ఎంపిడిఒ లక్ష్మీకాంత్, ఎంపిపి ప్రతనిథి పి.వీరంనాయుడు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కె.రవీంద్ర, మండల మాజీ ఉపాద్యక్షులు కేరంగి సర్పంచ్ లచ్చయ్య, కోటికిపెంట సర్పంచ్ అప్పలనాయుడు కేసలి సరర్పంచ్ ప్రతినిధి రాము వివిధశాఖాధికారులు, వైఎస్సార్ పార్టీ నాయకులు గిరిజన సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# బాలల హక్కులు కాపాడండి



బొబ్బిలి, అక్టోబర్ 26 ప్రభాతవార్త

బాల బాలికల హక్కులు కాపాడే భాద్యత ప్రభుత్వాలపై ఉందని అందుకు పటిష్టమైన చట్టాలు అమలు చేయాలని రాష్ట్ర బాలల హక్కుల ఛైర్మన్ కేసలి అప్పారావు అన్నారు. బుధవారం స్థానిక అభ్యుదయ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ మర్రాపు శారద, కూర్మినాయుడు అద్వర్యంలో నిర్వహించిన శురక్షత గ్రామ జ్యోతి ఆనే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా అప్పారావు మాట్లాడుతూ మాన అక్రమ రవాణా , బాల్య వివాహాల నిర్మూలన, మహిలలపై జరుగుతున్న అత్యాచారాలు నివారించాలని, సంబందిత అధికార్లు నిందుతులపై తగుచర్యలు తీసుకొవాలని అన్నారు. మహిళావెల్ఫర్ డైరెక్టర్ పద్మ, ఐసిడిఎస్ సిడి పిఒలు విజలక్ష్మి, విజయకుమారిలు హాజరైయ్యారు.

# గురు శిష్యులు మధ్య రాజుకున్న రగడ

కురుపాం, అక్టోబర్ 26 ప్రభాతవార్త

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గంలో గురుశిష్యులైన మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన దత్తి లక్ష్మణరావు ఇరువురు మధ్య వర్గపోరు రోజురోజుకు రాజుకున్న రగడగా మారింది. కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి తోయక జగదీశ్వర నియామకంతో ఇద్దరి మధ్య బేదాభిప్రాయాలు ఏర్పడ్డాయి. దీంతో రెండు వర్గాలుగా ఏర్పాడి తెలుగుదేశంపార్టీ కార్యక్రమాలు ఏ వర్గానికి ఆ వర్గం పోటీ పోటీగా చేయటం ప్రారం బించారు. దీంతో మొదట నుంచి తెలుగుదేశం పార్టీని నమ్ముకునన తమ్ముళ్లలో అయోమయ పరిస్థితి ఏర్పడింది. ఇటీవల శత్రుచర్ల విజయరామరాజు ఆరోగ్యం సహకరించనప్పటికీ ఇన్‌చార్జి తోయక జగ దీశ్వరిని గెలిపించాలని ధ్యేయంగా గ్రామ గ్రామాలు తిరుగుతూ పార్టీ గెలుపునకు కృషి చేస్తున్నాయి. అదే మార్గంలో దత్తి లక్ష్మణరావు, టిక్కెట్ ఆశిస్తున్నా ఆశావహులతో పాటు ద్వారపురెడ్డి సత్యనారా యణ, నియోజకవర్గంలో మరికొందరు నాయకులతో వర్గంగా ఏర్పడి పోటా పోటీగా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నారు. దీంతో పార్వతీపురం మన్యం జిల్లాలో తెలుగు తమ్ముళ్ళు మద్య ఏ నియోజకవర్గ పరిధిలోని వర్గపోరు కురుపాం నియోజకవర్గంలో చోటు చేసుకుంది. 2014లో మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు కాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన తరువాత కురుపాం నియోజక వర్గానికి పార్టీకి సంబందించి అన్ని తానై చూసుకునేవారు. మాజీ ఎమ్మెలేయ జనార్ధన్ థాట్రాజ్ 2014-19 ఎన్నికల్లో పోటీ చేసి వైఎస్సార్ పార్టీ అభ్యర్థి పాముల పుష్పశ్రీవాణి పై ఓడిపోయారు. ఇన్ చార్జిగా వ్యవహరించేవారు అయితే ఇటీవల మృతి చెందారు. అప్పటి నుంచి ఎమ్మెల్సీ విజయరామరాజు పూర్తి బాద్యతలు నిర్వహించేవారు. ఈ మద్య కాలంలో విజమరామరాజు ఆరోగ్యరీత్యా పార్టీ కార్య కలాపాలులో చురుకుగా పాల్గొనలేక పోయారు. ఎక్కువగా విశాఖలో ఉండి పార్టీ కార్యకలాపాలు చూసిన వారు అప్పటి నుంచి పార్టీ ఇన్‌చార్జి నియమించే వేటలో అదిష్టానం పడింది. నాటకీయ రాజకీయ మద్య విజయరామరాజు సూచించిన గుమ్మలక్ష్మీపురం మండలానికి చెందిన జగదీశ్వరికి కురుపాం నియోజక వర్గానికి ఇన్‌చార్జిగా నియమించారు. ఈ నియామకాన్ని విజయరామరాజు సన్నిహితులలో ఒక వర్గం పూర్తిగా వ్యతిరేకించింది. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలపడుతునన సమయంలో ఇన్‌చార్జి నియామకం తప్ప అని ఇన్‌చార్జిని తొలగించి మరొకరికి నియమించాలని అదిష్టానం దగ్గర పంచాయతీ పెట్టారు. దీంతో ఉభయ వర్గాల్లో వర్గపోరు పెరిగింది. ఎవరు బలం వారు చూపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇరువర్గాలు ఎవరికి వారు నాగులచవితి అయిన వెంటనే అమరావతి వెళ్ళి అదిష్టానం వద్ద తాడోపేడో తేల్చుకుంటున్నట్లు తెలుస్తోంది.

# ఐఎంఎల్ డిపో ఎదుట బార్‌ల యజమానుల నిరసన

## కోరిన మద్యం ఇవ్వలేదంటూ ఆగ్రహం -డిపో మేనేజర్ తీరుపై అసంతృప్తి



నెల్లిమర్ల, అక్టోబరు 26 ప్రభాతవార్త

జిల్లా లోని బార్‌లకు నెల్లిమర్లలోని ఐఎంఎల్ డిపో అధికారులు మద్యం విడుదల చేస్తున్న విధానంపై వివాదం తలెత్తింది.తాము కోరిన బ్రాండ్లను కాకుండా అడగని మద్యాన్ని అంటగడుతున్నాంని బార్‌ల యజమానులు బుధవారం మూకుమ్మడిగా డిపో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.డిపో మేనేజర్ తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అడిగిన మద్యం బ్రాండ్లను అడిగినన్ని కేసులు డిపో అధికారులు విడుదల చేయా ల్సి ఉందని, అలా కాకుండా డిపో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.డిపోలో అపరిమిత సంఖ్యలో మద్యం నిల్వలు ఉన్నప్పటికి అధికారులు మోనార్క్‌లు గా వ్యవహరిస్తున్నారని వారు ఆందోళన, మండిపాటు వ్యక్తం చేశారు. తాము అడిగిన బ్రాండ్లనే విడుదల చేయాలని ఆ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేసినప్పటికి డిపో అధికారుల్లో మార్పు రాకపోవడంతో జిల్లాలోని పలు బార్ల యజమానులు డిపో వద్దకు చేరుకుని ఆందోళన కార్యక్రమం చేపట్టారు. నెల్లిమర్ల డిపో మేనే జర్ సుధీర్ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని, ఆయనపై తక్షణమే క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని వారంతా డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా బార్‌ల యజమానుల అసోసియేషన్ ప్రతినిధులు పాకల పాటి సన్యాసిరాజు, సీతారామయ్య మాట్లాడుతూ తాము చీప్ లిక్కర్ విడుదల కోసం డిమాండ్ చేస్తుండగా, వాటిని ఆ అధికారి కావాల్సినంత కేటాయించడం లేదని అన్నారు.ఒక్కో బార్‌కు సుమారు 60 లక్షల వరకు ప్రభుత్వానికి చెల్లించామని, వినియోగదారులు కోరుతున్న బ్రాండ్లను నిల్వ ఉంచకపోతే తమకు వ్యాపారం ఎలా జరుగుతుందని అన్నారు. డిపో మేనేజర్ సుధీర్ వ్యవహార శైలిపై రాష్ట్ర స్థాయి అధికారులకు ఫిర్యాదు చేస్తామని, అవసరమైతే కోర్టును కూడా ఆశ్రయిస్తామని వారు వెల్లడించారు. అసోసియేషన్ ప్రతినిధులు సన్యాసిరాజు, సీతారామయ్యలతో పాటు జిఎ ఆర్‌సిహెచ్ రాజు,పి.శ్రీనివాస రావు. భానుచందర్,పిల్లా ప్రసాదరావు, మేకా సత్యనారాయణ,డిఎస్‌ఆర్ మూర్తి పాల్గొన్నారు.

### నిబంధనల మేరకే కేటాయింపు : డి.ఎం సుధీర్

బార్‌ల యజమానుల నిరసన కార్యక్రమం నేపద్యంలో డిపో మేనేజర్ వి.సుధీర్ విలేకర్లతో మాట్లాడారు. అడిగిన బ్రాండ్లను పూర్తి స్థాయిలో ఇవ్వలేమని,డిపోలో ఉన్న నిల్వలను బట్టి అన్ని రకాల మద్యం సరుకులను కేటాయింపు చేస్తున్నట్లు వివరించారు. కొన్ని బ్రాండ్ల కొరత వల్లనే ఈ సమస్య తలెత్తినట్లు ఆయన వివరించారు. తాను ఉన్నతాధికారుల సూచనలు, నిబంధనల మేరకే నడుచుకుంటున్నానని స్పష్టం చేశారు.

# టిడిపి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

సాలూరు, అక్టోబర్ 26 ప్రభాతవార్త



గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మీ గ్రామ, మండల, వార్డు మున్సిపాలిటీలలో డిగ్రీ పూర్తి చేసిన వారిని ఓటరుగా నమోదు చేయించాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యురాలు జి.సంద్యారాణి పిలుపునిచ్చారు. ఆమె బుధవారం మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా చిన్ని కుమారి విజయానికి విస్తృతంగా ప్రచారం నిర్వహించి ఓటరు నమోదు కార్యక్రమం చేసి 2023 ఎన్నికల జరిగే వరకు క్షేత్ర స్థాయిలో టిడిపి కార్యకర్తలు సైనికులుగా పని చేయాలని కోరారు. సిపిఎస్ రద్దు చేస్తామని ఉద్యోగులకు ఇచ్చిన హామీ జగన్ నేరవేర్చక పోవడంతో ఉద్యోగస్తులందరూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని, ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉద్యోగులంతా ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీకి సానుకూలంగా ఉండి మద్దతిస్తారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్కువ మందిని ఓటర్లుగా నమోదు చేయడానికి బాద్యత తీసుకుని గ్రాడ్యుయేట్స్, పోస్టు గ్రాడ్యుయేట్స్, బీటిక్, ఎంటిక్ చదివిన 2019 సెప్టెంబర్‌లోపు పాసైన వారికి ఓటర్లుగా నమోదు చేసుకునే విధంగా చూడాలని టిడిపి కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

# బిసి రాష్ట్రస్థాయి సమావేశం

శృంగవరపుకోట, అక్టోబర్ 26 ప్రభాతవార్త



ఎస్.కోట వైసిపి పార్టీ బిసి రాష్ట్రస్థాయి ప్రతి నిదులు సమావేశం బుధవారం తాడేపల్లిలో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ నెక్కలనాయుడుబాబు, ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే శోభాహైమావతి, జిల్లా బి.సి సెల్ ఛైర్మన్ ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన రాష్ట్ర గిరిజన నాయకులు తుమ్మి అప్పలరాజు దొర

విజయనగరం (ప్రభాతవార్త)




ఉత్తరాంధ్రా వీర మహిళా రీజనల్ కోఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీరాజ్ భర్త, రాష్ట్ర గిరిజన నాయ కుడు, ప్రజా ఉద్యమ నాయకులు తుమ్మి అప్పల రాజు దొర జనసేన పార్టీలో చేరారు. విశాఖ పట్నం ఉత్తరాంధ్ర జనసేన పార్టీ కార్యాలయం లో బుధవారం రాష్ట్ర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తమ్మిరెడ్డి శివశంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జనసేన పార్టీ సరికొత్త నూతన రాజకీయాలకు నాంది పలికిందని, పవన్ కల్యాణ్ పోరాటపటిమ ఎంతోమంది రాజకీయాలకు అతీతంగా ఆకట్టుకుందన్నారు. ఇటువంటి స్పూర్తితోనే ఎన్నో ప్రజాపోరాటాలు చేసిన తుమ్మి అప్పలరాజు దొర పార్టీలో చేరారన్నారు. ఈయన జనసేన పార్టీలో చేరడం విజయనగరం జిల్లాలో పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తుందన్నారు. నాయకులు తుమ్మి అప్పలరాజు దొర మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కల్యాణ్ ఆశయాలు నచ్చి జనసేనలో చేరానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి 2024లో జనసేన పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి తనశాయుశక్తులా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర కార్యదర్శి గడసాల అప్పారావు, రాష్ట్ర డాక్టర్ సెల్ ఛైర్మన్ బొడ్డేపల్లి రఘు, ఉత్తరాంధ్ర మహిళా రీజనల్ కోఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీరాజ్, నెల్లిమర్ల జనసేన నియోజకవర్గం నాయకులు బూర్లి విజయ్‌శంకర్, దిండి రామారావు, పతివాడ అచ్చంనాయుడు, పిన్నింటి రాజారావు, తొత్తడి సూర్యప్రకాష్, లింగం రమేష్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు, విజయనగరం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు డోల రాజేంద్ర ప్రసాద్, విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) పాల్గొన్నారు.

# డిప్యూటీ స్పీకర్ అలక... ఇళ్ల పట్టాల పంపిణీ రద్దు

## రెవెన్యూ, మున్సిపల్ అధికారులపై సీరియస్

విజయనగరం కార్పొరేషన్ (ప్రభాతవార్త)



విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం పరిదిలో సారిక గుండాలపేట గ్రామంలో బుధవారం తలపెట్టిన ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్ర మం అర్ధాంతరంగా రద్దయింది. పట్టాల పంపిణీ కార్యక్రమం రద్దు కావడానికి అధికారులు అనేక కారణాలు చెబుతున్నప్పటికీ ముందస్తు సమాచారం ఇవ్వక పోవడంతో పాటు అర్హత లేనివారు లబ్ధిదారుల జాబితాలో ఉండడం, లబ్ధిదారుల జాబితాను సకాలంలో అందించకపోవడం తదితర కార ణాల నేపథ్యంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సీరియస్ అయినట్లు తెలిసింది. దీనితో ఆయ న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి వెళ్లడానికి అయిష్టత వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఏమి చేయాలో తెలియక మల్లగుల్లాలు పడ్డారు. ఎమ్మెల్యే కోలగట్లకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించిన మండల తహశీల్దార్ బంగార్రాజు, నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావుపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మీ ఇష్టం వచ్చినట్లు వ్యవ హరిస్తే మేమెందుకంటూ మండిపడినట్లు తెలిసింది. దీనితో ఈ కార్యక్రమాన్ని అధికారులు తాత్కాలి కంగా రద్దు చేసి వాయిదా వేశారు. సారిక గుండాలవేట గ్రామంలో 3,545 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇచ్చేందుకు జాబితాను సిద్ధం చేశారు. ఈమేరకు ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేసేందుకు విస్తృతంగా ఏర్పాట్లు కూడా చేశారు. ఆమేరకు లబ్ధిదారుల జాబితాను ఎమ్మెల్యే దృష్టికి మండల తహ శీల్దార్ తీసుకువెళ్లారు. ఎవరిని అడిగి లబ్ధిదారులను ఎంపిక చేసారని, ప్రజాప్రతినిధులకు చెప్పవలసిన బాధ్యత లేదా అంటూ మండిపడినట్లు తెలిసింది. అలాగే సకాలంలో నగరపాలక సంస్థ పాలకవర్గ సభ్యులకు ఆహ్వానం పంపకపోవడంతో అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావుపై కూడ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మొత్తంమీద అర్ధాంతరంగా ఇళ్ల పట్టాల పంపిణీ రద్దు కావడంతో లబ్ధిదారులు తీవ్ర నిరాశపడ్డారు.

విజయనగరం వార్త 25 Glorious years

# అపారిశుద్ధ్యం విలయతాండవం.. ప్రబలుతున్న అంటువ్యాధులు

## మున్సిపల్ హెల్త్ అధికారుల నిర్లక్ష్యం

విజయనగరం కార్పొరేషన్ (ప్రభాత వార్త)



నగరంలో అపారిశుద్ధ్యం విలయతాండవం చేయడంతో డయేరియా వంటి అంటువ్యాధు లు ప్రబలుతున్నాయి. ముఖ్యంగా నగరపాలక సంస్థ ప్రజారోగ్యం విభాగం అధికారుల నిర్ల క్ష్యం వల్ల ఇప్పటికే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి లక్షణాలతో అనేకమంది అస్వస్థతకు గురవుతుండగా, డయేరియా వంటి అంటువ్యాధులు కూడా తాజాగా నమోదవుతున్నాయి. పారిశుద్ధ్యం నిర్వహణపై సరైన దృష్టిసారించకపోవడం వల్ల నగరంలో అనారోగ్య పరిస్థితులు నెల కొన్నాయి. ఇప్పటికే నగరంలో 14 డయేరియా కేసులు నమోదయ్యాయి. ధర్మపురి, అలకానందకాలనీ, గాజులరేగ, కొత్తపేట తదితర ప్రాంతాల్లో డయేరియా కేసులు నమోదైనట్లు అధికారులు గుర్తించారు. యూజర్ ఛార్జీల వసూళ్లపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్న నగరపాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములు నాయుడుగానీ, ప్రజారోగ్య అధికారి డాక్టర్ సత్యనారాయణగానీ పారిశుద్ధ్య నిర్వహణపై సరైన దృష్టి సారించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఫీవర్ సర్వే, బ్లీచింగ్, క్లోరినేషన్ వంటి చర్యలు చేపట్టక పోవడం వల్ల అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని నగర ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. దీనిపై నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డా.సత్యనారాయణ విలేకరులతో మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తామని చెప్పారు.

# గరివిడిలో 22 ఎకరాల్లో జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్

## అన్ని వసతులతో త్వరగా రూపొందించాలి : జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి



విజయనగరం (ప్రభాత వార్త)

అన్ని వసతులతో గరివిడి లో జగన్న స్మార్ట్ టౌన్‌షిప్‌ను రూపొందించాలని జిల్లా కలె క్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశిం చారు. విఎంఆర్‌డిఎ ఆధ్వర్యం లో సుమారు 22 ఎకరాల్లో అభివృద్ధి చేయనున్న గరివిడి ఎంఐజి లేఅవుట్‌కు సంబంధిం చి ధర నిర్ణయ కమిటీ సమావేశం కలెక్టర్ ఛాంబర్‌లో బుధవారం జరిగింది. వివిధ అంశాలను పరిగణ లోకి తీసుకొని ఈ లేఅవుట్‌లో చదరపు గజం ధరను రూ.7,700గా నిర్ణయించారు. మొత్తం 272 ప్లాట్లతో గరివిడి పట్టణంలో ఈ లేఅవుట్ రూపొందించనున్నారు. సమావేశంలో కమిటీ ఛైర్‌పర్సన్, జిల్లా కలెక్టర్ సూర్యకుమారి మాట్లాడుతూ అన్ని వసతులతో వీలైనంత త్వరగా లేఅవుట్‌ను రూపొం దించాలని ఆదేశించారు. వీలైతే సోలార్ స్ట్రీట్ లైటింగ్‌ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. లేఅవుట్ వివరాలను పొందుపరుస్తూ ప్రధాన రహదారిపై భారీ హోర్డింగ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలుదారులు సులువుగా రుణం పొందేందుకు వీలుగా ఏదైనా బ్యాంకును అనుసంధానం చేయాల న్నారు. అన్ని సదుపాయాలతో లేఅవుట్‌ను అభివృద్ధి చేసిన తరువాతే దరఖాస్తు ప్రక్రియ మొదలు పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్ఓ ఎం.గణ పతిరావు, చీపురుపల్లి ఆర్‌డిఓ ఆర్.అప్పారావు, విఎంఆర్‌డిఎ ఎస్టేట్ ఆఫీసర్ లక్ష్మారెడ్డి, సూపరిం టెడెంట్ ఇంజనీర్ వి.భవానీశంకర్, గరివిడి తహశీల్దార్ తాడ్డి గోవింద, విఎంఆర్‌డిఎ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా

# వ్యాసరచన, వక్తృత్వ పోటీలు



విజయనగరం (ప్రభాతవార్త)

పోలీసు అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీ సుశాఖ ఆధ్వర్యంలో పలు పాఠశాలలు, కళాశాలల్లో విద్యా ర్థులకు, పోలీసు ఉద్యోగులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలను నిర్వహిం చారు. వివిధ పాఠశాలల్లోను, కళాశాలల్లోను చదువుతున్న విద్యార్థులకు మారుతున్న కాలంతో పోలీసు పాత్ర అనే అంశం మీద, పోలీసు ఉద్యోగులకు మహిళల భద్రతలో పోలీసు పాత్ర అనే అంశంమీద వక్తృత్వ, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వ్యక్తుల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారి పేర్లను రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లుగా పోలీసు అధికారులు తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా ఈనెల 27న పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని, 28న మెడికల్ క్యాంప్‌ను, 30న కోట జంక్షన్‌లో పోలీసు బ్యాండ్‌షోను నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.

# చదువుతో పాటు ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనివ్వాలి

భోగాపురం (ప్రభాత వార్త)



విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యానికి కూడా అధిక ప్రాధాన్యతనివ్వాలని జిల్లా సమాజిక, పరివర్తన సమాచార వ్యవస్థ జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి ఆదేశాల మేరకు బుధవారం భోగాపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రక్తహీనత, పౌష్టికాహారం, బాల్య వివాహాల నిర్మూలన, జంక్ ఫుడ్ వల్ల కలిగే ప్రమాదాలు తదితర అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రతిరోజు పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవడం ద్వారా రక్తహీనత రాకుండా కాపాడుకోవచ్చన్నారు. ప్రధానంగా ఆహారంలో కార్బోహైడ్రేట్లు, మాంసకృత్తులు, కొవ్వు పదార్థాలు, విటమిన్లు, ఖనిజ లవణాలు, పీచుపదార్థాం ఉండేలా చూడాలన్నారు. రోజుకు కనీసం నాలుగు లీటర్ల నీరు తాగాలన్నారు. హీమోగ్లోబిన్ 12 శాతం కంటే తక్కువ ఉంటే రక్తహీనతగా గుర్తెరగాలన్నారు. హీమోగ్లోబిన్ 7 శాతం కంటే తక్కువ ఉంటే తీవ్ర రక్తహీనతగా గుర్తించి డాక్టర్ల సలహా మేరకు మందులు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వి.శ్రీరాములు, విద్యార్థులు పాల్గొన్నారు.






# ప్రజానేతకు పుట్టినరోజు వేడుకలు



గాజువాక, అక్టోబర్ 26, ప్రభాతవార్త

ఆప్యాయత, అను రాగం, ఆదరణ, నిత్యం ప్రజాసేవే ఆయన ధ్యేయం. అటువంటి ప్రజానేతగా అతి తక్కువ సమయంలోనే ప్రజా దరణ పొందిన గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ ప్రజలు, ఆయన అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పోటీపడ్డారనే చెప్పాలి. ఆయన పుట్టినరోజు సందర్భంగా కొంతమంది నాయకులు సేవా కార్యక్రమాలు కూడా పలుచోట్ల నిర్వహించారు. తమ నాయకుడు నిండు నూరేళ్ల సుఖ:శాంతులతో ఉండాలని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. తొలుత దేవన్‌రెడ్డి నివాసం వద్ద అభిమానుల మధ్య కేక్ కటింగ్ చేసి అనంతరం అభిమానుల శుభాకాంక్షలను అందుకున్నారు. అనంతరం టీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్ వద్ద మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేయించారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో తిప్పల వంశీరెడ్డి, ఈగలపాటి యువశ్రీ, 87వ వార్డు నాయకులు ప్రగడ వేణుబాబు, దుగ్గపు దానప్పలు, ప్రగడ శ్రీనివాస్, బొడ్డ గోవింద్, చిత్రాడ వెంకటరమణ, చిత్రాడ కనకసూర్యపద్మావతి, పిన్నింటి సంతోష్, బొండా గోవిందరాజులు, సబ్బవరపు ఈశ్వరరావు, దాసరి అప్పుడు, సీహెచ్ అంజయ్య, సత్తిబాబు, 69వ వార్డు అధ్యక్షులు బోగాది సన్యాసిరావు, నాయకులు విరోతిరాము, కృష్ణంరాజు, సింహాచలం ట్రస్టు బోర్డు మెంబర్ దొడ్డి రమణ, ఏడీసీ ఛైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, జి.పూర్ణానందశర్మ, విజయ్, తోకాడ రాము, విందుల వరప్రసాద్, అమరపిన్ని రమణ, ఇందల రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్



అనకాపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

అనకాపల్లి తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు అధ్యక్షతన పార్లమెంట్ ఐ టిడిపిటి ఎన్ఎస్ఎఫ్ సంయుక్త సమావేశాన్ని గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి గాడు చిన్ని కుమారి విజయానికి విస్తృతంగా పార్లమెంట్ పరిధిలో ప్రచారం నిర్వహించి ఓటర్ నమోదు కార్యక్రమం నుంచి వచ్చే సంవత్సరం 2023లో ఎన్నికల జరిగేవరకు క్షే త్రస్థాయిలో సైనికుల వలె పనిచేయాలని నాగజగదీష్ కోరారు. ఐటిడిపి సభ్యులు సోషల్ మీడియాలో చురుకైన పాత్ర వహించాలని ప్రతిపక్షాల పోస్టులపై వెంటనే స్పందించి దీటైన సమాధానాలతో ఎదుర్కోవాలని వచ్చే 2024 ఎన్నికల వరకు జగన్‌రెడ్డి ప్రభుత్వంపై పోరాటాలు చేయాలని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేసే వరకు యువత ముందుండాలని ప్రభుత్వ వైఫల్యాలను సోషల్ మీడియాలో ఘాటుగా విమర్శలు చేయాలని అలాగే టిఎన్ఎస్ఎఫ్ జూనియర్ కాలేజీ డిగ్రీ కాలేజీ ఇంజనీరింగ్ కళాశాలలో కమిటీలు ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని అలాగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎక్కువ మందిని ఓటర్లుగా నమోదు చేయడానికి బాధ్యత తీసుకోవాలని గ్రాడ్యుయేట్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ బీటెక్ ఎంటెక్ 2019 సెప్టెంబర్ లోపు ఓటర్లను గుర్తించి వారిని ఓటింగ్‌కి వచ్చేవిధంగా గురుతరమైన బాధ్యతను టిఎన్ఎస్ఎఫ్ కమిటీ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, ఐటిడిపి పార్లమెంట్ అధ్యక్షులు భీమరిశెట్టి శ్రీనివాస్ టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పెద్దిరెడ్డి వెంకటరమణ మిడతాడా మణికంఠ మెలిపెద్ది సతీష్ జి రమేష్, బి శ్రీనివాస్ లోవరాజు పి శ్రీరామకృష్ణ జిహెచ్ కిషోర్ ఎం రాజు ఆర్ తరుణ్ ఎస్ ప్రసాద్, పిఎన్వి రమణ జి ప్రవీణ్ మీఎడ్ల గంగాధర్ రాపేటి గోపీనాథ్, బి సురేష్, సిహెచ్ దేముడునాయుడు, జి వరాహ రాజమౌళి ఎమ్మెల్సీ ఎన్నికల పార్లమెంట్ పరిశీలకులు కొరుప్రోలు దేవి వరప్రసాద్ పాల్గొన్నారు.

## మాతా శిశు ఆరోగ్యానికి ప్రాధాన్యత

### జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి



అనకాపల్లి ప్రభాతవార్త

జిల్లాలో మాతా శిశు ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మహిళ శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలల్లో కలిగే రక్తహీనత ముఖ్యంగా పౌష్టికాహారం లోపం వల్లనే ఏర్పడుతుందన్నారు. మహిళ గర్భం దాల్చిన నాటు నుంచి వైద్యుల సలహాలను అనుసరించి పౌష్టికాహారం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా గర్భిణీలకు పిల్లలకు పోషకాహారం అందించడం జరుగుతుందన్నారు. ఆయా అంగన్వాడీ కేంద్రాలలో గుర్తించిన గర్భిణీ, 5 సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహరం ప్రతిరోజు తప్పక అందజేయాలన్నారు. క్షేత్రాధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో బాలల రక్తహీనత 10 శాతం వరకు ఉన్నట్లు వైద్య అధికారులు అంచనా వేశారన్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగుల సహాయం తీసుకోవాలన్నారు. అదేవిధంగా పిల్లల ఎదుగుదల గురించి కూడా వివరాలు సేకరించి అవసరమైన విటమిన్లు పౌష్టికత గల తగిన ఆహారాన్ని ఇవ్వాలన్నారు. వివిధ సెంటర్లలో ఎంతమంది గర్భవతులు, చిన్న పిల్లలు ఉన్నారు. ఎంతమందికి పౌష్టికాహారం అందుతుంది. అనే విషయాలను కలెక్టర్ ఆయా ఐసిడిఎస్ సూపర్వైజర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు జి ఉషారాణి, సి పి ఓ రామారావు, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఎ హేమంత్, జిల్లాబాలలసంరక్షణ అధికారి సత్యనారాయణ,జిల్లాలోని సిడిపివోలు సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

## క్రైస్తవ మైనార్టీల సంక్షేమానికి కృషిచేస్తున్నది జగనన్నే

### రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ బొల్లవరపు



విశాఖపట్నం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

అర్హులైన క్రైస్తవ పాస్టర్లకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గౌరవ వేతనం అందిస్తూ, మైనార్టీల సంక్షేమం కోసం కృషిచేస్తున్నారని రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్‌వెస్లీ పేర్కొన్నారు. బుధవారం మరికవలసలోని రేమ బ్లెస్సింగ్ చర్చ్ అవరణంలో ఆల్ ఇండియా ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన జాన్‌వెస్లీ మాట్లాడుతూ, క్రైస్తవులకు జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న సేవలను వివరించారు. రెండో విడతలో అర్హులైన పాస్టర్లందరికీ గౌరవ వేతనాన్ని ఇస్తున్నామని తెలియజేశారు. జెరుసలేం వెళ్లే క్రైస్తవ సోదరులందరికీ రూ.60 వేలు సబ్సిడీని బీపీఎల్‌కి దిగువనున్న వారందరికీ వర్తింపు చేసినట్టు వివరించారు. అర్హులైన వారందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే నవరత్నాల్లో భాగంగా 1,50,000 మంది క్రైస్తవులు లబ్ధిపొందడం జరిగిందన్నారు. సుమారు రూ.300 కోట్లను క్రైస్తవులకు వివిధ పథకాల రూపంలో అందించామన్నారు. రెవరెండ్ సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డేవిడ్‌రాజ్, రెవరెండ్ రత్నాకర్, క్రైస్తవ సంఘ కాపరులు, అధికసంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరి దైవభక్తి కలిగి ఉండాలి : మళ్ల సురేంద్ర

అనకాపల్లి, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా మునగపాక అయ్యప్ప స్వామి దేవాలయంలో అనకాపల్లికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు కార్తీకమాసం మొదటి రోజున అయ్యప్ప స్వామి దర్శనానికి వచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ మళ్ల సురేంద్ర గురుస్వామిని ప్రత్యేకంగా అభినందించారు. తరచూ అనకాపల్లి నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమం నిర్వహిస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తూ మిమ్మల్ని గౌరవించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని స్వాములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవస్థానం కమిటీ, అధిక సంఖ్యలో స్వాములు పాల్గొన్నారు.



క్వీన్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో డాబాగార్డెన్స్‌లోని 7 ల్యాంప్స్ హోటల్ నందు జరిగిన జూనియర్ మోడల్స్ కిడ్స్ ఫ్యాషన్ షోకు ముఖ్యఅతిథిగా వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు. (అల్లిపురం, ప్రభాతవార్త)

## వైస్సార్‌సీపీ ఎమ్మెల్సీ సీతంరాజు సుధాకర్‌కు శుభాకాంక్షలు



అల్లిపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

నగరంలోని హోటల్ దసపల్లాలో బుధవారం న్యాయవాదుల సమావేశం సీనియర్ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు గ్రాడ్యుయేట్ (ఎమ్మెల్సీ) ఎన్నికల్లో వైస్సార్‌సీపీ ఆఫిషియల్ కేండిడేట్ సీతంరాజు సుధాకర్‌ను బలపరచాలని న్యాయవాదుల సమావేశం నిర్ణయించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ అభివృద్ధి పథకాల ద్వారా పేద ప్రజలు మహిళలు, ఎస్‌సి, బిసి, ఎస్‌టీ, మైనార్టీలకు మేలు కలుగజేస్తున్నాయన్నారు. దీనిద్వారా అభివృద్ధికి నోచుకొని వర్గాలు ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నా యన్నారు. పాలనా వికేంద్రీకరణ వలన విశాఖపట్నం కార్యనిర్వాహక రాజధాని అయితే పరిశ్రమల ద్వారా ఉపాధి ఉద్యోగ అవకాశాలతో పాటు విశాఖపట్నం అంతర్జాతీయ ఖ్యాతిని సంతరించుకుంటుందన్నారు. తద్వారా అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని సీనియర్ న్యాయవాది బైపా అరుణ్‌కుమార్ అన్నారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు వి.చిన్నారావు, గుడిపల్లి సుబ్బారావు ప్రసంగిస్తూ వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్సీ అధికార అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కు న్యాయవాదుల పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్‌సీపీ కార్పొరేటర్లు కెవిఎన్ శశికళ, రెయ్యి వెంకటరమణ, రెల్లి కార్పొరేషన్ ఛైర్మన్ వడ్డాది మధుసూధన్‌రావు, అధిక సంఖ్యలో న్యాయవాదులు కొప్పుల వెంకట్రావు, పాక సత్యనారాయణ తదితరులు సిహెచ్ రాంబాబు, సిహెచ్ నాగకుమార్, రమణమూర్తి, రాజారావు, పద్మనాభనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్రస్థాయి బీసీ నాయకుల సమావేశం

### ముఖ్యఅతిధిగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు




అల్లిపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

సి.ఎస్.ఆర్ కళ్యాణ మండపం తాడేపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి బీసీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర డిప్యూటీ సీఎం, పంచాయితీరాజ్ గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎంపీ విజయసాయిరెడ్డి, ఆర్.కృష్ణయ్య, మంత్రులు బొత్స సత్యనారాయణ, సిదిరీ అప్పలరాజు, జోగి రమేష్, కారుమూరి నాగేశ్వరరావు, గుమ్మానూరు జయరాం, పలువురు ఎంపీలు ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా ప్రతిభకు ప్రోత్సాహం

**- 30న ఏయూ వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహణ - 32 మంది పాత్రికేయులకు ప్రతిష్టాత్మక అవార్డులు - 150మంది జర్నలిస్టుల పిల్లలకు ఉపకార వేతనాల పంపిణీ - 1100 మంది పాత్రికేయులకు బాణాసామగ్రి పంపిణీ - వైద్యం కోసం 22 లక్షలు -వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు**

అల్లిపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త



వైజాగ్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ప్రతీఏటా మాదిరగానే ఈ ఏడాది కూడా ఈనెల 30న ప్రతిభకు ప్రోత్సాహం కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన భారీ ఏర్పాట్లు చేస్తున్నట్టు ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు తెలిపారు. బుధవారం ఇందుకు సంబంధించి శ్రీనుబాబు మీడియాకు పలు అంశాలను వెల్లడించారు. 30న ఏయూ వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభమయ్యి అనేక ప్రాంతాల నుంచి కళాకారులు రావడం జరుగుతుందన్నారు. అనంతరం జర్నలిస్టుల పిల్లలకు 150మందికి ఉపకార వేతనాలు అందజేస్తామన్నారు. నగదు బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేస్తామన్నారు. స్టేట్ సీబీఎస్ఈ, ఐసిఎస్ఈ విద్యార్థులకు ఎల్.కె.జీ నుంచి ఇంటర్ వరకు ఉపకార వేతనాలు అందజేస్తామన్నారు. వీటితోపాటు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మెరుగైన మార్కులతో మెడిసిన్ ఇంజనీరింగ్‌లో సీట్లు దక్కించుకున్న పాత్రికేయుల పిల్లలకు గౌరవించడం జరుగుతుందన్నారు. ప్రతిష్టాత్మకమైన పాత్రికేయ పురస్కారాలను ఆ రోజు అతిధిలు చేతుల మీదుగా అందజేస్తామన్నారు. సుమారు 32మంది పాత్రికేయులకు ఈ పురస్కారాలు అందజేయడం జరుగుతుందని ప్రధానంగా అవార్డులతో పాటు నగదు బహుమతులు మోమెంటో, ప్రశంసాపత్రం, నూతన వస్త్రాలు ఇతర బహుమతులు అందజేస్తామన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రంగంల్లో పాత్రికేయులను ఈ పురస్కారాలకు వివిధ యూనియన్ల ప్రతిపాదనలు ద్వారా ఎంపిక చేశామన్నారు. అవార్డులు కార్యక్రమం ముగిసిన అనంతరం పాత్రికేయులు వారి కుటుంబ సభ్యులు విందు భోజనంతో ఈ ప్రతిభకు ప్రోత్సాహం కార్యక్రమం ముగుస్తుందన్నారు. మీడియా అవార్డుల కమిటీ ఛైర్మన్‌గా ఆర్ నాగరాజు పట్నాయక్ వ్యవహరించనుండా ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు ఉపకార వేతనాలు కమిటీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారన్నారు. 1100 మందికి దీపావళి బాణాసంచా మిఠాయిలు, ప్రమిదలు ఒక ప్యాక్‌గా తయారుచేసి వైజాగ్ జర్నలిస్టుల ఫోరం కార్యవర్గం అందజేయడం జరిగిందని ఫోరం అధ్యక్షులు శ్రీనుబాబు తెలిపారు. 9లక్షల రూపాయలు వెచ్చించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశామన్నారు. అందరి సహకారంతోనే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశామన్నారు. జర్నలస్టుల సంక్షేమమే వైజాగ్ ఫోరం లక్ష్యమన్నారు. ఇందుకోసం కృషి చేయడంతో పాటు సహకరించిన వారందరికి, పాలక వర్గ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. వైద్య ఖర్చులు 22 లక్షలు విద్యతో పాటు జర్నలిస్టులు వైద్య ఖర్చులు కోసం సుమారు 22 లక్షల రూపాయలు ఖర్చు చేయ్యడం జరిగిందని శ్రీను బాబు తెలిపారు. జర్నలిస్టు పిల్లలు ఎంతోమంది విదేశాల్లో సైతం ఉన్నత విద్య అభ్యసిస్తున్నట్లు చెప్పారు.

## అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

### రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పిలుపు



కశింకోట, సెప్టెంబరు 26, ప్రభాతవార్త

మండల అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి కట్టుగా గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర ఐటి,పెట్టుబడుల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పిలుపు నిచ్చారు. బుధవారం కశింకోట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పాల్గొని గ్రామాలవారిగా ప్రజా సమస్యలను ఆలకించారు. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తమ పంచాయితీలలో గల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వాటిలో ప్రధానంగా రెవెన్యూ సమస్యలు మంత్రి సమక్షంలో లేవనెత్తారు. ఇటీవల నిర్వహించిన భూసర్వే అన్నీ తప్పిదాలని మంత్రికి వివరించారు. ఈ విషయమై అక్కడ ఉన్న తహాశీల్దారు సుధాకర్‌ను మంత్రి గుడివాడ సమాదానం చెప్పాలని అడగగా తహాశీల్దారు డ్రోన్‌ప్లే జరిగిందని చెప్పారు. తహాశీల్దారు సమాదానానికి మంత్రి అమర్‌నాథ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు గ్రామలలోకి వెళ్ళేటప్పుడు అక్కడ గల ప్రజాప్రతి నిధులను కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. మంత్రి గుడివాడ మాట్లాడుతూ గడప గడపకు మన మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన ప్రజా సమస్యలను పరిస్కారిస్తానని తెలిపారు. ప్రధానంగా గ్రామలలో తాగునీరు, రోడ్లు,డ్రైనేజి సమస్యలపై వినతులు వచ్చాయన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.ఒక్కో సచివాలయానికి 20 లక్షలు మంజూరు చేసామని తెలిపారు. అధికారులపై సమస్యలపై పిర్యాదులు పునరావృతం కాకూడదని హెచ్చరించారు. మండలపరిషత్ అధ్యక్షురాలు కలగా లక్ష్మిగున్నయ్య నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధికారుల ఎంపిడిఓ కొంకి అప్పారావు, తహాశీల్దారు బి.సుధాకర్, వివిధ శాఖ అధికారులు,ఎంపీటిసిలు,సర్పంచ్‌లు,వైస్ ఎంపీఈలు, నమ్మి మీనా,పెంటకోట జ్యోతి,నాయుకలు మళ్ళ బుల్లిబాబు,గొల్లవిల్లి శ్రీనివాసరావు,మలసాల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### వికేంద్రీకరణకు మండల సమావేశంలో మద్దతుగా తీర్మానం

బుధవారం జరిగిన కశింకోట మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వం తలపెట్టిన రాజదానుల వికేంద్రీకరణకు మద్దతు తెల్పుతూ తీర్మాణం ప్రవేశ పెట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గుడివాడ

## గొరపుడి, అప్పన్నపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

### యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు




యలమంచిలి, అక్టోబర్ 26, ప్రభాతవార్త

యలమంచిలి నియోజకవర్గం బుధవారం ఉదయం నుంచి రాంబిల్లి మండల వెల్చూరు సచివాలయం గొరపూడి, అప్పన్నపాలెం గ్రామంలో యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డిసిసిబి ఛైర్మన్ యు.సుకుమార్‌వర్మ (తేజ) గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో వారి కుటుంబాల అందిన లబ్ధి గురించి వివరించారు. గ్రామ ప్రజలు ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాల ద్వారా సంతృప్తిగా ఉన్నామని తెలియజేశారు. గ్రామంలో కొంతమంది ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశం రాజకీయాల్లో రిషి సునాక్ లేనందుకు సంతోషంగా ఉంది

### లంకవానిపాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు



అల్లిపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

రిషిసునాక్ బ్రిటన్‌లో ఉండబట్టే ప్రధాని అయ్యారు అదే భారత్‌లో ఉంటే ఎమ్మెల్యే కూడా అయ్యేవారు కాదు మన దేంలో డబ్బులు ఇవ్వందే ఓట్లు వేయ్యరు. పెద్ద పత్రికలు, పెద్ద ఎలక్ట్రానిక్ మీడియా వారు పోటీలో ఉన్న అభ్యర్థుల్లో ఒకరిద్దరిని తప్ప మిగతా వారిని చూపించరు. డబ్బులు లేని అభ్యర్థిని రాజకీయ పార్టీలు, ఓటర్లు పెద్దగా పటించుకోవు నోటాకీ వేసినన్ని ఓట్లు కూడా మంచి అభ్యర్థికి వేయరు. నాకైతే రిషిసునాక్ లాంటి వ్యక్తి బ్రిటన్‌లో విజయం పొందినందుకు గర్వంగా ఏమీ లేదు. భారతదేశం రాజకీయాల్లో రిషి సునాక్ లేనందుకు సంతోషంగా ఉందన్నారు. భారత ప్రభుత్వంలో రాష్ట్ర ప్రభుత్వాలో అవినీతి పరులు ఆ ఇప్పుడు ఎన్నికల్లో డబ్బులు లేకుండా పోటీ చేస్తే గెలుస్తారా అని సందేహం కలుగుతోంది. రిషిసునాక్ లాంటి యువనేత మనదేశంలో ప్రధాని కాగలడా మార్పుకోసం యువత నడుం కట్టాలి. ప్రజలలో నాయకులు రావాలి ఓట్ల పేరుతో జరుగుతున్న అవినీతి పోవాలి, కార్పొరేటర్లు కాళ్ళ దగ్గర దేశాన్ని పెట్టే నేతలు కార్పొరేటర్లుతో దేశాన్ని మోసం చేసిన విజయ్ మాల్యా లాంటి ప్రబుద్ధుడిని పార్లమెంట్ సభ్యుడిగా చేసిన చెత్త రాజకీయాలు భారతదేశంలో తుడిచిపెట్టుకొని పోవాలని కోరుకుంటున్నాం.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుపై అవగాహన

### ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ ఛైర్మన్ కె కె రాజు




అల్లిపురం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్‌ఛైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల నమోదు ప్రక్రియపై మాధవధార మాధవస్వామి కళ్యాణ మండపంలో బుధవారం బిఎల్ఓలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ అర్హులైన డిగ్రీ, డిప్లమో ఉత్తీర్ణత సాధించిన అందరూ పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే వీలుగా ఓటరుగా నమోదు చేయించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, జీవీఎంసీ జోనల్ కమిషనర్లు ఆర్‌జివి క్రిష్ణ విజయలక్ష్మి, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్లు సారిపిల్లి గోవింద్ బర్కత్ అలి, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, సాడిపద్మారెడ్డి, ఆళ్ల లీలావతి శ్రీనివాస్, పెద్దిశెట్టి ఉషశ్రీ, కంటిపాము, కామేశ్వరి, వావిలపల్లిప్రసాద్, రెయ్యి వెంకటరమణ, చల్లా రజిని కె వి యన్ శశికళ కోఆప్షన్ సభ్యుడు సేనాపతి అప్పారావు,వార్డు అధ్యక్షులు పైడి రమణ, గుజ్జు వెంకటరెడ్డి, నీలి రవి, పీలా వెంకటలక్ష్మి మాజీ కార్పొరేటర్లు బాక్సర్ రాజు, బులుసు జగదీష్, కె వెంగళరావు, రాష్ట్ర డైరెక్టర్లు, సీనియర్, నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పిఎం పాలెం, అక్టోబర్ 26, ప్రభాతవార్త

జోన్3 ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మధురవాడ 11కెవి ఫీడర్ నిర్వహణ పనులు నిమిత్తం మధురవాడ మెయిన్ రోడ్డు, ఎంఎస్ఆర్ లేఅవుట్, సాయి ప్రియాలే అవుట్, చంద్రంపాలెం, భాస్కర్‌నగర్, సంపత్‌నగర్, ఉజ్వల హాస్పిటల్ ఏరియా ప్రాంతాలలో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సర ఫరాలో అంత రాయం కలు గునని వినియోగ దారులు సహకరించవలసిందిగా మధురవాడ ఆపరేషన్ ఏ ఇ ఇ ఎస్.వి.ఎస్. రామమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు.

వార్త VAARTHA CLASSIFIEDS

RECRUITMENT

★ JOB VACANCIES(1000) for Reputed MNC companies, Salary upto 45k per month. whatsapp your Resume to 9353053613

(Ro.No.36153)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## రాష్ట్రంలో మహిళలపై దాడులు జరిగినప్పుడు మహిళా కమిషన్ ఏమైంది..?

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం, అక్టోబర్ 26 ప్రభాతవార్త



రాష్ట్రంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలు, దాడులు, అత్యాచారాలు జరిగినప్పుడు రాష్ట్ర మహిళా కమిషన్ ఎక్కడికి పోయిందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆరోపించారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎంపి హోదాలో ఉన్న గోరంట్ల మాధవ్ అసభ్యకరమైన వీడియో కాల్లో దొరికిపోతే అప్పుడు మహిళా కమిషన్ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. వైసిపి పార్టీలో మహిళలతో అసభ్యకరంగా మాట్లాడితే మంత్రి పదవి ఇస్తారని, ఒక గంట వచ్చి వెళ్లిపో వంటి మాటలతో మహిళలను లొంగదీసుకునే పనులు వేసిన అంబటి రాంబాబు, అవంతి శ్రీనివాసరావుల విషయంలో మహిళా కమిషన్ ఏమైందని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో విజయవాడ నగరంలో 23 ఏళ్ల దళిత యువతిపై సామూహిక అత్యాచారం జరిగినప్పుడు ఏపి మహిళా కమిషన్ ఎక్కడా అని ప్రశ్నించారు. అలాగే మే 2022లో బాపట్ల జిల్లాలోని రేపల్లె రైల్వేస్టేషన్లో 25 ఏళ్ల గర్భిణిపై దాడి చేసి సామూహిక అత్యాచారం చేసినప్పుడు ఏపి మహిళా కమిషన్ ఎక్కడ అని ప్రశ్నించారు. మేలో పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన ఇద్దరు పిల్లల తల్లి అయిన 26 ఏళ్ల యువతిపై లైంగిక దాడి జరిగినప్పుడు ఎక్కడున్నారన్నారు. 2021 ఆగస్టులో గుంటూరులో 20 ఏళ్ల ఇంజనీరింగ్ విద్యార్థినిపై పట్టపగలు దుండగుడు దాడి చేసి కడుపుపై ఆరు సార్లు కత్తితో పొడిచినప్పుడు, మే 2022లో సీఎం సొంత జిల్లా కడప ప్రొద్దుటూరులో దళిత మైనర్ బాలికపై సుమారు ఏడాది పాటు అత్యాచారం జరిగినప్పుడు, 2021లో సీఎం నివసిస్తున్న తాడేపల్లి దగ్గరలో మహిళపై అత్యాచారం జరిగనప్పుడు ఎక్కడున్నారన్నారు. అలాగే అసెంబ్లీ సాక్షిగా ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు కుటుంబీకులను మంత్రులు అసభ్యకరంగా మాట్లాడితే అప్పుడు ఏమయ్యారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై దాడులు విషయంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతీ సంవత్సరం 25శాతం చొప్పున వృద్ధి రేటు ఉందని, మీకు చేతనైతే మహిళలకు రక్షణ కల్పించాలన్నారు. ఇవన్నీ వదిలేసి పవన్ కళ్యాణకు నోటీసులు ఇవ్వడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వైసిపి నేతలపై కూడా మహిళా కమిషన్ స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, గొలుగొండ మండలాధ్యక్షులు దొరబాబు, గొలుగొండ మండల నాయకులు రేగుబల్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన లక్ష్మయ్యకు ఆర్థిక సహాయం

చింతపల్లి(నర్సీపట్నం)అక్టోబర్26 ప్రభాతవార్త



ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు ఇటీవల గడప గడపకు కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం రొకింతాడ గ్రామంలో బస్సు ఢీకొని ప్రమాదంలో గాయపడిన వనగల లక్ష్మయ్యకు రూ.10,000లు ఆర్థిక సహాయం చేశామని జెడ్పీటీసీ బాలయ్య తెలిపారు. మూడు సంవత్సరాల క్రితం ఢీకొన్న ప్రమాదంలో కాలు పూర్తిగా దెబ్బతిన్న లక్ష్మయ్యను పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి గడప గడపకు కార్యక్రమం లో సందర్శించి, ఆర్థిక సహాయం చేస్తామని ఆయనకు మాట ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట మేరకు బుధవారం ఈ ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఆర్థిక సహాయం చేసినందుకు లక్షమయ్య, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షురాలు దురియా పుష్పలత, ఎంపిపి అనూషదేవి, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, మండల బూత్ కమిటీ అధ్యక్షుడు రసూల్ నాయుడు, వార్డుమెంబరు మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్ట్ పోలీస్‌స్టేషన్ సిఐగా ప్రసాదరావు బాధ్యతలు స్వీకరణ

మాధవధార, అక్టోబర్ 25 ప్రభాతవార్త



విశాఖ ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ సీఐగా బీఎం డి.ప్రసాదరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు ఇటీవలే విశాఖ విమానాశ్రయంలో మంత్రులపై దాడి చేసిన ఘటనలో భాగంగా పలువురు సీఐలను నగర పోలీసు కమిషనర్ బదిలీ చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు 2004 బ్యాచ్‌కు సంబంధించిన ప్రసాదరావు విశాఖ పరిసర ప్రాంతాల్లో గాజువాక, దేవరపల్లి, మాడుగుల ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్‌లో విధులు నిర్వహించారని పేర్కొన్నారు. అదే విధంగా విశాఖ ఎయిర్ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకొని ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తామని ఈ సందర్భంగా సిఐ పేర్కొన్నారు. ఇప్పుడు ఇంత వరకు పనిచేసిన సీఐ ఉమాకాంత్‌ను వీఆర్ రేంజ్‌కు నగర పోలీస్ కమిషనర్ బదిలీ చేసిన సంగతి తెలిసిందే.

## రోడ్డు సదుపాయం కల్పించండి...

ముంచంగిపుట్టు, అక్టోబర్ 26 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం కించాయిపుట్టు పంచాయితీ మర్రిపుట్టు గ్రామంలో ఆ గ్రామ ప్రజలు నిత్యావసర సరుకులకు, ఇల్లు కట్టుకొనుటకు ఇసుక గాని ఇటుక గాని ఆసుపత్రి వెళ్లడానికి రోడ్డు సదుపాయం లేక చాలా ఇబ్బందిగా ఉందనీ ఆ గ్రామం నుండి ముంచంగిపుట్టు వచ్చుటకు సుమారుగా నాలుగు కిలోమీటర్ల దూరం ఉన్న రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యిందని దాన్ని మరమ్మత్తు చెయ్యాలని, మంచినీటి సదుపాయం కల్పించాలని, ఇక్కడ ఉన్న స్థానికులు కొండల్లో, లోయలలో ఉన్న ఊటనీరు తెచ్చుకొని ఉపయోగిస్తుండడం వలన ఎన్నో రోగాల బారిన పడుతున్నారని వెంటనే మంచినీరు సదుపాయం కల్పించాలని ఎంపీడీవోకి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఆ గ్రామానికి న్యాయం చేయవలసిందిగా మండల టిడిపి నాయకులు డిమాండ్ చేయడం జరిగింది. టిడిపి మండల అధ్యక్షులు కె బలరాం, మండల సెక్రటరీ కె జాగ్రత్రాయ్, వానబాసిగి సర్పంచ్ వి లక్ష్మణ్, బాబూజీ, కామేష్, ఎం చిన్ని బాబు ఆ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల జీవితలతో చెలగాటం ఆడుతున్న వైసిపి : తెదేపా

ముంచంగిపుట్టు, అక్టోబర్ 26 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండలం పెదగూడ పంచాయితీ గత్తుమలడ, జర్రిపడ గ్రామలలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాలమేరకు తెలుగుదేశం పార్టీ మండల నాయకుల అధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బాదుడే బాదుడు కార్యక్రమాన్ని ఉద్దేశించి అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రీబాబు మాట్లాడుతూ రాష్ట్ర వైసిపీ ప్రభుత్వం ప్రజలకు భారంగా మారిందని గ్రామాల లో అభివృద్ధికోసం కనీసం పట్టించుకునే పరిస్థితిలో రాష్ట్ర వైసిపి ప్రభుత్వం ఉందని అదే గ్రామం లో అభివృద్ధి కుంటుపడిందని ఎక్కడ చూసినా అరాచకాలేనని ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఒక్క రోడ్డు మంజూరు చేసిన దాఖలాలు లేవని గతంలో మంజూరు చేసిన ఎన్టీఆర్ గృహ నిర్మాణానికి సంబంధించి బిల్లు చెల్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని అదే విధంగా పేదలకు ఒక్క ఇల్లు మంజూరు చేసిన పాపాన పోలేదని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని బస్సు ఛార్జీలు పెంచారు, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి అంటే విధంగా పెంచిన దుస్థితి నెలకొందనీ పెట్రోల్, డీజిల్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు చేసుకావాలని సభ్యత్వం తీసుకున్న వ్యక్తి మరణించిన తరవాత కుటుంబ సభ్యులకు రెండు లక్షలు పరిహారం తెలుగుదేశం పార్టీ అందిస్తుందని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసే బాధ్యత అందరిమీద ఉంది కాబట్టి ప్రతి ఒక కార్యకర్త కష్టపడి పని చేసి తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రానున్న తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎన్నికలకు ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎవరైతే డిగ్రీ పట్టా పొంది ఉన్న వారు ఓటు హక్కును వినియోగించు కోవడానికి ఓటరుగా నమోదు చేసుకొని తెలుగుదేశం పార్టీ బలపరచిన గాడు చిన్ని కుమారి లక్ష్మిని అత్యధిక మెజారిటీతో విజయం సాధించేలా ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు కృషి చేయా లని పిలుపునిచ్చారు. అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రిబాబు, టిడిపి మండల సీనియర్ నాయకులు నీలకంత పాత్రో, పెలమళ చిరంజీవి, ధనుర్జయ్, సిద్దేష్, టీడీపీ కార్యకర్తలు సత్తిష్, సీసా రామారాజు, గణేష్, లక్ష్మణరావు, తిల్లి గంగాధరం, టిల్లి ప్రవీణ్ కుమార్, మట్టం అనిల్ కుమార్, వెచ్చంగి మొద్దు, తీల్లి కామేశ్వరరావు, వెచ్చంగి లంబుధర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కిముడు దేవికి ఘన నివాళి

ముంచంగిపుట్టు, అక్టోబర్ 26 ప్రభాతవార్త



గిరిజన మహిళ సంఘం మండల ఉపాధ్యక్షురాలు కీముడు దేవి సంతాప సభ వనుగుపుట్ గ్రామంలో గిరజన మహిళ సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు కౌసల్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మహిళ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.హైమవతి, రాష్ట్ర కమిటీ సభ్యులు వి.వి.జయ పాల్గొని కిముడు దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. అనంతరం జరిగిన సంతాప సభలో మాట్లాడుతూ గిరిజన మహిళ సమస్యలపై, మహిళ హక్కుల కోసం పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించారని దేవి మహిళ సంఘంలో చేరిన తక్కువ సమయంలోనే మంచి పేరు తెచ్చుకుని అందరి మన్ననలు పొంది మరణించడం మహిళ సంఘానికి తీరని లోటని ఆమె భౌతికంగా లేక పోయినా ఆమె నమ్మిన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిస్తూ ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కుటుంబానికి గిరిజన మహిళ సంఘం ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమానికి ముంచంగిపుట్టు గిరిజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఏం.ఏం.శ్రీను టి.నారాయణ సి.ఐ.టి.యు. కార్యదర్శి కె. భీమ రాజు, లక్ష్మీపురం చర్పంచ్ కె.త్రినాధ్ భర్త సత్తిబాబు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

ముంచంగిపుట్టు, అక్టోబర్ 26 ప్రభాతవార్త



మండలంలో పలు పంచాయితీలలో జర్జుల పంచాయితీ, బోదిలిగూడా, బంగారుమెట్ట పంచాయితీ, మెట్టబాదిపుట్టు గ్రామాలలో అరకు శాసన సభ్యులు చెట్టి పాల్గుణ ఆదేశాల కార్యక్రమాలకు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ముగించుకొన్న పంచాయితీలలో నిధులు విడుదల కావడంతో నియోజకవర్గ శాసనసభ్యులు నిధులు మంజూరు చేసే సిసి రోడ్లను స్థానిక సర్పంచ్‌ల చేతుల మీదుగా కొబ్బరికాయను కొట్టి శంకుస్థాపన చేసి ప్రారంభించడం జరిగింది. మెట్టబాధిపుట్ గ్రామంలో 150 మీటర్ల రోడ్‌ను (సుమారు 6 లక్షల వ్యయంతో) బొదిలిగూడా రోడ్డును 100 మీటర్లు సుమారు (4 లక్షల వ్యయంతో) నిధులను మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో గత ప్రభుత్వంలో జరగని అభివృద్ధి వైసీపీ ప్రభుత్వం ద్వారా జరుగుతుందని అరకు నియోజకవర్గ శాసనసభ్యులు చెట్టి పాల్గుణ నేరుగా గ్రామాలను సందర్శించి గ్రామాలలో సమస్యలను తెలుసుకొని గడప గడప కార్యక్రమం ముగించుకున్న వెంటనే నిధులను విడుదల చేసి అభివృద్ధి పధంలో ముందుకు సాగుతున్నారన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సం.లు గడిచినా జరగని అభివృద్ధి జగనన్న పాలనలో జరుగుతుందని ముంచంగిపుట్టు మండలంలో ఎమ్మెల్యేకి తోడుగా ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ సుభద్ర తోడవడంతో ఇంకా ఎక్కువ అభివృద్ధి జరుగుతుందని ప్రజలు పూర్తి నమ్మకంతో ఉన్నారని గ్రామాలలో పూర్తి స్థాయిలో అభివృద్ధి జరగాలన్నది వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ, వైస్ ఎంపీపీ భాగ్యవతి, మండల అధ్యక్షులు దారెల ఎంపీటీసీ పాంగి మల్లికార్జున స్థానిక సర్పంచ్లు రత్నమ్మ, పోర్తిమ, ఎంపీటీసీలు కమల, సుబ్బలక్ష్మి, విజయలక్ష్మి, లక్ష్మణరావు, పార్టీ సీనియర్ నాయకులు గాసిరాం, జగబంధు, సన్యాసిరావు, జగన్నాథం, కొండలరావు, అప్పారావు, దామోదరం, రఘునాథ్, యువ నాయకులు రాంప్రసాద్, పద్మారెడ్డి, దేవా, సాధురం పులిరాజు, ప్రసాద్, పెదబాబు, నాగేశ్, జగన్నాథం, రాంబాబు, చంద్రావు, కార్యకర్తలు, ఇంజనీర్ అసిస్టెంట్, జేఈ స్థానికులు, మహిళలు పాల్గొన్నారు.

## జగనన్న పాలనకు వందకు వంద మార్కులు : ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు, అక్టోబర్26,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ మూడేళ్ల పాలనకు వందకు వంద మార్కులు పడుతున్నాయని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పాడేరు మండలం గుత్తులపుట్టు గ్రామ సచివాలయం పరిధిలో కావురాయి, బోసరి, నేరోడివలస, జల్లిపల్లి, జి.ముంచంగిపుట్టు, పాతరపుట్టు, కొత్తపల్లి గ్రామాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఈ కార్యక్రమంలో గడపగడపకూ తిరిగారు. ఈ కార్యక్రమంలో భాగంగా 372 గడపలను శాసనసభ్యుల వారు సందర్శించారు. అవ్వ - తాతలను పలకరిస్తూ వారి కష్టాలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఓ మనవడిగా జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న వైఎస్సార్ పెన్షన్ కానుక పథకం అమలు తీరు గురించి లబ్ధిదారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సందర్శించిన ప్రతి గడప నుంచి అపూర్వస్పందన లభించింది. తమ ఆడబిడ్డ ఇంటికొస్తున్న సందడి కనిపించింది. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ మరో 25 ఏళ్ల పాటు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని అనడానికి ఈ రోజు గ్రామాల్లో లభిస్తున్నటువంటి ఆదరణే సాక్ష్యం అని పేర్కొన్నారు. జగనన్న అందించిన ప్రజా సంక్షేమ పాలనకు 175 స్థానాలకు 175 స్థానాలను ప్రజలే స్వయంగా కట్టబెట్టి మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకుంటారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కిల్లో ఈశ్వరమ్మ, ఎంపీటీసీ దూసూరి సన్యాసిరావు, సర్పంచ్‌లు సీదరి రాంబాబు, గొల్లోరి నీలకంఠం, కుర్రబోయిన సన్నిబాబు, ఎంపీటీసీలు కుంతూరు నరసింహమూర్తి, చిట్టెమ్మ, సీనియర్ నాయకులు మంగ్లన్న దొర, కె.సుశీల, కె.బొంజుబాబు, ఊర్వశి రాణి, ఎల్.రామసత్యవతి, అగ్రికల్చరల్ సలహామండలి జిల్లా చైర్మన్ సరస్వతి, కె.సూరిబాబు, జి.రాజారావు, ఎం. మోహన్‌రావు, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుస్టేషన్‌లో ఓపెన్ హౌస్

జి.మాడుగుల, అక్టోబర్ 26 ప్రభాతవార్త



పోలీసు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక పోలీసులు బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో స్థానిక పోలీసు స్టేషన్‌లో చేపట్టిన కార్యక్రమంలో పోలీసులు ఉపయోగిస్తున్న వివిధ రకాల ఆయుధాలను విద్యార్థులకు పరిచయం చేశారు. అసాంఘిక శక్తుల నుండి ఎప్పుడైనా ప్రమాదం సంభవించినప్పుడు ఎలా కాపాడుకోవాలో తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాచరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది చిన్నబాబు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతా రాహిత్యంగా విధులు నిర్వహిస్తే చర్యలు

### వి.కోడాపల్లి టీచర్‌కు జీతం కట్ -వనభ ఏఎన్ఎంకు, నుర్మతి హెచ్‌ఎంకు షోకాజ్ నోటీస్ : ఐటిడి ఏపిఓ రోణంకి గోపాలకృష్ణ హెచ్చరిక

జి.మాడుగుల అక్టోబరు 26 ప్రభాతవార్త



బాధ్యతా రాహిత్యంగా విధులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ హెచ్చరించారు. మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఎకోపల్పింగ్ యూనిట్ పనులను బుధవారం పరిశీలించారు. అనంతరం మండలంలో పర్యటించి వి.కోడాపల్లి ఎంపియుపి పాఠశాల, నుర్మతి గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వి.కోడాపల్లి కోడాపల్లి ఉపాధ్యాయురాలు కె.వెంకటలక్ష్మి విధులకు హాజరు కాలేదని ఒక రోజు జీతం నిలుపుదల చేయాలని ఆదేశించారు. నుర్మతి ఆశ్రమ పాఠశాలలో మూడునెలలకు ఒకసారి డిప్యూటీ వార్డెన్‌ను మార్చలేదని తరుచూ సెలవులు పెడుతున్నారని హెచ్.ఎం.రూపవతికి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. విద్యార్థులకు బూట్లు పంపిణీ చేయలేదని డిప్యూటీ వార్డెన్‌కు షోకాజ్ నోటీస్ జారీ చేశారు. వనభ సబ్ సెంటర్ మూసి వేసి ఉండటంతో ఏఎన్ఎంకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఎండిఎం అండ్ హెచ్‌ఓను ఆదేశించారు. బీరం, బొయితిలి, పంతాల, నుర్మతి సచివాలయాలను సందర్శించారు. సచివాలయం రికార్డులను పరిశీలించారు. గ్రామసమస్యలను సచివాలయం పరిధిలోనే పరిష్కరించాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డివిఆర్ ఎం.రాజు, డిఇ, అనుదీప్, ఎఈ దేముళ్లు పాల్గొన్నారు.

## నాటుసారా తయారు కేంద్రంపై దాడి

జి.మాడుగుల, అక్టోబర్ 26 ప్రభాతవార్త



నాటుసారా తయారు కేంద్రాలలో మహిళా పోలీసులు దాడి చేసి బెల్లం పులుపును, సారాయిని ధ్వంసం చేశారు. బుధవారం మండలంలోని బోయితిలి పంచాయితీ దిగారాపల్లి గ్రామంలో నాటుసారా తయారు చేస్తున్న కేంద్రంలో మహిళా పోలీసులు దాడి చేశారు. సుమారు 5000 లీటర్ల పులుపు, సారాయిని ధ్వంసం చేశారు. సారాయి తయారు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిం చారు. మహిళా పోలీసులు కోటేశ్వరి, ఉమా మహేశ్వరి, కల్పన, మౌనిక, సుబ్బలక్ష్మిలు పాల్గొన్నారు.

## ఏజెన్సీ 68 జీవో ప్రకారం పనిచేసే చోటే హెల్త్ అసిస్టెంట్లను కొనసాగించాలి

అరకులోయ, అక్టోబర్ 26 ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు ఐటీడీఏ పరిధి 11 మండలాల పి.హెచ్.సిల పరిధిలో పనిచేస్తున్న 2012,15,17 సంవత్సరంలో ఏజెన్సీ 68 జీఓ ప్రకారం బ్యాక్ లాగ్ పోస్టులతో నియమితులైన 88 మంది హెల్త్ అసిస్టెంట్లను పనిచేసే చోటే కొనసాగించాలని జిల్లా కేంద్రంలోని పాడేరులోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిఎం.అండ్.హెచ్.ఓ జెమ్ శాను అలాగే ఐటిడిఏ కార్యాలయం వద్ద ఏపివోను హెల్త్ అసిస్టెంట్లు కోరారు. 68 జీవో ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో నియమితులైన హెల్త్ అసిస్టెంట్లను తాము పని చేస్తున్న స్థానంలోనే కొనసాగించాలని వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు స్పందించిన డిఎం.అండ్.హెచ్.ఓ పనిచేసే చోటే కొనసాగిస్తా మని హామీ ఇచ్చారు. ఇందులో హెల్త్ అసిస్టెంట్లు స్వామి బాలయ్యదొర పాత్రుడు వీర్రాజు దామోదర్ తదితరులు ఉన్నారు.

## ట్రైబల్ యూత్ ఎక్చేంజ్ ప్రోగ్రాంను పూర్తి చేసుకుని తిరిగి వచ్చిన డిగ్రీ విద్యార్థులు

అరకులోయ, అక్టోబర్ 26 ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అరకువేలి జాతీయ సేవా పథకం యూనిట్ 1,2 ఆధ్వర్యంలో నెహ్రూ యువకేంద్ర పర్యవేక్షణలో గుజరాత్‌లో జరిగిన 14వ ట్రైబల్ యూత్ ఎక్స్‌చేంజ్ కార్యక్రమానికి కళాశాల తరుపున ఐదుగురు విద్యార్థులు హాజరై తిరిగి వచ్చినట్లు కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.కె.భరత్ కుమార్ నాయక్, డా.సిహెచ్.రామకృష్ణ తెలియజేశారు. యూత్ ఎక్స్‌చేంజ్ ప్రోగ్రాంలో నిర్వహించిన డ్రాయింగ్ కాంపిటేషన్‌లో అనిల్‌కుమార్ మూడవ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ పిఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ ఎక్స్‌చేంజ్ ప్రోగ్రాంలో తమ విద్యార్థులు పాల్గొని వివిధ రాష్ట్రాల గిరిజన సంస్కృతి సాంప్రదాయాల పట్ల అవగాహన పెంచుకుని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం ఆనందాయకం అన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఐక్యమత్యాన్ని పెంపొందించుటకు ఇటువంటి కార్యక్రమాలు చాలా ఉపయోగకరం అన్నారు. విద్యార్థులు మాట్లాడుతూ తెలియని విషయాలపట్ల అవగాహన పొందామన్నారు.

## పోలీస్ స్టేషన్లో పోలీసులకు వక్తృత్వ పోటీలు

నక్కపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అమరవీరులు స్మరించుకుంటూ స్టేషన్ పరిధిలో పలు కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఎస్సై జి.శిరీష ఆధ్వర్యంలో ముందుగా అమరవీరులకు నివాళులర్పించి అనంతరం వారి త్యాగాలపై సిబ్బందికి వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వారి అనుభవాలు విధి నిర్వహణలో అంకితభావంతో ఏ విధంగా పనిచేయవచ్చు. అమరవీరులు త్యాగాలను ఎలా స్మరించుకుంటూ ముందుకు సాగాలి అనే విషయంపై ఈ పోటీల్లో మాట్లాడారు. ఈ పోటీలకు సిబ్బంది ఆసక్తి చూపారు.

## మండల స్థాయి నియోజకవర్గ ఆటల పోటీలు ప్రారంభం

యలమంచిలి, అక్టోబర్ 26 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో జిల్లా పరిషత్ పాఠశాల కొత్తపేట ఆవరణలో మూడు రోజులు పాటు జరుగునున్న మండల స్థాయి నియోజకవర్గ ఆటల పోటీలను యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణ మూర్తిరాజు, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణ మూర్తిరాజు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు కూడా చాలా అవసరమని ప్రస్తుత ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు. అనంతరం అధికారులకు ముఖ్యంగా క్రీడాకారులు క్రీడా నైపుణ్యం ఆధారంగా జంపు ఎంపికలు జరగాలని లేనిచో తన దృష్టికి ఎవరైనా ఏదైనా పొరపాటు జరిగినట్లు తీసుకొస్తే వారిపై కఠినంగా వ్యవహరిస్తానని తెలియజేశారు. ఈ క్రీడా పోటీలు మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాలుగు మండలాల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ క్రీడల్లో అత్యంత కల్పించిన వారిని నియోజకవర్గ పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి లక్ష్మణరావు, మండల పరిషత్ అధ్యక్షులు బోధకు గోవిందు, పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ చంద్రకళ యలమంచిలి పురపాలక సంఘ వైస్ చైర్మన్ వెంకట్ గోవిందరాజు నాగేశ్వరరావు, ఈశ్వర్ గుప్తా యలమంచిలి మున్సిపాలిటీ కోఆప్షన్ కౌన్సిలర్ దూది నరసింహమూర్తి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎంఆర్ వి అప్పారావు మండల విద్యాశాఖ అధికారి విశ్వనాథం, వ్యాయామ ఉపాధ్యాయులు నాలుగు మండలాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. మొదటిరోజు వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్, ఆటల పోటీలు నిర్వహించారు. రెండవ రోజు, కోకో, యోగ, షటిల్ బ్యాడ్మింటన్, షాట్ పుట్, డిస్కస్ త్రో, ఆటలు నిర్వహిస్తున్నామని, ఆఖరు రోజైన మూడో రోజు బాల బాలికలకు (అండర్ 14 విభాగంలో, అండర్ 17 విభాగంలో 100 మీటర్స్ 800 మీటర్స్ 1500 మీటర్స్ పోటీలు నిర్వహిస్తున్నామని ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి శేఖర్, నియోజకవర్గ ఎస్‌జిఎఫ్ కోఆర్డినేటర్ మూర్తి, వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సాయిబాబా, ఉపాధ్యాయ పిఆర్టియు జిల్లా అధ్యక్షుడు విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

## స్వాములకు అన్నదాన కార్యక్రమం

తగరపువలస,అక్టోబర్ 26ప్రభాతవార్త



తగరపువలస బంగ్లామెట్ట శ్రీ దుర్గాలమ్మ తల్లి అయ్యప్ప సేవ పీఠం దగ్గర ఏడవ రోజు అన్నదాన కార్యక్రమానికి భీమునిపట్నం ఎస్.ఐ హరీష్, 1వ డివిజన్ టీడీపీ సీనియర్ నాయకులు పిట్టా సురేష్, వానపిల్లి సత్య హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమానికి తగరపువలసకు చెందిన ఉప్పాడ అప్పల రెడ్డి విరాళం ఇచ్చినట్లు అయ్యప్ప సేవాపీఠం సభ్యులు తెలిపారు.

## కృష్ణాపురం గ్రామంలో జాయింట్ కలెక్టర్ పర్యటన

పద్మనాభం అక్టోబర్ 26 ప్రభాతవార్త



పద్మనాభం మండలం కృష్ణా పురం గ్రామ పంచాయితీలో జాయింట్ కలెక్టర్ కేఎస్ విశ్వనాధ్ ఈ పంట నమోదుపై గ్రామంలో ఉన్న వ్యవసాయ భూములను సందర్శించి రైతులందరూ ఈ పంట నమోదు చేసుకోవాలని తద్వారా ప్రభుత్వ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని రైతులకు చెప్పారు. జాయింట్ కలెక్టర్ పర్యటన సందర్భంగా భీమిలి ఆర్డిఓ పద్మనాభం ఎమ్మార్వో పద్మనాభం వ్యవసాయ అధికారి తదితరులు అధికారులు అందరూ పర్యటనలో పాల్గొన్నారు.

27-10Pg5:Layout 1 10/27/22 12:24 AM Page 1



# ఒక్కరోజులో కరోనా కేసులు 829 దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,45,768

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 829 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,45,768కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,95,180 మంది కోలుకోగా 21,607మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,981కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,29,894కి చేరగా,79,79,019మంది వరకు కోలుకున్నారు.1,48,379మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,20,261కి చేరింది.అందులో 67,45,275మంది కోలుకున్నారు.71,357మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,68,111కి చేరింది.అందులో 40,25,673మంది కోలుకున్నారు.40,296మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,91,043కి చేరింది.

## ఉక్రెయిన్ డర్టీబాంబ్ ప్రయోగంపై రష్యా కలవరం

**మాస్కో, అక్టోబరు 26:** అత్యంత ప్రమాదకరమైన డర్టీబాంబ్‌ప్రయోగంపై ఉక్రెయిన్ కసరత్తులుచేస్తోందన్న వ్యూహాలపై రష్యా రక్షణ మంత్రి సెర్గేయి షోయిగు స్పందించారు. మాస్కోరక్షణ మంత్రిత్వశాఖకు అందిన సమాచారం మేరకు చైనా రక్షణమంత్రి వేయిఫెంగీతో చర్చల్లో డర్టీబాంబ్ ప్రస్తావించిందని వాదిస్తోంది. ఆర్మీజనరల్ షోయిగుఇందుకు సంబంధించి రష్యా ఆందోళనను చైనాకు తెలియజేసినట్లు తెలిపారు. డర్టీబాంబు వినియోగిస్తే సంభవించే పరిణామాలు అత్యంత ప్రమాదకరంగా ఉంటాయని తెల్లడించింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌లోజరిపిన టెలిఫోన్ సంభాషణలో కూడా షోయిగు ఇదే అంశం ప్రస్తావించారు. రేడియోధార్మిక ప్రకంపనలతోకూడిన బయోలాజికల్, రసాయనిక ముడి వనరులు ఉపయోగించి తయారుచేసిన ఈ బాంబు అత్యంతప్రమాదకరమని తెలుస్తోంది. ఉక్రెయిన్ తనకున్న నాటో సహకారంతోనే ఈ బాంబు వినియోగించాలని ప్రయత్నిస్తోందని వాదించారు. క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉక్రెయిన్‌నుంచి డర్టీబాంబ్ ముప్పు ఉందని ఉక్రెయిన్ రష్యాపై పైచేయి సాధించేందుకు ఇలాంటి విద్రోహక, ఉగ్రవాదచర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రపంచదేశాలకు ఉక్రెయిన్ వైఖరిని మరింత వివరంగా తెలియజెప్పే లక్ష్యంతో మాస్కో ఉందని ఉక్రెయిన్ బాధ్యతారాహిత్య వైఖరిని బాహ్యప్రపంచం కూడా తెలుసుకోవాల్సి ఉందని పెస్కోవ్ తెలిపారు.

## ప్రధానిగా రిషి తొలి కేబినెట్ సమావేశం



**లండన్, అక్టోబరు 26:** ప్రధానిగా బాధ్యతలుస్వీకరించిన బ్రిటన్‌ప్రధాన మంత్రి రిషిసునక్ తన మొట్టమొదటికేబినెట్‌సమావేశం నిర్వహించారు. బాధ్యతలుస్వీకరించిన తొలిరోజు తన కేబినెట్ సభ్యులందరినీ కలుసుకున్న సునక్ విపక్ష నాయకుడు కైర్ స్టార్మర్‌నుంచి పార్లమెంటులో ప్రశ్నలను ఎదుర్కోనున్నారు. ప్రధానమంత్రి ప్రశ్నలు(పిఎంక్యూ) అనేది యుకె రాజకీయాల్లో వారంలోనే అతిపెద్ద ఈవెంట్‌గా నిలుస్తుంది. పార్లమెంటు హౌసాఫ్ కామన్స్ సమావేశంలోనే ఈ ప్రశ్నల పరంపర కొనసాగుతుంది.ఎంపిలు ఏ అంశానికి సంబంధించి ప్రశ్నలు సంధించినా రిషిసునక్ ప్రధాని హోదాలో సమాధానాలు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రతిపక్ష నేత ఈసందర్భంగా పిఎంక్యూలో ఆరు ప్రశ్నలుసంధిస్తారు. ఆర్థిక మంత్రిగా జెరేమీ హంట్‌నే కొనసాగించిన రిషిసునక్ తన కీలక కేబినెట్ నియామకాలన్నింటినీ ముందురోజే పూర్తిచేసారు.

అలాగే భారతీయ సంతతికే చెందిన స్యూయెల్లా బ్రేవర్‌మాన్‌ను మళ్లీ హోంమంత్రిగానే నియమించారు. విదేశాంగమంత్రిగా జేమ్స్ క్లెవర్లీని కూడా యథాతథంగా కొనసాగించారు. తన కేబినెట్‌లో విభిన్న వర్గాలకు చెందిన అందరినీ చేర్చుకోవడంద్వారా కన్సర్వేటివ్‌పార్టీని మరింత సమైక్యంగా ఉంచేందుకు కృషిచేస్తామని సునక్ హామీ ఇచ్చారు. అయితే బ్రేవర్‌మాన్ పునర్నియామకాన్ని విపక్ష లేబర్‌పార్టీ విమర్శించింది. అయితే సునక్ కేబినెట్‌సభ్యులు మాత్రం బ్రేవర్‌మాన్ నియామకాన్ని సమర్థించారు. అంతేకాకుండా లిజ్‌ట్రస్ తాను తప్పుచేసానని క్షమాపణలుకూడా కోరిన అంశాన్ని సునక్‌కేబినెట్ సభ్యులు గుర్తుచేసారు. బ్రేవర్‌మాన్ సరిహద్దులను పటిష్టంచేసి నేరాలను కట్టడిచేయడం శాంతిభద్రతలను పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చిన అంశాన్ని గుర్తుచేసారు. ప్రధానిగా సునక్ ఎంపికయ్యే డీల్‌లోభాగంగానే బ్రేవర్‌మాన్‌కు తిరిగి పదవిని కట్టబెట్టారని లేబర్‌పార్టీ విమర్శించింది. 42 ఏళ్ల సునక్ భారతీయ సంతతికి చెందిన ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్‌గా రాజకీయాల్లోకి వచ్చారు. బ్రిటన్ 210ఏళ్ల చరిత్రలో అత్యంత పిన్నవయస్కుడైన ప్రధానిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. అంతేకాకుండా బ్రిటన్‌లో మొట్టమొదటి హిందూ ప్రధానమంత్రిగా పగ్గాలుచేపట్టారు.

## పీఠాధిపతి ఆత్మహత్య వెనుక మహిళ హనీట్రాప్

**బెంగళూరు, అక్టోబరు 26:** కర్ణాటకలో 45 ఏళ్ల లింగాయత్ పీఠాధిపతి గత సోమవారం జరిగిన ఆత్మహత్యవెనుక హనీట్రాప్ ఉందని పోలీసులు గుర్తించారు. ఒక మహిళ తన విడియోకాల్స్‌తో ఆయనను బ్లాక్‌మెయిల్‌చేసిందని చెప్పారు. ఒక మహిళతో పీఠాధిపతి ప్రైవేటు కదలికలను మరో మహిళ తన ఫోన్‌లో రికార్డుచేసిందనితెలిపారు. ఇదే అంశాన్ని సదరు పీఠాధిపతి తన సూసైడ్‌నోట్‌లో పేర్కొన్నారని వెల్లడించారు. ఒక గుర్తుతెలియని మహిళ ఈ దారుణానికి పాల్పడిందని సూసైడ్‌నోట్‌లో వెల్లడించారు. దీని వెనుక హనీట్రాప్ ఉందని పోలీసులు తెలిపారు. కర్ణాటకలోని రామనగర జిల్లాలోని కంచుగల్ బండే మఠంలో తన ప్రార్థనా గదిలో పీఠాధిపతి బసవలింగస్వామి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. తనను పీఠాధిపాతి స్థానంనుంచి తొలగించేందుకు కొందరు కుట్రలుచేస్తున్నారని స్యూసైడ్‌నోట్‌లో వెల్లడించారు. ఇదే విషయం కూడా పోలీసులు ధృవీకరించారు. నాలుగు అసభ్యకర విడియోలను విడుదలచేయడం ద్వారా ఒక మహిళతోపాటు మరికొందరు ఆయన్ను వేధించారని తెలిపారు. ఆ వ్యక్తులకు సంబంధించిన వివరాలు తమకు తెలుసునని తెలిపారు. ఆయన ఆత్మహత్యవెనుక మఠంలోని, మఠం వెలుపలి రాజకీయాలు కారణం అని పోలీసులు వెల్లడించారు. కొందరు పీఠాధిపతులకు రాజకీయ నాయకులతో బలమైన పరిచయాలున్నాయని, వీరు ఇతర పీఠాధి పతులను దెబ్బతీసేలా వ్యవహరిస్తుంటారన్నారు. అయితే ఈ స్వామి హత్యవెనుక రాజకీయ కారణాలు లేవన్నారు. ఈ ఆత్మహత్యను అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నట్లు తెలిపారు. 400 ఏళ్లక్రితం స్థాపించిన మఠంలో ఆత్మహత్యకు పాల్పడిన పీఠాధిపతి 20 ఏళ్ల వయసులోనే మఠాధిపతిగా బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలను స్వీకరించి వజ్రోత్సవాలు కూడా నిర్వహించుకున్నారు.



## కరెన్సీనోట్లపై దేవుళ్ల చిత్రాలతో ఆర్థిక వృద్ధి

### ప్రధానిమోడీకి ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ సూచన

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** ప్రధాని నరేంద్రమోడీకి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరుదైన విజ్ఞప్తి చేశారు. కొత్త కరెన్సీ నోట్లపై మహాత్ముడి చిత్రంతో పాటు లక్ష్మి, విఘ్నేశ్వరుడి దేవతా రూపాలను ఉంచాలని కోరారు. కొత్త కరెన్సీ నోట్లపై ఒకవైపు మహాత్మాగాంధీ చిత్రాన్ని, మరోవైపు దేవతా మూర్తులు లక్ష్మి గణేశుడి రూపాలను ఉంచవచ్చు. దేవతల చిత్రాలు ఉంచడం వల్ల దేశం అభివృద్ధిమార్గంలో పయనించేందుకు ఉపయోగపడుతుంది. మనం శ్రమించినా దైవం ఆశీస్సులు లేకపోతే మన ప్రయత్నాలు ఫలించవు. అందుకే నోట్లపై వారి రూపాలు చిత్రించాలని ప్రధాని మోడీని అభ్యర్థిస్తున్నాను. ఇండోనేషియాలో ముస్లిం జనాభా అధికంగా ఉన్నప్పటికీ ఆ దేశ నోట్లపై గణేశుడి చిత్రం ఉంటుంది. ఇండోనేషియానే చేయగలిగినప్పుడు మన వల్ల ఎందుకు కాదు? డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్షీణిస్తుండటంతో దేశం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది.

దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించేందుకు మన ప్రయత్నాలతో పాటు దేవుడి ఆశీస్సులు కూడా అవసరం అని వ్యాఖ్యానించారు. దీనిపై త్వరలో ప్రధాని మోడీకి లేఖ రాస్తానని వెల్లడించారు. దేవుళ్ల గురించి ఆప్ నేతల మాటతీరు వేరేగా ఉండేది. వారు ఇంకా పార్టీలోనే కొనసాగుతున్నారు. ఎన్నికల వేళ ఇప్పుడు కొత్త యత్నాలు చేస్తున్నారు.

రామ మందిరాన్ని వ్యతిరేకించిన వారు, కశ్మీరీ పండిట్ల వలసలు అబద్ధమని వ్యాఖ్యానించినవారు ఇప్పుడు కొత్త ముసుగు ధరించారు. ప్రస్తుతం కేజ్రీవాల్ రాజకీయాలు యూ టర్న్‌తీసుకుంటున్నాయి అని బిజెపి నేతలు కేజ్రీవాల్‌సూచనను తీవ్రంగా విమర్శించారు.

## ప్రపంచదేశాల్లో 63.39 కోట్లకు పెరిగిన కేసులు 65.86 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 26:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ విజృంభిస్తూనే ఉంది. బుధవారం నాటికి 63.39 కోట్లమందిక ఇకరోనాసోకి 65.86 లక్షలమందిచ నిపోయారు. మరో 36,204 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.29 కోట్లవరకూ ఉంటే మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 23.37 కోట్లకు కేసులుపెరిగి 19.38 లక్షలమంది చనిపోయారు. మరో 7781 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 56.73 లక్షలమంది వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.75 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.50 లక్షలమంది చనిపోయారు. మరో 7788 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు.ఆసియా దేశాల్లో మొత్తం 19.30 కోట్లమందిక ఇకరోనాసోకి వారిలో 14.86 లక్షలమంది చనిపోయారు. మరో 9485 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 14.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 47.59 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.43 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.32 లక్షలమంది చనిపోయారు. మరో 10,155 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.27 కోట్లకుపైగా నమోదుకాగా 3,14,031 మందిపరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,57,786 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకగా మరో 4,08,022 మందిపరిస్థితిసీరియస్‌గా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.25 కోట్లకుపైగా రోగులుంటే వారిలో 21,489 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదుకాగామరో 2,16,756 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు.

## కుప్వారాలో మిలిటెంట్ హాతం



**శ్రీనగర్, అక్టోబరు 26:** టెర్రిస్టుల ఏరివేత కార్యాచరణలోభాగంగా భద్రతా బలగాలు బుధవారం ఒక మిలిటెంట్‌ను మట్టుబెట్టారు. కుప్వారా జిల్లాలోని వాస్తవాధీన రేఖవద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న మిలిటెంట్‌ను లొంగిపోవాలని హెచ్చరికలుచేయగా కాల్పులకు తెగబడటంతో భద్రతా బలగాలు కూడా ఎదురుకాల్పులుజరిపాయి. సరిహద్దురేఖవద్ద కర్ణాహ్ సెక్టార్‌లోని సుద్‌పోరా ప్రాంతంలో ఈ కాల్పులుజరిగాయి ఒక విదేశీ ఉగ్రవాది ఈ ఎదురుకాల్పుల్లోచనిపోయినట్లు తెలిపారు. ఏవిధంగా సరిహద్దుల్లోకి చొరబడింది ముందు స్థానికంగా ఆరాతీస్తున్నారు. అలాగే ఈ విదేశీ టెర్రిస్టు ఏప్రాంతంనుంచి భారత్‌లోకి చొరబడిందీ అన్న వివరాలను కూడా భద్రతా బలగాలు రాబడుతున్నాయి.



## ఆర్థిక మంత్రిని తొలగించేందుకు సిఎం విజయన్ నో

### గవర్నర్, సర్కారు మధ్య నలుగుతున్న వివాదం

**తిరువనంతపురం, అక్టోబరు 26:** కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్, పినరయి విజయన్ సర్కారుమధ్య అభిప్రాయబేధాలు తారస్థాయికి చేరాయి. కేరళ గవర్నర్ ఆర్థికమంత్రి కెఎన్ బాలగోపాల్‌ను మంత్రిపదవినుంచి తప్పించాలని ఒత్తిడి తెస్తుంటే సిఎం విజయన్ మాత్రం రాజ్యాంగపరమైన హక్కులను వదులుకోనని, మంత్రులను నియమించడం, తొలగించడం అనేది రాష్ట్ర ముఖ్యమంత్రికి రాజ్యాంగపరంగా లభించిన హక్కు లని వాదిస్తున్నారు. అంతేకాకుండా సిఎం విజయన్ గవర్నర్ సలహాలను పదేపదే తిరస్కరించారు. రాజ్యాంగంపరంగా సిఎంకు ఉన్న హక్కులను తెలియజేయడంతో గవర్నర్ అసంతృప్తిని పక్కనపెట్టాల్సి వచ్చిందని విజయన్ మంత్రివర్గ సభ్యులు పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రి అభిప్రాయం లేకుండా గవర్నర్ ఎవ్వరినీ తొలగించేందుకు అధికారం లేదని, అలాగేసూచించినా తిరస్కరించే హక్కు ముఖ్యమంత్రికి ఉందన్నారు. కేరళలో యూనివర్సిటీలు అనుసరిస్తున్న విధానాలు తప్పితే ఇతర ప్రాంతాల్లోని ప్రజలు కొన్ని ఆచారాలు సాంప్రదాయాలకు అలవాటుపడి పోయారని, ఉత్తంప్రదేశ్ వంతి వాటిలో మరింతగా ఉందని, ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన లేకపోవడమే ఇందుకు కారణమని వ్యాఖ్యలుచేసారు. అయితే గవర్నర్ పరంగా చూస్తే బాలగోపాల్ కేరళ యూనివర్సిటీ కర్తవ్యవత్తోమ్ క్యాంపస్‌లోజరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించే ఈ పరోక్ష వ్యాఖ్యలుచేసారన్నారు. బాలగోపాల్ వ్యాఖ్యలపైనే గవర్నర్ సమీక్షించి వెంటనే తొలగించాలనికూడా సూచించారు. ఇలాంటి వ్యాఖ్యలవల్ల జాతీయ సమైక్యతకు భంగం వాటిల్లుతుందన్నారు. బాలగోపాల్‌చేసినవ్యాఖ్యలు రాజ్యాంగపరంగా సవాల్‌చేసేవిధంగా ఉన్నాయని అంతేకాకుండా ప్రతిరాష్ట్ర గవర్నర్‌ను బయటి రాష్ట్ర వ్యక్తులనే నియమించాలన్న రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా ఉందన్నారు. అంతేకాకుండా గవర్నర్ తన వ్యాఖ్యల్లో కేరళ విద్యామంత్రి, న్యాయమంత్రులు తనపై వ్యక్తిగత వ్యాఖ్యలతో దాడికి దిగారని, వ్యక్తిగతంగా ఎంతో బాధించాయన్నారు. బాలగోపాల్‌చేసిన వ్యాఖ్యలపై స్పందించకపోతే తన విధులపట్ల తానునిర్లక్ష్యం వహించినట్లేనని పేర్కొన్నారు. అంతేకాకుండా కేరళ గవర్నర్ కేరళ యూనివర్సిటీల చట్టాలసవరణ బిల్లు,కేరళ లోకాయుక్త సవరణ బిల్లులపై సంతకం చేసేందుకు కూడా తిరస్కరించారు. కేరళ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానాలను కూడా గవర్నర్ అభ్యంతరం తెలిపారు. పౌరసత్వ సవరణ చట్టం, కేంద్ర వ్యవసాయ చట్టాలపై కేంద్రానికి వ్యతిరేకంగాచేసిన చట్టాలపైనా గవర్నర్ అభ్యంతరం వ్యక్తంచేసారు.

## 27,28 తేదీల్లో రాష్ట్రాల హోంమంత్రుల సదస్సు వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** పోలీస్ బలగాల ఆధునీకరణ, సైబర్‌క్రైమ్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై పాల్గొనేందుకు ప్రధాని నరేంద్రమోడీ వచ్చే శుక్రవారం రాష్ట్రాల డిజిపిలు, హోంమంత్రుల చింతన్‌శివిర్‌లో ప్రసంగిస్తారు. 27,28 తేదీల్లో హర్యానాలోని సూరజ్‌కుండ్‌లో ఈసదస్సు జరుగుతుందని పిఎంఓ వెల్లడించింది రాష్ట్రాల హోం కార్యదర్శులు, సిఎపిఎఫ్, సిపిఒలు, డైరెక్టర్ జనరళ్లు కూడా దీనికి హాజరవుతారని పిఎంఓ తెలిపింది. స్వాతంత్ర దినోత్సవ ప్రసంగంలో మోడీ ప్రకటించిన ఐదు ప్రతిజ్ఞల ప్రకారం అంతర్గత భద్రతకు సంబంధించిన అంశాలపై విధాన రూపకల్పనకు జాతీయ ధృక్పథాన్ని అందించేందుకు ఈకసరత్తుచేస్తున్నట్లు పిఎంఓ ఒక ప్రకటన జారీచేసింది. సహకార సమాఖ్య స్ఫూర్తితోకూడిన శివిర్ కేంద్రం మరియు రాష్ట్ర స్థాయిలలో వివిధ వాటాదారులమధ్య ప్రణాళిక సమన్వయంతో మరింత సమన్వయాన్ని తెస్తోంది. పోలీస్ బలగాల ఆధునీకరణ, సైబర్‌క్రైమ్ మేనేజ్‌మెంట్, క్రిమినల్ న్యాయవ్యవస్థలో ఐటి వినియోగం పెరుగుదల భూ సరి హద్దు నిర్వహణ, తీరప్రాంతభద్రత, మహిళల భద్రత ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి ఇతర అంశాలపై ఉన్నతాధి కారులంతా చర్చలు జరుపుతారు. 2047 నాటికి నవీనభారతావని సృష్టి ప్రధాన లక్ష్యంగా ఈ ఐదు ప్రతిజ్ఞలు అమలవుతాయని మోడీ తెలిపారు. దాస్య శృంఖలాలకు చెందిన అన్ని జాడలను చెరిపివేసి భారత దేశ వార సత్వంపై ప్రతిష్టను పెంపొందించి ఐక్యతను కాపాడుకోవడం ఒకరివిధులను మరొకరు పరస్పరం చర్చించి అవగాహన పెంచుకోవడమే లక్ష్యంగా రాష్ట్రాలహోంమంత్రుల సదస్సు జరుగుతుందని అంచనా.

## నోబెల్ వేడుకలకు రష్యా, బెలారస్ రాయబారులకు నో

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** నోబెల్ ఫౌండేషన్ ఈ సారి వేడుకలకు ఉక్రెయిన్‌పై యుద్ధం కారణంగా రష్యా, బెలారస్ రాయబారులు స్టాక్‌హోంలో నిర్వహించే వేడుకలకు ఆంక్షలు విధించారు. స్వీడన్ డెమొక్రాట్లను మినహాయించాలన్న గత నిర్ణయంలో కూడా మార్పులేదని నోబెల్‌ఫౌండేషన్‌ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా నోబెల్ ఫౌండేషన్ అత్యుత్తమ పరిశోధనలు జరిపిన వారికి ఈ బహుమతులను ప్రధానంచేస్తుంది. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర కారణంగా నోబెల్ ఫౌండేషన్ ఈసారి రష్యా, బెలారస్ రాయబారులను ఆహ్వానించకూడదని నిర్ణయించింది. స్టాక్‌హోంలో జరిగే ఈ వేడుకలకు ఈ రెండుదేశాల రాయబారులకు ఆంక్షలు ఉన్నాయి. అలాగే స్వీడన్‌పార్లమెంటులో అన్ని పార్టీల నాయకులను ఆహ్వానించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తామని, అయితే యాంటి ఇమిగ్రేషన్ స్వీడన్ డెమొక్రాట్లు మినహా అందరినీ ఆహ్వానించనున్నట్లు కమిటీ ప్రకటించింది. అలాగే అతివాద సిద్ధాంతాలున్న వాటికి దూరంగా ఉండాలనినిర్ణయించింది. గతసెప్టెంబరు 11వ తేదీజరిగిన ఎన్నికల్లో ఎన్నికయిన అతిపెద్ద పార్టీ ఈసారి అతివాద భావజాలం ఉన్న పార్టీని కూడా కూటమిలోకి ఆహ్వానించింది. ఈసారి ఆ పార్టీలు 20శాతానికిపైగా ఓట్లు సాధించాయి. నోబెల్ బహుమతులు అనేవి సైన్స్, సంస్కృతి, మానవత్వం, అంతర్జాతీయతత్వం ఆధారంగా ఎంపికచేయబడతాయని అందువల్ల యాంటి ఇమ్మిగ్రేషన్ డెమొక్రాట్ వంటి వారికి మినహాయింపు ఉండదని వెల్లడించారు నోబెల్ బహుమతులు ప్రతి ఏటా డిసెంబరు 10వ తేదీ ప్రధానంచేస్తారు. నోబెల్ వ్యవస్థాపకుడు ఆల్‌ఫ్రెడ్ నోబెల్ 1896నాటి వర్ధంతిని పురస్కరించుకుని ఆరోజేనే ఈ వేడుకలునిర్వహిస్తారు.

## నా జీవితంలో ముఖ్యమైన రోజు ఇది: మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ, అక్టోబరు26:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఈ రోజు తనకు ఎంతో ముఖ్యమైనదని మల్లిఖార్జున ఖర్గే వెల్లడించారు. ఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మల్లిఖార్జునఖర్గే పార్టీ 98వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకా రం చేశారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి ఖర్గే మాట్లా డారు. తనమీద విశ్వాసం ఉంచి పార్టీ అధ్యక్షుడిగా గెలిపించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలతో పాటు సోనియాగాంధీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు. ఒక కార్మికుడి కొడుకు, పార్టీ సాధారణ కార్యకర్త ఈ రోజు ఇలా అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం కలలో కూడా ఊహించలేమని ఖర్గే భావోద్వేగానికి లోనయ్యారు. తన అనుభవంతో కాంగ్రెస్ పార్టీని ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్‌ను కాపాడుకోవడం, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడం మనందరి ముందున్న లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడం గర్వించదగ్గ విషయమని ఖర్గే పేర్కొన్నారు. సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీని ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమన్నారు. దేశ ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని తెలిపారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్‌తో లక్షలాది మంది కలిసి నడుస్తున్నారని తెలిపారు.

రాహుల్ భారత్ జోడో యాత్ర లక్ష్యాన్ని వృధా కానివ్వబోమని ఖర్గే ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ మాట్లాడారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి చాలా పెద్ద బాధ్యతని పేర్కొన్నారు. ఇంతకాలం తాను చిత్తశుద్ధితో తన విధులను నిర్వర్తించానని, ఇప్పుడు ఖర్గే కూడా అదేవిధంగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేకు పూర్తిగా సహకరిస్తా సీనియర్ కాంగ్రెస్‌నేత శశిథరూర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** కాంగ్రెస్ పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని ప్రత్యర్థి సీనియర్ నాయకుడు శశిథరూర్ పేర్కొన్నారు. బుధవారం ఎఐసిసి కార్యాలయంలో పార్టీ అధ్యక్షబాధ్యతలు స్వీకరించిన వెనువెంటనే ఆయన వివిధ సీనియర్లతో కలిసి చర్చలుజరిపారు. ఈ సందర్భంగా ఖర్గేకు పూర్తి సహకారం అందిస్తామని మాజీ అధ్యక్షురాలుసోనియా సమక్షంలోనే థరూర్ స్పష్టంచేసారు. కాంగ్రెస్‌పార్టీని మరింతముందుకు తీసుకెళ్లే క్రమంలో ఖర్గేకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని ఆయన ట్విట్టర్‌లోపోస్టుచేసారు. ఖర్గే,సోనియాలతో కలిసి కూర్చుని ఉన్న ఫోటోను ఆయన పోస్టుచేసారు. అంతకుముందు బాధ్యతల స్వీకరణపై ఆయన మల్లిఖార్జున్ ఖర్గేకు అభినందనలు తెలిపారు. 80ఏళ్ల ఖర్గే ఎన్నికల్లో 66 ఏళ్ల థరూర్‌పై విజయం సాధించారు. అధ్యక్ష ఎన్నికల్లో 84శాతం ఓట్లను ఆయన సాధించారు. ఖర్గేకు 7897 ఓట్లు రాగా థరూర్‌కు కేవలం 1072 ఓట్లు మాత్రమే వచ్చాయి.






## కారుంబాబుపేలుడు కేసు ఎన్ఐఎకు అప్పగింత

### సిఎం స్టాలిన్ ప్రభుత్వం నిర్ణయం

**చెన్నైఅక్టోబరు 26:** కోయంబత్తూరులో జరిగిన కారు బాంబు పేలుడు కేసును జాతీయ దర్యాప్తుసంస్థ (ఎన్ఐఎ)కు అప్పగించాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ అధ్యక్షతన ఉన్న ఉన్నతస్థాయి కమిటీ ఇలాంటికేసుల్లో అంతర్‌రాష్ట్ర దర్యాప్తులు, అంతర్జాతీయ లింకులు కూడా ఉండటంతో ఈకేసును ఎన్ఐఎకు అప్పగించాలని సమావేశంలోనిర్ణయించారు. అంతేకాకుండా ఇలాంటిసంఘటనలు పునరావృతం కాకుండా మరింత కఠినమైన భద్రతా ఏర్పాట్లుచేయాలని సిఎం స్టాలిన్ ఆదేశించారు. కరుంబుకడై, సుందరాపురం, కవుందంపలయంప్రాంతాల్లో కొత్త పోలీస్ స్టేషన్లను కూడా ఏర్పాటుచేసి భద్రతను మరింత కట్టుదిట్టంచేయాలనినిర్ణయించారు. జనరద్దీ ఉన్న ప్రాంతాల్లో మరిన్ని సిసి కెమేరాలు ఏర్పాటుచేసేందుకు నిర్ణయించారు. కోయంబత్తూరులో మరింతగా దృష్టిపెట్టాలని ఇంటెలిజెన్స్ విభాగాన్ని మరింత పటిష్టంచేయాలని ఆదేశాలు జారీచేసారు. రాష్ట్రంలోని శాంతిభద్రతలపరిస్థితిపైనా సమావేశంలో చర్చించారు. ఈనెల 23 వతేదీ కోయంబత్తూరులోని ఉక్కడంలో జరిగి ఈ పేలుడు సంఘటనపై స్థానిక పోలీస్ దర్యాప్తును కూడా సమీక్షించారు. ప్రధాన కార్యదర్శి వి.ఇరైఅంబు, హోం కార్యదర్శి కె.ఫణీందర్‌రెడ్డి, డైరెక్టర్‌ఘునరల్ సి.సైలేంద్రబాబు, అదనపు డిజిపి ఇంటిలిజెన్స్ ఎస్ దేవిడ్సన్ దేవాసీర్వాదం, ఇతర సీనియర్ అధికారులు ఈసమావేశంలో పాల్గొన్నారు.



# పవర్‌స్టార్ షూటింగ్‌లో జాయిన్

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ చేస్తున్న తాజా ప్రాజెక్టుల్లో హరిహర వీరమల్లు ఉంది.. ఈచిత్రం షూటింగ్ తాజాగా రామోజీ ఫిల్మ్‌సిటీలో ప్రారంభించారు.. ప్రత్యేకంగా వేసిన సెట్‌లో చిత్రీకరణ జరుగుతోంది.. బుధవారం పవన్ కల్యాణ్‌పై కొన్నికీలకమైన సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రంలో పవన్‌కు జోడీగా నిధి అగర్వాల్ నటిస్తోంది. ఈచిత్రానికి ప్రముఖ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు. పీరియాడికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈచిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. పాన్‌ఇండియా మూవీగా రూపుదిద్దుకుంటున్న ఈచిత్రంలపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే.




'అతిలోకసుందరి' దివంగత శ్రీదేవి కూతురు జాన్వీకపూర్. బాలీవుడ్‌కు పరిచయం చేయ నక్కర్లేని పేరది.. తాజాగా జాన్వీ ఓ పార్టీలో ఓ అందమైన యువకుడితో చనువుగా మెలి గిన ఫొటోలు ఇపుడు అంతర్జాలంలో వైరల్‌గా మారాయి.. ఆ కుర్రా చాలా స్మార్ట్‌గా కన్పించాడు.. అంతేకాదు పార్టీవేర్‌లో చాలా హుందాగా కన్పించాడు. కూడ.. ఇదే ఫొటో సెషన్‌లో తన స్నేహితురాళ్ల సారాఅలీ ఖాన్, నైసా దేవగన్ తోకూడ జాన్వీ ఫొటోలకు ఫోజులిచ్చింది.. అయితే ఆ అందమైన యువకుడి ఫొటో మాత్రమే వైరల్ అయ్యింది. ఇంతకీ అతనెవరో జాన్వీ చెప్పలేదు. కాగా మిలీకి దివాలీ అంటూ క్యాప్షన్‌తో ఆ ఫొటోలను షేర్‌చేసింది..

## తొలి ప్రొడక్షన్‌కు హీరో,హీరోయిన్స్ ఎంపిక




టీమిండియా క్రికెట్ మాజీ కెప్టెన్ ధోనీ ఎంటర్‌టైన్ మెంట్ రంగంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే, ధోనీ ఎంటర్‌టైన్ మెంట్‌గా ఆయన తన బ్యానర్‌కు ప్రకటించారు. తన తొలి ప్రొడ క్షన్‌కు సంబంధించిన సమా చారం ఇపుడు వైరల్ అవుతోది.. దర్శకుడు రమేష్ తమిళమణి ఈప్రాజెక్టుకు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈసినిమాలో హరీష్ కళ్యాణ్, ప్రియాంక అరుల్ మోహన్ హీరోహీరోయిన్లుగా నటించనున్నట్టు సమాచారం.. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.. తొలి ప్రాజెక్టును మన దేశంలోని ప్రధానభాషల్లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కాగా, ఈ ప్రాజెక్టుకు సంబంధించి రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభంకానుంది.. ఈచిత్రంపై అంతటా ఆసక్తి నెలకొంది.

## 'ఆర్‌ఆర్‌ఆర్' కు ప్రతిష్టాత్మక పురస్కారం




టాలీవుడ్ ఫేమస్ దర్శకుడు ఎస్‌ఎస్ రాజమౌళి ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన చిత్రం ఆర్‌ఆర్‌ఆర్.. గ్లోబల్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది.. ఇందులో ఎన్టీఆర్, రామ్‌చరణ్ కలిసి నటించారు. మల్టీసారర్ మూవీగా అన్ని చోట్ల అద్భుతమైన స్పందన రాబట్టుకుంటోంది.. ఈచిత్రంలో విడుదలైన నాటించే భారీస్థాయిలో కలెక్షన్లు వచ్చిపడ్డాయి.. ఇదిలా ఉంటే ఈచిత్రం ఓటిటిలోకి వచ్చిన తర్వాత అంతర్జాతీయంగా అందరి ప్రశంసలు అందుకుంటోంది.. కాగా ఆర్‌ఆర్ ఆర్ సినిమా తాజాగా సాటర్న్ అవార్డును సొంతం చేసుకుంది.. ఉత్తమ అంతర్జాతీ యచిత్రం విభాగంలో ఆచార్యకు లభించినట్టు జ్యూరీ అధికారికంగా ప్రకటించింది.. ఈ ఏడాదితో 50ఏళ్లు పూర్తి చేసుకున్న సాటర్న్. ఈసారి ట్రిపుల్ ఆర్‌ను బెస్ట్ ఇంటర్నేషనల్ మూవీగా ఎంపకి చేసింది. ప్రతిష్టాత్మకగా అమెరికా అవార్డుల్లోతన చిత్రాన్ని విజేతగా ఎంపిక చేసినందుకు జ్యూరీకి రాజమౌళి సంగీతం అందించారు. ఈ అవార్డు గెలుచు కున్నపుడు చాలా సంతోషంగా ఉప్పొంగిపోయినారని, ,ఈ సందర్భంగా ఆర్‌ఆర్‌ఆర్ టీం తరపున ఇతర విజేతలను కూడ అభినందించారు.. తాజాగా ప్రమోషన్లు నిర్వహిస్తూనే మరోవైపు కాగా రామ్‌చరణ్, రాజమౌళి, జూనియర్ ఎన్టీఆర్ అన్నారు. ఈచిత్రం ఇపుడు జపాన్‌లోకూడ రిలీజ్ అయ్యింది..1920 బ్యాక్‌డ్రాప్‌లో రూపొందిన ఆర్‌ఆర్‌ఆర్‌లో ఒలివియా మోరీస్ కీలకపాత్రల్లో కన్పించారు.

## ఫీల్‌గుడ్ ఫ్యామిలీ మూవీ 'ఉమాపతి'

విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ప్రేక్షకులకు ఓ వినూత్న అనుతి కల్గించేలా ఉమాపతి అనే సినిమా రూపొంది స్తున్నారు. ఫీల్‌గుడ్ లవ్‌స్టోరీని ఎంతో వినోదాత్మకంగా కామెడీకి పెద్దపీట వేస్తూ ఈసినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. తమిళంలో సూపర్‌హిట్ అయిన కలవాని సినిమాను తెలుగు లో ఉమాపతి పేరుతో తెరకెక్కిస్తున్నారు. క్రిషి క్రియేషన్స్ , అవిక్ర స్క్రీన్ క్రియేషన్స్ సంయుక్త సమర్పణలో రూపొందు తున్న ఈ సినిమాలో అనురాగ్ హీరోగా నటిస్తున్నారు. చిన్నారి పెళ్లికూతురు ఫేమ్ అవికాగోర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సత్య ద్వారపూడి దర్శకత్వం వహిస్తున్నారు. కె.కోటేశ్వర రావు నిర్మాత.. ఫిదా మూవీకి సంగీతం అందించిన శక్తికాంత్ కార్తిక్ సంగీతం అందిస్తున్నారు.. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయింది.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. ఈ నేపథ్యంలో ప్రమోషన్లలో భాగంగా మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశ్యారు. హీరోహీరోయిన్ లుక్ ఆకట్టుకుంటోంది.. లవ్ , ఎమోషనల్ కంటెంట్‌కు తోడుగా కడుపుబ్బా నవ్వించే కామెడీ సన్నివేశాలు జోడిస్తూ ఈసినిమాను తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.






## 'ఫోకస్'...రిలీజ్‌కు రెడీ

యంగ్ హీరో విజయ్ శంకర్, బిగ్‌బాస్ ఫేం అషూరెడ్డి హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం ఫోకస్... సుహాసిని మణిరత్నం , భానుచందర్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రానికి టి.సూర్య తేజ దర్శకుడుగా కాగా, వీరభద్రరరావు పరిన నిర్మాత.. మర్డర్ మిస్టరీ బ్యాక్‌డ్రాప్‌లో ఆధ్యంతం ఉత్కంఠభరితమైన కథ,కథనాలతో న్యూఏజ్ సస్పెన్స్ థ్రిల్లర్ గా ఈ మూవీ తెరకెక్కుతోంది..



ఇప్పటికే విడుదలై పోస్టర్లకు మంచి స్పందన వచ్చింది. సోషల్‌మీడియాలో తెగ వైరల్ అవుతోంది.. ఈచిత్రంలో ఆషూరెడ్డి తొలిసారిగా పోలీసు అధికారిగా కన్పించనుంది.. అక్టోబర్ 28న ఈ మూవీ థియేటర్లలో విడుదల కానుంది.. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను హీరో శ్రీకాంత్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందన్నారు. దర్శకుడు మంచి కథను ఎంచకున్నారని అన్నారు. హీరో విజయ్ శంకర్ చాలా బాగా ఫెర్ఫార్మ్ చేశాడని అన్నారు. మంచి క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈమూవీ ఈనెల 28న విడుదల కానుంది.. ఈసినిమాతో నిర్మాతగా పరిచయం అవుతున్న వీరభద్రరావుగారికి, టీంకు ఆల్‌ది బెస్ట్ అని తెలిపారు. కార్యక్రమంలో హీరో విజయ్ శంకర్, చిత్ర నిర్మాత వీరభద్రరరావు, చిత్ర దర్శకుడు జి.సూర్యతేజ మాట్లాడారు. స్కైరా క్రియేషన్స్ సమర్పణలో రిలాక్స్ మూవీ మేకర్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## 'షరతులు వర్తిస్తాయి' ఫస్ట్‌లుక్

స్టార్ లైట్ స్టూడియోస్ ప్రై.లి. నిర్మాణంలో చైతన్యరావ్, భూమిశెట్టి ప్రధాన పాత్రధారులుగా నాగార్జున్, శ్రీష్, కృష్ణకాంత్ నిర్మాతలుగా కుమారస్వామి (అక్షరకుమార్), రచన, దర్శకత్వంలో ఒక అర్బన్ టౌన్ సెటప్‌లో వాస్తవికతను అద్దం పడుతూ జరిగే ఒక కుటుంబ కథాచిత్రంగా



త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా డాక్టర్ మామిడి హరికృష్ణ చేతులమీదుగా పోస్టర్ రిలీజ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. క్యాచీ టైటిల్, యూనివర్సల్ ఎలిమెంట్స్‌తో మంచి కథ,నైపుణ్యంతో కూడిన చిత్రీకరణ జరుగుతున్న ఈచిత్రం పక్కాగా అన్ని వర్గాల వారిని అలరిస్తుందని పేర్కొంటూ దీపావళి కానుకగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో హీరో చైతన్యరావ్, దర్శకుడు కుమారస్వామి (అక్షర కుమార్) తదితురులు మాట్లాడారు.

## 28న ఓటిటిలో 'అందరూ బాగుండాలి అందులో నేనుండాలి'

మలయాళంలో బ్లాక్‌బస్టర్ మూవీగా నిలిచిన వికృతి సినిమాను తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా రీమేక్ చేసి తెరకెక్కించిన యూత్‌ఫుల్ మెసేజ్ ఓరియెంటెడ్ మూవీ 'అందరూ బాగుం డాలి..అందులో నేనుండాలి'.. ఆలీ సమర్పణలో ఆలీవుడ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఆలీ, నరేష్ ప్రధానపాత్రలో శ్రీపురంకిరణ్ దర్శకత్వంలో ఆలీబాబ, కొణతాల మోహన్ కుమార్ , శ్రీచరణ్ ఆర్ సంయుక్తంగా నిర్మించారు. ఈచిత్రం అక్టోబర్ 28న 'ఆహా'లో స్ట్రీమింగ్ కానుంది.. ఈసందర్భంగాయూనిట్ ప్రసాద్ ల్యాబ్‌లో చిత్రం ట్రైలర్, టీజర్‌ను ఘనంగా విడుదల చేశారు. ముఖ్యఅతిథులుగా దర్శక, నిర్మాతలు ఎస్వీకృష్ణారెడ్డి, అచ్చిరెడ్డి, స్టార్ కమెడియన్ బ్రహ్మానందం చేతులమీదుగా ట్రైలర్,



టీజర్‌లను విడుదల చేశారు. ఎస్వీకృష్ణారెడ్డి మాట్లాడుతూ,టైటిల్ వినటానికి చాలా ఆనందంగా ఉందన్నారు. ఎక్కడో మలయాళంలో చూసిన వికృతి సినిమా వచ్చి తెలుగు ప్రేక్షకులకు అందించాలనే తపనతో తనే నిర్మాతగా మారి సీనియర్ నటులందరినీ తీసుకుని ఈ సినిమాకు కొత్త దర్శకుడిని, సంగీత దర్శకుడిగా పరిచయం చేయటం గొప్ప విషయం అన్నారు. మేం ఆలీతో తీసిన బ్లాక్‌బస్టర్ యమలీల, నెక్ట్స్ ఇయర్‌కు 30 ఏళ్లు అవుతుందన్నారు. అయినా ఆలీ ఇప్పటికీ ఫ్రెష్‌గా ఉన్నాడని అన్నారు. నటుడిగా వేయి చిత్రాలకు పైగా నటించిన ఆలీ ఈచిత్రం ద్వారా సొంత బ్యానర్ పెట్టి సినిమా నిర్మించేస్థాయికి ఎదగటం చాలా సంతోషంగా ఉంద న్నారు. ప్రముఖ నిర్మాత అచ్చిరెడ్డి, డాక్టర్ బ్రహ్మానందం, నటుడు, నిర్మాత ఆలీ, చిత్ర నిర్మాత కొణతాల మోహనన్‌కుమార్, ఆహా తరపున బాలబొమ్మల శ్రీనివాస్ ప్రసంగించారు.

## 'యర్రర్ 500' టీజర్



మైత్రేయ మోషన్ పిక్చర్స్ పతాకంపై యు బాలరెడ్డి నిర్మాగా యువ నటుడు జస్వంత్ పడాల , నక్షత్ర త్రినయని ప్రధాన పాత్రల్లో నూతన దర్శకుడు సాందీప్ మైత్రేయ ఎన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం యర్రర్500.. తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు. అనంతరం మంత్రి మాట్లాడారు. టీజర్‌ను లాంచ్ చేయటం చాలా ఆనందంగాఉందన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో యువత రావాల్సి న అవసరం ఉందన్నారు. యువతను ప్రేక్షకులకు గొప్పగా ఆదరిస్తారని అన్నారు. ఈచిత్రం యూనిట్ చాలా ప్యాషన్‌తో ఈసినిమాను తీశారన్నారు. ఈసినిమా యూనిట్ అందరికీ అభినందనలు అని అన్నారు. త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈచిత్రాన్ని అందరూ ఆదరించాలన్నారు. కార్యక్రమంలో జస్వంత్, దర్శకుడు సాందీప్ తదితరులు ప్రసంగించారు.

## 'సర్దార్ 2'...అధికారిక ప్రకటన



కోలీవుడ్ స్టార్‌హీరో కార్తీ ఇపుడు వరుసగా హిట్ చిత్రాలతో కెరీర్‌లో దూసుకుపోతున్నారు. కాగా మణిరత్నం దర్శకత్వంలో తెరకెక్కిన పొన్నియిన్ సెల్వన్ బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది.. దీపావళి కానుకగా ఈచిత్రం విడుదలైన మంచి సమీక్షలతో పాజిటివ్ టాక్‌తో విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. మంచి వసూళ్లు రాబడుతోంది.ఈ స్పై డ్రామాకు సంబంధించిన సీక్వెల్‌పై యూనిట్ ఇపుడు క్లారిటీ ఇచ్చింది. సర్దార్ 2పై అధికారిక ప్రకటన చేసింది.. త్వరలో సెట్స్‌పైకి వెళ్లనున్నట్టు ఓ మీడియా ద్వారా తెలిపింది.. ఈచిత్రంలో కార్తీ సర్దార్‌గా నటించిన సంగతి తెలిసిందే. అతని కుమారుడిగా కూడ రా ఏజెంట్‌గా చేశారాయన.. ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.లక్ష్మణ్‌కుమార్ నిర్మించిన ఈచిత్రానికి జివి ప్రకాష్‌సంగీతం అందించారు.

## డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ

రుద్ర పిక్చర్స్ బ్యానర్‌పైమహేష్ దత్తా సోని శ్రీవాస్తవ, శ్రీహరి ఉదయగిరి హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం మాటరాని మౌనమిది.. సుకు పూర్వాజ్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రం ఈ ఏడాది ఆగస్టు 19న విడుదలై ప్రేక్షకుల ఆదరణ చూరగొంది.. ఇపుడు ఈచిత్రం డిజిటల్ ప్రీమియర్‌కు రెడీ అవుతోంది.. ఈసందర్భంగా దర్శకుడు మాట్లాడారు.. ఈచిత్రం ఒక థ్రజఖూల్లర్ సైన్స్ బేస్డ్ మూవీ అన్నారు. ఆగస్టు లో విడుదలైందని, ఈచిత్రం చూసినవారంతా



చాలా బాగుందని అన్నారని అన్నారు. హారర్ కామెడీ అదిరిపోయేలా ఉందనే ప్రశంసలు దక్కాయన్నారు. ఇపుడు ఓటిటి ప్లాట్‌ఫామ్‌లో విడుదల కానుందని తెలిపారు. త్వరలో విడుదల తెలియజేస్తామన్నారు. సంజీవ్, అర్చన అనంత్, కేశవ్, కాశీ, ప్రమోద్, చందు సుమన్‌శెట్టి ఇతర పాత్రల్లో నటించారు.

27-10Pg6exHMNWJQE:Layout 1 10/27/22 12:20 AM Page 1



# అంతర్‌రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్టు

## రూ.50 లక్షలు విలువైన 40 ద్విచక్రవాహనాలు స్వాధీనం - ఏడుగురు నిందితులు అరెస్టు - నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డి


ద్విచక్రవాహనాల దొంగల ముఠా అరెస్టు చూపుతున్న చిత్తూరు వెస్ట్ సర్కిల్ పోలీసులు

**చిత్తూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** చిత్తూరు పరిసరాల్లో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడే ఓ అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను బుధవారం పోలీసులు పట్టుకొన్నారు. ఈ ముఠా సభ్యుల నుండి పోలీసులు 50 లక్షల రూపాయల విలువైన 40 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకొని ఏడు మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చిత్తూరు నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డి బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ అంతర్‌రాష్ట్ర ద్విచక్రవాహనాల దొంగల ముఠా పాల్పడిన నేరాలను వెల్లడించారు. చిత్తూరు వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గుడిపాల ఎస్ఐ కె.రాజశేఖర్, ఐడి పార్టీ సిబ్బంది గుడిపాల మండల పరిధిలోని బెంగళూరు-చెన్నై జాతీయ రహదారిలో ఎంసిఆర్ క్రాస్ వద్ద ఉదయం 6 గంటలకు వాహనాల తనిఖీ చేస్తుండగా చిత్తూరు

వైపు నుండి మూడు ద్విచక్రవాహనాల్లో ఏడు మంది వ్యక్తులు తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి తమ మోటర్ సైకిళ్ళను ఆపకుండా వెళ్ళిపోవడానికి ప్రయత్నించగా గుడిపాల ఎస్ఐ కె.రాజశేఖర్, సిబ్బంది వెంబడించి వారిని పట్టుకొన్నారు. ఈ మేరకు పట్టుబడిన వ్యక్తులను విచారిస్తే వీరు ద్విచక్రవాహనాల దొంగతనాలు చేసే ముఠా సభ్యులుగా వెలుగు చూసింది.

ఈ మేరకు వారి వద్ద లభ్యమైన మూడు ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకొని వారు ఇచ్చిన వాగ్మూలం మేరకు వివిధ ప్రాంతాల్లో దొంగలించి వుంచిన 40 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొన్నారు. పోలీసులకు పట్టుబడిన వారిలో తమిళనాడు రాష్ట్రం వేలూరు కాట్పాడి తాలుకా కాళియమ్మన్‌వీధికి చెందిన డి.సతీష్(27), వళ్ళత్తూరుకు చెందిన రాజీవ్‌గాంధీ(36), గుడియాత్తం కాట్పాడి రోడ్డుకు చెందిన డి.గోకులకన్నన్(22), కాట్పాడి కంగైనెల్లూరుకు చెందిన పి.యువరాజ్(23), రాణిపేట జిల్లా వాలజా తాలుకా, సత్యనగర్‌కు చెందిన వి.హారి(20), బి.అకాష్(20), బాల(20)లను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ద్విచక్రవాహనాల దొంగల ముఠాను పట్టుకోవడంలో ప్రతిభ కనబరచిన గుడిపాల ఎస్ఐ రాజశేఖర్, ఐడి పార్టీ సిబ్బందిని చిత్తూరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి అభినందించారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థులు సుశిక్షితులు కావాలి

## - మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆధ్వర్యంలో జరుగనున్న రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో పాల్గొనే అర్హత సాధించేందుకు విద్యార్థులు సుశిక్షితులు కావాలని, నైపుణ్యాలను పెంపొందించుకుని పతకాలు సాధించి జగ్గయ్యపేటకు ఖ్యాతి సమపార్జించాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఉత్సాహ పూర్వకంగా యువతకు పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట జెడ్‌పి బాలుర హైస్కూలు క్రీడా మైదానంలో బుధవారం నియోజకవర్గ స్థాయి క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కారణంగా గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులు ఆటపాటలకు దూరమయ్యారన్నారు. ఇప్పుడు నిర్వహిస్తున్న కబడ్డీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, త్రో బాల్, లాంగ్ జెంప్, హై జెంప్, షటిల్ తదితర క్రీడల్లో తమ ప్రతిభను ప్రదర్శించి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని, రాష్ట్ర-జాతీయ-అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు కూడా జగ్గయ్యపేట నుండి క్రీడాకారులు తమ ప్రతిభతో ముందుకు రావాలని కోరుతున్నారన్నారు. కాగా కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, పార్టీ నాయకులు ఆకుల శ్రీకాంత్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, హైస్కూలు హెచ్‌ఎం ఏ మాధవీలత, ఫిజికల్ డైరెక్టర్ గంటా వెంకటేశ్వర్లు, మండల క్రీడల కన్వీనర్ శ్రీనివాసరావు, విశ్రాంత ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, కోటేశ్వరరావు తదితర పిఇటిలు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట పట్టణ వాసులకోసం గతంలో అసంపూర్తిగా, అసమగ్రంగా నిర్మాణమైవున్న ఈత కొలనును రూ.30 లక్షలతో పరిపుష్టంచేసి ఈనెల 31వ తేదీన ప్రారంభించేందుకు సిద్ధంచేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. బుధవారం ఈత కొలను ముగింపు పనులను ఆయన పరిశీలించారు. రోడ్లు భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా, రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిలతో ఈప్రాజెక్టును ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ప్రారంభింపజేయనున్నట్లు వెల్లడించారు. ఈత కొలను చుట్టూ ప్రహరీ గోడ, యంత్రాలు, స్విమ్మింగ్ ఫూల్‌లో నీటిని తొలగించేందుకు మినీ మోటార్, ఎలక్ట్రికల్ త్రీఫేస్ కరెంటు ప్రత్యేక ట్రాన్స్‌ఫారం, ప్రత్యేక పైపులైన్లు, కావల్సినంత నీటిని ఏర్పాటుచేయటం వంటి పనులను పూర్తిచేసి ప్రారంభానికి


జగ్గయ్యపేట జెడ్‌పి బాలుర హైస్కూలు క్రీడా మైదానంలో క్రీడోత్సవాలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్లు, వైఎస్‌ఆర్‌సిపి నాయకులు.

సిద్ధం చేస్తున్నామన్నారు.

కాగా ఈకార్యక్రమంలో చైర్మన్‌తోపాటు వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ కొలగాని రాము, పార్టీ నాయకులు ఆకుల శ్రీకాంత్, పంచాయితీరాజ్ ప్రత్యేక ఇంజనీరింగ్ విభాగం అధికారి ఎం రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని ఒకటి, ఐదు వార్డుల సరిహద్దులోగల ద్వారకా అపార్ట్‌మెంట్ ముందున్న గ్రావెల్ రోడ్డును అభివృద్ధిపర్చాలని నివాశిత ప్రాంతవాసులు కోరటంతో సమస్యను బుధవారం పరిశీలించిన చైర్మన్ వెంటనే మట్టి రోడ్డుకు ఇరువైపులాగల ముండ్ల కంపలను తొలగించటంతోపాటు రోడ్డును అభివృద్ధిపర్చాలని ఇంజనీరింగ్ విభాగాధికారులకు సూచనలిచ్చారు.

# దుర్గమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తజనం

## - దుర్గమ్మకు స్నపనాభిషేకం, పూజలు నిర్వహించిన అనంతరం దర్శనానికి అనుమతి

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 26, ప్రభాతువార్త" :** దుర్గమ్మ ఆలయంలో బుధవారం పాక్షిక సూర్యగ్రహణం కారణంగా నిలిపివేసిన దర్శనాన్ని బుధవారం పునరుద్దరించారు. దుర్గమ్మ ఆలయంలో స్నపనాభిషేకం, గ్రహణానంతర పూజలను ఆగమశాస్త్ర నియమానుసారం అర్చక స్వాములు నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు దర్శనానికి భక్తులను అనుమతించడంతో భక్తులు పెద్దఎత్తున దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా త్వరితంగా దర్శనమయ్యేలా ఇఒ డి భ్రమరాంబ చర్యలు తీసుకున్నారు.

- ప్రారంభమైన కార్తీకమాస పూజలు:

దుర్గమ్మ ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ప్రదోషకాల పూజలను నిర్వహించారు. ఆకాశదీపం ఏర్పాటు కార్యక్రమంలో ఇఒ డి భ్రమరాంబ స్వయంగా పాల్గొన్నారు. కార్తీకమాసం సందర్భంగా సాయం సంధ్యా కాలం నిర్వహించిన సంధ్యాకాంతి దీపాల వెలుగుల్లో దేదీప్యమానంగా స్వామి అమ్మవార్లు భక్తుల సేవలందుకున్నారు.

- కార్తీకమాసం ప్రత్యేక పూజలు:

కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో సాయంకాలం సహస్రదీపాలంకరణ, తదితర పూజలను మాసాంతం వరకు నిర్వహిస్తామని ఇఒ పేర్కొన్నారు.

- దుర్గమ్మ సేవలో తిరువన్నామ్మలై స్వామిజి:

దుర్గమ్మను బుధవారం తమిళనాడు లోని పురాతీన శ్రీమత్ పరసమయం కొలరినాథర్ మఠంయొక్క 39వ తరం మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ


సహస్రదీపాలంకరణ సేవలు నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు


ఇఓ కు విరాళమందిస్తున్న దాతలు

సహస్ర దీపాలంకరణ సేవలో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.

తిరువన్నామ్మలైకు చెందిన శ్రీశ్రీశ్రీ నందాల్‌మఠం మరియు అఃల భారత తిరునెల్లాయ్ చలివాది శివరాజా జ్ఞానాచార్య గురు స్వామిగల్‌వారు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం దుర్గమ్మ దర్శనానికి ఏర్పాట్లు చేసిన ఇఒ అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, శ్రీ అమ్మవారి చిత్రపటం అందజేశారు.

- గాజుల అలంకరణ


ఈనెల 27న జరిగే గాజుల అలంకరణకు సంబంధించిన ఏర్పాట్లను ఇఒ డి భ్రమరాంబ పర్యవేక్షించి తగు సూచనలు చేశారు.

- నిత్యాన్నదానానికి విరాళం:

దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1లక్ష విరాళాన్ని విశాఖపట్నానికి చెందిన డబ్బిరు నారాయణ, సావిత్రమ్మల పేరిట డా డి గణపతి పట్నాయక్ అందజేశారు. వారికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# కార్తీక మాసం పూజలకు శ్రీకాళహస్తీశ్వరాలయం ముస్తాబు

## - సోమవారాల్లో ప్రత్యేక ఏర్పాట్లు


విద్యుత్‌వెలుగుల్లో బిక్షాల గోపురం దృశ్యం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 26 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాహస్తీశ్వరాలయాన్ని కార్తీక మాసానికి ముస్తాబు చేసామని ఇఒ వికె సాగర్‌బాబు వివరించారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి ఆలయంలో కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా కోట మండపం వద్ద ఆకాశ దీపాన్ని వెలిగించి శ్రీకారం చుట్టారు. కార్తీక మాసం సోమవారాల్లో అత్యధిక రద్దీ ఉంటుంది. సాధారణంగానే రద్దీ ఉంటుంది. ఇక కార్తీక మాసం కాబట్టి ప్రత్యేక ఏర్పాట్లు చేసామన్నారు. వచ్చిన మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఇఒ వివరించారు. ఈ సందర్భంగా కార్తీక మాసం విశేష రోజుల గురించి తెలిపారు. కార్తీక మాసం ఈ నెల 26నుంచి వచ్చే నెల 23 వరకు ఉంటుందని తెలిపారు. ఈ నెల 31న మొదటి కార్తీక సోమవారం నిర్వహిస్తామని ఆ రోజు స్వామి అమ్మవార్లను అంబారి ఉత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రాకారం లోపలచిన్న నంది ఉత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ మేరకు ఆలయ అర్చకులు, పౌరోహితులు, వేదపండితులతో చర్చించిన మీదట ఖరారు చేసామన్నారు. ప్రతి రోజు ఆలయంలోని కోట మండపం వద్ద బంగారు ఆకాశ నంది ఎదురుగా ఆకాశ దీపాన్ని వెలిగించబడుతుందన్నారు. ఈ నెల 29న నాగుల చవితి నిర్వహించబడుతుందన్నారు. ఈనెల 30న స్కందషష్టి, 31న మొదటి కార్తిక సోమవారం వస్తుందన్నారు. నవంబర్ 1న కోటి సోమవారాల వ్రతాలు ప్రారంభం అవుతాయని ఈ మేరకు నిర్ణయించినట్లు వివరించారు. ఈ నెల 7న 2వ కార్తిక సోమవారం అంబారి ఉత్సవం, చిన్ననంది సేవలను నిర్వహిస్తామన్నారు. 13న లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చన పది రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. 14న కార్తీకసోమవారం 3వ వారం నిర్వహించబడుతుందన్నారు. 8న ప్రధాన ఉత్సవాలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం నిర్వహించే ప్రధాన ఉత్సవాలు ఉన్నాయన్నారు. నవంబర్ మాసం 8న పలు కార్యక్రమాలు నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. 8న కార్తీక పౌర్ణమి వచ్చిందన్నారు. అదే రోజు సాయంత్రంచంద్రగ్రహణం వస్తుందన్నారు. మంగళవారం సాయంత్రం 5.45 గంటల నుంచి సాయంత్రం 6.19 గంటల వరకు ఉంటుందన్నారు. మోక్ష కాలంలో శ్రీజ్ఞాన ప్రసూనాంబసేమత శ్రీకాళహస్తీశ్వరునికి శాంతి అభిషేకం నిర్వహిస్తామన్నారు. తరువాత అభిషేకం, నైవేద్యం, దీపారాధన, శైవాగం ఆచారం ప్రకారం నిర్వహించబడుతుందన్నారు. ఆర్థిక సేవలు, రాహుకేతుదోష నివారణ పూజలు యథావిధిగా నిర్వహించబడుతుందన్నారు. సాయంత్రం 4వ కాలంలో అభిషేకాలు మాత్రమే నిర్వహిస్తామన్నారు. నవంబర్ 9న బుధవారం కృత్తికా నక్షత్రం రోజున సద్యోముక్తి చిన్న నందిసేవ నిర్వహిస్తామన్నారు. నవంబర్ 23న 108కలశాలతో కలశాభిషేకం నిర్వహిస్తామన్నారు. కుంభం, తిరుప్పావడ బిల్వములు, కుంకుమ నదిలో నిమజ్జనం చేస్తామన్నారు.

# 3వ సౌత్ ఇండియా అడ్వకేట్స్ క్రికెట్ టోర్నమెంట్

**విజయవాడ, అక్టోబరు 26, ప్రభాతువార్త" :** విజయవాడలోని మూలపాడు క్రికెట్ స్టేడియంలో 28 నుండి 30వరకు 3వ సౌత్ ఇండియా అడ్వకేట్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఏపి అడ్వకేట్ క్రికెట్ అసోసియేషన్ పి.సురేష్‌కుమార్ వెల్లడించారు. బుదవారం ఏపి అడ్వకేట్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు పాల్గొంటున్నాయని తెలిపారు. జస్టిస్ ఎవి శేషసాయి, న్యాయమూర్తులు జస్టిస్ శ్రీనివాస్‌రెడ్డి, జస్టిస్ రావు రఘునందన్ రావు, జస్టిస్ డివిస్ సోమయాజులు, ఇతర ప్రముఖులు ఏపి హైకోర్టు అడ్వకేట్ జనరల్ శ్రీరామ్, కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ఏపి బార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు, ఏపి బార్ కౌన్సిల్ మాజీ చైర్మన్ రాజేంద్రరెడ్డి, సంతానకృష్ణన్ ఇండియన్ అడ్వకేట్స్ క్రికెట్ అసోసియేషన్ ఈ వేడుకకు రానున్నారని, 30న ముగింపు సభకు ముఖ్య అతిధిగా జస్టిస్ కె.సురేష్‌రెడ్డి, గౌరవ అతిధిగా జస్టిస్ డి.రమేష్, జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి, జస్టిస్ రవి చమలపాటి, చలసాని ఆంజనేయులు, ఏపి అడ్వకేట్ క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.సురేష్ కుమార్ పాల్గొంటారని తెలిపారు.

# శివయ్య సన్నిధిలో కార్తీక మాసం దీపాల శోభ



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి కార్తిక మాసంలో వచ్చే భక్తుల్లో దీపాలు వెలిగిస్తే మంచిదనే అభిప్రాయం ఉందని ఇందుకు అనుకూలంగా ఏర్పాట్లుచేపట్టినట్లు ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు బుధవారం తెలిపారు. ఈ మేరకు దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయం లోపల పర్యావరణ పరిరక్షణలో భాగంగా దీపాలు వెలిగించటాన్ని నిషేధించామన్నారు. అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లును చేపట్టామన్నారు. గతంలో ఉన్న సంప్రదాయాన్ని కొనసాగిస్తామన్నారు. బుధవారం ఆలయానికి భారీ ఎత్తున భక్తులు తరలి వచ్చారన్నారు. దీపాలు వెలిగించుకొనుటకు ఆలయానికి పడమర వైపు ఉన్న నాగాల పుట్టల వద్ద దీపాలు వెలిగించుటకు అలాగే బిక్షాల గాలిగోపురం లోపల రంగుల గోపురం ముందు దీపాల వెలిగింపుకు ప్రత్యేక ఏర్పాటు చేశామన్నారు. వర్షానికి కూడా రక్షణ కల్పించామన్నారు. గతానుభవాలతో ఏర్పాట్లును ఇంజనీరిగ్ విభాగం చేపట్టారని సాగర్‌బాబు వివరించారు. 29న నాగుల చవితి: కాగా ఆలయంలో కార్తీక మాసంలో కార్యక్రమాల్ని వివరిస్తూ ఈ నెల 29న నాగుల చవితి నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీపావళి తరువాత ఐదవ రోజు వచ్చే నాగుల చవితి ఎంతో ముఖ్యమన్నారు. అందుకే నాగుల పుట్ట వద్ద ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశామన్నారు.

# విద్యార్థులకు ఆయుధాల గురించి వివరించిన నగర పోలీసులు

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఓపెన్‌హౌస్ కార్యక్రమం




**విజయవాడ క్రైం,అక్టోబరు 26,ప్రభాతవార్త** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ పరిధి లోని పోలీస్ స్టేషన్‌లలో ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపి క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా ఈ నెల 21 నుండి 10 రోజుల పాటు ఓపెన్‌హౌస్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా ఎన్టీఆర్ పోలీస్ కమీషనరేట వ్యాప్తంగా ఉన్న పోలీసు స్టేషన్‌లలో పోలీసు కార్యాలయం వద్ద ఓపెన్‌హౌస్ కార్యక్రమం స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలు, పోలీసు అధికారులు, విద్యార్థిని, విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలు, వైర్‌లెస్ సెట్, యల్‌హ హెచ్‌ఎంఎస్, కెమేరాలు, డయల్ 112, 14400, 14500, 1930, దిశ యాప్ తదితరాల గురించి వివరించారు. కళాశాల యాజమాన్యాలు, స్కూలు యాజమాన్యాలు, తప్పని సరిగా విద్యార్థిని, విద్యార్థులు ఓపెన్‌హౌస్ కార్యక్రమానికి హాజరయ్యే విధంగా చూడాలని ఈ సందర్భంగా సిపి క్రాంతి రాణా టాటా కోరారు.

# రూ.29,011 కోట్లతో రైలు మార్గాల నిర్మాణానికి సర్వే

## మిషన్ 3వేల మిలియన్ టన్నుల సరుకు రవాణే లక్ష్యం

## ప్రణాళిక సిద్ధం చేసిన రైల్వే శాఖ

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 26 ప్రభాతవార్త:** .రైల్వే బోర్డు సరుకు రవాణా లక్ష్యాలను సాధించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ 3వేల టన్నుల సరుకు రవాణా లక్ష్య సాధనలో భాగంగా, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రూ.29.011 కోట్ల రూపాయలతో మూడవ రైల్వే లైన్, బైపాస్ రైల్వే లైన్‌ల తోపాటు తాజా ప్రతిపాదనలను ఆమోదిస్తూ, రైల్ ఓవర్ రైల్ తదితర పను లను చేపట్టేందుకు వీలుగా తుది స్థితి సర్వే పనులను చేపట్టాలని రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేసింది.

**మూడవ రైల్వే లైన్ :**రైల్వేజోన్ పరిధిలోని సికింద్రాబాద్ డివిజన్‌లో సికిం ద్రాబాద్-ఖాజీపేట సెక్షన్ 85.48 కిలోమీటర్ల మూడవ రైల్వే లైన్ సర్వే పను లకై రూ.01, 70, 96,000లు సికింద్రాబాద్-వాడి సెక్షన్‌లో 183 కి.మీల సర్వేకై రూ.03.66 కోట్లు, విజయవాడ డివిజన్‌లో, విజయవాడ-దువ్వాడల మధ్య 335 కి.మీ.ల సర్వేకు గాను రూ.06.70 కోట్లు, గుంతకల్లురైల్వే డివిజన్ పరిధిలో రేణిగుట-గూడూరు సెక్షన్‌లో 83 కిలోమీటర్ల సర్వే పనులకై రూ.01.66కోట్లు కీలకమైన చెన్నై-ముంబై ప్రధాన రైలు మార్గంలోని ఓబుళవారిపల్లె-గుంతకల్లు మధ్య 254 కిలోమీటర్ల ట్రిప్లింగ్ రైలు మార్గం పనులకై రూ.05.8 కోట్లు వెరసి మూడు డివిజన్‌ల పరిధిలో 940.48 కిలోమీటర్ల మూడవ రైలు మార్గం పనులను చేపట్టేందుకు సంబంధించిన సర్వేనులకై రూ.18,80,96,000లను రైల్వే బోర్డు మంజూరు చేసింది. **రైల్వే బైపాస్ లైన్లు :**సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని వికారాబాద్‌లోనిర్మించ తలపెట్టిన 2.6 కిలోమీటర్ల బైపాస్ రైల్వే లైన్‌సర్వే పనులకై రూ.05.20 లక్షలు, విష్ణుపురం-1.37 కిలోమీటర్లకై రూ.02.74 లక్షలు, విజయవాడ (గూడూరు రైలు మార్గంనుంచి గుడిబండ రైలు మార్గానికి అనుసంధానం)-49 కి.మీలకు రూ.98 లక్షలు, నాందేడ్ డివిజన్ పరిధిలోని పర్లివైద్యనాథ్‌లో 1.67 కిలోమీటర్లకు గాను రూ.03.34 లక్షలు, లాతూరు రోడ్డులో 4.56 కి.మీల బైపాస్ రైలు మార్గానికి రూ.09.12 లక్షల చొప్పున మొత్తం 59.2కి లోమీటర్ల బైపాస్ రైలు మార్గాలు నిర్మాణాల సర్వేలకు రూ.01,18,40,000లను రైల్వే శాఖ మంజూరు చేసింది. **తాజా ప్రతిపాదనలు :** గుంతకల్లు రైల్వే డివిజన్ పరిదిలోని, పుడి-ఏర్చేడుల మధ్య 23 కిలోమీటర్ల తాజాగాబైపాస్ రైల్వే లైన్ సర్వే పనులకై రూ.46 లక్షలు, ఎర్రగుంట్లలో 5.5 కిలోమీటర్ల బైపాస్‌రైల్వే లైన్‌సర్వే పనులకై రూ.11లక్షలు, సికింద్రాబాద్ డివిజన్‌లోని, పిండియల్-హాసన్ పర్తిల మధ్య 35 కిలోమీటర్ల బైపాస్ రైల్వే, లైన్ సర్వేకై రూ.70 లక్షలు, వెరసి మొత్తం 63.5 కి.మీలు గలమూడు బైపాస్ రైల్వే సర్వే పనులకై రూ.01.27 లక్షల రూపాయలను రైల్వే శాఖ మంజూరు చేసింది.


తారులేచి గోతులు రాళ్లతో జడ్పీ రహదారి, సైడ్ రెయిలింగ్స్ లేక ప్రమాదకరంగా పాలవాగు వంతెన

# ఎంపి కేశినేని గారు! మీరైనా మా తండా రహదారిని అభివృద్ధి చేయండి

**ఎ కొండూరు, అక్టోబరు 26, ప్రభాతువార్త" :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కేశాతండా గిరిజన ఎస్టీ మహిళ నూతన పంచాయతీ గ్రామం నుండి జాతీయ రహదారి-30 వరకు సుమారు 2.5 కి.మీ జిల్లా పరిషత్ రహదారికి సుమారు 10 సంవత్సరాల క్రితం ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద నిర్మించిన తారురోడ్డు తారులేచి, రాళ్లు బైటపడి, గోతుల మయంగా మారడంతో సుమారు 5 సంవత్సరాల నుండి రోడ్డు సౌకర్యం సరిగా లేక కేశా, గ్యామా తండాల గిరిజనులు (లంబాడాలు) తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారిని సౌకర్యం సక్రమంగా లేని వైనం గురించి తిరువూరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొనివెళ్లి 5 సంవత్సరాలు దాటినా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని గిరిజనులు ఆవేదన చెందుతున్నారు. ఈ 2.5 కి.మీ రహదారిపై రాత్రిపూట ప్రయాణం నరకయాతన అనుభవిస్తున్నామని, దీనివల్ల గర్భిణీలు, వికలాంగులు వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రాత్రి సమయాల్లో గోతుల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని (లంబాడాలు) ఆరోపించారు. ఈ రహదారిపై పాలవాగుపై ఉన్న వంతెనకు సైడ్ రెయిలింగ్స్ లేక ప్రమాదకరంగా వుంది. సైడ్ రెయిలింగ్స్ ఏర్పాటు చేయాలి.

-- ఎంపిగారు.. మీరైనా పట్టించుకోండి..

విజయవాడ పార్లమెంట్ పరిధిలోని తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎ కొండూరు మండలం కేశాతండా గ్రామానికి వెళ్లే జడ్పీ రహదారి (ఎన్‌హెచ్-30) నుండి సుమారు 2.5 కి.మీ గత 5 సంవత్సరాలుగా తారులేచి గుంటలతో అధ్వాన్నంగా మారడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రహదారి అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని, అందువల్ల తమరైన ఎంపినిధుల నుండి ఈ రహదారిని అభివృద్ధి పర్చి తమ కష్టాలను గట్టెంక్కించాలని కేశా తండా, గ్యామా తండాల గిరిజనులు (లంబాడాలు) విజ్ఞప్తి చేశారు.

27-10Pg10:Layout 1 10/27/22 12:21 AM Page 1






# ఇంగ్లండ్‌పై ఐర్లాండ్ గెలుపు

## వర్షంతో ఐదు పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి

**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్ సూపర్12 మ్యాచ్‌ల్లో టాప్ జట్లకు వరుణుడి షాక్ ఎక్కువ తగులుతోంది. జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో సులువుగా గెలిచే స్థితిలో ఉన్నా వర్షం కారణంగా మ్యాచ్ రద్దుచేసారు. ఇరుజట్లకు చెరొక పాయింట్ ఇచ్చారు. ఇపుడు ఇంగ్లండ్ ఐర్లాండ్ మ్యాచ్‌కు వరుణుడు ఆటంకం కలిగించడంతో డక్‌వర్త్ లూయిస్ నిబంధనలప్రకారం ఐదు పరుగుల తేడాతో ఐర్లాండ్ జట్టు గెలిచినట్లుప్రకటించారు. క్వాలిఫయర్ తొలి మ్యాచ్‌లోనే శ్రీలంకపై నమీబియా 55 పరుగుల తేడాతో విజయం సాధించగా స్కాట్లాండ్, ఐర్లాండ్‌జట్లు వెస్టిండీస్‌ను ఓడించాయి. కరీబియన్‌టీమ్ సూపర్12కు అర్హత సాధించకుండానే టోర్నీనుంచి నిష్క్రమించింది. ఇపుడు ఐదుపరుగుల తేడాతో ఇంగ్లండ్‌జట్టును ఐర్లాండ్ ఓడించింది. ప్రపంచకప్‌లో ఇంగ్లీష్‌జట్టును ఐర్లాండ్ ఓడించడం ఇది రెండోసారి. ఐర్లాండ్‌జట్టు తొలిసారి 2011 వన్డే వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్‌ను ఓడించింది. బెంగళూరు వేదికగా జరిగిన ఆ మ్యాచ్‌లో ముందు బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ 8 వికెట్ల నష్టానికి 327 పరుగులుచేసింది. ఇంగ్లీష్ బ్యాటర్లలో కెవిన్‌పీటర్సన్ 59, జోనాథన్ ట్రాట్ 92, ఇయాన్‌బెల్ 81 పరుగులతో రాణించారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్ కెవిన్‌ఓబ్రెయిన్ 63 బంతుల్లో 113పరుగులతో దూకుడుగా ఆడటంతో 49.1 ఓవర్లలోనే లక్ష్యంఛేదించింది. భారీ స్కోరుచేసినా ఇంగ్లండ్ ఓడిపోవడం క్రికెట్ అభిమానులను ఆశ్చర్యపరిచింది. ఆ ఏడాది టీమిండియా ప్రపంచకప్ విజేతగా నిలిచింది.మళ్లీ 11 ఏళ్ల తర్వాత టి20 ప్రపంచకప్‌లో ఐర్లాండ్ ఇంగ్లీష్‌జట్టుపై గెలిచింది. ఈసారి ఫ్యాన్స్ ఓరియో సెంటిమెంట్‌ను కూడా తెరపైకి తెస్తున్నారు. 2011లో ఓరియో బిస్కెట్లను లాంచ్‌చేయగా ఈ ఏడాది ధోనీచేతులమీదుగా మళ్లీఓరియో బిస్కెట్లను విడుదలచేసారు. ఈ యాడ్‌కోసం ధోనీ 2011 ప్రపంచకప్ లుక్‌లో దర్శనం ఇచ్చాడు. ఈ రరెండు సెంటిమెంట్లు టీమిండియాకు కలిసొస్తాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. భారత కప్ కొట్టడం సంగతి పక్కనపెడితే నెదర్లాండ్స్, జింబాబ్వే, బంగ్లాదేశ్‌లను ఓడిస్తే సెమీస్‌చేరడం ఖాయం. ఇక ప్రస్తుత మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన ఐర్లాండ్ 19.2 ఓవర్లలో 157 పరుగులకు ఆలౌట్ అయింది. బదులుగా ఇంగ్లండ్ 14.3 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 105 పరుగులుచేసింగది. వర్షం రావడంతో డక్‌వర్త్‌లూయిస్ నిబందనలప్రకారం ఐర్లాండ్ ఐదుపరుగుల తేడాతో విజయం సాధించినట్లుప్రకటించారు. మొయిన్ ఆలీ దూకుడుగా ఆడుతుండటంతో వర్షం లేకుంటే ఇంగ్లండ్ గెలిచేదని నిపుణుల అంచనా.

# కింగ్ ఈజ్ బ్యాక్

### టాప్‌టెన్ ఐసిసి ర్యాంకుల్లో విరాట్ కోహ్లీ

**దుబాయి:** పాకిస్థాన్‌పై ఒంటిచేత్తో భారత్‌ను గెలిపించిన విరాట్‌కోహ్లీ ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో టాప్10లోకి రీఎంట్రీ ఇచ్చాడు. సూపర్12లో పాక్‌పై 53 బంతుల్లో 82 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచిన విరాట్ ఆరుస్థానాలు ఎగబాకి టి20 బ్యాటర్లజాబితాలో తొమ్మిదోస్థానంలోకి వచ్చాడు. గతంలో అగ్రస్థానంలో ఉన్న విరాట్ తర్వాతఫామ్‌కోల్పోయి ఇబ్బందులుపడ్డాడు. 2021 ప్రపంచకప్‌లో ఆకట్టుకోలేకపోయిన కోహ్లీ తర్వాత ఫామ్ కోల్పోయి ఇబ్బందులు పడ్డాడు. గత నవంబరులో టాప్10లో చోటులేదు. తిరిగి ఈ ఏడాది ఫిబ్రవరి ఆరంభంలో టాప్‌పదిలోకి వచ్చాడు. కానీ పేలవమైన ఆటతీరుతో ఐసిసిర్యాంకింగ్స్‌లో మళ్లీ ఆతడిస్థానం దిగజారింది. ఓదశలో 2022 ఆగస్టులో కోహ్లీ ఐసిసి టి20 బ్యాటింగ్ రాంకుల్లో 35వ స్థానానికి పడిపోయాడు. ఆసియాకప్‌ముందు నాలుగు అంతర్జాతీయ టి20ల్లో విరాట్ 81 పరుగులుమాత్రమేచేసాడు. ఆసియాకప్‌లో తిరిగిఫామ్‌లోకి వచ్చిన విరాట్ ఆఫ్ఘన్‌తో మ్యాచ్‌లోశతకం బాదాడు. వరల్డ్‌కప్ తొలిమ్యాచ్‌లో నభూతో నభవిష్యత్ అన్నట్లుగా బ్యాటింగ్‌చేసాడు. మెల్‌బోర్న్ వైదికగా జరిగిన మ్యాచ్‌లో నాలుగు సిక్స్‌లు బాదిన విరాట్ హ్యారిస్‌రవూఫ్ బౌలింగ్‌లో నమ్మశక్యంకానీ రీతిలో బ్యాట్ ఫూట్‌తీసుకని సిక్స్ బాదాడు. భారత బ్యాటర్లలో సూర్యకుమార్‌యాదవ్ 828 పాయింట్లతో మూడోస్థానంలో ఉండగా ఆస్ట్రేలియాపై ఆకట్టుకున్న న్యూజిలాండ్ బ్యాటర్ కాన్వే 831 పాయింట్లతోరెండోస్థానంలోకి వెళ్లాడు. పాకిస్థాన్ ఓపెనర్ మహ్మద్‌రిజ్వాన్ 849 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా బాబర్ ఆజమ్ 799పాయింట్లతో నాలుగోస్థానంలో ఉన్నాడు. వన్డేలపరంగా పాక్ కెప్టెన్ బాబర్ నంబర్‌వన్‌స్థానంలో ఉండగా కోహ్లీ 7వ స్థానంలో ఉన్నాడు. రోహిత్‌శర్మ ఎనిమిదోస్థానంలో ఉన్నాడు. భారత్‌తరపున టి20 వన్డేల్లో రెండింటాకూడా టాప్‌పది బ్యాటర్ల జాబితాలో ఉన్న ఏకైక ఆటగాడు విరాట్‌కోహ్లీ కావడం విశేషం. ఇక బౌలర్లపరంగాచూస్తే రషీద్‌ఖాన్ అగ్రస్థానంలో ఉంటే భారత పేసర్ భువనేశ్వర్‌కుమార్ పదోస్థానంలోనిలిచాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో షకీబుల్ హసన్ అగ్రస్థానంలో ఉంటే హార్థిక్ పాండ్య మూడోస్థానంలో ఉన్నాడు.






# భారత్ వర్సెస్ నెదర్లాండ్స్ మ్యాచ్‌కు వరుణుడి గండం

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ తొలిమ్యాచ్‌లో పాకిస్థాన్‌పై చివరి బంతికి విజయాన్ని సాధించిన భారత్ గురువారం నెదర్లాండ్స్‌తో తలపడుతోంది. నెదర్లాండ్స్ బౌలింగ్ బలంగా ఉన్నా బ్యాటింగ్ బలహీనంగా ఉంది. విజయంపై భారత్ ధీమాగా ఉన్నా వర్షం అంతరాయం కలిగించవచ్చని అంచనా. చిన్న జట్టు కావడంతో ఈమ్యాచ్‌లో టీమిండియా అలవోకగా గెలుస్తుందని ఫ్యాన్స్ అంచనా. డచ్‌టీమ్‌తోపాటు జింబాబ్వే, బంగ్లాదేశ్‌లను గెలిస్తే దక్షిణాఫ్రికాచేతిలో ఓడినా రోహిత్‌సేన సెమిఫైనల్‌కు చేరుతుంది. దీనితో నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌ను టీమిండియా సీరియస్‌గా తీసుకుంటోంది. ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యకు విశ్రాంతినిస్తారని ప్రచారం జరగ్గా అలాంటిదేమీ లేదని బౌలింగ్‌కోచ్ స్పష్టంచేసారు. కాగా సిడ్నీ వేదికగా జరిగే ఈమ్యాచ్‌కు వరుణుడి గండం ఉంది. సిడ్నీలో గురువారం వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. సిడ్నీలో ఉదయం దక్షిణాఫ్రికా, జింబాబ్వే మ్యాచ్ జరగనుండగా ఈ మ్యాచ్‌కే వరుణుడి ముప్పు ఎక్కువ ఉందని తెలుస్తోంది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం ఆరు గంటలకు భారత్ నెదర్లాండ్స్ మ్యాచ్ మొదలుకానుంది. దీనితో ఈసమయంలో వర్షం కురిసే అవకాశం తక్కువే ఉంది. ఒకవేళ వర్షం కురిసినా మ్యాచ్‌రద్దయ్యేపరిస్థితి రాకపోతేనే టీమిండియాకు బెటర్. బుధవారం మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్‌లో ఐర్లాండ్ ఇంగ్లండ్‌లమధ్య మ్యాచ్ సమయంలోనూ వర్షం కురిసింది. మ్యాచ్‌ను నిలిపివేయగా డక్‌వర్త్‌లూయిస్ పద్ధతిలో ఐర్లాండ్ ఐదు పరుగుల తేడాతో గెలిచినట్లుప్రకటించారు. ఇదే వేదికగా న్యూజిలాండ్ ఆఫ్ఘనిస్తాన్ జట్లమధ్య మ్యాచ్ టాస్‌కూడా పడకుండానే వర్షంతో రద్దయింది. హోబర్ట్ వేదికగా జింబాబ్వే,దక్షిణాఫ్రికా మ్యాచ్ కూడా అలాగే ముగిసింది.

## టి20 మెనూపై భారత్ ఆటగాళ్ల అసంతృప్తి

**సిడ్నీ:** టి20 ప్రపంచకప్ పోటీలకోసం భారత జట్టు ఆస్ట్రేలియాలో ఉన్న సంగతి తెలిసిందే. ప్రాక్టీస్ సెషన్ తర్వాత వడ్డించే భోజనంపై భారత ఆట గాళ్లు అసంతృప్తితో ఉన్నారు. కోల్డ్ సాండ్‌విచ్‌లతోపాటు ఫలాబెల్(బీన్స్‌తో ఫ్రైచేసిన వంటకం) వడ్డిస్తుండటంతో కొంతమంది టీమిండియా ఆటగాళ్లు ఆభోజనం తినేందుకు ఇష్టపడటంలేదని తెలుస్తోంది. ముందురోజు ప్రాక్టీస్ తర్వాతగ్రౌండ్ సిబ్బంది ఆభోజనాన్ని తీసుకురాగా పలువురు ప్లేయర్లు తినకుండా తిరిగి పంపించినట్లు బిసిసిఐ అధికారి తెలిపారు. వేడి భోజనం ఇష్టపడే భారత ఆటగాళ్లు చల్లటి వంటకాలను తినేందుకు ఇష్టపడటంలేదని తెలిపారు.ప్రాక్టీస్ తర్వాత వేడి పదార్థాలు రావడంలేదు. సుదీర్ఘ ప్రాక్టీస్ తర్వాతకోల్డ్ శాండ్‌విచ్ తినలేకపోతున్నారు. అయితే ఐసిసి నిబంధన లప్రకారమే వారు అందరికీ ఒకేరకమైన భోజనం అందిస్తున్నారన్న అంశం తెలుసు. కానీ భారతీయుల భోజన అలవాట్లకు తగినట్లు వేడిగా ఏదైనా వడ్డించాలని బిసిసిఐ అధికారి సూచించారు. ఐసిసి దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకువెళ్లారు. సమస్యను పరిశీలిస్తున్నామని, త్వరలోనే పరిష్కరిస్తామని ఐసిసి అదికారి తెలిపారు.



## వర్షంతో కివీస్ ఆఫ్ఘాన్ మ్యాచ్ రద్దు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ టోర్నీని వర్షం వెంటాడుతోంది. బుధ వారం మెల్‌బోర్న్‌లోజరగాల్సి న న్యూజిలాండ్ ఆఫ్ఘనిస్తాన్‌మధ్య మ్యాచ్ ఒక్క బంతికూడా పడకుండానే రద్దయింది. భారీగా వర్షంకురుస్తూ ఆగిపోకపోవడంతో మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లుప్రకటించారు. దీనితో ఈ ఇరుజట్లకు ఒక్కోపాయింట్ దక్కింది. వర్షం కారణంగా సోమవారం దక్షిణాఫ్రికా, జింబాబ్వేమధ్య మ్యాచ్‌ఫలితం తేలలేదు. ఓవల్‌మైదానం లోజరిగిన ఈమ్యాచ్‌ను వర్షం కారణంగా అంపైర్లు రద్దుచేసారు. వర్షం కారణంగా తొమ్మిది ఓవర్లకు మ్యాచ్‌ను కుదించగా మొదట ఐదు వికెట్ల నష్టానికి జింబాబ్వే 80 పరుగులుచేసింది. 81 పరుగుల లక్ష్యంతో దక్షిణాఫ్రికాఛేదనకు దిగి మూడు ఓవర్ల తర్వా తమళ్లీ వర్షం కురవడంతో మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లు అంపైర్లుప్రకటించారు.

# వాణిజ్యం

# గూగుల్‌పై మళ్లీ రూ.936 కోట్ల జరిమానా

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** ప్లేస్టోర్ విదివిధానాలకు సంబంధించి ఆధిపత్య పోరును దుర్వి నియోగం చేసినందుకుగాను గూగుల్ సర్చింజన్ దిగ్గజంపై కాంపిటిషన్ కమిషన్ రూ.936.44కోట్ల జరిమానా విధించింది. గడచిన ఏడురోజుల వ్యవధిలోనే ఈ జరిమానా రెండోదిగా చెప్పవచ్చు. రెగ్యులేటర్ తన ప్లే స్టోర్‌లో థర్డ్‌పార్టీ బిల్లింగ్ చెల్లింపు ప్రాసెసింగ్ వ్యవస్థలకు యాక్సెస్ అందించడంతో పాటుఎనిమిది దిద్దుబాటుచర్యలను సూచిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకుగాను 30 రోజులు గడువు కూడా ఇచ్చింది. ఆండ్రాయిడ్‌పర్యావరణ వ్యవస్థయొక్క బహుళ మార్కెట్లలో గూగుల్ ఆధిపత్య స్థానం ఇదేవిధంగా దుర్వినియోగం అయిం దని సిసిఐ గత వారంలోనే గూగుల్‌పై 1337 కోట్ల రూపా యలు జరిమానా విధించిన సంగతి తెలిసిందే. మరి కొన్ని కేసులు కూడా పరిశీలనలో ఉన్నాయి. వీటి పైనా జరిమానా తప్పదని అంచనా. స్మార్ట్ టివి విభాగానికి చెందినది ఒకటి కాగా మరోటి న్యూస్ రిఫరల్ సేవలకు సంబంధించనది కావడం విశేషం. తాజా ఉత్త ర్వుల్లో సందేహా స్పద విధా నం ప్రకారం యాప్ డెలవపర్లు అన్ని కస్టమర్ బిల్లింగ్‌లకోసం ప్రత్యేకంగా గూగుల్‌ప్లే బిల్లింగ్‌సిస్టమ్(జిపిబిఎస్) ఉపయోగించాల్సి ఉంటుం ది. జిబిపిఎస్ వినిఓగించని యాప్ డెలవపర్లు గూగుల్‌ప్లే స్టోర్లలోతమ ఉత్పత్తులను అనుమతించరు. పెయిడ్ యాప్‌లు, యాప్‌లో కొను గోళ్ల కోసం జిబిపిఎస్ యొక్క తప్పనిసరి విని యోగంపై ఆధారపడిన




యాప్‌ల డెవలపర్లకోసం ప్లేస్టోర్‌కు యాక్సెస్ చేయడం యాప్ డెవలపర్లపై అసంబంధమైన షరతులువిధించడంవంటివి సిసిఐ చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించడ మేనని పేర్కొంది. గూగుల్ తన యాప్‌స్టోర్‌లో చెల్లింపు ఆఫర్ ను మాత్రమే అనుమతించడం ద్వారా యాప్ ప్రొవైడర్లు వినియోగదారుల ఐచ్ఛికఎంపికను కూడా పరిమితం చేసింది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ చెల్లింపును సులభతరంచేసే పోటీ మొబైల్ వ్యాలెట్లు, యాప్‌లకు మార్కెట్ యాక్సెస్‌నునిరాకరిస్తోంది. గూగుల్ వసూలు చేసిన కమిషన్ రుసుముపై వచ్చిన ఆరోపణలపరంగా చూస్తే సిసిఐ ధరల నియంత్రణ లేదా ధరల నిర్ణయాధికార వ్యవస్థకాదని సరైన వైఖరి తీసుకుందని ధరలు తప్పనిసరిగా మార్కెట్‌శక్తులే నిర్ణ యించాల్సి ఉంటుందని యాంటీ ట్రస్ట్ రెగ్యులేటర్ ద్వారా ధరల నియంత్రణ అనేది పోటీ చట్టం యొక్క వ్యతిరేక భావజాలం అవుతుంద న్నారు.

న్నట్లు తెలిపారు.

## దూసుకెళుతున్న పేపర్ స్టాక్స్


**ముంబై, అక్టోబరు 26:** ప్రముఖ ఇన్వెస్టర్ల సచిన్ బన్సల్ తాజాగా ఒక పేపర్ కంపెనీని తన పెట్టుబడి కోసం ఎంచుకున్నారు. వెస్ట్ కోస్ట్ పేపర్ మిల్స్‌లిమిటెడ్ కంపెనీకి చెందిన 18 లక్షల షేర్లను కొనుగోలు చేశారు. దీంతో కంపెఈనలో ఆయనకు 2.73శాతం వాటా ఉంది. బన్సల్‌కు జెకె పేపర్ కంపెనీలో కూడా పెట్టుబడులు ఉన్నాయి. సచిన్ బన్సల్ మొత్తం నాలుగు కంపెనీల్లో పెట్టుబడులు పెట్టగా, ఆయన పోర్ట్ ఫోలియోలో ఇది రెండవ పేపర్ స్టాక్‌గా మారింది. సెప్టెంబర్ త్రైమాసికం లో బన్సల్ వెస్ట్ కోస్ట్ పేపర్ మిల్స్ షేర్లను కొనుగోలు చేసినట్లు స్పష్టమవుతోంది. అయితే ఇవి ఒకేసారి బల్క్‌గా కొన్నారా లేక వివిధ



దఫాలుగా కొన్నారా అనే విషయం తెలియ రాలేదు. ఈ స్టాక్ యేడాది గరిష్టం ధర రూ.653.20గా ఉండగా, యేడాది కనిష్టం ధర రూ.215గా ఉంది. గడచిన రెండు సంవత్సరాల్లో ఈ పేపర్ స్టాక్ ఏకంగా 350 శాతం పెరిగి అద్భుతమైన రాబడిని అందించింది. ఈ క్రమంలో కంపెనీ షేర్లు రూ.124 నుంచి రూ.572 స్థాయికి చేరుకున్నాయి. ఈ యేడాదిలో ఇప్పటి వరకు కంపెనీ షేర్లు 149 శాతం రాబడిని అందించాయి. ప్రస్తుతం షేర్ తన యేడాది గరిష్టాలకు చాలా సమీపంలోకి చేరకుంది. కంపె నీ మార్కెట్ విలువ రూ.3,768.42 కోట్లుగా ఉంది. 1955లో స్థాపించబడిన వెస్ట్ కోస్ట్ పేపర్ మిల్స్ కంపెనీ కోల్‌కతా కేంద్రంగా వ్యాపారం చేస్తోంది. కంపెనీ తయారీ యూనిట్ కర్ణాటకలో ఉంది. కంపెనీ భారతదేశంలోని ప్రింటింగ్, రైటింగ్, పబ్లిషింగ్, స్టేషనరీ, నోట్‌బుక్స్, ప్యాకేజింగ్ అనేక పరిశ్రమల అవసరాలను తీర్చుతోంది.

## పన్నురాయితీలతో భారీగా పెరిగిన చైనా ఆర్థికలోటు

**బీజింగ్, అక్టోబరు 26:** భారీ పన్ను రాయితీలు, నిరంతర హౌసింగ్ మార్కెట్ సంక్షోభంతో చైనా సర్కారు ఆదాయం గణ నీయంగా పడిపోయింది. దీనితో చైనా అధికారులు ఈ ఏడాది వార్షిక అవసరాలను తీర్చడానికిసైతం చాలా ఇబ్బందులు పడినట్లు చెపతున్నారు. బడ్జెట్‌లోటు రికార్డు స్థాయిలో లక్ష కోట్ల డాలర్లకు చేరుకుంది. అన్నిస్థాయిల ప్రభుత్వ బడ్జెట్‌లలో లోటు 7.16 లక్షల యువాన్లు అంటే 980 మిలియన్ బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ ఏడాది జనవరి సెప్టెం బరు కాలంలో 2.6 లక్షల కోట్ల యువాన్‌ల కొరతకంటే సుమారు మూడు రెట్లు ఉంటుం దని అంచనా. మూడవ త్రైమాసికంలో ఆర్థికవృద్ధి 3.9శాతానికి పుంజు కుంది. సంవత్సరం ప్రారంభంలో షాంఘై, ఇతర నగరాల లాక్‌డౌన్ రెండోత్రైమాసికంలో జిడిపిని దాదాపు తటస్థ స్థాయికి నెట్టివేసింది. రిటైల్ అమ్మకాలు బలహీనంఅయి నిరుద్యోగం పెరిగినప్పటికీ మౌలిక సదుపాయాలపై పెట్టుబడులను పెంచడం కూడా కొంతమేర స్తబ్దత నెలకొంది. 2008 ఆర్థిక మాంద్యం నుంచి హాంకాంగ్ స్టాక్స్ అత్యంత దారుణంగా ఇపుడు




చైనా బెంచ్ మార్క్ హ్యాంగ్‌సెంగ్ సూచి సోమ వారం 6.4శాతం క్షీణిం చింది. 2008తో పోలిస్తే అతిపెద్ద రోజు వారి పతనం అని చెప్పాలి. 2009 ఏప్రిల్ నుంచి కనిష్టస్థాయి వద్ద ముగిసింది. చైనా యువాన్ తీవ్రంగా బలహీనపడింది. 14 ఏళ్ల కనిస్థానికి చేఉకుంది. ఆన్‌షోర్ మార్కెట్‌లో యుఎస్ డాలర్, ఆఫ్‌షోర్ మార్కెట్‌లో మరింత స్వేచ్ఛగా ముందుకుపోతోంది. కరెనీ 0.8శాతం పడిపోయింది.

## స్టాక్ మార్కెట్లకు సెలవు

**ముంబై, అక్టోబరు 26:** దేశీయ స్టాక్ మార్కెట్లకు బుధవారం సెలవు. బలిప్రతిపాద సంద ర్భంగా బిఎస్‌ఇ, ఎన్ఎస్ఇ మార్కెట్లు పనిచేయవు. బులియన్ సహా హోల్‌సేల్ కమోడిటీ మార్కెట్లు కూడా పనిచేయవు. ఫారెక్స్, కమోడిటీ ఫ్యూచర్స్ మార్కెట్లలో కూడా ఎలాంటి ట్రేడింగ్ కార్యకలాపాలు ఉండవు. బలి ప్రతిపాదను బలిపాడ్యమి, పాడ్వ, విరప్రతిపాద లేదా ద్యుతప్రతిపాద అని కూడా పిలుస్తారు. దీపావళికి నాలుగు రోజుల తర్వాత వచ్చే ఈ పండుగను దైత్య రాజు బలి చక్రవర్తి భూమిపైకి వచ్చే రోజుగా భావిస్తారు. కాగా అక్టోబరున సెన్సెక్స్ 287.70 పాయింట్లు క్షీణించి 59,544పాయింట్ల వద్ద, నిఫ్టీ కూడా 74.50 పాయింట్లు పడిపోయి 17,656 పాయింట్ల వద్ద నిలిచిన విషయం విదితమే.



## బిఎస్ఇలో ఎలక్ట్రానిక్ గోల్డ్ షురూ

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** బంగారం ట్రేడింగ్‌లో పారదర్శకతను తెరతీస్తూ దిగ్గజ స్టాక్ ఎక్స్చేంజీ బిఎస్ఇ ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీప్ట్స్ (ఇజిఆర్) ప్లాట్‌ఫామ్‌ను ప్రవేశపెట్టింది. దీపావళి సందర్భంగా నిర్వహించిన ముహూ రత్ ట్రేడింగ్ ద్వారా 995, 999 స్వచ్ఛత పేరుతో రెండు ప్రొడక్టులను ప్రారంభించింది. వీటిని ఒక గ్రాము పరిమాణంతో ప్రారంభించడంతో పాటు 10 గ్రాములు, 100 గ్రాములలోనూ డెలివరీలకు వీలు కల్పిం చింది. ఇజిఆర్ ప్లాట్‌ఫామ్‌ను ఆవిష్కరించేందుకు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి నుంచి గత నెలలో బిఎస్ఇకి తుది అనుమతి లభించిన విషయం విదితమే. ఈ యేడాది ఫిబ్రవరిలో సూచనప్రాయ అనుమతి లభించాక సభ్యులు ట్రేడింగ్ చేసేందుకు వీలుగా బిఎస్ఇ పరీక్షార్థం పలుమార్లు మాక్ ట్రేడింగ్‌ను నిర్వహించింది. కాగా ఇజిఆర్‌లో వ్యక్తిగత ఇన్వెస్టర్లతోపాటు బులి యన్ ట్రేడర్లు, వాణిజ్య క్లయిం ట్లు తదితర సంస్థలు కూడా ట్రేడింగ్‌ను చేపట్టేందుకు వీలుం టుంది. దిగమతిదారులు,బ్యాం కులు, రిఫైనరీలు, ఆభరణ తయారీదారులు, రిటైలర్లు, ఈ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించుకోవచ్చు. దీంతో స్పాట్ ధరల్లో మరిం త పారదర్శకత వస్తుందని బులియన్ వర్గాలు అభిప్రాయపడ్డాయి.



## రూ.500 కోట్లతో ఉత్కర్ష్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంక్ ఐపిఒ

**ముంబయి, అక్టోబరు 26:** ఉత్కర్ష్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు రూ.500 కోట్ల ఐపిఒను తేవడానికి సెబి ముందుకు దరఖాస్తుచేసింది. ఐపిఒ ముందస్తు ప్లేస్‌మెంట్ రౌండ్‌లో సంస్థ రూ.100 కోట్ల వరకూ సెక్యూరిటీలను ఆఫర్ చేస్తోంది. కాగా ఈ ఐపిఒ ద్వారా రూ.500 కోట్ల నిధుల ను సమీకరించేందుకు కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీకి దరఖాస్తు చేసింది. కాశీ ప్రధానకేంద్రంగా ఉన్న స్మాల్‌ఫైనాన్స్ బ్యాంక్ ఐపిఒ పూర్తిగా తాజా షేర్ల ఇష్యూ




మొత్తం ఆదాయం కంపెనీ రుణదాతలకు వెళుతుందని డిఆర్‌హెచ్‌పిలో వెల్లడించింది. సెక్యూరిటీల 100 కోట్లతో తాజా ఇష్యూ పరిమాణం కొంతమేర తగ్గవచ్చని అంచనా. ఎస్ఎఫ్‌బి ఈనెల 21న సెబీకి దరఖాస్తుచేసింది. ఐపిఒను ప్రారంభించేందుకు మార్కెట్‌ల వాచ్‌డాగ్ ఆమోదాన్ని సూచించేవిధంగా పరిశీలన లేఖను కూడా పొందింది. బ్యాంకింగ్‌రంగంలో చిన్న బ్యాంకులకు అనుమతులిచ్చిన ఆర్‌బిఐ పరిధిలోనే ఈ యుఎస్ఎఫ్‌బి పనిచేస్తుంది. బ్యాంకింగ్ నియమనిబంధనలన్నీ ఈ సంస్థకు కూడా అన్వయింపచేయబడతాయని పరిశీలకులు భావిస్తున్నారు.

## తగ్గిన పసిడి, పెరిగిన వెండి ధరలు

**ముంబై, అక్టోబరు 26:** దేశీయంగా బంగారం, వెండి ధరల్లో మార్పులు చేర్పులు చోటు చేసుకుంటూనే ఉంటాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతుంది. ఇక దీపావళి పండుగ సీజన్లనో పరుగులు పెట్టిన బంగారం ధర, తాజాగా తగ్గుముఖం పట్టింది. వెండి మాత్రం స్వల్పంగా పెరిగింది. బుధవారం 10 గ్రాముల బంగారంపై రూ.160 నుంచి రూ.180 వరకు దిగి వచ్చింది. ఇక వెండి మాత్రం కిలోపై రూ.300 వరకు పెరిగింది. అయితే ఈ ధరలు దేశంలోని ప్రధాన నగరాల్లో కొంత మార్పులు ఉండవచ్చు. ఎందుకంటే రాష్ట్రాల జిఎస్‌టిని బట్టి ధరల్లో స్వల్ప తేడా ఉంటుంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.47,400లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.151,720గా నమోదైంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.46,850, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51,110గా ఉంది.



ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాములధర రూ.47,050గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,310 గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.46,850గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,110గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్లధర రూ.46,900లుగా ఉండగా, 24క్యారెట్ల ధర రూ.51,160 గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర 10 గ్రాముల ధర రూ.46,850గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,110గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.46,850లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,110గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.46,850గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,110 లుగా ఉంది. చెన్నైలో కిలో వెండి ధర రూ.63,500లుగా, ముంబైలో రూ.58వేలు, కోల్‌కతాలో రూ.58వేలు, బెంగళూరులో రూ.58వేలు, హైదరాబాద్‌లో 63,500 రూపాయలుగా, విజయవాడలో 63,500 రూపాయలుగా, విశాఖపట్నంలో రూ.63,500లుగా నమోదైంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.